ఆదివారం 21-5-2023



'రాష్ట్రంలో నిరుపేదలెవరూ డబ్బులేని కారణంగా
ఉన్నత విద్యకు దూరం కాకూడదు.
అందుకే ఫీజుల చెల్లింపు పథకాన్ని చేపట్టాం'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM


పేజీలు: 16+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 7.00 | సంపుటి: 16 | సంచిక: 59

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



సంప్రదాయం యొక్క మంచితనం
ఇప్పుడు ఫేస్‌వాష్‌లో
పరిచయం చేస్తున్నాము
meera®
ఫేస్ వాష్
ఎర్ర చందనం
నేచురల్ గ్లో ఇస్తుంది
వేప
మొటిమలతో
పోరాడుతుంది
పసుపు
చర్మాన్ని
తేమగా
ఉంచుతుంది
meera FACE WASH
Neem & Vetiver
Fights 99.9% Pimple causing Bacteria*
OILY SKIN
meera FACE WASH
Red Sandalwood & Manjistha
Natural Glow, Instant Freshness
ALL SKIN TYPES
meera FACE WASH
White & Wild Turmeric
Clear, Moisturized Skin
DRY TO NORMAL SKIN
మీ అన్ని చర్మ సమస్యలతో పోరాడటానికి శక్తివంతమైన సాంప్రదాయ పదార్థాలు
CavinKare
Making Lives Happier
*Based on in vitro test on C.acne. For Consumer Feedback Trade Enquiries about Meera Facewash | Contact us on 1800 419 067 (Toll Free) | Mon - Sat: 9:30am to 6:00pm

సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM
'ప్రజల జీవన ప్రమాణాలు ఇంకా మెరుగుపడాలి. అందుకు అధికారులు నిబద్ధత, పారదర్శకత, కార్యదీక్షతో పనిచేయాలి.'
పేజీలు: 16+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 7.00 | సంపుటి: 16 సంచిక: 59
SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



'ప్లే ఆఫ్స్'కు చెన్నై, లక్నో

ఐపీఎల్‌లో రెండు, మూడు స్థానాలతో చెన్నై, లక్నో 'ప్లే ఆఫ్స్'కు అర్హత సాధించాయి. చెన్నై 77 పరుగులతో ఢిల్లీపై, లక్నో పరుగు తేడాతో కోల్‌కతాపై గెలవడంతో ఈ స్థానాలు ఖరారయ్యాయి.

- వివరాలు 12లో



రూ.2,000 నోట్ల మార్పిడి ఇలా...

రూ.2 వేల నోట్లను రద్దు చేస్తున్నట్లు ఆర్‌బీఐ ప్రకటించిన విషయం తెలిసిందే. రద్దు చేసిన నోట్ల నోట్ల మార్పిడికి అవసరమైన ప్రొఫార్మా కూడా సిద్ధమయినట్లు తెలుస్తోంది.

- వివరాలు 6లో

న్యూస్‌రీల్

ఎన్నికల కదనరంగంలోకి దూకేందుకు...



అసెంబ్లీ ఎన్నికల కదనరంగంలోకి దూకేందుకు కాంగ్రెస్ పార్టీ సంసిద్ధమవుతోంది. ఈ ఏడాది నవంబర్ లేదా డిసెంబర్‌లో జరుగుతాయని భావిస్తున్న అసెంబ్లీ పోరులో బీఆర్‌ఎస్‌ను ఎలా ఎదుర్కోవాలన్న అంశమే ప్రధాన ఎజెండాగా సోమవారం గాంధీభవన్‌లో కీలక సమావేశం జరగనుంది.

- వివరాలు 3లో

ఢిల్లీలో ఏం జరుగుతోంది?



బీజేపీ జాతీయ నాయకత్వం ఆధ్వర్యంలో ఢిల్లీలో సాగుతున్న సమాలోచనలపై రాష్ట్ర బీజేపీ నాయకుల్లో ఉత్కంఠ నెలకొంది. రాష్ట్ర పార్టీ ముఖ్యనేతలతో వేర్వేరుగా చర్చలు జరుపుతుండటంతో రాష్ట్రానికి సంబంధించి ముఖ్యమైన పరిణామాలు ఏవైనా చోటు చేసుకోనున్నాయా? ఈ వరుస భేటీల ఆంతర్యమేంటి? అన్న దానిపై పార్టీలో చర్చలు సాగుతున్నాయి.

- వివరాలు 3లో

పెద్ద నోటు రద్దు ఏ కట్టడికి?!



2 వేల నోటు ఉపసంహరణ లేదా రద్దు ఎవరి కోసం? నల్లధనం కట్టడికా! రాజకీయ ప్రత్యర్థుల కట్టడికా! డిసెంబరులో జరిగే ఐదు రాష్ట్రాల ఎన్నికలు, వచ్చే ఏడాది జరిగే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రత్యర్థులను ఉక్కిరిబిక్కిరి చేసేందుకు బీజేపీ వేసిన ఎత్తుగడగా ఈ నోటు రద్దును భావించవచ్చా? 2 వేల నోటు రద్దుపై ప్రత్యేక కథనం...

- వివరాలు 6లో

సమ్మిళిత ఆహార వ్యవస్థ

జీ-7 సదస్సులో మోదీ పిలుపు ● ఆహార భద్రత ప్రపంచ అవసరం

- రైతులందరికీ డిజిటల్ పరిజ్ఞానం
- బైడెన్, సునాక్‌లతో ఆత్మీయ ఆలింగనం
- జెలెన్‌స్కీతో తొలిసారి ప్రధాని చర్చలు
- యుద్ధం పరిష్కారానికి కృషి చేస్తానని వెల్లడి
- అది మానవత్వ సమస్య అని వ్యాఖ్య



బైడెన్‌తో మోదీ ఆత్మీయ ఆలింగనం



ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో కరచాలనం చేస్తున్న ప్రధాని మోదీ

ప్రపంచవ్యాప్తంగా అత్యంత దుర్బల స్థితిలో ఉన్న నిరుపేదల కోసం సమ్మిళిత ఆహార వ్యవస్థ ఏర్పాటుకు ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఎరువుల వనరులను చెరపడుతున్న విస్తరణవాద ధోరణికి చెక్ పెట్టాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎరువుల పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు ప్రకృతి సేద్యాన్ని ఇతోధికంగా ప్రోత్సహించాలని సూచించారు. ఆహార భద్రత ఆవశ్యకతను నొక్కిచెబుతూ జపాన్‌లోని హిరోషిమాలో జీ-7 సదస్సులో మోదీ చేసిన ప్రసంగాన్ని దేశాధినేతలు హర్షధ్వానాలతో స్వాగతించారు. అమెరికా ప్రధాని జో బైడెన్, బ్రిటన్ ప్రధాని రిషి సునాక్‌లను ఈ సందర్భంగా మోదీ ఆప్యాయంగా కౌగిలించుకున్నారు. రష్యా దండయాత్ర తర్వాత మోదీ తొలిసారిగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో కూడా సమావేశమయ్యారు. ఇరువురు కరచాలనం చేసుకున్నారు. యుద్ధ సంక్షోభానికి పరిష్కారం కనుగొనే ప్రయత్నం చేస్తానని మోదీ అన్నారు. రెండో ప్రపంచ యుద్ధంలో అమెరికా అణుబాంబుతో భస్మీపటలమై లక్షలాది మంది మృత్యువాత పడిన హిరోషిమాలో గాంధీ విగ్రహాన్ని మోదీ ఆవిష్కరించారు...

- వివరాలు 6లో

బీఆర్‌ఎస్‌కు కోకాపేటలో 11 ఎకరాలు

ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఎక్సలెన్స్ అండ్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ ఏర్పాటు కోసం కేటాయింపు



- రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం
- హెచ్‌ఎండీఏ నుంచి భూపరిపాలన శాఖకు భూమి బదలాయింపు
- రూ.500 కోట్ల భూమి రూ.40 కోట్లకు?
- కాంగ్రెస్‌కు ఇచ్చిన తరహాలోనే అంటూ నోట్‌లో పేర్కొన్న రెవెన్యూ శాఖ

సాక్షి, హైదరాబాద్: బీఆర్‌ఎస్‌కు రంగారెడ్డి జిల్లా గండిపేట మండలంలోని కోకాపేట గ్రామంలో 11 ఎకరాల భూమిని కేటాయించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. ఈ మేరకు గురువారం జరిగిన కేబినెట్ భేటీలో భూపరిపాలన శాఖ చేసిన ప్రతిపాదనను మంత్రివర్గం ఆమోదించినట్టు తెలిసింది. ఈ భూమిలో ప్రజా నాయకులు, సామాజిక కార్యకర్తలు, విద్యావేత్తలకు శిక్షణ ఇచ్చేందుకు 'ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఎక్సలెన్స్ అండ్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్' ఏర్పాటు చేస్తామని బీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి పేరిట చేసిన ప్రతిపాదన సముచితమేనని భూపరిపాలన శాఖ (రెవెన్యూ) పెట్టిన నోట్‌కు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ భూమిని హెచ్‌ఎండీఏ నుంచి స్వాధీనం చేసుకుని బీఆర్‌ఎస్‌కు కేటాయిస్తామని ఆ శాఖ పేర్కొంది. దీంతో సుమారు రూ.500 కోట్ల విలువైన భూమిని బీఆర్‌ఎస్ పేరిట బదలాయించడం లాంఛనమే కానుంది. అయితే, కేబినెట్ నిర్ణయాలను వెల్లడించేందుకు ఆర్థిక మంత్రి హరీశ్‌రావు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ అంశాన్ని గోప్యంగా ఉంచడం, తమకు భూమిని కేటాయించాలని బీఆర్‌ఎస్ ప్రతిపాదించిన వారం రోజుల్లోనే రెవెన్యూశాఖ అంగీకారం తెలిపి మంత్రివర్గ సమావేశం ముందు నోట్ పెట్టడం, కేబినెట్ ఇందుకు ఆమోదం తెలిపిన విషయాన్ని రహస్యంగా ఉంచడం చర్చనీయాంశమవుతోంది.

బీఆర్‌ఎస్ చేసిన ప్రతిపాదన ఇదే

కేబినెట్ ముందు భూపరిపాలన శాఖ పెట్టిన నోట్ ప్రకారం ఈనెల 12న బీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి పేరిట భూకేటాయింపు కోసం ప్రతిపాదన వచ్చింది. ఈ భూమిలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ అండ్ హ్యూమన్ రిసోర్స్

మిగతా 3వ పేజీలో ▶

పల్లె పల్లెనా | దశాబ్ది ఉత్సవాలు

తెలంగాణ విజయాలను చాటుతూ వేడుకలా జరుపుకోవాలి

దశాబ్ది ఉత్సవాలపై సమీక్షలో సీఎం కేసీఆర్

- దశాబ్ది ఉత్సవాలు రాష్ట్ర చరిత్రలోనే గొప్ప సందర్భం
- ప్రతి రంగంలో ప్రగతిపై ప్రజా భాగస్వామ్యంతో కార్యక్రమాలు
- మూడు వారాల పాటు ప్రజలతో మమేకం కావాలని అధికారులకు ఆదేశం



సాక్షి, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు తొమ్మిదేళ్ల రాష్ట్ర ప్రగతిని చాటుతూ పండుగ వాతావరణంలో సాగాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు అధికారులను ఆదేశించారు. వ్యవసాయం, విద్యుత్, సంక్షేమం సహా ప్రతి రంగంలో సాధించిన అద్భుత విజయాలను పల్లె పల్లెనా చాటుతూ ప్రజల భాగస్వామ్యంతో వేడుకగా జరుపుకోవాలని సూచించారు. దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై సీఎం కేసీఆర్ శనివారం సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. 21 రోజుల పాటు నిర్వహించే రాష్ట్ర అవతరణ ఉత్సవాల ప్రారంభ వేడుకలను జూన్ 2న సచివాలయంలో

మిగతా 2వ పేజీలో ▶



రాహుల్‌గాంధీతో కలిసి అభివాదం చేస్తున్న కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్

కర్ణాటక సీఎంగా సిద్ధూ ప్రమాణం

- డిప్యూటీ సీఎంగా శివకుమార్
- మంత్రులుగా 8 మంది ప్రమాణం
- ఖర్గే, రాహుల్, ప్రియాంక హాజరు
- కార్యక్రమంలో పాల్గొని సంఘీభావం ప్రకటించిన విపక్ష రాష్ట్రాల సీఎంలు, నేతలు

6 లో



అలియంట్ సీఈఓ ధవల్ జాదవ్‌తో కేటీఆర్

తెలంగాణలో అలియంట్ విస్తరణ..

కొత్తగా 9 వేల ఉద్యోగాలు

- బ్యాంకింగ్, ఫైనాన్స్, బీమా రంగంలో సేవలు అందిస్తున్న కంపెనీ
- అమెరికాలో కేటీఆర్‌తో అలియంట్ ప్రతినిధుల బృందం భేటీ
- ప్రపంచ తెలుగు ఐటీ మండలి 'సైస్కోరర్'ను ప్రారంభించిన మంత్రి

2 లో


హైదరాబాద్‌లో 'టెక్నిప్ ఎఫ్‌ఎంసీ' మాన్యుఫాక్చరింగ్ ఫెసిలిటీ

2 లో

'కృష్ణా'లో తాత్కాలిక కోటాకు బ్రేక్!

- అపెక్స్ కౌన్సిల్ నిర్ణయం కోసం కేంద్రానికి రిఫర్ చేసిన బోర్డు
- 2023-24లో నీటి అవసరాలు తీర్చే బాధ్యత త్రిసభ్య కమిటీకి అప్పగింత
- 8 ఏళ్లుగా ఏపీ, తెలంగాణకు 66:34 నిష్పత్తిలో కృష్ణా జలాల పంపిణీ
- ఇకపై ఇరు రాష్ట్రాల అవసరాలకు ఎప్పటికప్పుడు కేటాయింపులు
- కృష్ణా బోర్డు 17వ సర్వసభ్య సమావేశంలో కీలక నిర్ణయాలు

5 లో



ఇదండీ సంగతి



విలువ లేని చోట ఎందుకని వెళ్లిపోతున్నారు!

క్లుప్తంగా...

దశాబ్ది ఉత్సవాలపై ఆర్అండ్బీ డాక్యుమెంటరీ

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని, రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి పనులపై డాక్యుమెంటరీ రూపొందించాలని ఆ శాఖ మంత్రి ప్రశాంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈమేరకు శనివారం ఆయన ఆ శాఖ కార్యదర్శి శ్రీనివాసరాజు, ఈఎన్‌సీలు గణపతిరెడ్డి, రవీందర్ రావు, చీఫ్ ఇంజినీర్ సతీశ్ తదితరులతో ఆయన సమీక్షించారు. కొత్త సచివాలయం, అమరుల స్మారక కేంద్రం, అంబేడ్కర్ విగ్రహం, పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్, కొత్త కలెక్టరేట్ భవనాలు, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాలు, డబుల్ రోడ్లు, వివిధ పరిపాలన భవనాలు, వంతెనలు, డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణాలపై ఈ డాక్యుమెంటరీని సిద్ధం చేయాలని పేర్కొన్నారు.

అభివృద్ధిపై వీడియోలు తయారు చేయండి

అధికారులకు మంత్రి సత్యవతి ఆదేశం



సాక్షి, హైదరాబాద్: తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను జూన్ 2 నుంచి 23వ తేదీ వరకు ఘనంగా నిర్వహించాలని మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అధికారులను ఆదేశించారు. తొమ్మిది సంవత్సరాల్లో గిరిజన సంక్షేమ శాఖ, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖలో జరిగిన మార్పులు, అభివృద్ధి కార్యక్రమాలను ఈ వేడుకల ద్వారా ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ మేరకు ఆయా శాఖలు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై వీడియోలు రూపొందించాలన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల నేపథ్యంలో శనివారం మంత్రి సత్యవతి రాథోడ్ గిరిజన సంక్షేమ శాఖ, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. గిరిజన సంక్షేమ శాఖ ద్వారా తండాలు, గిరిజన ప్రాంతాల అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా గర్భిణులకు, చిన్నారులకు అందిస్తున్న పోషకాహార కార్యక్రమాలతో వీడియోలు, డాక్యుమెంటరీలు సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి, తెలంగాణ ఫుడ్స్ చైర్మన్ రాజీవ్ సాగర్, ట్రైకార్ చైర్మన్ రామచంద్రనాయక్, జీసీసీ చైర్మన్ రామావత్ వాల్యా నాయక్, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చోంగ్తు తదితరులు పాల్గొన్నారు.

111 జీవో పరిధిలో భూ బదిలీలపై శ్వేతపత్రం విడుదల చేయాలి

కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి డిమాండ్



సాక్షి, హైదరాబాద్: కేసీఆర్ రెండవసారి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత జరిగిన 111 జీవో పరిధిలో భూ బదిలీలపై శ్వేతపత్రం విడుదల చేయాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకులు ఫామ్‌హౌస్‌లు కట్టుకోవడానికే తెలంగాణ వచ్చినట్టు ఉందని ఆరోపించారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో శనివారం ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వం తీసుకొచ్చిన 111 జీవోతో పేదల కంటే పెద్దలకే ఎక్కువ లాభమని, ఈ 111 జీవోపై ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు. రాష్ట్రాన్ని ఏవిధంగా అమ్మకానికి పెట్టాలో అని సోమేశ్‌కుమార్ ఆలోచిస్తున్నారని, సోమేశ్ అండతోనే 111 జీవోను రద్దు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 111 జీవో పరిధిలోని 84 గ్రామాల్లోని భూముల అమ్మకాలు ఇప్పటికే యాభై శాతం పూర్తయ్యాయని, అవి బడా బాబులు దక్కించుకున్నారని విమర్శించారు. హైదరాబాద్‌లో పైసా ఖర్చు లేకుండా వచ్చే నీళ్లను పక్కన పెట్టి కాళేశ్వరం నుంచి నీళ్ళు తెస్తా అనడం ఎంటో చెప్పాలని ప్రశ్నించారు. జంట జలాశయాలైన హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్‌లను నిర్వీ ర్యం చేయడం క్షమించరాని నేరమన్నారు.


టీజీసీజీటీఏ రాష్ట్ర అధ్యక్షుడిగా భాస్కర్



సాక్షి, హైదరాబాద్: తెలంగాణ గవర్నమెంట్ గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షునిగా (టీజీసీజీటీఏ) డాక్టర్ కె.భాస్కర్ ఎన్నికయ్యారు. టీజీసీజీటీఏలోని పలు పోస్టులకు ఏప్రిల్ 30న ఎన్నికలు జరిగాయి. కానీ, అధ్యక్ష ఎన్నిక ఫలితాన్ని కొన్ని సాంకేతిక కారణాలతో ఎన్నికల అధికారి వాయిదా వేశారు. అన్ని అంశాలు పరిశీలించాక డాక్టర్ భాస్కర్ ఎన్నికైనట్టు ఎన్నికల అధికారి డాక్టర్ డి.విద్యాధర్ శనివారం ప్రకటించారు. భాస్కర్ ప్రస్తుతం సిటీ కాలేజీలో రాజనీతిశాస్త్రంలో సహాయ ఆచార్యులుగా, గతంలో నల్లగొండ జిల్లా అధ్యక్షునిగా, స్టేట్ అసోసియేట్ అధ్యక్షునిగా పనిచేశారు.

వడదెబ్బతో యువతి మృతి


నడిగూడెం: వడదెబ్బకు గురైన ఒక యువతి చికిత్స పొందుతూ శనివారం మృతి చెందింది. సూర్యాపేట జిల్లా నడిగూడెం మండల పరిధిలోని చాకిరాల గ్రామానికి చెందిన కొండ వెంకటరమణ (25) కొద్ది రోజులుగా ఉపాధి పనులకు వెళ్తోంది. ఆమె ఈ నెల 13న వడదెబ్బకు గురై ఇంటి వద్దే చికిత్స పొందుతోంది. పరిస్థితి విషమించడంతో శనివారం కోదాడకు తరలించగా మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.



జనాభాలోనూ గ్రేటరే..!


- 140 దేశాల కన్నా హైదరాబాద్ జనాభా ఎక్కువ
- 1921లో జనాభా 4.05 లక్షలు.. వందేళ్లలో కోటి దాటిన సంఖ్య
- దేశంలోనూ 9 రాష్ట్రాల కంటే ఇక్కడి జనాభానే టాప్


➤ ఏదైనా రాష్ట్రం జనాభా అంటే కోట్లలో.. జిల్లా జనాభా అంటే లక్షల్లో ఉంటుందనేది మామూలే. కానీ మన గ్రేటర్ హైదరాబాద్ నగర జనాభా లక్షలనే కాదు.. కోటిని కూడా దాటేసింది. ఐక్యరాజ్యసమితి జనాభా విభాగం అంచనా మేరకు గ్రేటర్ హైదరాబాద్ జనాభా ప్రస్తుతం 1.05 కోట్లుగా ఉంది. ఈ సంవత్సరం చివరినాటికి ఇది 1.08 కోట్లకు చేరనుంది. దేశంలో జనాభా లెక్కల గణాంకాల మేరకు.. వందేళ్ల క్రితం అంటే 1921లో హైదరాబాద్ జనాభా 4.05 లక్షలు. 2011 నాటి లెక్కల మేరకు హైదరాబాద్ జిల్లా జనాభా 67.31 లక్షలకు చేరింది. కరోనా కారణంగా 2021లో జనగణన నిర్వహించలేదు. అయినా సుమారు 82 లక్షలుగా ఉంటుందని అంచనా వేశారు. అదే గ్రేటర్ హైదరాబాద్ పరిధి మొత్తం తీసుకుంటే జన సంఖ్య కోటికి పైనే ఉంటుందని తేల్చారు. - సాక్షి, హైదరాబాద్



దేశాలు, రాష్ట్రాల కంటే జనాభా ఎక్కువ..

హైదరాబాద్ జనాభా దాదాపు 140 దేశాల కంటే ఎక్కువ. చాలా దేశాల జనాభా కోటికి లోపు ఉండటం గమనార్హం. ఐక్యరాజ్యసమితి జనాభా విభాగం లెక్కల మేరకు 2020లో కోటి కంటే తక్కువ జనాభా ఉన్న దేశాలు ఎన్నో ఉన్నాయి. వాటిలో 90 లక్షలపైన కోటి లోపు జనాభా ఉన్న దేశాలు ఆరు ఉన్నాయి. లక్ష జనాభా కంటే తక్కువగా జనాభా దేశాలు 35 ఉన్నాయి. మన దేశానికి వస్తే.. పలు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల కంటే కూడా హైదరాబాద్ జనాభాయే ఎక్కువ.





90 లక్షలపైన, కోటి లోపు జనాభా ఉన్న దేశాలివీ... (జనాభా లక్షల్లో)

హోండూరస్	99.04
యూఏఈ	98.90
హంగరీ	96.60
తజకిస్థాన్	95.37
బెలారస్	94.49
ఆస్ట్రియా	90.06

లక్షలోపు జనాభా విభాగంలో టాప్ ఐదు దేశాలివీ..

దేశం	జనాభా
సీషెల్స్	98,347
ఆంటిగ్వా అండ్ బార్బుడా	97,929
ఐల్ ఆఫ్ మ్యాన్	85,033
ఆండోరా	77,265
డొమినికా	71,981

హైదరాబాద్ కంటే తక్కువ జనాభా ఉన్న కేంద్రపాలిత ప్రాంతాలు..(లక్షల్లో)

పుదుచ్చేరి	15.71
చండీగఢ్	12.00
దాద్రా అండ్ నగర్ హవేలి, డామన్, డయ్యూ	10.77
అండమాన్ నికోబార్	4.00
లడఖ్	2.98
లక్షద్వీప్	68 వేలు మాత్రమే

(2022 నాటి అంచనా మేరకు..)

పల్లె పల్లెనా దశాబ్ది ఉత్సవాలు

▶ మొదటి పేజీ తరువాయి

నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు.

ఇదో గొప్ప సందర్భం

దశాబ్ది ఉత్సవాలు తెలంగాణ చరిత్రలో గొప్ప సందర్భమని సీఎం కేసీఆర్ చెప్పారు. ఒకనాడు అనేక అవమానాలకు, అపోహలకు గురైన తెలంగాణ నేడు అత్యద్భుతంగా వెలుగొందుతోందని.. విద్యుత్, వ్యవసాయం, సాగునీరు సహా ప్రతి రంగంలో దేశానికే ఆదర్శంగా ప్రగతిని నమోదు చేసుకుంటూ పోతోందని పేర్కొన్నారు. స్వయంపాలన ఫలాలు ప్రజలకు అందుతున్నాయన్నారు. 'ఒకనాడు కరెంటు కోతలతో కారు చీకట్లలో మగ్గిన తెలంగాణ నేడు వెలుగులు విరజిమ్ముతోంది. 24 గంటల విద్యుత్‌ను రైతాంగానికి ఉచితంగా అందిస్తున్నాం. ఇదే తరహాలో పటిష్టపరిచిన వ్యవసాయం, సంక్షేమం, సాగునీరు, తాగునీరు, విద్య, వైద్యం ప్రతి రంగంలో అభివృద్ధి సాధించాం. ఎంతగానో కష్టపడితే తప్ప ఇవన్నీ సాధ్యం కాలేదు. ఈ అభివృద్ధిని పేరుపేరునా ప్రసార మాధ్యమాలు, ఇతర మార్గాల ద్వారా ప్రజలకు చేరవేయాలి. స్వరాష్ట్ర సాధన ఫలాలను అనుభవిస్తున్న తెలంగాణ ప్రజలతో ఈ 3 వారాలపాటు మమేకం కావాలి. వారి భాగస్వామ్యంతో పల్లె నుంచి పట్నం దాకా దశాబ్ది ఉత్సవాలను ఆటపాటలతో పండుగ వాతావరణంలో జరుపుకోవాలి' అని కేసీఆర్ సూచించారు.

సచివాలయంలో ఏర్పాట్లు

జూన్ 2న దశాబ్ది ఉత్సవాల ప్రారంభోత్సవాన్ని సచివాలయంలో నిర్వహించాలని నిర్ణయించిన నేపథ్యంలో.. వేదిక ఏర్పాటు, పోలీసుల గౌరవ వందనం స్వీకరణ, జాతీయ జెండా ఆవిష్కరణ తదితర ఏర్పాట్లపై సీఎం కేసీఆర్ చర్చించారు. ఆహ్వానితులకు పార్కింగ్ సౌకర్యం, అతిథులకు 'హైటీ' ఏర్పాటు వంటివి ఎక్కడ, ఎలా నిర్వహించాలనే దానిపై అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అన్ని జిల్లాలు, అన్ని నియోజకవర్గాలతోపాటు గ్రామ స్థాయి వరకు 21 రోజుల పాటు నిర్వహించ తలపెట్టిన కార్యక్రమాలపై పలు సూచనలు చేశారు.



దశాబ్ది ఉత్సవాల ఉన్నతస్థాయి సమీక్షలో మాట్లాడుతున్న సీఎం కేసీఆర్

తెలంగాణ రాకుంటే పంట పండేదా?

కేసీఆర్ రైతు విలువ పెంచితే.. మీరు భూమి విలువ పెంచారు: మంత్రి హరీశ్‌రావు



నంగునూరు(సిద్దిపేట): చంద్రశేఖర్‌రావు లేకుంటే తెలంగాణ వచ్చేదా...తెలంగాణ రాకుంటే పంట పండేదా అని సీఎం కేసీఆర్‌ను, బీఆర్ఎస్ సర్కారును ఉద్దేశించి రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. శనివారం తిమ్మాయిపల్లి, బాషాగూడెం గ్రామాల్లో అభివృద్ధి పనులను ప్రారంభించిన అనంతరం తిమ్మాయిపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాళేశ్వరం నీళ్లను కాల్వల ద్వారా గ్రామాలకు మళ్లించడంతో రాష్ట్రం ధాన్యాగారంగా మారిందన్నారు. కేసీఆర్ నీళ్లిచ్చి రైతు విలువ పెంచితే...రైతులు భూమి విలువ పెంచారని, దీంతో ఎకరం రూ.50 లక్షలు పలుకుతుందన్నారు. కాంగ్రెస్ పాలనలో కాలే మోటార్లు, పేలే ట్రాన్స్‌ఫార్మర్లు ఉండేవని, నాటి, నేటి పరిస్థితులకు తేడా గమనించాలని చెప్పారు. ఏపీ, ఛత్తీస్‌గఢ్‌లో ప్రభుత్వం ఒడ్లు కొనకుంటే అక్కడ రైతులు ఇక్కడికి తెచ్చి అమ్ముకుంటున్నారని అన్నారు. ప్రతీ ఇంటికి తాగునీరు, సీసీ రోడ్లు, అర్హులకు పింఛన్లు, రైతుబంధు, బీమా, కల్యాణ లక్ష్మి, సాగునీరు, కుల సంఘాలు, ఆలయాలకు నిధులు ఇచ్చామని పేర్కొన్నారు. అభివృద్ధికి ఆమడ దూరంగా ఉండే పల్లెల్లో అన్ని వసతులు కల్పించామని, తిన్న రేవును తలవాలని అన్నారు.

ఘనంగా ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు

- సినీ రాజకీయాల్లో చెరగని ముద్ర
- కొనియాడిన సీపీఎం, సీపీఐ జాతీయ నేతలు ఏచూరి, డి.రాజా, హరియాణా గవర్నర్ దత్తాత్రేయ, చంద్రబాబు, ఇతర సినీ ప్రముఖులు



ఎన్టీఆర్ శకపురుషుడు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దత్తాత్రేయ. చిత్రంలో బాలకృష్ణ, కూనంనేని, ఆదిశేషగిరిరావు, కాసాని, వెంకటేశ్, చంద్రబాబు, ఏచూరి, జయప్రద, జయసుధ, రాంచరణ్, పురంధేశ్వరి, డి.రాజా, ప్రభ

సాక్షి, హైదరాబాద్: ఎన్టీఆర్ తెలుగు ప్రజలు గర్వించదగ్గ నటుడుగానే కాకుండా దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారని సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అన్నారు. జాతీయ స్థాయిలో విపక్షాలను ఏకం చేసి నేషనల్ ఫ్రంట్ చైర్మన్‌గా వ్యవహరించారని గుర్తు చేశారు. తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు శత జయంతి వేడుకలు హైదరాబాద్‌లో ఘనంగా జరిగాయి. కైత్లాపూర్ మైదానంలో శనివారం జరిగిన ఈ వేడుకల్లో నందమూరి కుటుంబసభ్యులు, సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏచూరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారాల్లో కేంద్రం జోక్యాన్ని వ్యతిరేకించి ఫెడరల్ స్ఫూర్తిని చాటిన నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఆయన కారణంగానే కేంద్ర ప్రభుత్వం సర్కారియా కమిషన్‌ను ఏర్పాటు చేసిందన్నారు. సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా మాట్లాడుతూ దేశం గర్వించ దగ్గ అద్భుత నటుడు, గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ప్రాంతీయ పార్టీని జాతీయ స్థాయిలో నిలిపిన ఎన్టీఆర్ ఢిల్లీ రాజకీయాల్లో కీలకంగా నిలిచారని గుర్తు చేశారు.

అంబేడ్కర్‌కు భారతరత్న ఇప్పించింది ఎన్టీఆరే: చంద్రబాబు

చంద్రబాబు మాట్లాడుతూ ఎన్టీఆర్‌కు భారతరత్న ఇచ్చేంత వరకు పోరాడుతామని, సాధిస్తామని అన్నారు. నేషనల్ ఫ్రంట్ చైర్మన్‌గా ఉన్నప్పుడు అంబేడ్కర్‌కు భారత రత్న అవార్డు ఎన్టీఆరే ప్రకటింపజేశారని తెలిపారు. ఈ నెల 28న ఎన్టీఆర్ శత జయంతి సందర్భంగా ప్రతి ఇంట్లో ఆయనకు నివాళి అర్పించాలని విజ్ఞప్తి చేశారు. వచ్చే ఎన్టీఆర్ జయంతి లోపు హైదరాబాద్ పరిసరాల్లో వంద అడుగుల ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని శతజయంతి ఉత్సవ కమిటీ సంకల్పించిందని, అందుకు అందరూ సహకరించాలని కోరారు. ఎన్టీఆర్ కుటుంబసభ్యులు బాలకృష్ణ, దగ్గుబాటి వెంకటేశ్వరరావు, కేంద్ర మాజీ మంత్రి పురంధేశ్వరి, నారా భువనేశ్వరి, లోకేశ్వరి, వసుంధర, బ్రాహ్మణి, దేవాన్ష్, సినీ ప్రముఖులు వెంకటేశ్, జయప్రద, జయసుధ, ప్రభ, మురళీ మోహన్, రామ్ చరణ్, బాబూమోహన్, ఆర్.నారాయణ మూర్తి, అల్లు అరవింద్, అశ్వినీదత్, ఘట్టమనేని ఆదిశేషగిరిరావు, అనిల్ రావిపూడి, శ్రీలీల, నాగ చైతన్య, సుమంత్, సిద్ధు జొన్నలగడ్డ, అడివి శేష్‌తో పాటు కన్నడ నటుడు శివరాజ్‌కుమార్, టీడీపీ నేతలు జనార్దన్ రావు, కాసాని జ్ఞానేశ్వర్, రావుల చంద్రశేఖర్ రెడ్డి ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

తెలుగువారి హృదయాలను గెలిచారు: దత్తాత్రేయ

హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ ప్రపంచంలోని తెలుగువారి హృదయాలను గెలుచుకున్న నాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు. ఎన్టీఆర్ శకపురుషుడు పుస్తకాన్ని ఆవిష్కరించిన దత్తాత్రేయ మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ తెలంగాణలో పటేల్ , పట్వారీ వ్యవస్థను రద్దు చేసి, పెత్తందారీ వ్యవస్థకు చరమగీతం పాడారన్నారు. 2 రూపాయలకు కిలో బియ్యం, పేదలకు ఇళ్లు, మండల వ్యవస్థ ద్వారా అధికార వికేంద్రీకరణ వంటి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారని గుర్తు చేశారు. నటుడు ఆర్. నారాయణమూర్తి మాట్లాడుతూ ఎన్టీఆర్‌కి భారతరత్న అవార్డు కోసం చంద్రబాబు సెంట్రల్‌తో కొట్లాడాలని కోరారు. ఈ సందర్భంగా జై ఎన్టీఆర్ వెబ్‌సైట్‌ను టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ప్రారంభించారు.



టెక్నిప్ ఎఫ్ఎంసీ కంపెనీ ప్రతినిధులతో మంత్రి కేటీఆర్. చిత్రంలో జయేశ్ రంజన్ తదితరులు

హైదరాబాద్‌లో 'టెక్నిప్ ఎఫ్ఎంసీ' మాన్యుఫాక్చరింగ్ ఫెసిలిటీ

- ఏర్పాటుకు ముందుకొచ్చిన కంపెనీ.. అమెరికాలో మంత్రి కేటీఆర్ బృందంతో భేటీ
- సాఫ్ట్‌వేర్ డెలివరీ సెంటర్, మరో తయారీ కేంద్రం కూడా..
- రూ.1,250 కోట్లతో మొదలై రూ.5,400 కోట్ల ఎగుమతులు లక్ష్యంగా ప్రణాళిక
- 3,500 మందికి కొత్తగా ఉద్యోగాలు వస్తాయని వెల్లడి

సాక్షి, హైదరాబాద్: సాంప్రదాయ, పునరుత్పాదక ఇంధన రంగంలో అంతర్జాతీయంగా పేరొందిన ఫ్రెంచ్-అమెరికన్ ఆయిల్, గ్యాస్ దిగ్గజ కంపెనీ 'టెక్నిప్ ఎఫ్ఎంసీ' తమ అంతర్జాతీయ కార్యకలాపాలకు హైదరాబాద్‌ను కీలక కేంద్రంగా ఎంచుకుంది. అమెరికా పర్యటనలో ఉన్న ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్‌తో 'టెక్నిప్ ఎఫ్ఎంసీ' కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఆండ్రస్ డాల్, ఇండియా హెడ్-మేనేజింగ్ డైరెక్టర్ హాసిలా తివారీ నేతృత్వంలోని ఉన్నతస్థాయి బృందం భేటీ అయింది.

మరో తయారీ కేంద్రం కూడా..

తమ సాఫ్ట్‌వేర్ గ్లోబల్ డెలివరీ సెంటర్‌తోపాటు ప్రెసిషన్ ఇంజనీరింగ్ మాన్యుఫాక్చరింగ్ ఫెసిలిటీని హైదరాబాద్‌లో ప్రారంభించాలని 'టెక్నిప్ ఎఫ్ఎంసీ' నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్‌లో తమ కార్యకలాపాల ద్వారా కొత్తగా 3,500 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపింది. హైదరాబాద్ కేంద్రంగా తొలి విడతలో రూ.1,250 కోట్లు, తర్వాతి దశల్లో రూ.5,400 కోట్ల మేర ఎగుమతులు చేస్తామంది. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన మరో తయారీ కేంద్రాన్ని కూడా హైదరాబాద్‌లోని ఏర్పాటు చేస్తామని.. తద్వారా వచ్చే ఐదేళ్లలో మరో వెయ్యి మందికి ఉద్యోగాలు లభిస్తాయని టెక్నిప్ ఎఫ్ఎంసీ బృందం ప్రకటించింది.

40 దేశాల్లో కార్యకలాపాలు

ఎఫ్ఎంసీ టెక్నాలజీస్, టెక్నిప్ సంస్థల విలీనంతో ఏర్పడిన 'టెక్నిప్ ఎఫ్ఎంసీ' సంస్థ ప్రపంచవ్యాప్తంగా 40కిపైగా దేశాల్లో సుమారు 30 వేల మంది ఉద్యోగులతో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. విద్యుత్ ప్రాజెక్టులు, టెక్నాలజీ, సేవా రంగాల్లో పేరొందిన ఈ సంస్థ.. గ్రీన్‌హౌస్ గ్యాస్ తొలగింపు, పునరుత్పాదక ఇంధన తయారీ, హైడ్రోజన్ ఆధారిత ఇంధనోత్పత్తి ఆవిష్కరణ రంగాల్లో కృషి చేస్తోంది. భేటీలో ఐటీ శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్, పెట్టుబడుల ప్రోత్సాహక విభాగం ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, చీఫ్ రిలేషన్స్ ఆఫీసర్ అమర్‌నాథ్‌రెడ్డి, ఏరోస్పేస్, డిఫెన్స్ విభాగం డైరెక్టర్ ప్రవీణ్ పాల్గొన్నారు.

తెలంగాణలో అలియంట్ విస్తరణ.. కొత్తగా 9 వేల ఉద్యోగాలు

- బ్యాంకింగ్, ఫైనాన్స్, బీమా రంగంలో సేవలు అందిస్తున్న కంపెనీ
- అమెరికాలో కేటీఆర్‌తో అలియంట్ ప్రతినిధుల బృందం భేటీ
- ప్రపంచ తెలుగు ఐటీ మండలి 'సైస్కోరర్'ను ప్రారంభించిన మంత్రి

సాక్షి, హైదరాబాద్: ప్రపంచంలోని అగ్రశ్రేణి కన్సల్టింగ్, ఫైనాన్షియల్ సంస్థ 'అలియంట్'.. తెలంగాణలో తమ విస్తరణ ప్రణాళికల్లో భాగంగా బ్యాంకింగ్, బీమా రంగాల్లో కొత్తగా 9 వేల ఉద్యోగాలను కల్పిస్తామని ప్రకటించింది. అమెరికా పర్యటనలో ఉన్న ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీ రామారావుతో 'అలియంట్' సీఈఓ ధవల్ జాదవ్ హ్యూస్టన్‌లోని తమ కార్యాలయంలో భేటీ అయ్యారు. 2020లో హైదరాబాద్‌లో కార్యకలాపాలు ప్రారంభించిన అలియంట్ గ్రూప్‌కు ప్రస్తుతం వెయ్యి మంది ఉద్యోగులు ఉన్నారని.. తాజా విస్తరణ ప్రణాళికతో హైదరాబాద్‌లో అలియంట్ ఉద్యోగుల సంఖ్య పది వేలకు చేరుతుందని ధవల్ జాదవ్ మంత్రి కేటీఆర్‌కు వివరించారు. తెలంగాణ ప్రభుత్వ సహకారంతో హైదరాబాద్‌లో తమ కంపెనీ విజయవంతంగా కొనసాగుతోందన్నారు. అలియంట్ విస్తరణ ద్వారా ట్యాక్స్, అకౌంటింగ్, ఆడిట్, సర్వీసెస్, ఐటీ టెక్నాలజీ రంగాల్లోని యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఈ సందర్భంగా కేటీఆర్ వ్యాఖ్యానించారు. బ్యాంకింగ్, ఫైనాన్స్, బీమా రంగాలకు హైదరాబాద్ కీలక గమ్యస్థానంగా మారుతుందనే అంశం అలియంట్ ప్రకటనతో మరోసారి రుజువైందన్నారు.

ప్రపంచ తెలుగు ఐటీ మండలి 'సైస్కోరర్'

ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు టెక్నోక్రాట్లను ఏకతాటిపైకి తెచ్చేందుకు ఏర్పాటైన ప్రపంచ తెలుగు ఐటీ మండలి (డబ్ల్యూటీఐటీసీ) 'సైస్కోరర్'ను మంత్రి కేటీఆర్ వాషింగ్టన్ డీసీలో ప్రారంభించారు. ప్రపంచ తెలుగు ఐటీ మండలి ఏర్పాటు ఉద్దేశాన్ని వివరించేందుకు ఈ 'సైస్కోరర్' ప్రపంచంలోని అన్ని దేశాల్లో పర్యటించనుంది. ప్రపంచంలోని తెలుగు ఐటీ సంస్థలకు వేదికగా నిలిచి రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధి కోసం కృషి చేయడం లక్ష్యంగా ప్రపంచ తెలుగు సాంకేతిక సమాచార మండలిని ఏర్పాటు చేసినట్టు సంస్థ చైర్మన్ సందీప్ కుమార్ మక్తాల వెల్లడించారు. ప్రపంచంలోని తెలుగు ఐటీ సంస్థలను మాతృభూమి అభివృద్ధిలో భాగస్వాములను చేసేందుకు 'ఫ్లయింగ్ హై విత్ డబ్ల్యూటీఐటీసీ' అనే నినాదంతో తమ సంస్థ పనిచేస్తుందన్నారు. తెలుగు రాష్ట్రాల్లోకి పెట్టుబడులు తీసుకురావడం, ఎంట్రప్రెన్యూర్‌షిప్, స్టార్టప్‌లను ప్రోత్సహించడం, వివిధ భాగస్వామ్యపక్షాల మధ్య సమన్వయం కోసం కృషి చేస్తామన్నారు. ఇప్పటికే మలేసియా, సింగపూర్, యూఏఈ, ఒమన్, కెనడా, మెక్సికో దేశాల్లో పర్యటించామని.. అమెరికాలోని షికాగో, డాలస్, వాషింగ్టన్ డీసీ, ఆస్టిన్, శాన్ ఆంటానియో, ఎస్ఎఫ్ఓ, సిలికాన్ వ్యాలీలోనూ తమ బృందం పర్యటనలు ఉంటాయన్నారు. సింగపూర్‌లో ఆగస్టు 5, 6 తేదీల్లో 'ప్రపంచ తెలుగు ఐటీ మహాసభ' నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

తుంగతుర్తి ఎమ్మెల్యే అక్రమాలపై విచారణ జరిపించాలి

మాదిగ నవనిర్మాణ సమితి డిమాండ్



ప్లకార్డులు ప్రదర్శిస్తున్న సమితి సభ్యులు

పంజగుట్ట (హైదరాబాద్): ముఖ్యమంత్రి కేసీఆర్ దళితుల జీవితాల్లో వెలుగు నింపేందుకు తీసుకువచ్చిన దళితబంధు పథకం కొంతమందికి బంగారు బాతులా మారిందని మాదిగ నవనిర్మాణ సమితి అధ్యక్షుడు పాల్వాయి నగేశ్ అన్నారు. కేవలం తుంగతుర్తి నియోజకవర్గంలోనే దళితబంధు పథకంలో రూ.100 కోట్ల అవినీతి జరిగిందని, దీనికి ప్రధాన పాత్రధారి ఎమ్మెల్యే గ్యాదరి కిశోర్ కుమార్ అని, ఆయనను వెంటనే పదవినుంచి తప్పించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే అవినీతి, అక్రమాలు, హత్యా రాజకీయాలపై సీబీఐ, ఈడీ విచారణ జరిపించాలని కోరారు. ఆయన చేసే అవినీతిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లేందుకు మోకాళ్లపై ప్రగతిభవన్ వెళతామన్నారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గడ్డ యాదయ్యతో కలసి ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దళితబంధు పథకం దళారులపాలిట కల్పవృక్షంలా మారిందన్నారు. ఈ పథకం ద్వారా వస్తున్న రూ. 10 లక్షల్లో లబ్ధిదారులకు రూ. 5 లక్షలు కూడా అందడం లేదని ఆరోపించారు. చాలా చోట్ల ఎమ్మెల్యే నేతృత్వంలో నిరక్షరాస్యులు, నిరుపేదల పేరుపై దళితబంధు మంజూరు చేయించి వారికి రూ. 10 వేల నుంచి రూ. 20 వేలు ఇచ్చిన ఘటనలు ఉన్నాయన్నారు. జీఎస్టీ పేరు మీద ఎమ్మెల్యే కమీషన్‌తో పాటు, అదనంగా డబ్బులు ఇస్తేనే చెక్కులు ఇస్తామని హుకుం జారీ చేస్తున్నారని మండిపడ్డారు.

నేడు అక్కడక్కడా తేలికపాటి వానలు

సాక్షి, హైదరాబాద్: పశ్చిమ బిహార్ నుంచి ఛత్తీస్‌గఢ్ మీదుగా తెలంగాణ వరకు ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. దీని ప్రభావంతో ఆదివారం రాష్ట్రంలో అక్కడక్కడా తేలికపాటి వానలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. కొన్నిచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కూడా పడొచ్చని చెప్పింది. ఆది, సోమవారాల్లో రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు సాధారణ స్థితిలోనే నమోదవుతాయని వివరించింది. హైదరాబాద్ పరిసరాల్లో గరిష్ట ఉష్ణోగ్రత 39–42 డిగ్రీల వరకు నమోదు కానున్నట్లు అంచనా వేసింది.

శనివారం రాష్ట్రంలో అత్యధిక ఉష్ణోగ్రత నమోదైన ప్రాంతాలు

ప్రాంతం	జిల్లా	గరిష్ట ఉష్ణోగ్రత
మహదేవ్‌పూర్	జయశంకర్	45.0
వెంపల్లి	నిజామాబాద్	44.8
దోంగ్లీ	కామారెడ్డి	44.7
కేరమెరి	ఆసిఫాబాద్	44.7
చిట్యాల	సిద్దిపేట్	44.4

రాష్ట్రంలోని ప్రధాన కేంద్రాల్లో నమోదైన గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలు (సెల్సియస్‌లో)

కేంద్రం	గరిష్టం	కనిష్టం	కేంద్రం	గరిష్టం	కనిష్టం
ఆదిలాబాద్	42.8	25.2	నల్లగొండ	40.5	24.4
నిజామాబాద్	42.2	28.3	హనుమకొండ	40.0	29.5
రామగుండం	41.2	29.0	హైదరాబాద్	39.7	27.4
ఖమ్మం	41.0	29.4	హకీంపేట్	39.5	25.8
మెదక్	41.0	25.0	దుండిగల్	39.5	24.8
మహబూబ్‌నగర్	40.9	28.5	భద్రాచలం	39.0	25.0

క్లుప్తంగా...

బీజేపీని బొంద పెట్టడమే మా లక్ష్యం: తమ్మినేని



మునుగోడు: దేశంలో మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ, దేశ సంపదని సంపన్న వర్గాలకు కట్టబెడుతున్న బీజేపీని బొంద పెట్టడమే సీపీఎం ప్రధాన లక్ష్యమని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. నల్లగొండ జిల్లా మునుగోడు మండలం కల్వకుంట్లలో ఆ గ్రామ మాజీ సర్పంచ్ బొందు నర్సింహ స్మారకార్థం ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయ భవనాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో తమ్మినేని మాట్లాడుతూ వీఆర్ఏలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించినట్టే ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు, వీబీకేలని, జూనియర్ పంచాయతీ కార్యదర్శులని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో సీపీఎం నల్లగొండ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండా శ్రీశైలం పాల్గొన్నారు.

నేడు ఖమ్మంలో పొంగులేటి ఆత్మీయ భేటీ

హాజరుకానున్న మాజీ మంత్రి జూపల్లి, ప్రొఫెసర్ కోదండరాం



సాక్షి ప్రతినిధి, ఖమ్మం: మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళనాలు చివరిదశకొచ్చాయి. ఉమ్మడి జిల్లాలోని తొమ్మిది నియోజకవర్గాల్లో ఇప్పటికే పూర్తికాగా, ఖమ్మం నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరగనుంది. ఆ తర్వాత ప్రజాక్షేత్రంలోకి వెళ్లేలా పాదయాత్రకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. కాగా, ఖమ్మంలో జరిగే సమ్మేళనానికి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావుతోపాటు టీజేఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం, హైదరాబాద్‌కు చెందిన రఘునాథ్ యాదవ్ హాజరు కానున్నారు. కొత్తగూడెంలో జరిగిన ఆత్మీయ భేటీకి జూపల్లి హాజరుకాగా, ఖమ్మం సభకు ఆయనతో పాటు కోదండరాం కూడా రానున్నారు. కర్ణాటక ఎన్నికల ఫలితాల తర్వాత ఏ పార్టీలోకి వెళ్లాలనే నిర్ణయం పొంగులేటి తీసుకుంటారని ప్రచారం జరిగింది. అక్కడ కాంగ్రెస్ విజయం సాధించడంతో ఆయన కాంగ్రెస్‌లోకే వెళ్తారనే ప్రచారం ఊపందుకుంది. బీజేపీ అగ్రనేతలు కూడా రాష్ట్ర నేతలను ఢిల్లీకి పిలిపించి చేరికలపై చర్చించారన్న ప్రచారంతో పొంగులేటి నిర్ణయం కోసం ఆయన అనుచరులు ఎదురుచూస్తున్నారు.

బీజేపీని ఎవరూ వీడటం లేదు

మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి



సాక్షి, హైదరాబాద్: తనతో పాటు ఇతర నేతలెవరూ పార్టీ మారట్లేదని బీజేపీ నేత, మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి స్పష్టంచేశారు. బీజేపీ అంత లౌకిక పార్టీ మరొకటి లేదన్నారు. కాంగ్రెస్‌లోకి రావాలంటూ టీపీసీసీ చీఫ్ రేవంత్ కోరినా రేవంత్‌నే బీజేపీలోకి ఆహ్వానిస్తున్నానని తెలిపారు. మార్పు అంటే అధ్యక్షుడిని మార్చడం ఒకటే కాదని, బండి సంజయ్‌ని మార్చాలనేది తమ ప్రధాన డిమాండ్ కాదని కొండా విశ్వేశ్వర్‌రెడ్డి వెల్లడించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఢిల్లీలో అమిత్‌షాను కలసి పార్టీకి సంబంధించిన అంశాలను చర్చించినట్టు తెలిపారు. తాను చేసిన వ్యాఖ్యలను మీడియా వక్రీకరించిందని (సాక్షి కాదు) చెప్పారు. కేసీఆర్ సర్కార్‌పై ప్రజల్లో వ్యతిరేకత ఉందని, కేసీఆర్‌ను బీజేపీనే గద్దె దింపగలదని ప్రజలు నమ్ముతున్నారన్నారు.

రైతులపై చిత్తశుద్ధి ఉంటే వారికి టికెట్లు ఇవ్వండి

వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిల డిమాండ్



సాక్షి, హైదరాబాద్: రైతులు అసెంబ్లీకి పోవాలంటూ మహారాష్ట్రలో గప్పాలు కొడుతున్న సీఎం కేసీఆర్‌కు రైతులపట్ల చిత్తశుద్ధి ఉంటే వచ్చే ఎన్నికల్లో 119 స్థానాల్లో రైతులకే టికెట్లు ఇవ్వాలని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. తెలంగాణలో రైతు సమాధులపై దాష్టీక పాలన నడుపుతున్న కేసీఆర్ ఇప్పుడు మహారాష్ట్ర రైతులను ముంచే పనిలో పడ్డారని మండిపడ్డారు. కేసీఆర్ చెప్పే తెలంగాణ మోడల్ అంటే.. తొమ్మిదేళ్లలో 9 వేల మంది రైతులు ఆత్మహత్య చేసుకోవడమా అని శనివారం ఓ ప్రకటనలో ప్రశ్నించారు. మాట తప్పితే తల నరుక్కునే కేసీఆర్‌కు.. దళిత రైతును సీఎం చేసే దమ్ముందా అని ఎద్దేవా చేశారు.

రేపు బీసీల రాజకీయ చైతన్య సదస్సు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీసీలను రాజకీయంగా చైతన్యపరిచేందుకు ఈనెల 22న హైదరాబాద్‌లో బీసీల రాజకీయ చైతన్య సదస్సు నిర్వహించనున్నట్టు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సదస్సుకు ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, జాతీయ బీసీ కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య, ఏపీ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేశన శంకరరావు హాజరవుతారని వివరించారు.

ఎన్నికల కదనరంగంలోకి దూకేందుకు...



రేపు కాంగ్రెస్ పార్టీ కీలక భేటీ

బీఆర్ఎస్‌ను ఎదుర్కొనే అంశమే ఎజెండాగా టీపీసీసీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం

హాజరుకానున్న ఠాక్రే, రేవంత్, ఉత్తమ్, పీఏసీ సభ్యులు, ఆఫీస్ బేరర్లు, జిల్లా అధ్యక్షులు

- డిక్లరేషన్లపై నేతల సూచనలు తీసుకోనున్న పార్టీ నాయకత్వం
- మండల కమిటీల ఏర్పాటుపై దిశానిర్దేశం... త్వరలోనే నాలుగు ప్రత్యేక కమిటీల ఏర్పాటు

సాక్షి, హైదరాబాద్: అసెంబ్లీ ఎన్నికల కదనరంగంలోకి దూకేందుకు కాంగ్రెస్ పార్టీ సంసిద్ధమవుతోంది. పొరుగు రాష్ట్రమైన కర్ణాటకలో సాధించిన ఘన విజయం స్ఫూర్తితో తెలంగాణలోనూ గెలుపే ధ్యేయంగా ముందుకెళ్తోంది. అందులోభాగంగా సోమవారం గాంధీభవన్‌లో కీలక సమావేశం జరగనుంది. ఈ ఏడాది నవంబర్ లేదా డిసెంబర్‌లో జరుగుతాయని భావిస్తున్న అసెంబ్లీ పోరులో బీఆర్ఎస్‌ను ఎలా ఎదుర్కోవాలన్న అంశమే ప్రధాన ఎజెండాగా ఈ సమావేశం నిర్వహిస్తోంది. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మధ్యాహ్నం 3 గంటల నుంచి జరగనున్న ఈ విస్తృతస్థాయి సమావేశానికి రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే, ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు, రాష్ట్ర కార్యవర్గం, జిల్లా పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల చైర్మన్లు కలిపి 300 మందికి పైగా నాయకులు హాజరుకానున్నారు. ఈ సమావేశంలో రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిణామాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించి నిర్ణయాలు తీసుకోనున్నారు.

డిక్లరేషన్లపై చర్చ

రానున్న ఎన్నికల కోసం వివిధ వర్గాలను ఆకట్టుకునేందుకు టీపీసీసీ ఆధ్వర్యంలో డిక్లరేషన్లు చేస్తున్నారు. అందులోభాగంగా గత ఏడాది వరంగల్‌లో జరిగిన రైతు గర్జన సభలో రైతు డిక్లరేషన్‌ను ప్రకటించగా, ఈ నెల 8న ప్రియాంకా గాంధీ సమక్షంలో జరిగిన యువ సంఘర్షణ సభలో యూత్ డిక్లరేషన్‌ను ప్రకటించారు. ఈ రెండు డిక్లరేషన్ల పట్ల ప్రజల్లో సానుకూల దృక్పథం వచ్చిందన్న అంచనాతో మరో నాలుగైదు డిక్లరేషన్లను ప్రకటించేందుకు టీపీసీసీ సిద్ధమవుతోంది. ముఖ్యంగా బీసీ, మహిళా డిక్లరేషన్లపై దృష్టి సారించింది. వచ్చే నెల్లో ఈ రెండు డిక్లరేషన్లను ప్రకటించే అవకాశముంది. ఈ నేపథ్యంలో ఆయా డిక్లరేషన్లలో పొందుపర్చాల్సిన అంశాలతోపాటు ఇవాల్సిన హామీలపై ఈ సమావేశంలో నేతల నుంచి సూచనలు తీసుకోనున్నారు. రాష్ట్రంలో తాజాగా నెలకొన్న రాజకీయ పరిస్థితుల్లో బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా మరింత దూకుడుగా ముందుకెళ్లే అంశంలో భవిష్యత్ కార్యాచరణ గురించి కూడా చర్చించనున్నారు. అదే విధంగా ఎన్నికల కోసం పార్టీ యంత్రాంగాన్ని సిద్ధం చేసుకోవడంలో భాగంగా మండల కమిటీల ఏర్పాటు ప్రారంభమైనప్పటికీ చాలా మండలాల్లో ఇంకా ఓ కొలిక్కి రాలేదు. ఈ మండల కమిటీల ఏర్పాటు కోసం కూడా నేతలకు దిశానిర్దేశం చేయనున్నట్టు గాంధీభవన్ వర్గాలు తెలిపాయి.

కొత్త కమిటీలు కూడా..

పార్టీ కేడర్‌ను, నాయకులను సమన్వయం చేసేందుకు నాలుగైదు కొత్త కమిటీలను ఏర్పాటు చేయాలని టీపీసీసీ భావిస్తోంది. ఈ కమిటీలు ఎన్నికలు పూర్తయ్యేంతవరకు క్రియాశీలంగా పనిచేస్తాయని, ఎన్నికల రూట్‌మ్యాప్‌ను సమన్వయపర్చేందుకే వీటిని ఏర్పాటు చేస్తున్నారనే చర్చ గాంధీ భవన్ వర్గాల్లో జరుగుతోంది. మాజీ మంత్రులు జీవన్‌రెడ్డి, పొన్నాల లక్ష్మయ్య, శ్రీధర్‌బాబు తదితరులకు ఈ కమిటీల బాధ్యతలు అప్పగించి, ప్రతి కమిటీలో నలుగురైదుగురు కీలక నేతలను నియమించే అవకాశాలున్నాయి. ఈ కమిటీలను కూడా వారం, పది రోజుల్లో ప్రకటించే అవకాశముందని తెలుస్తోంది.

భూముల విక్రయాలు మంచిది కాదు

- భూ అమ్మకాలకు నిరసనగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో కార్యాచరణ
- సీఎల్పీ నేత భట్టి విక్రమార్క



నవాబుపేట: రాష్ట్రంలో ఎక్కడపడితే అక్కడ భూములు విక్రయించడం, ప్రైవేట్ రియల్టర్ల మాదిరిగా ప్లాట్లు అమ్మడం ప్రభుత్వానికి మంచిది కాదని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. శనివారం పాదయాత్రలో భాగంగా రుక్కంపల్లిలో మాజీ ఎంపీ కేవీపీ రాంచందర్‌రావుతో కలిసి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో భూముల అమ్మకాలకు నిరసనగా పార్టీ ఆధ్వర్యంలో కార్యాచరణ రూపొందిస్తామని చెప్పారు. ఈ అసైన్డ్ భూముల వ్యవహారంపై ప్రజలకు హామీ ఇస్తున్నామని, వారికి తిరిగి భూములు అప్పగించే బాధ్యత పార్టీ తీసుకుంటుందని చెప్పారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం ఖాయం: కేవీపీ

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని మాజీ రాజ్యసభ సభ్యుడు కేవీపీ రాంచందర్‌రావు ధీమా వ్యక్తం చేశారు. భట్టిని కలిసిన అనంతరం ఆయన మాట్లాడారు. 2003లో మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పాదయాత్ర చేపట్టి ప్రభంజనం సృష్టించారని తెలిపారు. 2003 మే 18న వైఎస్సార్‌కు పాదయాత్రలో వడదెబ్బ తగిలిందని, ఇప్పుడు భట్టి పాదయాత్రలో సైతం మే 18న ఆయన అస్వస్థతకు గురయ్యారని గుర్తు చేశారు. ఇది యాదృచ్ఛికం అయినా పాదయాత్ర లక్ష్యం నెరవేరే దిశగా సాగుతోందని తెలిపారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్‌ను సాగనంపేందుకు ప్రజలు సిద్ధమయ్యారని కేవీపీ చెప్పారు. గతంలో రూ.వెయ్యి, 500 నోట్లు రద్దు చేసి, తాజాగా రూ.2 వేల నోట్లు వెనక్కి తీసుకోవడం తుగ్లక్ పాలనను తలపిస్తోందని పీసీసీ ఉపాధ్యక్షుడు మల్లురవి విమర్శించారు. మీడియా సమావేశంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు కోకాపేటలో 11 ఎకరాలు

▶ మొదటి పేజీ తరువాయి

డెవలప్‌మెంట్‌ను ఏర్పాటు చేసి నాయకులు, సామాజిక కార్యకర్తలు, విద్యావేత్తలకు వ్యక్తిత్వ వికాస శిక్షణ ఇస్తామని అందులో పేర్కొన్నారు. ఈ కేంద్రంలో కాన్ఫరెన్స్ హాళ్లు, లైబ్రరీ, శిక్షణ తీసుకునే వారికి వసతి, సెమినార్ రూమ్‌లు, విద్యావేత్తలకు పని ప్రదేశాలను ఏర్పాటు చేస్తామన్నారు. సామాజిక కార్యకర్తలు, ప్రజా నాయకుల అవసరాలను తీర్చేందుకు ఇదో ప్రతిష్టాత్మక కేంద్రంగా రూపుదిద్దుకుంటుందని చెప్పారు. ఇందుకు కోకాపేటలోని 239, 240 సర్వే నంబర్లలో గల 11 ఎకరాల భూమిని కేటాయించాలని కోరారు.

కాంగ్రెస్ పార్టీకి ఇచ్చినట్టుగానే..

బీఆర్ఎస్ ప్రతిపాదనను పరిశీలించిన భూపరిపాలన శాఖ కేబినెట్ ముందు సవివరంగా నోట్ పెట్టింది. హైదరాబాద్ జిల్లా తిరుమలగిరి మండలంలోని బోయిన్‌పల్లి గ్రామంలో ఉన్న 502, 503, 502/పీ2 సర్వే నంబర్లలోని 10 ఎకరాల 15 గుంటల భూమిని ఎకరం రూ.2 లక్షల చొప్పున అప్పట్లో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ)కి కేటాయించినట్టు ఈ నోట్‌లో పేర్కొంది. జాతీయస్థాయిలో మానవ వనరుల అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేసేందుకు ఈ భూమిని కేటాయించినట్టు తెలిపింది. దీనిపై హైకోర్టు ఉత్తర్వుల మేరకు గత ఏప్రిల్ 28న ఆ భూమిని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ)కి పునర్‌కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందని చెప్పింది. ఈ పరిస్థితుల్లో ఏపీసీసీకి బోయిన్‌పల్లిలో భూమి ఇచ్చినట్టుగానే కోకాపేటలో బీఆర్ఎస్‌కు భూమి ఇవ్వడం సముచితమేనని భూపరిపాలన శాఖ ఆ నోట్‌లో స్పష్టం చేసింది.

రూ.40 కోట్లకు...?

ఈ భూమిని కేబినెట్ నిర్ణయించిన ధరకు బీఆర్ఎస్‌కు కేటాయిస్తామని భూపరిపాలన శాఖ నోట్‌లో పేర్కొంది. దీనిప్రకారం ఈ భూమి తమ పేరిట బదలాయించేందుకు బీఆర్ఎస్ పార్టీ మొత్తం రూ.40 కోట్లు చెల్లించేలా కేబినెట్ ఆమోదించినట్టు సమాచారం. దాదాపు రూ.500 కోట్ల విలువైన ఈ భూమిని రూ.40 కోట్లకు బీఆర్ఎస్‌కు బదలాయించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్న విషయంపై ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. ఇప్పటికే జిల్లాల్లో పార్టీ కార్యాలయాల కోసం గజానికి రూ.100 చొప్పున మాత్రమే తీసుకుని విలువైన భూములను బీఆర్ఎస్ పేరిట బదలాయించుకున్నారని, హైదరాబాద్ జిల్లా కార్యాలయం కోసం బంజారాహిల్స్‌లో 4,935 చదరపు గజాల భూమిని నామమాత్రపు ధరకు సొంతం చేసుకున్నారని, ఇది బీఆర్ఎస్ భూదాహానికి నిదర్శనమనే విమర్శలు విపక్షాల నుంచి వస్తున్నాయి.

గద్వాల మీదుగా జైపూర్‌కు మరో రైలు

- మహబూబ్‌నగర్– విశాఖ రైలు ప్రారంభోత్సవంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి
- పాలమూరు'కు జాతీయ హోదా ఇవ్వాలని రాష్ట్ర మంత్రి శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్
- రైల్వే స్టేషన్‌లో బీఆర్ఎస్, బీజేపీ శ్రేణుల పోటాపోటీ నినాదాలు



రైలును జెండా ఊపి ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎంపీ శ్రీనివాస్‌రెడ్డి

సాక్షి ప్రతినిధి, మహబూబ్‌నగర్: త్వరలోనే కర్నూలు నుంచి గద్వాల మీదుగా జైపూర్ వరకు మరో రైలు పరుగులు పెట్టనుందని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. మహబూబ్‌నగర్ రైల్వే స్టేషన్ నుంచి కొత్తగా ప్రవేశపెట్టిన మహబూబ్‌నగర్– విశాఖ రైలును కిషన్‌రెడ్డి.. రాష్ట్ర మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డితో కలిసి శనివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గతంలో జిల్లాకు ప్రధాని మోదీ వచ్చినప్పుడు పాలమూరు– రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేస్తామని చెప్పారని గుర్తు చేశారు. ఈ మేరకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించేలా, నిధులు వచ్చేలా కృషి చేయాలని కోరారు. రైలు ప్రారంభోత్సవం సందర్భంగా బీఆర్ఎస్, బీజేపీ శ్రేణుల పోటాపోటీ నినాదాలతో రైల్వేస్టేషన్ ప్రాంగణం, పరిసరాలు మార్మోగాయి.

తెలంగాణలో పంటల బీమా పథకం ఎక్కడ?: కిషన్‌రెడ్డి

తెలంగాణలో కనీసం పంటల బీమా పథకం అమలు చేయడం లేదని.. ఇక్కడ వర్షాలకు పంటలు నష్టపోతే సాయం చేయకుండా బీఆర్ఎస్ నాయకులు నాందేడ్ వెళ్లి ప్రగల్భాలు పలుకుతున్నారని అని కిషన్‌రెడ్డి విమర్శించారు. మహబూబ్‌నగర్ పర్యటనలో భాగంగా శనివారం ఆయన బీజేపీ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. పేదోడికి ఇల్లు కట్టే సోయిలేదు గానీ.. ప్రగతి భవన్, సచివాలయాన్ని రికార్డు సమయంలో కడతారని ఎద్దేవా చేశారు. కేంద్ర నిధుల్లో 42 శాతం వాటా రాష్ట్రాలకు వస్తోందని, రైతులకు పెరిగిన ఎరువుల ధరల భారం పడకుండా రూ.లక్ష కోట్ల సబ్సిడీని ఇస్తోందని ఆయన వివరించారు. ఒక్కో రైతుకు ఎకరాకు ఏడాదికి రూ.18,254 సబ్సిడీ.. ప్రతి రైతు కుటుంబానికి ఏడాదికి రూ.6 వేల సాయం అందజేస్తోందని వివరించారు.

దేశ భవిష్యత్ కోసమే రూ.2వేల నోట్ల ఉపసంహరణ

'రూ.2 వేల నోట్ల ముద్రణ 2018 మార్చి 31 నుంచే బంద్ అయింది.. ఈ నోటు ఉపసంహరణపై ఎవరూ ఆందోళన చెందొద్దు.. సెప్టెంబర్ 30 వరకు బ్యాంకుల్లో బదలాయింపు చేసుకోవచ్చు.. దేశ భవిష్యత్ కోసమే కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది'అని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. విలేకరుల సమావేశంలో బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు జితేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ అవినీతిని త్వరలో బయట పెడతా

- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ ప్రకటన
- మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సులు బయట పెట్టాలని డిమాండ్



సాక్షి, హైదరాబాద్: త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వ అవినీతితో పాటు బీఆర్ఎస్ నేతల అవినీతి చిట్టాను ఆధారాలతో సహా బయట పెడతానని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రకటించారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘాలు ఇచ్చిన నివేదికలు, సిఫారసులను వెంటనే బయటపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. శనివారం బీఎస్పీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో పోడు భూముల సమస్యలు, ధరణి పోర్టల్, ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ, అక్రమ లే అవుట్లు, ప్లాట్లు, గ్రామ కంఠం భూముల క్రమబద్ధీకరణకు వేసిన మంత్రివర్గ ఉపసంఘాల సిఫార్సులన్నీ ప్రభుత్వం బట్టబయలు చేయాలని కోరారు. గత రెండు దశాబ్దాల్లో హైదరాబాద్ చుట్టూ 3 వేల చెరువులు మాయమయ్యాయని, తాజాగా 111 జీవో రద్దుతో ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ కూడా కనుమరుగు కానున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ రెండు చెరువులనూ మాయం చేసేందుకే ధరణి వంటి యాప్ లను తెచ్చారని ఆరోపించారు. సోమేశ్ కుమార్‌ను అందుకే సలహాదారుగా నియమించుకున్నారని విమర్శించారు.

కర్ణాటక సీఎం ప్రమాణ స్వీకారానికి తెలంగాణ కాంగ్రెస్ నేతలు

వేదికపై ఏఐసీసీ కార్యదర్శి శ్రీధర్‌బాబుకు చోటు... ఠాక్రే, రేవంత్ సహా పలువురు హాజరు



కార్యక్రమానికి హాజరైన టీపీసీసీ నేతలు ఠాక్రే, బోసురాజు, సంపత్, పొన్నం తదితరులు

సాక్షి, హైదరాబాద్: కర్ణాటక సీఎంగా సిద్దరామయ్య, డిప్యూటీ సీఎంగా డి.కె.శివకుమార్‌లు బెంగళూరులోని కంఠీరవ స్టేడియంలో చేసిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి టీపీసీసీ నేతలు హాజరయ్యారు. కర్ణాటకలో పార్టీ విజయం కోసం పనిచేసిన నేతలందరికీ కేపీసీసీ నుంచి అందిన ఆహ్వానం మేరకు టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డితో పాటు రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే, ఏఐసీసీ కార్యదర్శి బోసురాజు, టీపీసీసీ నేతలు పొన్నం ప్రభాకర్, హర్కర వేణుగోపాల్, సంపత్ కుమార్, బెల్లయ్య నాయక్, చామల కిరణ్ కుమార్‌రెడ్డి, కేతూరి వెంకటేశ్ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరయ్యారు. కాగా, ఏఐసీసీ కార్యదర్శి హోదాలో దాదాపు ఏడాదిగా కర్ణాటకలో పార్టీ బాధ్యతలు చూసుకుంటూ అక్కడ అధికారంలోకి తీసుకొచ్చేందుకు క్రియాశీలపాత్ర పోషించిన దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు ప్రమాణ స్వీకార వేదికపై చోటు కల్పించారు.

ఢిల్లీలో ఏం జరుగుతోంది?



రాష్ట్ర పార్టీ ముఖ్యులతో బీజేపీ అధినాయకత్వం వరుస భేటీలపై చర్చలు

గత రెండు, మూడేళ్లలో పార్టీలో చేరిన వారికి ప్రాధాన్యతపై సీనియర్లు, పాత నేతల్లో అసంతృప్తి

- కర్ణాటకలో ఎదురుదెబ్బతో తెలంగాణపై ఆచితూచి స్పందిస్తున్న జాతీయ నాయకత్వం
- స్పష్టత కావాలంటున్న రాష్ట్ర నాయకులు

సాక్షి, హైదరాబాద్: బీజేపీ జాతీయ నాయకత్వం ఆధ్వర్యంలో ఢిల్లీలో సాగుతున్న సమాలోచనలపై రాష్ట్ర బీజేపీ నాయకుల్లో ఉత్కంఠ నెలకొంది. రాష్ట్ర పార్టీ ముఖ్యనేతలతో వేర్వేరుగా చర్చలు జరుపుతుండటంతో రాష్ట్రానికి సంబంధించి ముఖ్యమైన పరిణామాలు ఏవైనా చోటుచేసుకోనున్నాయా? ఈ వరుస భేటీల ఆంతర్యమేంటి? ఎలాంటి రాజకీయపరమైన నిర్ణయాలు తీసుకోబోతున్నారు? అన్న దానిపై పార్టీలో చర్చలు సాగుతున్నాయి. కర్ణాటక ఎన్నికల్లో తగిలిన ఎదురుదెబ్బ నేపథ్యంలో.. ఎన్నో ఆశలు పెట్టుకున్న తెలంగాణ విషయంలో జాతీయ నాయకత్వం ఆచితూచి స్పందిస్తోంది. ఐదారు నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు ఉండటంతో.. రాష్ట్ర పార్టీలో సమన్వయ లేమి, నేతల్లో అసంతృప్తి, ఉమ్మడిగా ముందుకెళ్లకపోవడం, కేసీఆర్ సర్కార్‌పై ప్రజా వ్యతిరేకతను సరైన పద్ధతిలో బీజేపీకి అనుకూలంగా మలచకపోవడం, ముఖ్య నేతలు తమ సొంత ప్రచారానికే ప్రయత్నించడం, నాయకత్వం అందరినీ కలుపుకొనిపోవడం లేదనే విమర్శలు వంటివాటిపై కేంద్ర నాయకత్వం దృష్టి పెట్టింది.

జాతీయ నాయకత్వం వద్ద నోరువిప్పుతున్న నేతలు!

నాలుగైదు రోజులుగా ఢిల్లీలో జరుగుతున్న చర్చల్లో రాష్ట్ర నేతలు తమ అభిప్రాయాలు, అభ్యంతరాలు, నాయకుల వ్యవహారశైలి, ఇతర విషయాలను జాతీయ నాయకులకు వివరించినట్టు విశ్వసనీయ సమాచారం. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఎదుర్కోవాలంటే ప్రస్తుతం పార్టీ అనుసరిస్తున్న వ్యూహాలు, విధానాలు సరిపోవని.. ఇప్పటివరకు పాటించిన పద్ధతులకు భిన్నంగా స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకెళ్లాలని వారు సూచించినట్టు తెలిసింది. ఇందులో భాగంగానే నాయకత్వ మార్పు, విడిగా ఎన్నికల కమిటీ, ప్రచార కమిటీలు ఏర్పాటు చేసి పూర్తిగా ఎన్నికల బాధ్యతలు కట్టబెట్టడం వంటి అంశాలు తెరపైకి వచ్చినట్టు సమాచారం. దీనితోపాటు తెలంగాణ సమాజం చైతన్యవంతమైనదని, ఇక్కడ హిందూత్వ ఎజెండాను పక్కనపెట్టి లౌకికవాదంతో బీసీలు, అణగారినవర్గాలకు భరోసా కల్పించేలా సాగాల్సిన అవసరం ఉందని అభిప్రాయాన్ని వినిపించినట్టు తెలిసింది. కేసీఆర్ ప్రభుత్వ నియంతృత్వ విధానాలు, వారి కుటుంబసభ్యులపై వచ్చిన అవినీతి, అక్రమాల ఆరోపణలు, తొమ్మిదేళ్ల పాలన వైఫల్యాలు, హామీల అమల్లో వెనకడుగు వంటి అంశాల్లో బీజేపీ వైఖరిని సుస్పష్టం చేయాలని సూచించినట్టు సమాచారం. అభిప్రాయాలన్నీ తెలుసుకుంటున్న జాతీయ నాయకత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది రాష్ట్ర పార్టీ చర్చనీయాంశమైంది.

కొత్త వారికి పెద్దపీటతో అసంతృప్తి!

గత రెండు, మూడేళ్లలో పార్టీలో చేరిన వారికి జాతీయ నాయకత్వం ప్రాధాన్యత ఇస్తోందన్న అభిప్రాయం రాష్ట్రంలోని సీనియర్లు, పాత నేతల్లో అసంతృప్తికి కారణం అవుతోంది. వివిధ పార్టీల నుంచి బీజేపీలో చేరాక వారు ఏ మేరకు పార్టీకి ఉపయోగపడ్డారు, ఓటర్లను పార్టీవైపు మళ్లించేందుకు కీలకంగా వ్యవహరించారా, వారి సొంత ప్రాంతాలు, జిల్లాలు, నియోజకవర్గాల్లో పార్టీ పటిష్టతకు, బలోపేతానికి కృషిచేశారా అన్నది కూలంకషంగా పరిశీలించాల్సి ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. వీటన్నింటితో నిమిత్తం లేకుండానే పలువురిని ఏకంగా జాతీయ కార్యవర్గ సభ్యులుగా నియమించడంతో పార్టీలో నాయకుల మధ్య అసమానతలు తలెత్తాయనే భావన వ్యక్తమవుతోంది. రాష్ట్ర స్థాయి నుంచి మండల స్థాయి దాకా పార్టీ కార్యక్రమాల్లో వారిని వేదికపై కూర్చోబెట్టడం, మాట్లాడే అవకాశం ఇవ్వడం.. ఇదే సమయంలో సీనియర్లు, పాత నాయకులు కిందే కూర్చోవాల్సి రావడం అసంతృప్తిని పెంచుతోందన్న చర్చ జరుగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో పార్టీలో ఏర్పడిన స్తబ్దతను, సందిగ్ధతను దూరం చేసేలా.. జాతీయ నాయకత్వం నుంచి స్పష్టత అవసరమని నేతలు అంటున్నారు.



నా కుమారుడా, బుద్ధి నిన్ను కాపాడును.
వివేచన నీకు కావలి కాయును.
– క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మ ఋతువు, జ్యేష్ఠ మాసం, **తిథి:** శు. విదియ రా.9.11 వరకు, తదుపరి తదియ, **నక్షత్రం:** రోహిణి ఉ.8.26 వరకు, తదుపరి మృగశిర, **వర్జ్యం:** ప.2.22 నుండి 4.04 వరకు, **దుర్ముహూర్తం:** సా.4.38 నుండి 5.31 వరకు, **అమృతఘడియలు:** ఉ.5.06 నుండి 6.46 వరకు.

సూర్యోదయం : 5.30
సూర్యాస్తమయం : 6.22
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

డి.కె. శివకుమార్ (డిప్యూటీ సీఎం) రాయని డైరీ

మాధవ్ శింగరాజు

"లియో టాల్‌స్టాయ్ ఏమన్నారో తెలుసా శివకుమార్?"

మల్లికార్జున ఖర్గే నన్ను ఈ ప్రశ్న అడుగుతున్న సమయంలో ఆయన చేతిలో లియో టాల్‌స్టాయ్ రాసిన పుస్తకమేదీ లేదు.

"ఖర్గేజీ! నేను పుస్తకాలు చదవను. సినిమాలు చూస్తాను. సినిమాలు కూడా అన్నీ చూడను. అమితాబ్ ఉండాలి. లేదంటే మాధురీ దీక్షిత్ ఉండాలి. వాళ్లవి మాత్రమే చూస్తాను. లియో టాల్‌స్టాయ్ ఏమన్నారో తెలుసుకోవడంలో నాకు అనాసక్తి వంటిదేమీ లేదు కానీ, ప్రస్తుతానికైతే – సోనియాజీ ఏమన్నారో, రాహుల్ గాంధీ ఏమన్నారో తెలుసుకోవాలని ఉంది.." అన్నాను.

ఆ మాటకు ఖర్గే భావయుక్తంగానో, భావగర్భితంగానో నవ్వారు.

"పోనీ, మీ మనసులోని మాట చెప్పండి ఖర్గేజీ. సీఎంగా నేను సిద్ధరామయ్యకు ఈక్వల్ కాదని, కేవలం సీక్వెల్‌ను మాత్రమేనని మీకెందుకు అనిపించింది?" అని అడిగాను.

"అలా ఎందుకు అనుకుంటాను శివకుమార్! నాకు మీరిద్దరూ రెండు కళ్ల



వంటివారు తెలుసా?" అన్నారు ఖర్గే!

"అయితే మీరు మీ ఒక కన్నును ఐటీసీ మౌర్య హోటల్‌లో గుట్టుగా వేచి ఉండమని చెప్పి, మీ ఇంకో కన్నును ఢిల్లీ పార్టీ ఆఫీస్‌లో మీ ఎదురుగా కూర్చోబెట్టుకుని... 'లియో టాల్‌స్టాయ్ ఏమన్నారో తెలుసా శివకుమార్?' అని ఎందుకు అడుగుతున్నారు ఖర్గేజీ!" అని ఆవేదనగా ప్రశ్నించాను.

"ప్రశ్నించడానికి వీల్లేని సమాధానాలు కొన్ని ఉంటాయి శివకుమార్.." అన్నారు ఖర్గే.

"మీకిది న్యాయమేనా ఖర్గేజీ?! కాంగ్రెస్ విజయానికి పీసీసీ ప్రెసిడెంటుగా నేను చేసిందేమీ లేదంటారా? ఒక్కసారి కూడా సీఎంగా లేని వారిని వదిలేసి, ఆల్రెడీ ఒకసారి సీఎంగా ఉన్న వారినే మళ్లీ సీఎంని చేస్తారా? సిద్ధరామయ్యకు పదేళ్ల తర్వాత 85 ఏళ్లు. ఇరవై ఏళ్ల తర్వాత 95 ఏళ్లు వచ్చినా కూడా 2033లో, 2043లో మళ్లీ మళ్లీ ఆయన్నే సీఎంని చేస్తూ పోతారా!" అని అడిగాను.

ఖర్గే మౌనంగా నా వైపు చూశారు.

"నా కథ చెబుతాను వింటావా శివకుమార్?" అన్నారు.

అలా అంటున్నప్పుడు ఆయనలో నాపై వాత్సల్యం వంటిదేదో లీలగా కదలాడింది!

"1999లో నేనూ నీలాగే సీఎంని అవుదామనుకున్నా. ఎస్.ఎం.కృష్ణ అయ్యారు. 2004లో నేనూ నీలాగే సీఎంని అవుదామనుకున్నా. ధరమ్‌సింగ్ అయ్యారు. 2013లో నేనూ నీలాగే సీఎంని అవుదామనుకున్నా. సిద్ధరామయ్య అయ్యారు. ఇప్పుడు కూడా చూడు..." అంటూ మాట పూర్తి చేయకుండా మధ్యలోనే ఆగిపోయారు ఖర్గే.

ఆయన చెప్పదలచుకున్నది నేను ఊహించగలిగాను. సీఎంలని డిసైడ్ చేసే 'పార్టీ అధ్యక్షుడు' అయ్యారే కానీ, ఎవర్ని సీఎంని చేయాలో నిర్ణయించే స్వేచ్ఛలేని 'పార్టీ పెద్ద'గా మాత్రమే ఆయన మిగిలిపోయారు.

ఆ పెద్దాయన కళ్లలోకి నేను సానుభూతిగా చూడలేకపోయాను. ఎందుకో ఆ క్షణంలో ఆయన్ని సంతోషపెట్టడం నా ధర్మం అనిపించింది.

"లియో టాల్‌స్టాయ్ ఏమన్నారో నాకు తెలుసుకోవాలని ఉంది ఖర్గేజీ.." అన్నాను.

తక్షణం నాకు తెలియజెప్పాలన్న గొప్ప తపనతో ఆయన కళ్లు మెరిశాయి.

"అత్యంత శక్తిమంతమైన ఇద్దరు యోధులు... 'సహనం', 'సమయం' అట శివకుమార్. ఎంత బాగా చెప్పారో కదా టాల్‌స్టాయ్!" అన్నారు ఖర్గే.

"అవునా ఖర్గేజీ!" అన్నాను.

"మొదట నాకూ తెలీదు శివకుమార్! టాల్‌స్టాయ్ అలా అన్నారని రాహుల్ బాబు అప్పుడప్పుడు అంటుంటే విని అది నా మనసులో పడిపోయింది.." అన్నారు ఖర్గే.

టాల్‌స్టాయ్ ఏమన్నారో తెలుసుకోవడం మంచిదైంది. నా గురించి రాహుల్, సోనియాజీ ఏమన్నారో చెప్పమని ఖర్గేజీని పదే పదే అడిగి ఆయన్ని ఇబ్బంది పెట్టే బాధ నాకు తప్పింది!

గండిపేట రహస్యం!

జనతంత్రం



వర్ధెల్లి మురళి

హైదరాబాద్ నగర చల్లదనం ఓ పాతతరం జ్ఞాపకంగా మిగిలిపోయింది. ఒకప్పుడు ఈ నగరం వేసవి విడిదిగా ఉండేదని చెబితే ఈ తరం వాళ్లు నమ్మకపోవచ్చు. పైగా నవ్వుకోవచ్చు. గండిపేట నీళ్ల తీయదనం కూడా మన కళ్ల ముందే జ్ఞాపకాల్లోకి జారిపోతున్నది. నగరానికి పడమటి దిక్కున ఆనుకొని ఉన్న 84 గ్రామాలను వెనుకబాటుతనం నుంచి 'విముక్తం' చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. నగరం వేగంగా విస్తరిస్తూ శివారు పల్లెలనూ, పచ్చదనాలనూ ఆక్రమిస్తూ సాగుతున్నది. ఈ పరిణామంతో భూముల ధరలు పెరగడం వల్ల శివారు రైతులకూ అంతో ఇంతో ఆర్థిక లబ్ధి కలుగుతున్నది.

నగరంలోని ఖరీదైన, పురోగామి పథంలో ఉన్న ప్రదేశాలకు ఈ 84 గ్రామాలు అతి చేరువలో ఉంటాయి. పాతికేళ్ల కిందట అమల్లోకి వచ్చిన ట్రిపుల్ వన్ (111) జీవో ఆంక్షలు ఈ ప్రాంత వాసులకు శాపంగా మారాయని ప్రభుత్వం భావిస్తున్నది. అక్కడ భూములున్నవారిది కూడా అదే అభిప్రాయం. కొందరు ప్రజా ప్రతినిధులు, బ్యూరోక్రాట్ బాబులు కూడా ఈ అభిప్రాయాన్ని బలపరుస్తున్నారు. మరెందుకింక ఆలస్యం? ఎన్నికల్లో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు, అసెంబ్లీలో ప్రకటించిన ప్రకారం జీవోను ఉపసంహరించుకుంటున్నట్టు మొన్నటి కేబినెట్ సమావేశం నిర్ణయం తీసుకున్నది.

అనంతగిరుల్లో పుట్టిన మూసీ, దాని ఉపనది ఈసీల మీద ఆనకట్టలు కట్టి ఉస్మాన్‌సాగర్ (గండిపేట), హిమాయత్‌సాగర్ జంట జలాశయాలను సుమారు వందేళ్ల క్రితం ఏర్పాటు చేశారు. హైదరాబాద్ నగరానికి ఆధునిక వన్నెలు తొడిగి ప్రపంచ పటంలో సగర్వంగా నిలబెట్టిన నిజాం నవాబ్ మీర్ ఉస్మాన్ అలీఖాన్ ఖాతాలోదే ఈ జంట జలాశయాల ఘనత కూడా! మూసీ వరదల నుంచి హైదరాబాద్‌ను రక్షించడం, నగరవాసుల దాహార్తిని తీర్చడం అనే రెండు లక్ష్యాల సాధన కోసం సర్ మోక్ష గుండం విశ్వేశ్వరయ్య సలహా మేరకు ఈ రెండు చెరువులను తవ్వించారు. సుమారు యాభయ్యేళ్లపాటు ఈ జంట జలాశయాలే పూర్తిగా సిటీ అవసరాలను తీర్చాయి. విస్తరణ వేగం పెరగడంతో క్రమంగా మంజీర, కృష్ణా జలాలు వచ్చి చేరాయి. ఇప్పుడు గోదావరి నీళ్లు కూడా వస్తున్నాయి. కోటి దాటిన నగర జనాభా అవసరాలను తీర్చడంలో ఈ జలాశయాల వాటా ప్రస్తుతం 15 శాతమే. అయినా గండిపేట గండిపేటే! గండిపేట నీళ్లు ఏ ప్రాంతానికి సరఫరా అవుతాయంటూ ఇప్పటికీ ఆరా తీసేవాళ్లు కనిపిస్తూనే ఉంటారు.

నగర నీటి అవసరాలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నాము కనుక జంట జలాశయాల మీద ఆధారపడే అవసరం లేదనీ, కావాలంటే వాటిని కూడా గోదావరి జలాలతో నింపుతామని ప్రభుత్వం చెబుతున్నది. వందేళ్ల క్రితం నదీ ప్రవాహాల మీద నిర్మించిన తటాకాలు, ఇన్నేళ్లుగా ఆ తటాకాల చుట్టూ



అల్లుకున్న ఎకోసిస్టమ్, ఏర్పడిన పరీవాహక ప్రాంతం ఆ ప్రాంతమంతటా భూగర్భ నీటి ఊటలు... ఇటువంటి వ్యవస్థకు పైపుల ద్వారా లేదా కాల్వల ద్వారా నీటిని తరలించి నింపే రిజర్వాయర్లు సరైన ప్రత్యామ్నాయమేనా? సరే, 'విస్తృత' ప్రజాప్రయోజనాల కోసం పర్యావరణంతో రాజీ పడటం, బడుగుల జీవితాలను బలిచేయడం నేర్చుకున్నాము కనుక ఈ ప్రత్యామ్నాయాలతో కూడా రాజీ పడవచ్చు. నిజంగా విస్తృత ప్రజా ప్రయోజనాలున్నాయా? అన్నదే ప్రశ్న. జీవో రద్దుతో ఎవరికి మేలు? ఎవరికి నష్టం? చర్చించవలసి ఉన్నది.

గచ్చిబౌలికి కూతవేటు దూరంలో ఉండే మొయినాబాద్ మండలంలోని సాగుయోగ్యమైన భూమిలో ఇప్పుడు స్థానిక రైతుల చేతిలో 20 శాతం భూమి మాత్రమే ఉన్నది. పలు రియల్ ఎస్టేట్, కాంట్రాక్ట్ సంస్థలకు వందల ఎకరాల్లో భూములున్నాయి. కొందరు మంత్రులకు, ఎమ్మెల్యేలకు, ఎంపీలకు, ఐఏఎస్ – ఐపీఎస్ అధికారులకు, సినీనటులకు పది నుంచి పాతికెకరాల వరకు భూములున్నాయి. శంషాబాద్ మండలంలోనూ అదే కథ. ఎనభై శాతానికి పైగా పరాధీనమైంది. తొందరపడి ఎకరా రెండెకరాలను పప్పుబెల్లాలకు అమ్ముకున్న చిన్న రైతులందరూ ఇప్పుడు దినసరి కూలీల అవతారమెత్తారు. జీవో రద్దయిన సంగతి తెలుసుకుని తమ వారసత్వ భూముల దగ్గరకెళ్లి దీనంగా చూస్తున్నారు. తాము ఎక్కవలసిన రైలు జీవితకాలం లేటయినందుకు మౌనంగా రోదిస్తున్నారు.

షాబాద్ మండలంలో రెండే గ్రామాలు జీవో పరిధిలో ఉన్నాయి. ఇందులో 40 శాతం మాత్రమే స్థానిక రైతుల చేతిలో ఉన్నది. చేవెళ్ల మండలంలో జీవో పరిధిలోకి వచ్చే తొమ్మిది గ్రామాల్లో 70 శాతం భూమి పరాధీనమైంది. అంతో ఇంతో స్తోమత గల రైతులు మాత్రమే భూముల్ని నిలబెట్టుకోగలిగారు. చిన్న రైతులందరూ అవసరాల కోసం, ప్రలోభాలకు లోనై అమ్మేసుకున్నారు. శంకర్‌పల్లి మండలంలో జీవో పరిధిలోని ఏడు గ్రామాల్లో రైతుల దగ్గర మిగిలింది 15 శాతం భూమి మాత్రమే! ఎకరాకు పది లక్షల నుంచి కోటి రూపాయల దాకా వెచ్చించి బడాబాబులు భూములు కొనుగోలు చేశారు. అజీజ్‌నగర్ వంటి సమీప ప్రాంతాల్లో కొంత ఎక్కువ పెట్టి ఉండవచ్చు. జీవో ఎత్తివేత ఖాయమని తెలిసి ఈ ఏడాదిలోపు కొనుగోలు చేసిన వారు మరికొంత ఎక్కువ వెలకట్టి ఉండవచ్చు.

జీవో ఎత్తివేసిన ప్రకటన తర్వాత మార్కెట్ ధరల ప్రకారం చూస్తే బడాబాబులకు సగటున ఎకరాకు ఐదు కోట్ల లాభం చేకూరినట్టు అంచనా వేస్తున్నారు. సుమారు 70 వేల ఎకరాలు బడాబాబుల చేతుల్లో ఉన్నట్టు తెలుస్తున్నది. ఈ లెక్కన వారికి ఎంత ప్రయోజనం చేకూరిందో ఎవరి లెక్కలు వారు వేసుకోవచ్చు. అక్కడ మౌలిక వసతులు విస్తరించి, నగరం పెరుగుతున్నకొద్దీ బడాబాబుల భూములు బంగారు గనులవుతాయనడంలో ఆశ్చర్యమేముంటుంది? భూములు రైతుల చేతుల్లో ఉన్నప్పుడు ఆంక్షల సంకెళ్లలో బంధించి, బడాబాబుల చేతుల్లోకి 80 శాతం బదిలీ అవగానే 'విముక్తి' చేయడంలోని మతలబు ఏమిటో తేలవలసి ఉన్నది. నీటిపారుదల ప్రాజెక్టుల కోసం లక్షలాది ఎకరాల సాగు భూమినీ, ఇళ్లనూ, వాకిళ్లను సమర్పించుకొని నిర్వాసితులైన వేలాది కుటుంబాల మీద ఎన్నడూ కురవని సానుభూతి వాన జల్లు ట్రిపుల్ వన్ జీవో పరిధిలోని నయా 'భూ'పతుల మీద కురవడమే ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది.

'విస్తృత ప్రజా ప్రయోజనాల' రీత్యా తీసుకున్న జీవో రద్దు నిర్ణయానికి మనం చెల్లిస్తున్న మూల్యం ఏమిటి? రాబోయే తరాల భవిష్యత్తని పర్యావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. హైదరాబాద్ ఒక విశ్వనగరంగా అభివృద్ధి చెందాలని ప్రభుత్వం సంకల్పించింది. నగర జీవనం నందనవనంగా మారితేనే అది సాధ్యమౌతుంది. ఇరవై శాతం నీటి వనరులు, మరో ఇరవై శాతం హరితహారం ఉంటేనే అది నందనోద్యానంగా విలసిల్లుతుంది. ఒకప్పుడు హైదరాబాద్‌కు ఆ ఘనత ఉన్నది. వందలాది చెరువులు కాలనీలుగా మారిపోయాయి. తోటలు పేటలుగా మారాయి. నగరం కాంక్రీట్ జంగిల్‌గా మారిపోయింది. ఈ మార్పు ఫలితంగా నగర ఉష్ణోగ్రతలు ఇప్పటికే సగటున రెండు డిగ్రీలు పెరిగాయని వాటర్‌మ్యాన్ రాజేందర్‌సింగ్ హెచ్చరిస్తున్నారు. ట్రిపుల్ వన్ జీవోను ఎత్తివేస్తే ఈ జంగిల్ అక్కడ కూడా విస్తరిస్తుందనీ ఉష్ణోగ్రతలు, భూతాపం మరింత పెరిగి విధ్వంసకర పరిణామాలకు దారితీస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ జలాశయాల చుట్టూ పది కిలోమీటర్ల పరివాహక ప్రాంతపు నేలలు స్వభావరీత్యా డైక్ ల్యాటరేట్ కేటగిరీకి చెందినవట. భారీ వర్షాలకు కుంగిపోయే స్వభావం ఈ నేలలకు ఉన్నదంటారు. ఇటువంటి నేలల్లోకి వ్యర్థాలు, కాలుష్యాలు చేరితే అవి త్వరగా వ్యాప్తిచెంది జలాశయాల్లోకి చేరుతాయి. ఈమేరకు శాస్త్రీయంగా అధ్యయనం చేసిన రెండు నిపుణుల కమిటీలు నివేదికలు ఇచ్చాయి. ఈ నివేదికల ఆధారంగానే సుప్రీంకోర్టు జీవోను సమర్థించింది. ఇప్పుడు మళ్లీ ఈ సమస్య సుప్రీంకోర్టుకూ, గ్రీన్ ట్రిబ్యునల్‌కూ వెళితే ప్రభుత్వం ఎలా సమర్థించుకుంటుందో చూడాలి. పర్యావరణ సందేహాలకు సమాధానాలు చెబుతూ, విస్తృత ప్రజా ప్రయోజనాలను వివరిస్తూ ఒక వివరణ ఇచ్చిన తర్వాతనే ఇటువంటి కీలకమైన విధాన నిర్ణయం తీసుకుంటే బాగుండేది. అటువంటి వివరణ లేకపోతే జనం మదిలో అదొక గండిపేట రహస్యంగానే మిగిలిపోతుంది.

vardhelli1959@gmail.com

> 111 జీవో ఎత్తివేసిన ప్రకటన తర్వాత మార్కెట్ ధరల ప్రకారం చూస్తే బడాబాబులకు సగటున ఎకరాకు ఐదు కోట్ల లాభం చేకూరినట్టు అంచనా వేస్తున్నారు. సుమారు 70 వేల ఎకరాలు బడాబాబుల చేతుల్లో ఉన్నట్టు తెలుస్తున్నది. ఈ లెక్కన వారికి ఎంత ప్రయోజనం చేకూరిందో ఎవరి లెక్కలు వారు వేసు కోవచ్చు. అక్కడ మౌలిక వసతులు విస్తరించి, నగరం పెరుగుతున్నకొద్దీ బడాబాబుల భూములు బంగారు గనులవుతాయనడంలో ఆశ్చర్యమేముంటుంది? భూములు రైతుల చేతుల్లో ఉన్నప్పుడు ఆంక్షల సంకెళ్లలో బంధించి, బడాబాబుల చేతుల్లోకి 80 శాతం బదిలీ అవగానే 'విముక్తి' చేయడంలోని మతలబు ఏమిటో తేలవలసి ఉన్నది. నీటిపారుదల ప్రాజెక్టుల కోసం లక్షలాది ఎకరాల సాగు భూమినీ, ఇళ్లనూ, వాకిళ్లను సమర్పించుకొని నిర్వాసితులైన వేలాది కుటుంబాల మీద ఎన్నడూ కురవని సానుభూతి వాన జల్లు ట్రిపుల్ వన్ జీవో పరిధిలోని నయా 'భూ'పతుల మీద కురవడమే ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది.

ఈ రద్దు ఓ రాజకీయ వ్యూహమా?

సందర్భం



డి. పాపారావు

మే 19వ తారీఖున 2000 కరెన్సీ నోటును చలామణీ నుంచి ఉపసంహరించుకుంటూ రిజర్వు బ్యాంక్ నిర్ణయాన్ని ప్రకటించింది. కాగా ఈ నోట్లను మే 23 నుంచి మొదలుకొని సెప్టెంబర్ 30 లోపుగా వివిధ బ్యాంకులలో లేదా రిజర్వు బ్యాంకులో ఇతర డినామినేషన్ల కరెన్సీ నోట్లలోకి మార్చుకోవచ్చునని రిజర్వు బ్యాంక్ చెప్పింది. అలాగే, సెప్టెంబర్ 30 కి లోపుగా ఈ నోట్లు చెల్లుబాటు అవుతూనే ఉంటాయని బ్యాంకు పేర్కొంది. రోజువారీ ఒకో వ్యక్తి 20 వేల రూపాయల పరిమితికి లోబడి ఈ 2వేల నోట్లను మార్చుకోవచ్చని పరిమితిని కూడా చెప్పింది. ప్రస్తుత ఈ నోట్ల ఉపసంహరణ 'క్లీన్ మనీ' విధానంలో భాగమని బ్యాంక్ వివరించింది.

ఇక్కడ క్లీన్ మనీ అంటే చలామణీలో ఒక నిర్దిష్ట కాల వ్యవధి దాటి మనుగడ సాగించిన, కరెన్సీ నోట్లను ఉపసంహరించుకునే ప్రక్రియ. ప్రస్తుతం మార్కెట్‌లో వున్న 2000 రూపాయల నోట్ల కనీస వయస్సు ఐదు సంవత్సరాలుగా ఉంది. సాధారణంగా నాలుగైదు సంవత్సరాల కాల వ్యవధిని ఒక కరెన్సీ నోటు తాలూకు జీవిత కాలంగా పరిగణిస్తారు. కాబట్టి, ఈ కోణం నుంచి చూస్తే ప్రస్తుత రూ. 2000 నోట్ల ఉపసంహరణ, కేవలం ఒక సాధారణ పరిపాలనా సంబంధిత వ్యవహారంగా కనపడుతుంది. అలాగే, 2016 నవంబర్, పెద్ద నోట్ల రద్దు అనంతరం ప్రజా జీవితంలో ఏర్పడిన తీవ్ర సంక్షోభం, ఇక్కట్ల నేపథ్యంలోనే, నాడు తక్షణం నోట్ల కొరత సమస్య పరిష్కారం కోసమే రూ. 2000 నోట్ల ముద్రణ జరిగిందనేది ఒక అభిప్రాయం. కాగా, నేడు 2016 పెద్ద నోట్ల రద్దు కాలం నాటి కంటే, దరిదాపు రెట్టింపు (సుమారు 31 లక్షల కోట్ల రూపాయల మేర) విలువ గల కరెన్సీ చలామణీలో ఉంది. ఈ మొత్తం చలామణీలోని రూ. 2000 నోట్ల మొత్తం విలువ నేడు 3.62 లక్షల కోట్ల రూపాయలు అనీ, కాబట్టి ప్రస్తుతం నోట్ల ఉపసంహరణ వలన జన జీవితంలో నోట్ల కొరత తాలూకు ఎటువంటి ఇబ్బంది రాదనేది నిర్ధారణ.

ఆ నోటు కేవలం, కొద్దిమంది రియల్టర్లు, రాజకీయ నేతలు, ఇతర పెద్ద వ్యాపారులు నల్ల డబ్బుగా దాచుకుంటున్నారనేది బహుళ ప్రచారంలో ఉన్న అంశం. ఈ కారణం చేత కూడా ప్రజా జీవితంలో ఏ ఒడిదుడుకులు లేకుండా ఈ నోట్ల ఉపసంహరణ ప్రక్రియను పూర్తి చేయవచ్చనేది సాధారణ అభిప్రాయం.

కాగా, ఈ ప్రక్రియలో రిజర్వు బ్యాంక్ ఎక్కడా నల్ల డబ్బు ప్రస్తావన చేయకున్నా... ఈ ఉపసంహరణకు నల్ల డబ్బుతోనూ, రాజకీయ వ్యవహారాలతోనూ ఉన్న సంబంధాల గురించే ప్రతిపక్షాలతో సహా అందరూ చర్చిస్తున్నారు. కాబట్టి ప్రస్తుతం చర్చ రిజర్వు బ్యాంక్ పేర్కొన్న 'క్లీన్ మనీ' గురించినదిగా కాక ఈ నోట్ల ఉపసంహరణ, నల్ల డబ్బును పట్టుకోగలదా? లేదా? అలాగే ఇది, కొద్ది నెలలలో వివిధ రాష్ట్రాలలో జరుగనున్న శాసనసభల ఎన్నికలలో తన ప్రత్యర్థులను నిరాయుధులను చేసేందుకు బీజేపీ వేసిన పాచికనా అనే చర్చ కూడా ఉంది. ఇటువంటి చర్చలే, 2016 పెద్ద నోట్ల రద్దు కాలంలో కూడా జరిగాయి. నాడు ఆ నోట్ల రద్దు అనంతరం కొద్ది కాలంలోనే జరిగిన ఉత్తర ప్రదేశ్ ఎన్నికలలో ప్రతిపక్షాలను దెబ్బ తీసి తాను లబ్ధి పొందేందుకే బీజేపీ నోట్ల రద్దును ముందుకు తెచ్చిందనే విమర్శలు వచ్చాయి. అలాగే, నాడు పెద్ద నోట్ల రద్దు నిర్ణయాన్ని ప్రకటిస్తూ మోదీనే స్వయంగా నల్ల డబ్బు నియంత్రణను గురించి మాట్లాడారు. అందుకే ఇప్పుడు రూ. 2000 నోటు ఉపసంహరణ క్రమంలో మరలా తిరిగి నల్ల డబ్బు చర్చకు కారణం అవుతోంది. పైగా, నాటి పెద్ద నోట్ల రద్దు ప్రక్రియ, నల్ల డబ్బును పట్టుకోవడంలో బొక్క బోర్లా పడ్డ అంశం ప్రజలింకా మరచిపోలేదు. అందుకే 2016 పెద్ద నోట్ల రద్దు క్రమంలో లాగా నేడు జన సామాన్యం, 2 వేల నోటు ఉపసంహరణ, నల్ల డబ్బుకు చరమ గీతం పాడుతుందనేది నమ్మలేకున్నారు. అందుచేతనే, ఒక తత్వవేత్త చెప్పినట్టు 'చరిత్రలో ఏ ఘటన అయినా మొదటి దఫా విషాదంగానూ, రెండవ దఫా ఒక ప్రహసనంగానూ లేదా పరిహాసాస్పదమైనదిగానూ ఉంటుంది.'

స్థూలంగా, 2016 నాటి పెద్ద నోట్ల రద్దు అనంతరం, దేశంలో భారీగా పెరిగిన డిజిటల్ లావాదేవీలు ఒక పక్కా, చలామణీలో రెట్టింపు అయిన కాగితం కరెన్సీ విలువ మరొక పక్కా నేడు పరస్పర విరుద్ధ అంశాలుగా మన ముందు ఉన్నాయి. మరి ఈ చిక్కు ముడిని అర్థం చేసుకోవడం ఎలా? దీనికి జవాబు సులువు! నేడు అత్యధిక శాతం జన సామాన్యం, డిజిటల్, ఆన్‌లైన్, యూపీఐ లావాదేవీలు చేస్తున్నారు. అంటే ఆ మేరకు వారి వద్ద కరెన్సీ నిల్వ తగ్గిపోయింది. కాగా, రెండవ పక్కన 2016 కంటే రెట్టింపు అయిన చలామణీలోని కరెన్సీ విలువ మన కళ్ల ముందర ఉంది. మరి ఈ పెరిగిపోయిన అదనపు కరెన్సీ అంతా ఎక్కడ ఉంది? ఏం చేస్తోంది? సామాన్యజనం పారదర్శకంగా ఉండే డిజిటల్, ఆన్‌లైన్ లావాదేవీలను కొనసాగిస్తుంటే... కులీనులూ, ఘరానా పెద్ద మనుషులూ, నల్ల డబ్బు బాబులు ఏ పారదర్శకత లేని కాగితం కరెన్సీ ఆధారిత నల్ల డబ్బు లావాదేవీలను అనుసరిస్తున్నారు. ఈ లావాదేవీల్లోనే ఈ ప్రశ్నకు జవాబు దొరుకుతుంది. అంటే నేడు 2016 కంటే కూడా ఆర్థిక వ్యవస్థలో పారదర్శకత స్థూలంగా తగ్గిపోయింది. ఇది కఠోర వాస్తవం!

కాబట్టి, నేడు ప్రజలు మరింత ఆసక్తిగా 2 వేల రూపాయల నోట్ల ఉపసంహరణ ముగిసే సెప్టెంబర్ 30 అనంతర కాలం వైపు చూస్తుంటారు. ఆ రోజు ముగిసిన అనంతరం రిజర్వ్ బ్యాంక్‌కు చేరిన 2000 నోట్ల మొత్తం విలువ ఎంత? నల్ల డబ్బు ఎంత పరిమాణంలో గుట్టు చప్పుడు కాకుండా దాని యజమానుల దగ్గరే మిగిలిపోయింది? వంటి ప్రశ్నలపై దృష్టిపెడతారు. ప్రజల ఈ ప్రశ్నలకు లభించే జవాబులు నేటి మోదీ ప్రభుత్వ చిత్తశుద్ధికి ఏమాత్రం అనుమానం లేని నిదర్శనాలుగా నిలుస్తాయి.

అలాగే ప్రస్తుత 2 వేల రూపాయల నోట్ల ఉపసంహరణ ప్రక్రియ కూడా దాని రాజకీయ క్రీనీడలను బీజేపీపై సారిస్తోంది. ఉదాహరణకు, నిన్న గాక మొన్న కర్ణాటక ఎన్నికలలో అవినీతి ఆరోపణల మరకలు పడి మసిబారిన బీజేపీ ప్రభను, మోదీ ప్రచార హోరు కూడా గట్టెక్కించలేకపోయిందనేది తెలిసిందే. ఇక ఇప్పుడు 2 వేల నోటు ఉపసంహరణ నిర్ణయాన్ని ప్రకటించింది రిజర్వు బ్యాంకే అయినా దాని వెనుక రాజకీయ రంగు లేదంటే నమ్మటం లేదా నమ్మించడం కష్టం. ఈ క్రమంలోనే బ్యాంక్ తీసుకున్న ఈ ప్రస్తుత నిర్ణయాన్ని... బీజేపీ అవినీతికి అతీతమైనదిగా లేదా నల్ల డబ్బు తదితర వ్యవహారాలకు బద్ధ శత్రువు అనీ కలరింగ్ ఇచ్చే ప్రయత్నమని సందేహం వస్తే తప్పు కాదేమో. అలాగే, కర్ణాటకలో తన వైఫల్యాన్ని బేరీజు వేసుకొనే క్రమంలో ఉన్న బీజేపీ... రానున్న కాలంలో ఏ ఎన్నికలలోనూ ప్రతిపక్షాలకు ఊపిరి పీల్చుకునేందుకు అవకాశం ఇవ్వకూడదనే తలంపుతో ఈ నోట్ల రద్దు వ్యవహారాన్ని ఒక వ్యూహంగా ముందుకు తెచ్చిందేమో అనే సందేహమూ కచ్చితంగా తప్పు కాదు.

యుద్ధంలో కూడా ఒక నీతి ఉంటుంది. దీనిని అతిక్రమించిన వారు యుద్ధ నేరస్థులుగా ప్రకటించబడతారు. ఆ మేరకు శిక్షించబడతారు. కానీ, నేటి భారతీయ రాజకీయ యవనికలో గెలుపు... ఏ నీతికీ తావు లేని గెలుపు... బరిలో ప్రత్యర్థే లేకుండా చూసుకొనీ, చేసుకొనీ తనకు తానే విజేతగా తీర్పులను ఇచ్చేసుకునే ఏ నీతీ లేని ఒక అమూర్త, అవ్యక్త 'అవి' నీతి రాజ్యమేలుతోంది. రాజు వెడలె రవి తేజము లదరగా!

వ్యాసకర్త ఆర్థిక రంగ నిపుణులు । 98661 79615

> నాలుగైదేళ్ల కాలవ్యవధిని కరెన్సీ నోటు జీవితకాలం అనుకుంటే, 2000 నోటు ఉపసంహరణ సాధారణ పరిపాలనా వ్యవహారం. 2016 నాటి 500, 1000 నోట్ల రద్దు ప్రభావాన్ని తగ్గించడానికే అప్పుడు ఆ నోట్లను ముద్రించారని అనుకోవచ్చు. కాబట్టి ఈ ఉపసంహరణ ఊహించినదే. కానీ వివిధ రాష్ట్రాలలో జరగనున్న శాసనసభ ఎన్నికలలో ప్రత్యర్థులను నిరాయుధులను చేయడానికి బీజేపీ ప్రభుత్వం వేసిన పాచిక ఇది అనే చర్చనూ విస్మరించలేం.



ఆకస్మిక నిర్ణయం కాదు!

సందర్భం



రాజు దాస్

రెండు వేల రూపాయల కరెన్సీ నోట్లను చలామణి నుంచి ఉపసంహరించుకుంటున్నట్లు భారతీయ రిజర్వ్ బ్యాంక్ మే 19న ప్రకటించింది. 2018–19 లోనే రూ.2 వేల నోట్ల ముద్రణను ఆపివేశామనీ, చాలా నోట్లు వాటి జీవిత చరమాంకానికి చేరుకున్నాయనీ తెలిపింది. 'క్లీన్ నోట్ పాలసీ'కి అనుగుణంగా వాటిని ఉపసంహరించుకున్నట్లు చెప్పింది. 2018 మార్చిలో 26.73 లక్షల కోట్ల వరకు చలామణిలో ఉన్న 2 వేల నోట్లు, 2023 మార్చి నాటికి 3.62 లక్షల కోట్లకు పడిపోయాయని పేర్కొంది.

మే 23 నుంచి సెప్టెంబర్ 30 వరకు ప్రజలు తమ వద్ద ఉన్న రూ.2,000 నోట్లను మార్పిడి చేసుకోవచ్చని ఆర్బీఐ చెప్పింది. ఒకే దఫాలో రూ. 20 వేల విలువైన నోట్లను మాత్రమే మార్పిడి చేసుకోవచ్చని తెలిపింది. అంటే రూ. 2,000 నోట్లను బ్యాంకులో డిపాజిట్ చేసి ఇరవై వేలకు సరిపడా ఇతర నోట్లను తీసుకోవచ్చు. ఖాతాల్లో 2 వేల నోట్లను డిపాజిట్ చేయడానికి ఎలాంటి పరిమితీ లేదు.

అవినీతి అంతానికే రూ. 2 వేల నోట్లను వెనక్కు తీసుకుంటున్నట్లు అటు ఆర్బీఐ కానీ, ఇటు కేంద్రం కానీ చెప్పడం లేదు. ఈ పెద్ద నోటు ప్రజాదరణ పొందలేదనీ, దాదాపు అయిదేళ్ల క్రితమే వీటి ముద్రణను నిలిపివేశామనీ ఆర్బీఐ పేర్కొంది. ఢిల్లీ ఆప్ మంత్రి సౌరభ్ భరద్వాజ్ మాట్లాడుతూ బ్యాంక్ నోట్లలో మార్పు వల్ల ఆర్థిక వ్యవస్థ చితికిపోయిందన్నారు. ఇది పూర్తిగా తప్పుడు ప్రకటన. ఆర్బీఐ బ్యాంక్ నోట్లకు సంబంధించి కొత్త డిజైన్లను నిత్యం ప్రవేశపెడుతూ ఉంటుంది, అలాగే నిత్యం పాత నోట్లను ఉపసంహరిస్తుంటుంది. ఉదాహరణకు 2005కి ముందు జారీ చేసిన బ్యాంక్ నోట్లన్నింటినీ ఆర్బీఐ 2014 జనవరిలో చలామణి నుంచి తప్పించింది.

ఇది ఆకస్మిక నిర్ణయమనీ, ప్రజలను ఇది తీవ్రంగా ఇబ్బంది పెడుతుందనీ కొంతమంది అభిప్రాయపడ్డారు. ఇది కూడా తప్పుడు ప్రకటనే. మొదటగా, రూ. 2 వేల నోట్లు దాదాపుగా చలామణిలోంచి మాయమైపోయాయి. వీటిని ఏటీఎమ్‌లలో పెట్టడం లేదు. చాలావరకు ప్రజలు వీటిని వాడటంలేదు. రెండోది... ఇది 2016లో పెద్ద నోట్లరద్దు వంటిది కాదు. ఈ నోటుకు చట్టబద్ధమైన చెల్లుబాటు ఉంది. అయితే ఆర్బీఐ ఆదేశం ప్రకారం, బ్యాంకులు రూ. 2 వేల నోట్లను ఇప్పటినుంచే వినియోగదారులకు జారీ చేయరు.

పైగా, రూ. 2 వేల నోట్ల ముద్రణ తాత్కాలికమే అనేది తెలిసిన విషయమే. అది 2016లో రూ. 500, రూ. 1000ల నోట్ల రద్దు ప్రభావాన్ని తగ్గించడానికి తీసుకున్న చర్య. 2018–19 లోనే రూ. 2 వేల నోట్ల ముద్రణను నిలిపివేశారు. పైగా దాని చలామణి కూడా తగ్గిపోతూ వచ్చింది. వీటిని పూర్తిగా ఉపసంహరించడం సమయానికి సంబంధించిన సమస్య మాత్రమే. రూ. 2 వేల నోటు ఉపసంహరణపై ముందస్తు నిర్ణయం తీసుకోనట్లయితే, ప్రవేశపెట్టిన తర్వాత 3 సంవత్సరాల లోపే ఆర్బీఐ వాటి ముద్రణను నిలిపివేసేది కాదు. 2018లో బ్యాంకుల్లోని మొత్తం నగదులో 2 వేల రూపాయల సంఖ్య 38 శాతం కాగా, 2023 నాటికి అది కేవలం 10.8 శాతం మాత్రమే. అంటే క్రమానుగత పద్ధతిలో వీటి చలామణిని తొలగిస్తూ వచ్చారని ఇది రుజువు చేస్తోంది. ఆ విధంగా సాధారణ ప్రజానీకానికి ఏర్పడే సమస్యను కనిష్ఠం చేశారన్నమాట.

రూ. 2 వేల నోట్ల ఉపసంహరణ వల్ల ప్రజలకు అసౌకర్యం జరుగుతుందని పేర్కొనడం కూడా ప్రశ్నించదగినదే. ఇప్పటికే ఈ పెద్దనోటును చలామణిలోంచి తప్పించారు.ఇప్పటికీ ఎవరివద్దయినా ఉంటే వాటిని ఏ బ్యాంకులోనైనా మార్పిడి చేసుకునేందుకు లేదా తన సొంత బ్యాంకు ఖాతాలో డిపాజిట్ చేసుకోవడానికి తగినంత సమయం ఉంది. కాబట్టి, రూ. 2 వేల నోటు ఉపసంహరణ ఆకస్మిక నిర్ణయం కాదు. దీన్ని వెనక్కు తీసుకుంటారని అందరూ భావించారు కూడా. ప్రారంభం నుంచి కూడా ఇది తాత్కాలిక ఏర్పాటేననీ, తర్వాత్తర్వాత ఈ నోటును ఉపసంహరిస్తారనీ చాలామందికి తెలుసు. రూ. 2 వేల నోటు చలామణి నుంచి అదృశ్యమవడం ప్రారంభం కాగానే, దానికి రోజులు దగ్గర పడ్డాయని ప్రతి ఒక్కరికీ స్పష్టమైంది. పెద్ద నోట్ల రద్దు వంటి వేధింపునకు సగటు జీవులు గురవుతారనుకోవద్దు. ఎందుకంటే ప్రస్తుత ఉపసంహరణ పూర్తిగా భిన్నమైన పరిస్థితి మాత్రమే.

వ్యాసకర్త కార్పొరేట్ ద్రావవుట్ ('ఓప్ఇండియా' సౌజన్యంతో)



విదేశీ అతిథులొచ్చేశాయ్

నిజామాబాద్ జిల్లా దొంకేశ్వర్ మండలం గోదావరి నది తీరంలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు బ్యాక్‌వాటర్‌లో విదేశీ పక్షులు సందడి చేస్తున్నాయి. ఆఫ్రికా నుంచి ఫ్లెమింగో, పెలికాన్, పెయింటెడ్ స్టోర్క్, హెరోన్ తదితర రకాల పక్షులు వచ్చాయి. ఇక్కడ గుడ్లను పొదిగి వేసవి విడిది తర్వాత పిల్లలతో స్వస్థలాలకు వెళ్లిపోతాయి. గాదేపల్లి, జీజీ నడ్కుడ, నూత్‌పల్లి, గంగసాగర్ తదితర గ్రామాల శివారులో కనువిందు చేస్తున్నాయి.

- సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

క్లుప్తంగా...

ఆగిన గుండెకు సీపీఆర్‌తో ఊపిరి పోశారు

- అప్పుడే పుట్టిన బిడ్డను కాపాడిన 108 సిబ్బంది



మక్తల్: అప్పుడే పుట్టిన బిడ్డకు 108 సిబ్బంది సకాలంలో సీపీఆర్ చేసి ఊపిరి పోశారు. నారాయణపేట జిల్లా మక్తల్ మండలం దాసర్‌దొడ్డిలో శనివారం జరిగిన ఘటన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన హరితకు శనివారం పురిటినొప్పులు రావడంతో 108కు సమాచారం అందించారు. అయితే 108 వచ్చేలోగా హరిత మగబిడ్డను ప్రసవించింది. అయితే పుట్టిన బిడ్డలో కదలికలు లేకపోవడం, గుండె కొట్టుకోకపోవడంతో 108 సిబ్బంది వెంటనే సీపీఆర్ చేశారు. దీంతో గుండె కొట్టుకోవడం మొదలైంది. ఆలోగా మక్తల్ ఆస్పత్రికి తీసుకువచ్చి తల్లీబిడ్డలకు ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం మగబిడ్డను మెరుగైన వైద్యం కోసం ఆస్పత్రిలో చేర్పించారు. సకాలంలో సీపీఆర్ చేసి బిడ్డ ప్రాణాలు కాపాడిన 108 సిబ్బంది చంద్రశేఖర్, ఆనంద్‌లను పలువురు అభినందించారు.

నోట్ల ఉపసంహరణ సరికాదు: బీవీ రాఘవులు



గచ్చిబౌలి: రెండు వేల నోట్లను ఉపసంహరిస్తూ ఆర్‌బీఐ తీసుకున్న నిర్ణయం సరైంది కాదని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు అన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి గచ్చిబౌలిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అది రాబోయే రోజుల్లో లీగల్ టెండర్‌గా కొనసాగుతుందని ప్రకటించడం మోసపూరితమన్నారు. గతంలో నోట్ల ఉపసంహరణ వల్ల ఏమి లాభం చేకూరిందో ఇప్పటికీ కేంద్ర ప్రభుత్వం చెప్పలేదని, దీనివల్ల ఏం జరుగుతుందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఆర్‌బీఐ నిర్ణయం వెనుక కేంద్ర ప్రభుత్వ ఒత్తిడి ఉందని, దీనివల్ల మధ్య తరగతి వాళ్లు ఇబ్బందులు పడే అవకాశం లేకపోలేదన్నారు. ఆర్థిక వ్యవస్థను కార్పొరేట్ చేతుల్లోకి తీసుకెళ్ళేందుకే ఈ నిర్ణయం తీసుకున్నారని ఆరోపించారు. గతంలో పెద్ద నోట్ల రద్దు సమయంలో అవినీతిని అంతం చేస్తామని, ఉగ్రవాదాన్ని నిర్మూలిస్తామని, నకిలీ నోట్లు అరికడతామని, నల్లధనాన్ని వెనక్కి తెస్తామని పెద్ద పెద్ద మాటలు చెప్పారని, ఏదీ అమలు కాలేదు సరికదా.. అందరూ ఇబ్బందులు పడాల్సి వచ్చిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు శోభన్, తదితరులు పాల్గొన్నారు.

2016 తరహా గందరగోళమే మళ్లీ..

మాజీ మంత్రి షబ్బీర్ అలీ



సాక్షి, హైదరాబాద్: రూ.2 వేల నోట్ల రద్దుతో.. 2016లో పెద్ద నోట్ల రద్దు సందర్భంగా ఏర్పడిన గందరగోళమే పునరావృతమవుతుందని మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత షబ్బీర్ అలీ అభిప్రాయపడ్డారు. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (ఎంఐఈ) అంచనాల ప్రకారం పెద్ద నోట్ల రద్దు సందర్భంగా 100 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని, దేశవ్యాప్తంగా 15 లక్షలకు పైగా ఉద్యోగాలు కోల్పోవలసి వచ్చిందని శనివారం ఒక ప్రకటనలో ఆయన తెలిపారు. మళ్లీ ఇప్పుడు రూ.2 వేల నోట్ల రద్దుతో అలాంటి పరిస్థితులు వచ్చే అవకాశం లేకపోలేదని స్పష్టం చేశారు. అసలు ఈ నోట్ల రద్దు వెనుక ఆంతర్యం ఏమిటో ప్రజలకు స్పష్టంగా చెప్పాల్సిన అవసరం ఉందని ఆ ప్రకటనలో షబ్బీర్ అలీ డిమాండ్ చేశారు.

'నోట్ల రద్దు ఎవరి కోసం?'

సాక్షి, హైదరాబాద్: రూ.2 వేల నోట్లను రద్దు చేసింది ఎవరి కోసమో దేశ ప్రజలకు ప్రధాని మోదీ సమాధానం చెప్పాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ బి.మహేశ్‌కుమార్‌గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ గతంలో పెద్ద నోట్ల రద్దుతో వేలాదిమంది చావుకు, నిరుద్యోగితకు మోదీ కారణమయ్యారని విమర్శించారు. ఆరేళ్ల పాటు రూ.2 వేల నోట్లను చెలామణిలో ఉంచి.. ఆ తర్వాత ఉపసంహరించుకోవడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదని పేర్కొన్నారు.

సెలెక్ట్ మొబైల్స్ యానివర్సరీ ఆఫర్స్

సాక్షి, హైదరాబాద్: ప్రముఖ మొబైల్ షోరూమ్ సెలెక్ట్ మొబైల్స్ పలు ఆఫర్లను ప్రకటించింది. బ్రాండెడ్ స్మార్ట్‌ఫోన్స్‌పై 50 శాతం తగ్గింపు, ఐఫోన్స్‌పై ఎక్స్‌టెండెడ్ వారంటీ, ఉచిత సర్వీసింగ్, ఒక ఫోన్ కంటే ఐదు కచ్చితమైన బహుమతులు, అతి తక్కువ ధరలకే కాంబో వంటి ఆకర్షణీయమైన ఆఫర్లను అందిస్తోంది. సంస్థ 5వ వార్షికోత్సవం సందర్భంగా ఈ హైఫైవ్ ఆఫర్స్‌ను ప్రవేశపెట్టినట్టు సీఎండీ వై. గురు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆఫర్లు జూన్ 10 వరకు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. సెలెక్ట్ మొబైల్స్ త్వరలో 100 స్టోర్ల మైలురాయికి చేరుకుంటుందని వెల్లడించారు.

'కృష్ణా'లో తాత్కాలిక కోటాకు బ్రేక్!

- అపెక్స్ కౌన్సిల్ నిర్ణయం కోసం కేంద్రానికి రిఫర్ చేసిన బోర్డు
- 2023–24లో నీటి అవసరాలు తీర్చే బాధ్యత త్రిసభ్య కమిటీకి అప్పగింత
- 8 ఏళ్లుగా ఏపీ, తెలంగాణకు 66:34 నిష్పత్తిలో కృష్ణా జలాల పంపిణీ
- ఇకపై ఇరు రాష్ట్రాల అవసరాలకు ఎప్పటికప్పుడు కేటాయింపులు చేయనున్న త్రిసభ్య కమిటీ
- కృష్ణా బోర్డు 17వ సర్వసభ్య సమావేశంలో కీలక నిర్ణయాలు



సాక్షి, హైదరాబాద్: ఏపీ, తెలంగాణ మధ్య 66:34 నిష్పత్తిలో కృష్ణా జలాల తాత్కాలిక సర్దుబాటు కొనసాగింపునకు బ్రేక్ పడింది. 2015 నుంచి కొనసాగుతున్న తాత్కాలిక బట్వాడాను 2023–24 నీటి సంవత్సరంలోనూ కొనసాగించాలని ఏపీ పట్టుబట్టగా తెలంగాణ తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ నేపథ్యంలో ఈ అంశంపై అపెక్స్ కౌన్సిల్ నిర్ణయం కోసం కేంద్ర జలశక్తి శాఖకు నివేదించాలని కృష్ణా నది యాజమాన్య బోర్డు (కేఆర్‌ఎంబీ) కీలక నిర్ణయం తీసుకుంది. ఈలోగా 2023–24లో ఇరు రాష్ట్రాల నీటి అవసరాలకు తగ్గట్లు ఎప్పటికప్పుడు నీటి కేటాయింపులపై బోర్డు త్రిసభ్య కమిటీ నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం చేసింది. ఈ నెల 10న హైదరాబాద్‌లోని జలసౌధలో జరిగిన కృష్ణా బోర్డు 17వ సర్వసభ్య సమావేశంలో బోర్డు చైర్మన్ శివ్‌నందన్ కుమార్ ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకున్నారు. తాజాగా ఇరు రాష్ట్రాలకు పంపిన సమావేశం మినట్స్‌లో ఈ అంశాన్ని బోర్డు వెల్లడించింది.

9 ఏళ్ల తర్వాత తాత్కాలిక కోటాకు బ్రేక్

బచావత్ ట్రిబ్యునల్ ఉమ్మడి ఏపీకి కేటాయించిన 811 టీఎంసీల కృష్ణా జలాల్లో ఏపీకి 512 టీఎంసీలు (66 శాతం), తెలంగాణకు 299 టీఎంసీల(34 శాతం)ను తాత్కాలిక కోటాగా 2015లో కేంద్ర జలశక్తి శాఖ కేటాయించింది. ఆ తర్వాత నుంచి ఏటా ఈ కేటాయింపులను కృష్ణా బోర్డు గతేడాది వరకు కొనసాగించింది. తమ సమ్మతి లేకుండా 66:34 నిష్పత్తిలోని కోటాను కొనసాగించే అధికారం బోర్డుకు లేదని, ఈ అంశంపై అపెక్స్ కౌన్సిల్ నిర్ణయం కోసం కేంద్రానికి రిఫర్ చేయాలని తెలంగాణ నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్ బోర్డు సమావేశంలో పట్టుబట్టారు. ఉమ్మడి రాష్ట్రంలోని 29 ప్రాజెక్టులకు బచావత్ ట్రిబ్యునల్ జరిపిన కేటాయింపుల ఆధారంగా 66:34 నిష్పత్తిలో తాత్కాలిక కోటాను ఖరారు చేశారని, దీన్నే కొనసాగించాలని ఏపీ జలవనరుల శాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్ కుమార్ డిమాండ్ చేశారు. తాత్కాలిక కేటాయింపుల అంశాన్ని కేంద్రానికి రిఫర్ చేయాలన్న తెలంగాణ డిమాండ్‌ను వ్యతిరేకించారు. ప్రాజెక్టులవారీగా నీటి కేటాయింపులు చేసే అధికారం బోర్డుకు లేదా కేంద్రానికి లేదని స్పష్టం చేశారు. ఉమ్మడి రాష్ట్రం ఆమోదించిన తెలంగాణలోని ఎస్‌ఎల్‌బీసీ, కల్వకుర్తి, నెట్టెంపాడు ప్రాజెక్టులకు వరుసగా 40, 40, 25 టీఎంసీలు కలిపి మొత్తం 105 టీఎంసీలు అవసరం కాగా, కేటాయింపులు లేవని తెలంగాణ తరఫున రజత్‌కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. కృష్ణా బోర్డు పరిధిని నిర్దేశిస్తూ జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్‌లో వాటిని అనుమతిలేని ప్రాజెక్టుల జాబితాలో చేర్చినందున నీటి కేటాయింపులకు అడ్డంకిగా మారిందన్నారు. 66:34 నిష్పత్తిలో జరిపిన తాత్కాలిక కేటాయింపులకు బచావత్ ట్రిబ్యునల్ కేటాయింపులతో సంబంధం లేదని ఏపీ వాదనను కొట్టిపారేశారు. ఇరుపక్షాల మధ్య సమ్మతి కుదరకపోవడంతో ఈ అంశాన్ని కేంద్రానికి నివేదిస్తూ కృష్ణా బోర్డు చైర్మన్ నిర్ణయం తీసుకున్నారు.

కేంద్రం వద్దకు ప్రాజెక్టుల అప్పగింత వ్యవహారం

గెజిట్ నోటిఫికేషన్ అమల్లో భాగంగా శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల నిర్వహణను కృష్ణా బోర్డుకు అప్పగించే ప్రసక్తే లేదని తెలంగాణ మరోసారి తెగేసి చెప్పింది. ఈ అంశాన్ని కేంద్రం ద్వారా అపెక్స్ కౌన్సిల్‌కు నివేదించాలని, గెజిట్ నోటిఫికేషన్‌పై పునఃసమీక్ష కోరాలని డిమాండ్ చేసింది. తెలంగాణ సూచన మేరకు ఈ అంశాన్ని కేంద్ర జలశక్తిశాఖకు రిఫర్ చేయాలని బోర్డు నిర్ణయించింది. తెలంగాణ పరిధిలోని ప్రాజెక్టుల విభాగాలను బోర్డుకు అప్పగిస్తే తమ భూభాగంలోని విభాగాలను సైతం అప్పగిస్తామని ఏపీ స్పష్టం చేసింది.

కూతురి పెళ్లి ఆగిపోతుందనే భయంతో తండ్రి ఆత్మహత్య

పెళ్లికి డబ్బు సమకూరకపోవడంతో మనస్తాపం...

కోహెడ రూరల్ (హుస్నాబాద్): తెల్లారితే కూతురు పెళ్లి...బంధువులందరికీ పెళ్లి పత్రికలు వెళ్లిపోయాయి. ఓ వైపు పెళ్లి ఏర్పాట్లు చేస్తూనే ఖర్చుల నిమిత్తం తెలిసిన వారందరి దగ్గరా అప్పుకోసం అడిగాడు. ఎక్కడా రూపాయి కూడా పుట్టలేదు. అటు చూస్తే బంధువులందరూ ఇంటికి వచ్చేస్తున్నారు. డబ్బులేక పెళ్లి ఆగిపోతే పరువు పోతుందని భావించిన ఆ తండ్రి ఆత్మహత్య చేసుకున్నాడు. సిద్దిపేట జిల్లా కోహెడ మండలం బస్వాపూర్ గ్రామపరిధిలోని ముత్తన్నపేటలో శుక్రవారం జరిగిన ఈ విషాద ఘటన వివరాలిలా ఉన్నాయి. వేల్పుల అయిలయ్య (45) కూతురి వివాహం ఆదివారం జరగాల్సి ఉంది. పెళ్లి ఖర్చుల కోసం డబ్బు సమకూరకపోవడంతో తెలిసిన వారి వద్ద అప్పు కోసం యత్నించాడు. ఎక్కడా అప్పు లభించకపోవడంతో మనస్తాపం చెందాడు. దీంతో శుక్రవారం సాయంత్రం గదిలోకి వెళ్లి కొబ్బరితాడుతో ఉరేసుకుని ఆత్మహత్యకు యత్నించాడు. వెంటనే గమనించిన కుటుంబసభ్యులు అతడిని దించి చికిత్స నిమిత్తం సిద్దిపేట ప్రభుత్వాస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందాడు. కుమారుడు వేల్పుల పవన్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

భార్యను చంపి ఆత్మహత్య

- కుమారుడినీ చంపేందుకు యత్నం
- జన్వాడలో ఓ ఆర్‌ఎంపీ ఉన్మాదం



నాగరాజు (ఫైల్)

మణికొండ: అతని వృత్తి ప్రాణాలను పోసే ఆర్‌ఎంపీ డాక్టర్. కానీ అందుకు భిన్నంగా భార్యను కత్తితో మెడ కోసి ప్రాణం తీసి తానూ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నార్సింగి ఏసీపీ జీవీ రమణగౌడ్ కథనం ప్రకారం.. శంకర్‌పల్లి మండలం జన్వాడలోని ఓ ఇంట్లో ఆర్‌ఎంపీ డాక్టర్ నాగరాజు తన భార్య సుధారాణి, ఇద్దరు కుమారులతో కలిసి ఉంటూ అనుబంధ గ్రామమైన మియాఖాన్‌గూడలో క్లినిక్‌ను నిర్వహిస్తున్నాడు. శుక్రవారం అర్ధరాత్రి దాటిన తరువాత నిద్రపోతున్న భార్యను కొబ్బరి కాయలు కొట్టే కత్తితో మెడ కోసి హత్య చేశాడు. అనంతరం ఏడేళ్ల పెద్ద కుమారుడు దీక్షిత్ మొహంపైనా దిండు పెట్టి బలంగా ఒత్తాడు. అంతలోనే అతన్ని వదలి కిచెన్‌లోకి వెళ్లి పురుగుల మందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డాడు. తేరుకున్న దీక్షిత్ తన తమ్ముణ్ని తీసుకుని పక్క గదిలోకి వచ్చి రాత్రంతా బిక్కుబిక్కుమంటూ ఇంట్లోనే గడిపారు. శనివారం ఉదయం పక్కింట్లోని మహిళ వాకిలి ఊడుస్తుండటంతో అలికిడి చప్పుడు విని ఆమెను పిలిచి విషయం చెప్పారు. వెంటనే స్థానికులు చేరుకుని పోలీసులకు సమాచారం ఇచ్చారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని, భార్యాభర్తలిద్దరూ గొడవ పడిన దాఖలాలు కూడా లేవని, హత్యకు, ఆత్మహత్యకు కారణాలు తెలియరాలేదని ఏసీపీ చెప్పారు.



నాగరాజు కుమారులు

గుండెపోటుతో పదమూడేళ్ల బాలిక మృతి



నిహారిక (ఫైల్)

కరకగూడెం: వయసుతో నిమిత్తం లేకుండా గుండెపోటు రావడం సాధారణమైపోయింది. తాజాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పదమూడేళ్ల బాలిక గుండెపోటుతో మృతి చెందింది. శుక్రవారం రాత్రి జరిగిన ఈ విషాద ఘటన వివరాలిలా ఉన్నాయి. జిల్లాకు చెందిన కరకగూడెం మండలం అనంతారానికి చెందిన నారందాస్ వెంకటేశ్వర్లు, లావణ్య దంపతుల పెద్ద కుమార్తె నిహారిక(13) శుక్రవారం రాత్రి కడుపునొప్పి వస్తుందని తల్లిదండ్రులకు చెప్పింది. అదే సమయంలో వాంతులు కూడా కావడంతో వెంటనే మణుగూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ప్రాథమిక చికిత్స చేయించారు. అనంతరం భద్రాచలం తీసుకెళ్తుండగా ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. అప్పటికే ఆస్పత్రికి చేరుకోగా నిహారికను పరీక్షించిన వైద్యులు గుండెపోటుతో మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కాగా, ఈనెల 17న బుధవారం కుటుంబీకులు, స్నేహితులతో కలిసి పుట్టినరోజు వేడుకలు జరుపుకోగా.. రెండో రోజునే మృతి చెందడం కుటుంబంలో విషాదాన్ని నింపింది. ఇదిలా ఉండగా ఆమె చెల్లి కూడా ఐదేళ్ల క్రితం ఇదే తరహాలో మృతి చెందింది.



రూ.2 వేల నోట్లను ఆర్‌బీఐ రద్దు చేసిన నేపథ్యంలో ప్రజలు తమ వద్ద ఉన్న నోట్లను బ్యాంకుల్లో డిపాజిట్ చేస్తున్నారు. నల్లగొండ పట్టణంలోని వివిధ బ్యాంకుల్లో శనివారం పలువురు డిపాజిట్ చేశారు.

-సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్ నల్లగొండ

భార్యపై పెట్రోల్ పోసి.. నిప్పంటించి..



భర్తతో స్నేహ (ఫైల్)

చుంచుపల్లి: వేధింపులు భరించలేక పుట్టింటికి వచ్చి ఉంటున్న వివాహితపై ఆమె భర్త పెట్రోల్ పోసి నిప్పంటించాడు. ఈ సంఘటనలో ఎనభై శాతానికి పైగా కాలిన గాయాలతో ఆమె చికిత్స పొందుతోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యానగర్‌కు చెందిన లకావత్ సైదులు తన పెద్ద కుమార్తె స్నేహను 2021 జూలైలో గార్ల మండలం పోచారానికి చెందిన భూక్యా శ్రీధర్‌కు ఇచ్చి వివాహం జరిపించాడు. కొన్నాళ్లు బాగానే ఉన్నా ఆ తర్వాత భర్తతోపాటు అత్త, మామ కూడా ఆమెను వేధిస్తున్నారు. దీంతో మూడు నెలలుగా స్నేహ విద్యానగర్‌లోని తల్లి గారింట్లో ఉంటోంది. ఈక్రమంలో శనివారం శ్రీధర్ అత్తవారింటికి వచ్చాడు. భార్య తల్లిదండ్రులు కూలి పనులకు వెళ్లగా, ఇంట్లో స్నేహ, ఆమె చెల్లెలు, సోదరుడు ఉన్నారు. దీంతో అన్నం పెట్టాలని అడిగిన శ్రీధర్‌కు.. స్నేహ అన్నం తీసుకొచ్చే క్రమంలో ఆమె ఒంటిపై పెట్రోల్ పోసి నిప్పంటించి పరారయ్యాడు. తీవ్రంగా గాయపడిన ఆమెకు కొత్తగూడెంలో ప్రథమ చికిత్స చేయించి వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.

శాంతి, సౌభ్రాతృత్వం జీవన విధానం కావాలి

రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్



సాక్షి, హైదరాబాద్: మత సామరస్యం, శాంతి, సౌభ్రాతృత్వం ప్రతి మనిషి జీవన విధానం కావాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. శనివారం మంత్రుల నివాసంలోని క్లబ్‌హౌస్‌లో గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ ఆధ్వర్యంలో జరిగిన గోష్టిలో మహాత్మాగాంధీ జీవిత చరిత్రపై రూపొందించిన ప్రత్యేక సంచికను వినోద్‌కుమార్, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్‌రెడ్డితో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన గాంధీని సామాజిక మాధ్యమాల్లో కొన్ని రాజకీయ శక్తులు అవమానిస్తున్నాయని ఆరోపించారు. మతోన్మాద శక్తుల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని, మత విశ్వాసం వ్యక్తిగతమని, మత ఉన్మాదం ప్రమాదకరమని స్పష్టం చేశారు. విద్య, వైద్యం, వ్యవసాయం, పర్యావరణ అంశాలపై గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్, గాంధీ గ్లోబల్ ట్రస్ట్ సంస్థలు చేస్తున్న కృషిని వినోద్ అభినందించారు.

ఆటో, బొలెరో ఢీ.. ముగ్గురి దుర్మరణం

- ప్రమాదంలో తల్లి, కొడుకు, కోడలు మృతి
- జోగుళాంబ గద్వాల జిల్లాలో విషాదం



తల్లితో అర్జున్, వైశాలి దంపతులు (ఫైల్)

ధరూరు: బతుకుదెరువు కోసం ఆటోలో బయల్దేరిన ఆ కుటుంబాన్ని బొలెరో రూపంలో వచ్చిన మృత్యువు కబళించింది. జోగుళాంబ గద్వాల జిల్లా ధరూరు మండలంలోని పారుచర్ల సమీపంలో శనివారం తెల్లవారుజామున ఈ ప్రమాద ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. గద్వాలలోని దౌదర్‌పల్లికి చెందిన బొప్పలి జమ్ములమ్మ(55), ఆమె కుమారుడు అర్జున్ (24), కోడలు వైశాలి (22) పల్లెల్లో నిత్యం బొంతలు కుట్టడం..పాత చీరలు అమ్మడం వంటి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో శనివారం తెల్లవారుజామున 4.30 గంటల సమయంలో తమ ఆటోలో గద్వాల నుంచి రాయచూరుకు బయల్దేరారు. మార్గంలోని పారుచర్ల–ధరూరు గ్రామాల మధ్య రాయచూరు వైపు నుంచి వచ్చిన బొలెరో, ఆటో ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఆటోలో వెళ్తున్న జమ్ములమ్మ, అర్జున్, వైశాలి అక్కడికక్కడే మృతి చెందారు. వెంటనే వాహనదారులు, చుట్టుపక్కల పొలాల రైతులు అక్కడికి చేరుకుని ఆటోలో ఇరుక్కున్న ముగ్గురి మృతదేహాలను బయటకు తీశారు. బొలెరోలో పెబ్బేరులో జరిగే సంతకు రైతులు ఎద్దులతో వెళ్తున్నట్లు తెలిసింది. ప్రమాదం జరిగిన వెంటనే బొలెరో డ్రైవర్‌తోపాటు మిగతా వారు పరారయ్యారు. అయితే అర్జున్‌కు మూడు నెలల క్రితమే హైదరాబాద్‌లోని కూకట్‌పల్లికి చెందిన వైశాలితో వివాహం జరిగినట్లు బంధువులు తెలిపారు. రేవులపల్లి పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గద్వాల జిల్లా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేశారు.

మళ్లీ అకాల వర్ష బీభత్సం

పలు జిల్లాల పరిధిలో ఈదురుగాలులతో కూడిన వాన

- లేచిపోయిన ఇళ్లు, రేకుల షెడ్ల కప్పులు.. విరిగి పడిన చెట్లు
- కొనుగోలు కేంద్రాల్లో తడిసిపోయిన ధాన్యం
- పిడుగుపాటుకు ఇద్దరు మృతి.. పలువురికి గాయాలు



పరకాల వ్యవసాయ మార్కెట్‌యార్డులో తడిసిన ధాన్యాన్ని ఎత్తుకుంటున్న రైతులు



యాదాద్రి జిల్లా మోత్కూరు మార్కెట్ యార్డులో వరదనీటిలో కొట్టుకుపోతున్న ధాన్యం

వరంగల్/ జగిత్యాల/ మోత్కూరు/ ఖమ్మంవ్యవసాయం: రాష్ట్రంలో మరోసారి అకాల వర్షాలు ప్రభావం చూపించాయి. శనివారం వివిధ జిల్లాల పరిధిలో తీవ్రమైన ఈదురుగాలులతో కూడిన వానలు పడ్డాయి. వర్షం తక్కువే కురిసినా.. ఈదురుగాలుల ధాటికి పలుచోట్ల ఇళ్లు, రేకుల షెడ్ల పైకప్పులు లేచిపోయాయి. చెట్లు, కొమ్మలు విరిగిపడ్డాయి. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిపోయింది. పిడుగుపాటు కారణంగా ఇద్దరు మృతిచెందగా.. మరికొందరికి తీవ్రగాయాలయ్యాయి.

వరంగల్‌లో అతలాకుతలం..

శనివారం సాయంత్రం ఉమ్మడి వరంగల్ జిల్లాలో పలుచోట్ల ఈదురుగాలులతో కూడిన వర్షం పడింది. వరంగల్ నగరంలో ఈదురుగాలుల ధాటికి సుమారు వంద ఇళ్ల పైకప్పు రేకులు ఎగిరిపోయాయి. చెట్లు కూలి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఏనుమాముల మార్కెట్ సమీపంలో ఓ జిన్నింగ్ మిల్లు రేకులు లేచిపోయాయి. హనుమకొండ జిల్లా శాయంపేటలో మామిడికి నష్టం వాటిల్లింది. పరకాల వ్యవసాయ మార్కెట్‌లో ఆరబోసిన ధాన్యం వర్షానికి కొట్టుకుపోయింది. ములుగు జిల్లా ఏటూరునాగారం, వెంకటాపురం(ఎం), గోవిందరావుపేటలో చెట్లు విరిగిపడ్డాయి. వరంగల్ జిల్లా నల్లబెల్లి, లెంకాలపల్లి, నందిగామ, రేలకుంట, రుద్రగూడెం, శనిగరం గ్రామాల్లో ఇళ్లు ధ్వంసమయ్యాయి.

జగిత్యాల, యాదాద్రి, ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లో..

జగిత్యాల జిల్లాలో శనివారం మధ్యాహ్నం ఉరుములు, మెరుపులు, తీవ్ర ఈదురుగాలులతో కూడిన వాన బీభత్సం సృష్టించింది. జిల్లా కేంద్రంలో పలుచోట్ల చెట్లు విరిగిపడి కార్లు, ఇతర వాహనాలు ధ్వంసమయ్యాయి. మినీస్టేడియం గోడ కూలిపోయింది. యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం వాన ధాటికి కొట్టుకుపోయింది. తూకం వేసిన బస్తాలు తడిసిపోయాయి.

అకాల వర్షంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆగమాగమైంది. పలు మండలాల్లో అరగంట పాటు వర్షంతో పాటు వడగళ్లు పడ్డాయి. పలుచోట్ల విద్యుత్ స్తంభాలు, తీగలు తెగిపడటంతో అంధకారం అలముకుంది. కల్లాలు, కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం, మొక్కజొన్నను కాపాడుకునేందుకు రైతులు నానా పాట్లుపడ్డారు.

పిడుగుపాటుకు ఇద్దరు మృతి

వరంగల్ జిల్లా నర్సంపేట మండలం భోజ్యానాయక్‌తండాకు చెందిన బానోతు సుమన్ పిడుగుపాటుతో మృతిచెందగా.. బానోతు భద్రు, బానోతు రమ, అజ్మీరా శిరేఖలకు తీవ్రగాయాలు అయ్యాయి. ఇక జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం జగదేవుపేటలో మేకల కాపరి క్యాతం రాజయ్య (65) పిడుగుపాటుకు మృతిచెందాడు. బుగ్గారం మండలం సిరికొండలో పిడుగుపడి మరో మేకలకాపరి మల్లయ్య తీవ్రంగా గాయపడ్డాడు.

క్లుప్తంగా

ఢిల్లీలో భారీ సైబర్ క్రైం

డాక్టర్ నుంచి రూ.4.5 కోట్లు కొట్టేశారు

న్యూఢిల్లీ: మహారాష్ట్ర నార్కోటిక్స్ డివిజన్ అధికారులమంటూ ఢిల్లీకి చెందిన ఓ వైద్యురాలి(34) నుంచి సుమారు రూ.4.50 కోట్లు కాజేశారు సైబర్ నేరగాళ్లు. ఢిల్లీలో ఇంత భారీ స్థాయిలో జరిగిన ఈ తరహా సైబర్ నేరం ఇదేనంటున్నారు పోలీసులు. ఫెడ్ఎక్స్ కొరియర్ సర్వీస్ ద్వారా ఆమె పేరుతో ముంబై నుంచి తైవాన్ వెళ్లాల్సిన పార్సిల్‌లో ఇతర వస్తువులతోపాటు డ్రగ్స్ ఉన్నాయంటూ నేరగాళ్లు మే 5న సదరు బాధితురాలికి ఫోన్ చేశారు. అది మొదలుకొని అంధేరి పోలీస్ స్టేషన్, ముంబై డీసీపీ, ఆర్‌బీఐ, కస్టమ్స్, నార్కోటిక్స్ అధికారుల పేరుతో పలువురు స్కైప్ ద్వారా మాట్లాడుతూ ఆమెకు మాయమాటలు చెప్పారు. ఈ విషయాలను భర్త సహా ఎవరికీ చెప్పొద్దంటూ నమ్మించారు. బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్‌గా ఉన్న రూ.4.47 కోట్లను డ్రా చేయించి, ఆర్‌టీజీఎస్ ద్వారా బదిలీ చేయించుకున్నారు. స్కైప్ ద్వారా జరిగిన సంభాషణలను డిలీట్ చేయించారు. డబ్బును తిరిగి ఇస్తామన్న మోసగాళ్లు ఎంతకీ ఇవ్వకపోవడంతో బాధితురాలు మోసం గ్రహించి, పోలీసులను ఆశ్రయించారు.

అస్సాంలో టీచర్లకు డ్రెస్ కోడ్

గువాహటి: అస్సాం ప్రభుత్వం స్కూలు టీచర్లకు డ్రెస్ కోడ్ ప్రకటించింది. 'టీచర్ల వేషధారణ హుందాగా ఉండాలి. విధుల్లో ఉండగా పురుషులు సాధారణ రంగులున్న ప్యాంట్-షర్ట్ వంటి సంప్రదాయ దుస్తులు, మహిళలు సల్వార్ సూట్, చీర వంటివి ధరించాలి. టి-షర్ట్, జీన్స్, లెగ్గింగ్స్, మెరిసే రంగులున్న దుస్తులను ధరించి విధులకు రావడం నిషేధం' అని పేర్కొంది.

ఎనిమిదోసారి తండ్రవనున్న... బోరిస్ జాన్సన్

లండన్: బ్రిటన్ మాజీ ప్రధానమంత్రి బోరిస్ జాన్సన్ మరోసారి తండ్రి కాబోతున్నారు. ఇప్పటికే ఏడుగురు పిల్లల తండ్రయిన ఆయన మరోసారి తండ్రి అవుతున్న ఆనందంలో ఉన్నారు. ఈ విషయాన్ని ఆయన భార్య కేరీ ఇన్‌స్టాగ్రాం వేదికగా పంచుకున్నారు. మరి కొద్ది రోజుల్లో ఈ లోకంలోకి రానున్న బుజ్జాయి కోసం ఎదురుచూస్తున్నామని చెప్పారు. జాన్సన్ మూడో భార్య కేరీ. మొదటి భార్యతో ఆయనకి పిల్లలు లేరు. రెండో భార్య వీలర్‌తో నలుగురు పిల్లలు ఉన్నారు. 2021లో కేరిని పెళ్లి చేసుకున్నారు. వీరిద్దరికీ ఇప్పటికే ఇద్దరు పిల్లలు ఉన్నారు. గతంలో మరో మహిళతోనూ జాన్సన్ అఫైర్ కొనసాగించడంతో ఆమె ఓ బిడ్డకు జన్మనిచ్చింది. దీంతో ఇప్పటిదాకా జాన్సన్‌కు ఏడుగురు సంతానం ఉన్నారు.



హిరోషిమాలో జీ-7 తదితర దేశాధినేతలతో మోదీ



రిషితో ఆత్మీయ ఆలింగనం

సమ్మిళిత ఆహార వ్యవస్థ

నిరుపేదల సంక్షేమానికి అత్యవసరం: మోదీ • ఆహార భద్రత ప్రపంచ అవసరం

- రైతులందరికీ డిజిటల్ పరిజ్ఞానం
- హిరోషిమాలో జీ-7 సదస్సు వేదికగా ప్రపంచ దేశాలకు ప్రధాని పిలుపు
- జో బైడెన్, రిషి సునాక్‌లతో ఆత్మీయ ఆలింగనం, కరచాలనం
- జెలెన్‌స్కీతో తొలిసారిగా చర్చలు
- యుద్ధం మానవ సంక్షోభమని వ్యాఖ్య



హిరోషిమాలోని ఓ రెస్టారెంట్‌లో జపాన్ తినుబండారం ఒకొనొమియాకీను నేర్చుకుంటున్న సునాక్, బ్రిటన్ పాత్రికేయులు

హిరోషిమా: ప్రపంచవ్యాప్తంగా అత్యంత దుర్బల స్థితిలో ఉన్న నిరుపేదల సంక్షేమం నిమిత్తం సమ్మిళిత ఆహార వ్యవస్థ ఏర్పాటుకు ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఎరువుల వనరులను చెరపడుతున్న విస్తరణవాద ధోరణికి చెక్ పెట్టాలన్నారు. 'సాంకేతిక పరిజ్ఞానాన్ని అందరికీ అందుబాటులోకి తెచ్చేలా ప్రజాస్వామ్యీకరణ చేయాలి. ఇలాంటి చర్యలు అభివృద్ధికి, ప్రజాస్వామ్యానికి మధ్య వారధిగా ఉంటాయి' అని అన్నారు. పాన్‌లోని హిరోషిమాలో జీ-7 సదస్సులో మోదీ మాట్లాడారు. సహజ వనరులను సమగ్రంగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని, వినియోగదారుల ప్రయోజనాలే పరమావధిగా అభివృద్ధి నమూనాను మార్చాలని చెప్పారు. అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్, ఇటలీ, జర్మనీ, కెనడా, జపాన్‌లతో కూడిన జీ-7 కూటమి సదస్సు ఈసారి జపాన్‌లో జరుగుతోంది. భారత్‌తో పాటు మరో ఏడు దేశాల అధినేతలను సదస్సుకు జపాన్ ఆహ్వానించింది. ఈ మేరకు సదస్సులో పాల్గొన్న ప్రధాని తన ప్రసంగంలో ఆహార భద్రతపైనే అత్యధికంగా దృష్టిసారించారు. ప్రపంచ ఆహార భద్రత సుస్థిరంగా ఉండాలంటే ఆహార వృథాను అరికట్టడం అత్యంత కీలకమని చెప్పారు. సదస్సులో జరుగుతున్న చర్చలు జీ-20, జీ-7 కూటముల మధ్య కీలకమైన అనుసంధానంగా మారతాయని ఆశాభావం వెలిబుచ్చారు. సమ్మిళిత ఆహార విధానం రూపకల్పనలో చిన్న, సన్నకారు రైతుల ప్రయోజనాలకే అత్యంత ప్రాధాన్యమివ్వాలని పిలుపునిచ్చారు. ''ప్రపంచవ్యాప్తంగా ఎరువుల పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరముంది. ఈ క్రమంలో ఎదురయ్యే రాజకీయపరమైన అడ్డంకులను తొలగించాలి'' అని సభికుల హర్షధ్వానాల మధ్య ప్రధాని పదేపదే సూచించారు. ప్రపంచవ్యాప్తంగా ఎరువుల వాడకాన్ని తగ్గిస్తూ ప్రకృతి సేద్యాన్ని ఇతోధికంగా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. రైతులందరికీ డిజిటల్ టెక్నాలజీ అందించేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.

మోదీకి బైడెన్ ఆత్మీయ ఆలింగనం

జీ-7 సదస్సులో ఆసక్తికరమైన దృశ్యాలు కన్పించాయి. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ప్రధాని మోదీ కూర్చున్న కుర్చీ దగ్గరికి వడివడిగా వచ్చారు. ఆయన్ను చూసి మోదీ కుర్చీలోంచి లేచి స్వాగతించారు. నేతలిరువురూ పలకరించుకొని ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. బ్రిటన్ ప్రధాని రిషి సునాక్‌ను కూడా మోదీ ఆప్యాయంగా కౌగిలించుకొని మాట్లాడారు. మరోవైపు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్‌తో ద్వైపాక్షిక అంశాలపై మోదీ చర్చించారు.

అణు విలయపు నేలపై శాంతిమూర్తి

రెండో ప్రపంచ యుద్ధంలో అమెరికా అణుబాంబుతో భస్మీపటలమై లక్షలాది మంది మృత్యువాత పడ్డ హిరోషిమా పట్టణంలో శాంతి, అహింసలకు సంఘీభావంగా గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. మోదీ ఆ విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళులర్పించారు. జపాన్ ప్రధాని ఫ్యూమియో కిషిదాకు తాను బహుమతిగా ఇచ్చిన బోధి వృక్షాన్ని అక్కడే నాటారని తెలిసి సంబరపడ్డారు. హిరోషిమా పేరు చెబితే ఇప్పటికీ ప్రపంచం వణికిపోతుందని గుర్తు చేశారు.

రష్యా-ఉక్రెయిన్ యుద్ధ పరిష్కారానికి కృషి: మోదీ

ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర తర్వాత మోదీ తొలిసారిగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో సమావేశమయ్యారు. జీ-7 సదస్సు సందర్భంగా ఇరువురు నేతలు కరచాలనం చేసుకొని ఫొటోలకు పోజులిచ్చారు. ఉక్రెయిన్ యుద్ధం మానవత్వం, మానవ విలువలకు సంబంధించినదని మోదీ అభిప్రాయపడ్డారు. ఈ సంక్షోభానికి సాధ్యమైనంత వరకు పరిష్కార మార్గం కనుగొంటానని జెలెన్‌స్కీకి హామీ ఇచ్చారు. ''ఉక్రెయిన్ యుద్ధం ప్రపంచ దేశాలన్నింటిపై పలు రకాలుగా ప్రభావం చూపింది. ఉక్రెయిన్‌లో పరిస్థితిని రాజకీయ, ఆర్థిక అంశంగా చూడడం లేదు. మానవత్వం, మానవ విలువలకు సంబంధించిన అంశంగా చూస్తున్నాం. యుద్ధంతో పడే బాధలు మాకంటే మీకే బాగా తెలుసు. ఈ సంక్షోభ పరిష్కారానికి భారత్‌తో పాటు వ్యక్తిగతంగా నేను కూడా కృషి చేస్తానని హామీ ఇస్తున్నా'' అని చెప్పారు. తాను రూపొందించిన సమగ్ర శాంతి ఫార్ములాలో భారత్ కూడా భాగస్వామి కావాలని జెలెన్‌స్కీ కోరారు.

పెద్ద నోటు రద్దు... ఏ కట్టడికి?!

ఎస్.రాజమహేంద్రారెడ్డి

ఇంతకీ 2 వేల నోటు ఉపసంహరణ లేదా రద్దు ఎవరి కోసం? నల్లధనం కట్టడికా! రాజకీయ ప్రత్యర్థుల కట్టడికా! కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి కర్ణాటక ఎన్నికల ఫలితం కంటిమీద కునుకు లేకుండా చేసినట్టుంది. డిసెంబరులో జరిగే ఐదు రాష్ట్రాల ఎన్నికలు, వచ్చే ఏడాది జరిగే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రత్యర్థులను ఉక్కిరిబిక్కిరి చేసేందుకు బీజేపీ వేసిన ఎత్తుగడగా ఈ నోటు రద్దును ఎందుకు భావించకూడదు? ఎన్నికల్లో ధనప్రవాహం అభిలషణీయం కాదు కానీ, దాన్ని ఆపడం ఇప్పటివరకు ఎవరి వల్లా కాలేదు. ఇక్మైపై కాదు కూడా! మొన్నటికి మొన్న కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో ఈసీ సోదాల్లో 375 కోట్లకు పైగా (డబ్బు, మందు, కానుకలు) దొరికింది. దొరకనిది ఇంకెన్ని రెట్లుంటుందో! ఓటర్లకు ఎర వేయడం తప్పనప్పుడు, ప్రత్యర్థికి ఆ అవకాశం ఇవ్వకుండా వారి ఆర్థిక మూలాలపై దెబ్బ కొట్టడం యుద్ధనీతిలో భాగమే కదా! కేంద్రంలో అధికారంలో ఉన్న రాజకీయ పార్టీ సరిగ్గా ఇదే చేసింది. 2016లో నోట్ల రద్దును గొప్ప ప్రయోగంగా, ఆర్థిక వ్యవహారాల్లో గొప్ప మలుపుగా ప్రధానమంత్రి మోదీ జాతినుద్దేశించి మాట్లాడుతూ ప్రకటించినప్పుడు దేశం మొత్తం నివ్వెరపోయింది. ఆ చర్య బడా బాబులతో పాటు సగటు జీవులకూ కొన్ని నెలల పాటు కునుకు లేకుండా చేసింది. చివరికి దానివల్ల ఏం ఒరిగింది? నల్లధనంగా భావించిన మొత్తంలో ఏకంగా 99 శాతానికి పైగా మళ్లీ బ్యాంకుల్లోకి చేరిపోయింది. 'ఆపరేషన్ సక్సెస్, పేషెంట్ డెడ్ (ఆపరేషన్ విజయవంతం, కానీ రోగి దక్కలేదు)' చందంగా తయారైంది. నోట్ల రద్దును అప్పుడు మోదీ ప్రకటిస్తే, శుక్రవారం నాడు మాత్రం 2 వేల నోటు రద్దును రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. బహుశా నోటు రద్దుకు రాజకీయ రంగు అంటకుండా కేంద్రం తీసుకున్న జాగ్రత్త ఇది. దేశ ఆర్థిక రంగాన్ని చిన్నదో పెద్దదో ఏదో ఒక కుదుపుకు లోను చేసే ఇలాంటి నిర్ణయాన్ని ఆర్‌బీఐ ప్రకటించడంలోనే అసలు అంతరార్థం అవగతమవుతుంది.

'ఎవ్రీథింగ్ ఈజ్ ఫెయిర్ ఇన్ వార్ అండ్ లవ్ (యుద్ధంలోనూ ప్రేమలోనూ సర్వం సబబే)' అన్నానుడి తెలుసు కదా! ఇదే సూత్రాన్ని రాజకీయాలకు అన్వయిస్తే సరిపోతుందేమో!



బీజం పడిందక్కడే...!

రాజకీయ అవసరాలను పక్కన పెడితే ఈ పెద్ద నోటు రద్దు ఎవరికి నష్టం? రెండు వేల నోటు ముద్రణ నిలిపివేసి చాలా ఏళ్లవుతోంది. బ్యాంకులు కస్టమర్లకు వాటిని జారీ చేయడం నిలిపివేసి కూడా చాలా రోజులవుతోంది. చలామణిలో లేకపోవడంతో సగటు జీవులు ఈ నోటును కళ్లజూసి కొన్ని నెలలవుతోంది. రియల్ ఎస్టేట్ రంగంలో, సినిమా రంగంలో చలామణిలో ఉన్న మాట వాస్తవం. ఆర్‌బీఐ లెక్కల ప్రకారం ప్రస్తుతం రూ.3.62 లక్షల కోట్ల విలువైన రెండు వేల నోట్లు మార్కెట్లో ఉన్నాయి. ఇందులో అధిక శాతం బడా బాబుల చేతుల్లోనే ఉన్నాయి. ఇటీవల కర్ణాటకలో జరిగిన ఎన్నికల్లో ఓటర్లకు 2 వేల రూపాయల నోట్లే పంచారన్న విషయం అందరికీ తెలిసిందే. రాబోయే ఎన్నికల్లోనూ ఇదే జరుగుతుంది కాబట్టి ఆ నోటుపై వేటు వేస్తే ప్రతిపక్షాలను దెబ్బ తీయొచ్చనేది అసలు వ్యూహం. ప్రతిపక్షాల కూటమికి తనను సారథిని చేస్తే ఎన్నికల ఖర్చు మొత్తం భరిస్తానని ఓ నేత అన్నట్టు ఓ ప్రముఖ ఇంగ్లిష్ చానల్‌లో ఆ చానల్ తాలూకు ప్రముఖ జర్నలిస్టు బాహాటంగానే ప్రకటించిన సంగతి తెలిసిందే. బహుశా రెండు వేల నోటుపై వేటుకు అక్కడే బీజం పడి ఉంటుంది. కాదంటారా!?

కర్ణాటక సీఎంగా సిద్ధూ ప్రమాణం

డిప్యూటీ సీఎంగా శివకుమార్

- మంత్రులుగా మరో 8 మంది ప్రమాణం
- ఖర్గే, రాహుల్, ప్రియాంక హాజరు
- కార్యక్రమంలో పాల్గొని సంఘీభావం ప్రకటించిన విపక్ష రాష్ట్రాల సీఎంలు, నేతలు



శనివారం బెంగళూరులో నూతన సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ డీకేలతో తేజస్వి, గహ్లోత్, నితీశ్, ఖర్గే, డి.రాజా, రాహుల్, స్టాలిన్, ప్రియాంక, ఏచూరి, సోరెన్ తదితరులు



ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య ప్రమాణస్వీకారం



ఉప ముఖ్యమంత్రిగా డీకే ప్రమాణం

సాక్షి, బెంగళూరు: కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరింది. రాష్ట్ర ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ ప్రమాణం చేశారు. బెంగళూరులోని కంఠీరవ స్టేడియంలో మధ్యాహ్నం 12.30 గంటలకు జరిగిన కార్యక్రమంలో వీరి చేత గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ ప్రమాణం చేయించారు. వీరితోపాటు మరో 8 మంది.. డాక్టర్ జి.పరమేశ్వర, కేహెచ్ మునియప్ప, కేజే జార్జ్, ఎంబీ పాటిల్, సతీశ్ జారకిహోళి, ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే తనయుడు ప్రియాంక్ ఖర్గే, రామలింగారెడ్డి, జమీర్ అహ్మద్ ఖాన్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య దేవుని పేరిట, డీకే శివకుమార్ శ్రీ గంగాధర అనే ఆయన తాత గారి పేరిట ప్రమాణం చేశారు. పరమేశ్వర రాజ్యాంగంపై, సతీశ్ బుద్ధుడు, బసవణ్ణ అంబేడ్కర్ పేరిట, జమీర్ అహ్మద్ అల్లా, తన తల్లి పేరిట ప్రమాణం చేశారు. మిగిలిన వారు దేవుని పేరిట ప్రమాణం చేశారు. అనంతరం, సాయంత్రం నూతన సీఎం సిద్ధరామయ్య నేతృత్వంలో మంత్రివర్గం మొట్టమొదటి సమావేశం జరిగింది. ఎన్నికల సందర్భంగా ప్రజలకిచ్చిన వివిధ హామీల అమలుకు కేబినెట్ సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది. వీటి అమలుకు ఏడాదికి రూ.50 వేల కోట్ల మేర ప్రభుత్వంపై భారం పడుతుందని అంచనా. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను ఆర్థికం సహా ఎటువంటి ఇబ్బందులెదురైనా తప్పక అమలు చేస్తామని అనంతరం సీఎం సిద్ధరామయ్య చెప్పారు. ఈనెల 22 నుంచి మూడు రోజుల పాటు అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశమవుతుందన్నారు. నూతన ఎమ్మెల్యేలు ప్రమాణం చేస్తారని, కొత్త స్పీకర్ ఎంపిక ఈ సమావేశాల్లో ఉంటుందని చెప్పారు. ఇలా ఉండగా, సీఎం, డిప్యూటీ సీఎంగా ప్రమాణం చేసిన సిద్ధరామయ్య, శివకుమార్‌లకు ప్రధాని మోదీ, మాజీ ప్రధాని దేవె గౌడ, మాజీ సీఎం బొమ్మై అభినందనలు తెలిపారు.

జాతీయ నేతలు హాజరు

ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ సీనియర్ నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ పాల్గొన్నారు. కాంగ్రెస్ మాజీ చీఫ్ సోనియాగాంధీ హాజరు కాలేదు. కాంగ్రెస్ పాలిత రాజస్తాన్, ఛత్తీస్‌గఢ్, హిమాచల్‌ప్రదేశ్ సీఎంలు అశోక్ గెహ్లోట్, భూపేశ్ బఘేల్, సుఖ్‌వీందర్ సింగ్‌లతోపాటు తమిళనాడు, బిహార్, జార్ఖండ్ సీఎంలు ఎంకే స్టాలిన్, నితీశ్ కుమార్, హేమంత్ సొరెన్‌లు పాల్గొన్నారు. వీరితో పాటు బిహార్ ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్, ఎన్‌సీపీ చీఫ్ శరద్ పవార్, జమ్మూ కశ్మీర్ మాజీ సీఎంలు ఫరూక్ అబ్దుల్లా, మెహబూబా ముఫ్తీ, సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా, ఆర్‌ఎస్పీ అధ్యక్షుడు ఎన్‌కే ప్రేమచంద్రన్, సీపీఐ ఎంఎల్ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య, వీసీకే అధ్యక్షుడు డాక్టర్ తిరుమల వలన్, ఆర్‌ఎల్‌డీ అధ్యక్షుడు జయంత్ చౌదరి, నటుడు కమల్ హాసన్ కూడా ఉన్నారు. నేతలంతా చేతులు కలిపి సంఘీభావం ప్రదర్శించారు.

రూ.2,000 నోట్ల మార్పిడి ఇలా...

ముంబై: రూ.2,000 నోట్లను రద్దు చేస్తున్నట్లు శుక్రవారం ఆర్‌బీఐ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నెల 23 నుంచి రూ.2,000 నోట్ల మార్పిడికి అవసరమైన ప్రొఫార్మా కూడా సిద్ధమయినట్లు తెలుస్తోంది. దీనిని అన్ని బ్యాంకులకు పంపించినట్లుగా సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా షేర్ అవుతోంది. నోట్లను మార్పిడి చేయాలనుకునే వారు ఈ ప్రొఫార్మాను పూర్తి చేయడం తప్పనిసరని చెబుతున్నారు. ఈ ప్రొఫార్మా మొదటి కాలమ్‌లో నోట్లను మార్పిడి చేయాలనుకునే వారి పూర్తి పేరు రాయాలి. రెండో కాలమ్‌లో గుర్తింపు ధ్రువీకరణకు చూపే కార్డు, మూడో కాలమ్‌లో ఆ కార్డులోని నంబర్ నాలుగో కాలమ్‌లో రూ.2,000 నోట్లు, వాటి సంఖ్య, వాటి మొత్తంను తెలపాలి. చివరిగా డిపాజిట్ చేసే వ్యక్తి సంతకం చేయాలి. ఇందులో ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, వోటర్ ఐడీ కార్డు, పాస్‌పోర్టు, ఎంఎన్‌ఆర్‌జీఏ కార్డు లేదా పాపులేషన్ రిజిస్టర్‌లను గుర్తింపు పత్రంగా పరిగణిస్తారు. వీటిల్లో ఏదో ఒకటి గుర్తింపు పత్రం ఒరిజినల్ కాపీని బ్యాంకుకు చూపాల్సి ఉంటుంది. బ్యాంకు అకౌంట్ లేకున్నా నోట్ల మార్పిడికి ఓకే.

గత తప్పును కప్పిపుచ్చుకునేందుకే: విపక్షాలు

రూ.2,000 నోట్లను చలామణీ నుంచి ఉపసంహరించుకుంటున్నట్లు శనివారం రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్‌బీఐ)చేసిన ప్రకటనపై ప్రతిపక్ష నేతలు మండిపడ్డారు. గతంలో తీసుకున్న తప్పుడు నిర్ణయాన్ని కప్పిపుచ్చుకునేందుకేనా రెండో విడత నోట్ల రద్దు అంటూ కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మొత్తం నోట్ల రద్దు వ్యవహారంపై నిష్పాక్షిక విచారణ జరపాలని డిమాండ్ చేశారు. 'మొదటిసారి నోట్ల రద్దుతో ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా దెబ్బతింది. ఫలితంగా అసంఘటిత రంగం ఆసాంతం కుప్పకూలింది. చిన్న, మధ్యతరహా పరిశ్రమలు మూతబడి, కోట్లాది మంది ఉపాధి, ఉద్యోగాలు కోల్పోయారు'అంటూ ఖర్గే శనివారం పలు ట్వీట్లు చేశారు. టీఎంసీ చీఫ్, బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కూడా ప్రభుత్వ ప్రకటనను ఎద్దేవా చేశారు. 'కేంద్ర ప్రభుత్వం మరోసారి చపలచిత్తంతో తీసుకున్న నిర్ణయం. తుగ్లక్ తరహా నోట్ల రద్దు డ్రామా'అంటూ ఆమె అభివర్ణించారు. ఆర్‌బీఐ తాజా నిర్ణయం ప్రభావం సామాన్య ప్రజానీకంపై తీవ్రంగా ఉంటుందంటూ ఆమె పలు ట్వీట్లలో పేర్కొన్నారు. కష్టాల్లో ఉన్న సమయంలో ఇటువంటి నిర్ణయం తీసుకున్న నియంతృత్వ ప్రభుత్వాన్ని ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని వ్యాఖ్యానించారు.

ప్రభుత్వ కార్యాలయం అల్మారాలో... 2.31 కోట్ల నగదు, కిలో బంగారం!

జైపూర్: రాజస్తాన్ రాజధాని జైపూర్‌లోని ఓ ప్రభుత్వ కార్యాలయం బేస్‌మెంట్‌లో ఉన్న అల్మారాలో రూ.2.31 కోట్ల డబ్బుతోపాటు, బంగారం బయటపడింది. ఈ-ఫైలింగ్‌లో భాగంగా యోజన భవన్‌లోని ఫైళ్ల స్కానింగ్, డిజిటైజేషన్ జరుగుతున్నాయి. దీనికోసం బేస్‌మెంట్‌లోని రెండు అల్మారాలను శనివారం అధికారులు తెరిచారు. ఒక అల్మారాలో ఫైళ్లుండగా, రెండో దాన్లోని ఓ ట్రాలీ సూట్‌కేసులో రూ.500, రూ.1,000 నోట్ల కట్టలు, బంగారం బయటపడ్డాయి. మొత్తం రూ.2.31 కోట్ల నగదు, కిలో బంగారం ఉన్నట్లు అధికారులు తేల్చారు. ఇందుకు సంబంధించి ఆధార్ విభాగానికి చెందిన ఏడుగురు ఉద్యోగులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఆర్‌బీఐ రూ.2 వేల కరెన్సీ నోట్ల రద్దు ప్రకటించిన మరునాడే ఈ విషయం బయటపడటం గమనార్హం.

సిక్కు అల్లర్ల కేసులో టైట్లర్‌పై చార్జిషీటు

న్యూఢిల్లీ: 1984 సిక్కు వ్యతిరేక అల్లర్ల కేసులో కాంగ్రెస్ నేత, కేంద్ర మాజీ మంత్రి జగదీశ్ టైట్లర్(78)పై సీబీఐ శనివారం ప్రత్యేక కోర్టులో చార్జిషీటు వేసింది. ఢిల్లీలోని పుల్ బంగాష్ గురుద్వారాకు నిప్పుపెట్టడంతోపాటు ముగ్గురు సిక్కులు సజీవ దహనమయ్యారు. ఈ ఘటనకు జగదీశ్ టైట్లరే కారణమని, అక్కడ చేరిన గుంపును రెచ్చగొట్టారని చార్జిషీటులో పేర్కొంది. ఈ నేరానికి గాను ఆయన పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసింది. ఈ అభియోగాలపై జూన్ 2న కోర్టు విచారణ చేపట్టనుందని సీబీఐ వర్గాలు తెలిపాయి. 1984లో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ అంగరక్షకుల తుపాకీ గుళ్లకు బలైన అనంతరం ఢిల్లీతోపాటు పలు ప్రాంతాల్లో సిక్కులపై జరిగిన దాడుల్లో భారీగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది.

మళ్లీ సుప్రీంకోర్టుకు కేంద్రం, ఆప్

- అధికారుల అజమాయిషీపై అదే రగడ
- ఇటీవలి తీర్పుపై కేంద్రం రివ్యూ పిటిషన్
- ఆర్డినెన్స్‌ను కోర్టులో సవాలు చేస్తాం: ఆప్



న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం, ఢిల్లీలోని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం మధ్య లొల్లి మళ్లీ సుప్రీంకోర్టుకు చేరింది. ఢిల్లీలోని ప్రభుత్వాధికారులపై అజమాయిషీ రాష్ట్ర ప్రభుత్వానిదేనంటూ మే 11న సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించడం తెలిసిందే. ఆ వెంటనే పలువురు కీలక అధికారులను బదిలీ చేస్తూ కేజ్రీవాల్ సర్కారు నిర్ణయం తీసుకున్నా అవి అమలు కాకుండా లెఫ్టినెంట్ గవర్నర్ అడ్డుపడ్డారు. ప్రభుత్వానికి గొడవ నడుస్తుండగానే సుప్రీం తీర్పును పూర్వపక్షం చేసేలా కేంద్రం శుక్రవారం ఆర్డినెన్స్ జారీ చేయడం తెలిసిందే. దాని ద్వారా ఢిల్లీ పరిధిలోని ఐఏఎస్, గ్రూప్ ఏ అధికారుల పోస్టింగ్, బదిలీ, క్రమశిక్షణ చర్యలు తదితరాలపై నిర్ణయాలకు జాతీయ రాజధాని సివిల్ సర్వీస్ అథారిటీని ఏర్పాటు చేసింది. అంతేగాక అధికారులపై నిర్ణయాధికారాలను రాష్ట్ర ప్రభుత్వానికే కట్టబెడుతూ ఇచ్చిన తీర్పును పునఃసమీక్షించాలంటూ సుప్రీంకోర్టులో శనివారం కేంద్రం రివ్యూ పిటిషన్ కూడా దాఖలు చేసింది. దేశ రాజధానిలోని ప్రభుత్వ పనితీరు మొత్తం దేశాన్నే ప్రభావితం చేస్తుందని అందులో వాదించింది. మరోవైపు ఆర్డినెన్స్‌పై కేజ్రీవాల్ మండిపడ్డారు. మే 18 నుంచి సుప్రీంకోర్టుకు వేసవి సెలవులున్న సందర్భాన్ని చూసుకుని తెలివిగా ఈ చర్యకు దిగిందన్నారు. రాష్ట్ర అధికారాలకు దొడ్డిదారిన గండి కొట్టిన ఈ రాజ్యాంగ విరుద్ధ నిర్ణయంపై తాము కూడా సుప్రీం తలుపు తడతామని స్పష్టం చేశారు. ఆర్డినెన్స్ రాజ్యసభ ఆమోదం పొందకుండా చూడాలని విపక్షాలకు విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై విపక్ష నేతలందరినీ కలుస్తానని ప్రకటించారు. అంతేగాక ఢిల్లీలో ఇంటింటికీ వెళ్లి కేంద్రం అప్రజాస్వామిక తీరుపై ప్రజలను చైతన్యవంతం చేస్తానన్నారు. ఈ ఆరోపణలను బీజేపీ తోసిపుచ్చింది. అధికారులను కేజ్రీవాల్ సర్కారు వేధిస్తున్నందున ప్రజా ప్రయోజనార్థమే ఆర్డినెన్స్ తెచ్చినట్టు పార్టీ అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా చెప్పుకొచ్చారు. దమ్ముంటే ఆర్డినెన్స్‌పై సుప్రీంకు వెళ్లి చూడాలని బీజేపీ నేత రవిశంకర్ ప్రసాద్ సవాలు చేశారు. ఢిల్లీ పాలనాధికారాలు తదితరాలపై ఆప్ ప్రభుత్వానికి, కేంద్రానికి ఎనిమిదేళ్లుగా గొడవలు జరుగుతుండటం తెలిసిందే.

జీ20 భేటీపై చైనా అభ్యంతరం.. భారత్ దీటైన జవాబు

శ్రీనగర్: ఈ నెల 22-24 తేదీల మధ్య జీ-20 టూరిజం వర్కింగ్ గ్రూప్ మూడో సమావేశాన్ని శ్రీనగర్‌లో నిర్వహించడంపై చైనా అభ్యంతరం తెలిపింది. జీ-20కి సంబంధించిన ఏ విధమైన సమావేశాల్ని కూడా వివాదాస్పద ప్రాంతాల్లో జరపరాదని, అటువంటి సమావేశాలకు తాము హాజరు కాబోమని శుక్రవారం పేర్కొంది. దీనిపై భారత్ దీటుగా స్పందించింది. 'మా సొంత భూభాగంలో ఎక్కడైనా సమావేశాలు జరుకునే స్వేచ్ఛ మాకుంది. చైనాతో సాధారణ సంబంధాలు నెలకొనాలంటే సరిహద్దుల్లో శాంతియుత పరిస్థితులు ఏర్పడటం అవసరం'అని పేర్కొంది. ఈ సమావేశాలకు హాజరు కారాదని టర్కీ ఇప్పటికే ప్రకటించగా, సౌదీ అరేబియా నుంచి ఎటువంటి స్పందనా లేదు. ఈ సమావేశాలకు వివిధ దేశాల నుంచి 100 మంది వరకు ప్రతినిధులు హాజరవుతారని ప్రభుత్వం ముందుగా భావించింది. అయితే, సుమారు 60 మంది హాజరవుతారని తాజాగా అంచనా వేస్తోంది. ఇలా ఉండగా, జీ-20 సమావేశాల నేపథ్యంలో ప్రభుత్వం అసాధారణ రీతిలో భద్రతా ఏర్పాట్లను చేపట్టింది. మెరైన్ కమాండోలు, నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్(ఎన్ఎస్‌జీ)ను రంగంలోకి దించింది. ఉగ్రవాదులు హింసాత్మక చర్యలకు పాల్పడేందుకు ప్రయత్నించవచ్చన్న అనుమానాల నేపథ్యంలో జీ-20 సమావేశాల వేదిక, దాల్‌లేక్‌ను భద్రతా బలగాలు స్వాధీనంలోకి తీసుకున్నాయి.

గూగుల్ సీఈవో చిన్ననాటి ఇల్లు విక్రయం.. కన్నీటి పర్యంతమైన తండ్రి



చెన్నై: గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ చెన్నైలో తను పుట్టి పెరిగిన ఇంటిని విక్రయించారు. ఆ ఇంటిని కొనుగోలు చేసిన తమిళ నటుడు, నిర్మాత సి.మణికందన్ ఈ విషయం వెల్లడించారు. ఆస్తి పత్రాల అప్పగింత సమయంలో ఆయన తండ్రి కన్నీళ్లు పెట్టుకున్నారని చెప్పారు. 'ఏదైనా ప్రాపర్టీ కొనుగోలు చేయాలని అన్వేషిస్తుండగా చెన్నైలోని అశోక్ నగర్‌లో ఓ ఇల్లు ఉందని తెలిసింది. అది గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ పుట్టి, పెరిగిన చోటని తెలియడంతో కొనుగోలు చేయాలని వెంటనే నిర్ణయించుకున్నా'అని మణికందన్ అన్నారు.'మన దేశానికి సుందర్ పిచాయ్ గర్వకారణంగా నిలిచారు. ఆయన నివసించిన ఇంటిని కొనుగోలు చేయడమంటే నా జీవితంలో గొప్ప ఆశయం సాధించినట్లేనని ఆనందం వ్యక్తం చేశారు. ఆస్తి పత్రాలు అందజేసే సమయంలో సుందర్ తండ్రి రఘునాథ పిచాయ్ కన్నీటి పర్యంతమయ్యారని చెప్పారు. 'వారి ఇంటికి వెళ్లినప్పుడు సుందర్ తల్లి స్వయంగా ఫిల్టర్ కాఫీ చేసి తీసుకువచ్చారు. ఆయన తండ్రి ఆస్తి పత్రాలు ఇవ్వబోయారు'వారి నిరాడంబర వ్యవహార శైలి చూసి ఆశ్చర్యపోయా. రిజిస్ట్రేషన్ ఆఫీసు వద్ద రఘునాథ గంటలపాటు వేచి ఉన్నారు. ఆస్తి పత్రాలను నాకు అప్పగించడానికి ముందు అన్ని పన్నులను ఆయనే చెల్లించారు. పత్రాలను నా చేతికి ఇచ్చేటప్పుడు ఆయన ఉద్వేగంతో కన్నీటి పర్యంతమయ్యారు'అని మణికందన్ చెప్పారు. 1989లో ఐఐటీ ఖరగ్‌పూర్‌కు వెళ్లేవరకు సుందర్ పిచాయ్ కుటుంబం ఆ ఇంట్లోనే ఉంది. 20 ఏళ్లు వచ్చే వరకు సుందర్ పిచాయ్ ఆ ఇంట్లోనే గడిపినట్లు పొరుగు వారు చెప్పారు. సుందర్ గత ఏడాది చెన్నైలోని ఆ ఇంటికి వచ్చారు.

ఉష్ణోగ్రత
గరిష్ఠం | కనిష్ఠం
40.6° | 27.4°

సాక్షి హైదరాబాద్

ఆదివారం । 21 । మే । 2023



బేగంపేట హెచ్‌పీఎస్‌లో తెనాలి రామకృష్ణ నృత్య రూపకం.. విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న సినీనటుడు రానా



సంయుక్త సోయగం

సోమాజిగూడ సర్కిల్‌లో సినీ నటి సంయుక్త సందడి చేశారు. శనివారం ఓ వజ్రాభరణాల దుకాణాన్ని ప్రారంభించారు. ఆభరణాలను ధరించి ఆమె హొయలొలికించారు.
– పంజగుట్ట



హెచ్‌పీఎస్‌లో

రానా సందడి



బేగంపేటలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ (హెచ్‌పీఎస్)లో శనివారం నిర్వహించిన వేసవి శిబిరాల ముగింపు కార్యక్రమంలో సినీనటుడు దగ్గుబాటి రానా సందడి చేశారు. విద్యార్థుల సాంస్కృతిక, నృత్య ప్రదర్శనలు, తెనాలి రామకృష్ణ నృత్య రూపకం అలరించాయి. కార్యక్రమంలో హెచ్‌పీఎస్ సొసైటీ అధ్యక్షుడు గుస్తీ జే నోరియా, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ అమృత చంద్రరాజు తదితరులు పాల్గొన్నారు.
–సనత్‌నగర్

న్యూస్‌రీల్

అవయవ మార్పిడి రోగుల ఆత్మీయ సమ్మేళనం



వైద్యులతో అవయవ మార్పిడి రోగులు

బంజారాహిల్స్: ప్రముఖ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి కేర్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అవయవ మార్పిడి రోగుల కోసం కేర్ కనెక్ట్ పేరిట వినూత్న కార్యక్రమం చేపట్టింది. వైద్యులు, రోగుల మధ్య స్నేహపూరిత వాతావరణం పెంపొందించడంతో పాటు వారిలో మనోధైర్యాన్ని కల్పించే లక్ష్యంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. బంజారాహిల్స్‌లోని కేర్ ఆస్పత్రిలో శనివారం అవయవ మార్పిడి రోగుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. కార్యక్రమంలో కేర్ ఆస్పత్రి ఆతిథ్య రోగుల సంరక్షణ విభాగం గ్రూప్ ఉపాధ్యక్షుడు విజయ్ సేథి, ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్లు అజిత్ సింగ్, ప్రసాద్ రాజు, బీకేఎల్ శాస్త్రి, టీవీఎస్ గోపాల్, శ్రీకాంత్, నయీం, సుధీర్, నగేష్, రిజ్వాన్, విక్రాంత్‌రెడ్డి, అలీ తదితరులు పాల్గొన్నారు.

మరణం లేని 'సిరివెన్నెల'



గన్‌ఫౌండ్రీ: రణమే తప్ప మరణం లేని వ్యక్తి సిరివెన్నెల సీతారామశాస్త్రి అని సినీ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ అన్నారు. శనివారం రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ఎమెస్కో బుక్స్ ఆధ్వర్యంలో సినీ గేయ రచయిత సిరివెన్నెల సీతారామశాస్త్రి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రచయిత చంబోలు శ్రీరామశాస్త్రి రచించిన 'పూర్ణత్వపు పొలిమేరలో' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా త్రివిక్రమ్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. అనేక సినిమాలకు వేలాది పాటలు రచించి తెలుగు సినీ అభిమానుల హృదయాలలో సిరివెన్నెల చిరస్థాయిగా నిలిచి ఉంటారన్నారు. కార్యక్రమంలో సినీ సంగీత దర్శకుడు ఎస్ఎస్.తమన్, సినీగీత రచయితలు రామజోగయ్య శాస్త్రి, కాసర్ల శ్యామ్, సిరివెన్నెల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నో ఫాం హౌస్..!

111 జీఓ ఎత్తివేత ఫలితం

- మామిడి, జామ, సపోటా, పూల తోటలు మాయం
- వాతావరణంలో భారీ మార్పులకు అవకాశం
- పెద్ద ఎత్తున పుట్టుకురానున్న విల్లా ప్రాజెక్టులు
- ఐటీ అనుబంధ సంస్థలు, హోటళ్లు, షాపింగ్ మాళ్లు



సాక్షి, సిటీబ్యూరో: నిన్న వరకు పచ్చని పంట పొలాలు.. మామిడి, సపోటా.. జామ, గులాబీ, బంతి, చేమంతి ఇతర పూలు, పండ్ల తోటలతో కనువిందు చేసిన ఆ ప్రాంతంలో.. 111 జీఓ ఎత్తివేసి ఆంక్షలు తొలగించడం ద్వారా రాబోయే రోజుల్లో గెటెడ్ కమ్యూనిటీలు.. విల్లాలు.. విశాలమైన రోడ్లు, ఎత్తైన భవనాలతో రద్దీగా మారనుంది. ఇప్పటి వరకు పక్షుల కిలకిలారావాలకు.. ప్రశాంతతకు మారుపేరుగా నిలిచిన ఆ పరిసరాలు ఇకపై వాహనాలు, పారిశ్రామిక రణఘొణ ధ్వనులతో మార్మోగనుంది. స్వచ్ఛమైన గాలిని పంచిన ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ అలలు ఇకపై మురుగునీటి దుర్వాసనను వెదజల్లుతూ ముక్కుపుటాలను అదరగొట్టనున్నాయి. వాయు కాలుష్యంతో పగటి ఉష్ణోగ్రతల్లోనూ భారీ మార్పులు చోటు చేసుకునే అవకాశం లేకపోలేదు. ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లకపోయినా.. ఈ ప్రాంతాన్ని ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని పర్యావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

స్వచ్ఛమైన గాలి, నీటి కోసమే..

జంటనగరాలకు తాగునీరు అందించేందుకు అప్పటి నిజాం ప్రభుత్వం నగరానికి పశ్చిమాన అరు టీఎంసీల నీటినిల్వ సామర్థ్యంతో హిమాయత్ సాగర్, ఉస్మాన్‌సాగర్‌లను నిర్మించారు. నగరవాసులకు ఏళ్ల తరబడి ఈ నీళ్లే జీవనాధారంగా మారాయి. జనాభాతో పాటు నగర విస్తీర్ణం, తాగునీటి అవసరాలు కూడా అనూహ్యంగా పెరగడంతో ప్రభుత్వం సింగూరు, ప్రాణహిత నదుల నుంచి తాగునీటిని తరలించారు. ఆ తర్వాత ఇటు కృష్ణా, అటు గోదావరి నదుల నుంచి నీటిని తరలిస్తున్నారు. జంట జలాశయాల పరిరక్షణ కోసం అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1996లో 111 జీఓను తీసుకొచ్చింది. జంట జలాశయాల చుట్టూ పది కిలోమీటర్లు.. 7 మండలాలు.. 84 గ్రామాల పరిధిలో సుమారు 1.32 లక్షల ఎకరాల భూమిని ఈ జీఓ పరిధిలోకి తీసుకొచ్చింది. పంటల సాగు మినహా ఇక్కడ ఎలాంటి వాణిజ్య, పారిశ్రామిక కార్యకలాపాలు నిర్వహించకూడదని ఆంక్షలు విధించింది. ఫలితంగా నీరు కలుషితం కాకుండా సమస్త ప్రాణి కోటికి జీవనాధారంగా మారింది. అంతే కాదు నగరానికి పై భాగంలో నిర్మించిన ఈ నదుల్లోని నీటి అలలపై వీచే స్వచ్ఛమైన, చల్లని గాలి ఆ పరిసర ప్రాంతాలను అహ్లాదంగా మార్చింది.

పండ్లు, పూల తోటలకు నెలవు..

జంట జలాశయాల చుట్టూ సారవంతమైన భూములు ఉండటంతో సినీ, రాజకీయ, వ్యాపార ప్రముఖులు ఇక్కడ భారీగా భూములు కొనుగోలు చేశారు. వీటి చుట్టూ ఫెన్సింగ్‌లు, ప్రహరీలు ఏర్పాటు చేసుకున్నారు. ఫాంహౌస్‌లు నిర్మించి వీకెండ్‌లో కుటుంబ సభ్యులతో ఇక్కడికి వచ్చి సేదతీరే వారు. మిగిలిన ఖాళీ భూముల్లో పండ్లు, పూల తోటలు సాగు చేయించారు. ఎటూ చూసినా ఎత్తైన చెట్లు కన్పించేవి. ఇతర ప్రాంతాలతో పోలిస్తే ఇక్కడ పగటి ఉష్ణోగ్రతలు కూడా చాలా తక్కువ. వర్షాలు సమృద్ధిగా కురిసేవి. వాతావరణ కాలుష్యం కూడా చాలా తక్కువగా ఉండేది. ప్రస్తుతం 111 జీఓ ఆంక్షలను పూర్తిగా ఎత్తివేయడంతో పండ్లు, పూలు, కాయకూరల సాగుతో ఇప్పటి వరకు సిటిజన్ల అవసరాలు తీర్చిన ఈ ప్రాంతం.. భవిష్యత్తులో ఆ అవసరాలు తీర్చలేకపోచ్చని నిపుణులు ఆందోళన చెందుతున్నారు.

వీరికి ఎయిర్‌పోర్టు మెట్రో సేవలు

మంచిరేవుల నుంచి శంషాబాద్ వరకు

ప్రభుత్వం ఎత్తివేసిన జీఓ 111 ప్రాంతవాసులకు ఎయిర్ పోర్టు మెట్రో సేవలు లభించనున్నాయి. ఔటర్ అంచున ఉన్న మంచిరేవుల, నార్సింగి, తెలంగాణ పోలీస్ అకాడమీ, హిమాయత్‌సాగర్, కిస్మత్‌పురా, బుద్వేల్, రాజేంద్రనగర్, కొత్వాల్‌గూడ, రాళ్లగూడ, తొండుపల్లి, శంషాబాద్, చిన్నగోల్కొండ, పెద్దగోల్కొండ, తదితర ప్రాంతాలకు మెట్రో సేవలు అందుబాటులోకి రానున్నాయి. మెట్రో సదుపాయంతో జీఓ 111 ప్రాంతానికి చెందిన ప్రజలు వివిధ ప్రాంతాల నుంచి రాయదుర్గం, అమీర్‌పేట్, సికింద్రాబాద్, ఎంజీబీఎస్, జేబీఎస్, సికింద్రాబాద్, నాంపల్లి రైల్వేస్టేషన్‌లు.. ఇలా ఎక్కడికైనా వెళ్లేందుకు అవకాశం లభిస్తుంది. ప్రస్తుతం నాగోల్ నుంచి రాయదుర్గం వరకు ఉన్నట్లుగానే శంషాబాద్ నుంచి రాయదుర్గం వరకు ప్రయాణికుల రద్దీ అత్యధికంగా ఉండవచ్చని నిపుణులు భావిస్తున్నారు.

పశ్చిమాన మరో కొత్త నగరం..

నగరానికి పశ్చిమ ప్రాంతంలో ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు పెద్ద ఎత్తున ల్యాండ్ బ్యాంక్ అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. ఈ ప్రాంతం ఇటు బెంగళూరు హైవేకు.. అటు ముంబై హైవేలకు మధ్యలో ఉండటం, అంతర్జాతీయ విమానాశ్రయంతో పాటు ఓఆర్ఆర్ ఉండటం పెట్టుబడిదారులకు కలిసి వచ్చే వచ్చే అంశం. తాజాగా ప్రభుత్వ నిర్ణయంతో ఇక్కడ బహుళ అంతస్తుల నిర్మాణాలు, గేటెడ్ కమ్యూనిటీలు, విల్లా ప్రాజెక్టులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉంది. వ్యాపార, వాణిజ్య సముదాయాలు, స్టార్ హోటళ్లు వెలవనున్నాయి. మొత్తంగా ఇక్కడ మరో కొత్త నగరం ఆవిష్కృతమయ్యే అవకాశం ఉంది. జీఓ కారణంగా ఇప్పటి వరకు అభివృద్ధికి నోచుకోకుండా వెనుకబడిపోయిన ఆయా గ్రామాలు ఇకపై మరో కొత్త నగరంలో అంతర్భాగమై అభివృద్ధిలో దూసుకుపోనున్నాయి.

సిటీ పోలీస్.. సీన్ మారున్

- హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పునర్వ్యవస్థీకరణ
- సిటీ పరిధిలో 7 జోన్లు, 28 డివిజన్లు, 71 ఠాణాలు
- నగర కొత్వాల్ సీవీ ఆనంద్ వెల్లడి



సాక్షి, సిటీబ్యూరో: గ్రేటర్ జనాభా 1.6 కోట్లు. నిత్యం 40 లక్షల మంది ఫ్లోటింగ్ ఉంటుంది. వీరి అవసరాల కోసం రోడ్లు, భవనాల వంటి మౌలిక వసతులతో పాటు శాంతి భద్రతల కోసం మెగా సిటీ పోలీసింగ్ అవసరమని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. ఇందులో భాగంగా మూడున్నర దశాబ్దాల తర్వాత హైదరాబాద్ పోలీసు కమిషనరేట్ (హెచ్‌పీసీ)ను పునర్ వ్యవస్థీకరించినట్లు నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. ఇప్పటికే ఉన్న అయిదు శాంతి భద్రతల జోన్లకు అదనంగా కొత్తగా సౌత్‌ఈస్ట్, సౌత్ వెస్ట్ జోన్లతో పాటు 11 డివిజన్లు, 11 పోలీసు స్టేషన్లను ఏర్పాటు చేశామని వెల్లడించారు. దీంతో ప్రస్తుతం హెచ్‌పీసీ పరిధిలో 7 జోన్లు, 28 డివిజన్లు, 71 శాంతి భద్రతల పోలీసు స్టేషన్లుగా అవతరించిందని పేర్కొన్నారు. హెచ్‌పీసీ రీ-ఆర్గనైజేషన్‌పై శనివారం బంజారాహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ఐసీసీసీ)లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆనంద్ ఏమన్నారంటే..

5,967 మంది సిబ్బంది..

హెచ్‌పీసీలోని 78 ఠాణాల్లో 5,967 మంది పోలీసు సిబ్బంది ఉన్నారు. వీరిలో 122 మంది ఇన్‌స్పెక్టర్లు, 356 మంది సబ్ ఇన్‌స్పెక్టర్లు, 407 మంది ఏఎస్ఐలు, 882 మంది హెడ్ కానిస్టేబుళ్లు, 4,200 మంది కానిస్టేబుళ్లున్నారు.

స్పెషల్ వింగ్‌లు బలోపేతం...

సైబర్ మోసాలు, డ్రగ్స్ ఇతరత్రా వ్యవస్థీకృత నేరాల కట్టడికి అదనపు సిబ్బందితో బలోపేతం చేయనున్నాం. ప్రస్తుతం సీసీఎస్, డీడీ, ఎస్ఐటీ విభాగాల్లో 416 సిబ్బంది ఉండగా.. 629కి పెరిగింది. డీసీపీ, ఇద్దరు అదనపు డీసీపీలు, 18 మంది ఏసీపీలు, 24 మంది ఇన్‌స్పెక్టర్లు, 99 మంది ఎస్ఐలు, 121 మంది హెచ్‌సీలు, 364 మంది పీసీలుంటారు. సైబర్ క్రైమ్‌లో 148 మంది, సోషల్ మీడియా యూనిట్‌లో 243 మంది, హెచ్‌న్యూలో 34 మంది, షీ టీమ్స్‌లో 77 మంది, టాస్క్‌ఫోర్స్‌లో 209 మంది, జోనల్ పీసీఆర్‌లకు 70 మంది సిబ్బందిని నియమించాం. ప్రతి జోన్‌లోనూ ఒక మహిళా ఠాణాను ఏర్పాటు చేశారు. మొత్తం 31 మంది సిబ్బంది విధులు నిర్వర్తించనున్నారు.

కొత్త జోన్లు, డివిజన్లు, ఠాణాలిలా:

జోన్లు: సౌత్ ఈస్ట్, సౌత్ వెస్ట్
డివిజన్లు: గాంధీనగర్, చిలకలగూడ, ఉస్మానియా యూనివర్సిటీ, తిరుమలగిరి, చాంద్రాయణగుట్ట, సైదాబాద్, గోల్కొండ, కుల్సుంపురా, ఛత్రినాక, జూబ్లీహిల్స్, ఎస్ఆర్ నగర్
ఠాణాలు: దోమలగూడ, సెక్రటేరియట్, ఖైరతాబాద్, వారాసిగూడ, బండ్లగూడ, ఐఎస్ సదన్, గుడిమల్కాపూర్, ఫిల్మ్‌నగర్, మాసబ్‌ట్యాంక్, మధురానగర్, బోరబండ. ఈ 11 కొత్త ఠాణాల్లో జూన్ 2 నుంచి ఎఫ్ఐఆర్‌లు నమోదు చేస్తారు.

31కి చేరిన ట్రాఫిక్ ఠాణాలు..

1987లో గ్రేటర్‌లో 8,76,126 వాహనాలుండేవి. 2002 నాటికి 15,15,320, 2020లో 70,97,036, 2023 నాటికి 80,70,852కు చేరాయి. అందుకు తగినట్టుగానే ప్రస్తుతం 18 ట్రాఫిక్ ఠాణాలుండగా.. వీటి సంఖ్యను 31కి పెంచాం. ప్రస్తుతం ఉన్న మూడు ట్రాఫిక్ డిస్ట్రిక్ట్‌లతో పాటు కొత్తగా సౌత్‌ఈస్ట్ ట్రాఫిక్ డివిజన్‌తో కలిపి మొత్తం 7 డివిజన్లుంటాయి. మొత్తం 13 కొత్త ట్రాఫిక్ పీఎస్‌లుంటాయి.

కొత్త ట్రాఫిక్ ఠాణాలివే: ఎస్ఆర్‌నగర్, జూబ్లీహిల్స్, టోలిచౌకి, లంగర్‌హౌస్, మారేడ్‌పల్లి, బోయిన్‌పల్లి, బహదూర్‌పురా, సంతోష్‌నగర్, చాంద్రాయణగుట్ట, అంబర్‌పేట, నల్లకుంట, నారాయణగూడ, చిలకలగూడ.

సచివాలయానికి ఠాణా..

రాష్ట్ర సచివాలయం భద్రత కోసం కొత్తగా ఠాణాను ఏర్పాటైంది. ఇద్దరు ఏసీపీలు, ఇద్దరు ఇన్‌స్పెక్టర్లతో పాటు ముగ్గురు ఎస్ఐలు, 3 హెచ్‌సీలు, 20 మంది పీసీలు విధులు నిర్వర్తిస్తారు. సెక్రటేరియట్ ట్రాఫిక్ నిర్వహణ కోసం ప్రత్యేకంగా ఇన్‌స్పెక్టర్, 20 మంది కానిస్టేబుళ్లను నియమించారు. సెక్రటేరియట్ పీఎస్ బీఆర్‌కే భవనం కింది అంతస్తులో ఉంటుంది. రాంగోపాల్‌పేట్, మహంకాళి, పంజగుట్ట, సైఫాబాద్ ప్రాంతాలు ఈ ఠాణా పరిధిలోకి వస్తాయి. ఐసీసీసీ భద్రతకు 162 మంది సిబ్బంది ఉంటారు. ఇందులో ఒక డీసీపీ, 10 మంది ఇన్‌స్పెక్టర్లు, 13 మంది ఎస్ఐలు, 138 మంది పీసీలుంటారు.

నోటు పోటు!

- రూ.2 వేల కరెన్సీ మాకొద్దు
- నగరంలో నిలిచిపోయిన లావాదేవీలు
- కిరాణా దుకాణాల నుంచి మాల్స్ వరకు
- ఏది కొనుగోలు చేయాలన్నా కష్టమే
- సెప్టెంబర్ 30 వరకు చలామణిలో ఉన్నా.. వ్యాపారుల వెనుకంజ
- బ్యాంకుల్లో మార్పిడి కోసం జనం పరుగులు
- ఏటీఎంల్లో డిపాజిట్ చేసేందుకు క్యూ



సాక్షి, సిటీబ్యూరో: 'రూ.2 వేల నోటా.. బాబోయ్ మాకొద్దు' గ్రేటర్‌లో ఇప్పుడు ఎక్కడికెళ్లినా ఇదే మాట వినిపిస్తోంది. ఇప్పుడు రూ.2 వేల నోటుతో ఎలాంటి వస్తువులను కొనుగోలు చేయలేని పరిస్థితి నెలకొంది. చిల్లర వర్తకుల నుంచి బడా వ్యాపార సంస్థల వరకు రూ.2వేల నోటుపై లావాదేవీలు నిలిచిపోయాయి. ఈ నోటును చలామణిలోంచి ఉపసంహరిస్తున్నట్లు ఆర్‌బీఐ ప్రకటించిన కొద్ది క్షణాల్లోనే రూ.2 వేల నోటుపై అన్ని రకాల లావాదేవీలు స్తంభించాయి. వాస్తవానికి సెప్టెంబర్ 30 వరకు లీగల్‌గా చలామణి చేసుకొనే అవకాశం ఉన్నట్లు ఆర్‌బీఐ స్పష్టం చేసింది. అదే సమయంలో ఈ నెల 23 నుంచి ఈ నోట్ల మార్పిడికి వెసులుబాటు కల్పించింది. నిబంధనల మేరకు అన్ని రకాల వస్తుసేవల కొనుగోళ్లలో ఈ నోట్లను వినియోగించవచ్చు. కానీ మార్కెట్‌లో మాత్రం ఆ పరిస్థితి లేదు. శనివారం సాయంత్రం నుంచే రూ.2 వేల నోటు స్తంభించింది. దీంతో షాపింగ్ మాల్స్, వైన్ షాప్స్, పెట్రోలు బంకుల్లో నోటును తీసుకోడానికి సిబ్బంది నిరాకరిస్తున్నారు. ఈ నెల 22 వరకు నేరుగా తీసుకునే వెసులుబాటు ఉన్నా చాలా వరకు వెనుకంజ వేస్తున్నారు.

కూరగాయల దుకాణం నుంచి మాల్స్ వరకు...

'రిజర్వ్‌బ్యాంకు ఉన్నపళంగా రెండు వేల నోట్లను చెల్లుబాటు నుంచి రద్దు చేస్తున్నట్లు ప్రకటించడంతో పెద్ద నోట్ల రద్దు నాటి కాలం గుర్తుకొస్తోంది. ఈ నోటు తీసుకొని ఎక్కడికి వెళ్లినా వెనుదిరిగా రావాల్సి వస్తోంది' అని కుషాయిగూడకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఒకరు విస్మయం వ్యక్తం చేశారు. కూరగాయల దుకాణం నుంచి షాపింగ్‌మాల్స్, సూపర్‌మార్కెట్‌లు వంటి అన్ని చోట్ల ఇదే పరిస్థితి. బ్యాంకుల్లో డిపాజిట్ చేసేందుకు ఎలాంటి చిక్కులెదురవుతాయోనన్న భయంతో వ్యాపారులు వెనుకంజ వేస్తుండగా నోట్ల మార్పిడి కోసం బ్యాంకుల వద్ద పడిగాపులు కాయడం తమ వల్ల కాదంటూ చిరు వర్తకులు చేతులెత్తేస్తున్నారు. దీంతో ఈ నోటుకు లీగల్‌గా ఇంకా చెల్లుబాటు ఉన్నప్పటికీ ఆచరణలో అమలు కావడం లేదు. 'చాలా వరకు గూగుల్ పే, ఫోన్ పే, పేటీఎం వంటి డిజిటల్ కరెన్సీనే వినియోగిస్తున్నాం. ఈ నోట్ల చలామణికి ఇంకా అవకాశం ఉంది కదా అని వెళితే మాత్రం చుక్కెదురవుతోంది' అని ఉప్పల్‌కు చెందిన సుధాకర్‌రెడ్డి తెలిపారు.



గడువు ఉందన్నా వద్దంటున్నారు



సెప్టెంబర్ 30 వరకు లీగల్‌గా చలామణి చేసుకొనేందుకు అవకాశం ఉందన్నా వ్యాపారులు వినిపించుకోవడం లేదు. రెండు వేల నోటు ఇస్తే వద్దంటూ వెంటనే తిరిగి చేతిలో పెట్టేస్తున్నారు.
– రాఘవాచారి, దమ్మాయిగూడ

బ్యాంకుల వద్ద పడిగాపులు



అకస్మాత్తుగా ఎలాంటి ఇబ్బందులు వస్తాయో తెలియదు. అందుకోసం ఇంట్లో కొద్దో గొప్పో దాచుకుంటాం కదా. వాటిని మార్పిడి చేసుకొనేందుకు ఇప్పుడు బ్యాంకులకు వెళ్లాలంటేనే భయమేస్తోంది. పెద్దనోట్ల రద్దు నాటి కాలం గుర్తుకొస్తోంది.
– టి.బాలాచారి, కుషాయిగూడ

మార్పిడి కోసం ఎదురు చూపులు...

మరోవైపు ఇంటి అవసరాల కోసం కొద్దిమొత్తంలో దాచుకున్న జనం రూ.2 వేల నోట్లను మార్పిడి చేసుకొనేందుకు ఎదురు చూస్తున్నారు. ప్రతి రోజు రూ.20 వేల చొప్పున మార్చుకొనేందుకు ఈ నెల 23 నుంచి వెసులుబాటు ఉండడంతో బ్యాంకుల వద్ద పెద్దఎత్తున జనం బారులు తీరే అవకాశం ఉంది. తమ బ్యాంకు ఖాతాల్లో మాత్రం రెండు వేల నోట్లను జమ చేసుకొనేందుకు ఎలాంటి పరిమితుల్లేవు. కానీ ఖాతాలతో సంబంధం లేకుండా ఏ బ్యాంకు నుంచైనా మార్చుకొనేందుకు మాత్రం రూ.20 వేల వరకే అవకాశం ఉంది.

వార్డుల కోసం.. వడివడిగా

- సిబ్బంది కేటాయింపు
- పనుల్లో అధికారులు బిజీ
- గడువు సమీపించడంతో హడావుడి

సాక్షి, సిటీబ్యూరో: ఈ నెలాఖరులోగా వార్డు కార్యాలయాలు ప్రారంభించాలన్న మంత్రి కేటీఆర్ ఆదేశాలకనుగుణంగా జీహెచ్‌ఎంసీ అధికారులు వార్డు కార్యాలయాల పనుల్లో బిజీబిజీగా ఉన్నారు. జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం కావడంతో మంత్రులు తమ నియోజకవర్గాల కార్యక్రమాల్లో పాల్గొనేందుకు జిల్లాలకు వెళ్లనున్నారు. ఆలోగానే అంటే మే 30 లేదా 31వ తేదీల్లో గ్రేటర్‌లోని 150 వార్డుల్లో వార్డు కార్యాలయాలు ప్రారంభించి జూన్ ఒకటి నాటికే ప్రజల ఫిర్యాదుల పరిష్కారం ప్రారంభం కావాలనే తలంపుతో ప్రభుత్వం ఉంది. అందుకనుగుణంగా ఇప్పటికే వార్డు కార్యాలయాలకు భవనాలు ఎంపిక చేసిన అధికారులు వాటికి మరమ్మతులు, రంగులు వేయించే కార్యక్రమాల్లో మునిగారు. మరోవైపు వార్డు ఆఫీసర్లుగా నియమించేందుకు ఏఎంసీలు, సూపరింటెండెంట్లను మూకుమ్మడిగా బదిలీ చేయడంతోపాటు జోన్ల వారీగా ఆయా వార్డులకు వారిని వార్డు ఆఫీసర్లుగా నియమించారు.

వార్డు ఆఫీసుల్లో వీరు..

వార్డు ఆఫీసర్‌తో పాటు జీహెచ్‌ఎంసీ నుంచి కంప్యూటర్ ఆపరేటర్, ఇంజినీరింగ్, పారిశుద్ధ్యం, టౌన్ ప్లానింగ్, బయోడైవర్సిటీ, యూసీడీ, ఎంటమాలజీ, విద్యుత్, వెటర్నరీ అధికారులతోపాటు టీఎస్ఎస్‌పీడీసీఎల్, వాటర్‌బోర్డుల నుంచి కూడా సంబంధిత అధికారుల నియామకాలు కూడా పూర్తి చేశారు. వార్డు కార్యాలయాల్లో ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారం చేయాల్సిన విధానాలపై వీరికి శిక్షణనివ్వనున్నారు.

ఫిర్యాదుల స్వీకరణ సైతం

వార్డు కార్యాలయాలు పని చేయనుండటంతో ఇకపై ప్రజల ఫిర్యాదుల్ని వార్డుల వారీగా స్వీకరించేందుకు జీహెచ్‌ఎంసీ కాల్‌సెంటర్‌కు సంబంధించిన సాఫ్ట్‌వేర్‌లో సదుపాయం కల్పిస్తున్నారు. ఏ వార్డుకు సంబంధించిన సమస్య అయితే ఆ వార్డులోని సంబంధిత అధికారికి ఫిర్యాదు వెళ్లేలా ఏర్పాట్లు చేస్తున్నారు. వార్డుల వారీగా ట్విట్టర్ హ్యాండిల్స్ సైతం ఏర్పాటు చేయనున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ఇటీవల వివిధ మెట్రోనగరాలకు వెళ్లిన జోనల్ కమిషనర్లు అక్కడి బెస్ట్ ప్రాక్టీసెస్‌ను పరిశీలించారు. చెన్నైలో వార్డు కార్యాలయాలు బాగా పని చేస్తున్నాయని గుర్తించారు. అక్కడ వార్డు ఆఫీసర్‌గా ఇంజినీర్ పనిచేస్తున్నట్లు తెలుసుకున్నారు. ఇక్కడ మాత్రం ఏఎంసీలు, సూపరింటెండెంట్‌లను నియమించారు. వార్డు కార్యాలయాలన్నింటికీ ఒకే రకం రంగులు, బోర్డులు ఏర్పాటు చేయనున్నారు.

ఈ పాలన కొత్తదేమీ కాదు..

వార్డు కేంద్రంగా సమస్యల పరిష్కారం కొత్తదేమీ కాదని, జీహెచ్‌ఎంసీ కమిషనర్‌గా సుజాతారావు పని చేసిన సమయంలో వార్డు స్థాయిలోనే సమస్యలు పరిష్కరించేవారని సీనియర్ అధికారి ఒకరు పేర్కొన్నారు. వార్డు వారీగా జాబ్‌చార్ట్ కూడా ఉండేదని ప్రస్తావించారు.

సండే క్లాసిఫైడ్స్



■ డైరెక్ట్ ఫైనల్‌ఇయర్ 10th, ఇంటర్, డిగ్రీ, PG డిప్లొమా, 100% పాస్ గ్యారంటీతో జులై పరీక్షల్లో పూర్తిచేసి ప్రభుత్వ ఉద్యోగాలు పొందండి, ఫైన్‌తో అడ్మిషన్స్ కలవు ఫోన్ : 6305979755 [H-781490]

■ Result Oriented Coaching for NEET by 20+ years of Experienced and Expert Lecturer Ph: 6309824365. [HA-14621]

SPOKEN ENGLISH

Is English Troubling You?
Join us & Speak English Confidently
English Fluency Training
SUNDAY BATCH - FREE DEMO
for (8th, 9th & 10th Students)
VEGA'S
The Centre for English Language
Ph:8008216866

TRAINING

■ Ayurmegha Ayurveda Centre Banjara Hills Invites Applications for Therapist Training (Male & Female) for SSC Pass Students. Good Job Prospects in India & Abroad. Please Call for Detials. Ph : 9703388805. [H-793691]



■ వట్టి నాగులపల్లి "శంకర్ హిల్స్" ప్లాట్లు ఈదుల నాగులపల్లి "గౌతమి నగర్" ప్లాట్లు బలాపూరం గ్రామంలో "రాజగోపాల్ నగర్" ప్లాట్లు కావలెను. అమ్మదలచిన వారు సంప్ర: 9866928587 [H-781593]

BUILDING & CONSTRUCTION

■ ఇల్లు కట్టి ఇవ్వబడును. అతితక్కువ SFT రేట్లలో(1500+1800) గుడ్ క్వాలిటీ మెటీరియల్స్, వాస్తు ప్రకారంగా వర్కింగ్ ప్లాన్స్‌తో & GHMC పర్మిషన్‌తో అతితక్కువ సమయంలో కన్‌స్ట్రక్షన్ చేయబడును. ఫోన్: 9676804219 [G-6734]

COMMERCIAL

■ Commercial House for Rent Plot No. 155 Ground & First Floor 3200 Sq. Ft. Main Road, Teachers Colony. Gunrock, Tirumalagherry. Sec-Bad. Ph: 9701029990 [H-793685]

■ Commercial Space 5000-10,000 Sft. for sale, 3rd & 4th Floor @ Mani Ratan Towers, Near Ramkote X Roads, Kachiguda, GHMC Approved & Bank Loan Facility available. Contact: 9849010077, 6301870439. [HA-1673]

FARM LAND

■ 32 పండ్ల మొక్కలతో వాస్తుకు అనుగుణంగా, పక్కా రిజిస్ట్రేషన్‌తో 242 గ॥ ఫామ్ ల్యాండ్ కేవలం 4లక్షలకే కొనండి హీరోహోండా బైక్ ఉచితంగా పొందండి.అవకాశం కొద్ది రోజులు మాత్రమే. 9390111828. [WA-6967]

FARM HOUSE FOR SALE

■ Farm House for Sale Near Aler, Only In Land Cost 5400/- Per Square Yards Call me for Details Ph : 9246508593. [H-793694]

FLAT FOR SALE

■ LAUNCHING OFFER: రూ. 3లక్షలకే 18 లక్షల విలువ గల 1050Sft. గల 2BHK Flat సొంతం చేసుకోండి. ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి Temple నుండి 28.మీ. మాత్రమే. ఫోన్: 9948525151, 6262838353 మార్కెటింగ్ కు ఏజెంట్లు కావలెను. [HA-3219]

■ గచ్చిబౌలి @ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ Very Near ORR 2 BHK గేటెడ్ కమ్యూనిటీ Flats సేల్. రెడీ టు ఆక్యుపై, E/F 100Ft. రోడ్డు ఫేసింగ్, బ్యాంకు లోన్ కలదు. ఫోన్ : 8885482699 [HA-93447]

■ Hubsiguda Street No-8, Hema Mansion 1240 SFT, North Face SBI Bank Building 2BHK Flat For Sale Call : 6300138100 [H-797484]

■ Kukatpally & Miyapur HMT, 2 & 1 B/R, E/F Flats Ready to Occupay CONT: 8099260229 / 9052603909 [HA-29505]

■ 2BHK and 3BHK Flats are Available at an Upcoming Ultra Luxurious Mega Gated Community Near Chandanagar, Ph: 7997659997. [H-780901]

■ Bandlaguda Jagir Near Langar House SMR Vinay Project 1390Sft. & 1350Sft. Luxury Hi-Rise Flats, Gated Community. Ph:9553422266. [H-781209]

■ Near Ecil Cross Road 2,3BHK Flats for Resale Gated Community Club House. Swimmingpool No Gst Brand New Call: 9502277099 [H-797598]

■ East/West facing 2BHK Premium Flats (1110 sft) are for sale in Gajularamaram, KPHB. 56 LAKHS including amenities. No GST. OC RECEIVED ready to move in. 7569642628. [H-797537]

■ Hayath Nagar, Near Podar International School, 2BHK (1065 Sft), 3BHK (1370 Sft) for Sale. Cont: 9728369369 [YA-8164]

GAJWEL- SIDDIPET
LAND FOR SALE
2 ACRES (Agriculture)
Kondapochamma Temple Road
Wattipally (V)
Jagadevpur (M)
9493174151

■ 3BHK East Facing New Flat for Sale, with balcony and 3 side Road, and Ventilation 100% Ready to Occupy with All Amenities Like intercom, Gym, Kids Play Area, Car Parking, ETC. Near Ratnadeep, Shivalayam Road, Manikonda, Hyderabad. Contact: 6301361026, 9700009910. [H-793699]

■ 3BHK Flats At Kukatpally. Don't miss out on Hyderabad's Most Unique Amenity-1000 Sq.Yards Of Mini Forest, 7 Mins From KPHB Metro, G+3 Clubhouse. Starting From RS 95L. Pay Only 10% To Book. Don't miss Out. Call Now 9513370073 [HA-93090]

HOUSE FOR SALE

■ యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి టెంపుల్ కి 500 Mtrs. కి దూరంలో 1BHK, 2BH, Suit Room కి, DTCP & RERA Approved తో 80% SBI Bank Loan కలదు. ఫోన్ : 9010884728 [H-796780]

■ Nagole, Bandlaguda, Vasanth Vihar Function Hall Lane, Kethan Enclave Colony. 200, 172Sq.Yds, New Const Houses for Sale (E/F) only G.Floor Construction. Owner: G.Srinivas : 9000776436 [H-793693]

■ 2BHK Flats & INDP Houses with Furniture HMDA, Near Hayathnagar, Gated Community, Loans, B.Bheem Reddy. Ph: 8885060741 /9700974808. [HA-10784]

■ Kukatpally Near Traffic Police Station G+4 Building 130 Yards, Rental Coming 1 Lakh Per Month. Ph: 9052825333. [H-793697]

■ Samatha Nagar, Near Adarsh Vidya Bhavan School, Badangpet, 1100Sft. of R.C.C. Roof, 150 Sq. Yards, W/F, Ph :8309547707, 9390421547. [H-793695]

■ 267. Sq. Yds Independent House @ Srinagar Colony, HydershaKote Suncity, is for Sale @ Plot Rate. Int. Person Cont.: 7995590077. [H-793698]

■ Mallapur Annapurna Colony, 10 BHK, Triplex Villa, 250 Sq.Yds. S/F Fully Furnished 5KVA Solar Power, Lift Rent 1Lk. PM. Price 2.9Cr. Ph : 8639139473 [H-781320]

■ 655 sq yds Huda Plot For Sale in Bhagyanagar Colony phase 2, kukatpally. 7032239023 [HA-93241]

■ Independent House For Sale at Nadargul X Roads G+3, 6 portions 173 squads Near TCS All amenities Ph. 7386756033 / 8985798606 [H-781670]

■ Gandhinagar Triplex House 223S/Yds Fully Furnished Exct Interiors, Home theatre, Internal Lift. 7032239023 [HA-93242]

■ Balapur, RCI Road, Independent, G+1 & Duplex House for Sale. Bank Loan Available. Ph : 9849356180, 9182493387. [H-781585]

LAND FOR SALE

■ మహేశ్వరం రియల్ ఎస్టేట్: మన్‌సాన్ పల్లి, అమీర్‌పేట్, నాగారం, కందుకూరు, తుక్కుగూడలో ప్లాట్లు, వ్యవసాయ భూములు & రీసేల్ ప్లాట్లు అమ్మబడును. & కొనబడును. ఫోన్: 9177887748 [H-792876]

■ యాదాద్రి జి॥ మోటకొండూర్ మం॥ ... గ్రా॥లో గుట్టకు ... కి.మీ. దూరంలో 5 గుంటలు & 10 గుంటలు E/F ఫామ్ ల్యాండ్ అమ్మకానికి కలదు. గుంట 3.69 లక్షలు. లిమిటెడ్ ఆఫర్ అరుణ రైతు భూమి డెవలపర్స్. ఫోన్ : 9700480799, 8074438618. [H-781491]

■ Ibrahimpatnam, From Sagar Road 3 KM Karnamguda, Eliminedu Tata Airospace Road, 20 Gunts (1/2 Acre) N/F, 60 Feet Road, Ph: 9704175105, 9848456899. [H-781600]

LEASE

■ LEASE / BUSINESS, 10Acrs Land in Vikarabad, 3km from railway station/Bus station. Call: 8179094243, 9701501323 [HA-93345]

PLOT FOR SALE

■ Fortune Butterfly City కడ్తాల్ 19333 ఎకరాల, ముచ్చర్ల ఫార్మసిటీ దగ్గర, 60 & 40 Ft. రోడ్ గల లేఅవుట్ ప్లాట్స్ గజం 6500/-, 11500/- సైట్ విజిట్‌కి సంప్ర: 9949837017. [H-797535]

■ ముంబై హైవే సదాశివ పేట్ సమీపంలో @ కొహిర్ 'X' రోడ్ దగ్గర 100 ఎకరాల DTCP ప్రాజెక్ట్, గజం : 2500/- సంప్ర: 7306202389. [HA-1919]

■ నాగోల్ బండ్లగూడ సహారా ఎస్టేట్ బ్యాక్‌సైడ్ జడ్జెస్ కాలనీ 300 Sq.yes, East Facing Plot అమ్మబడును. సంప్రదించండి : 9949673877 [H-797479]

■ కేవలం గజం 7,500/- మాత్రమే బెంగళూర్ హైవే, షాద్‌నగర్, రాజాపూర్, *DTCP Layout, (*స్పాట్ రిజిస్ట్రేషన్ బ్యాంక్ లోన్ సదుపాయం కలదు) సంప్రదించండి : 9032922944 [H-797679]

■ JB Infra : Low రేట్స్ & హై రిటర్న్స్ DTCP ప్లాట్స్ విజయవాడ హైవే ఫేసింగ్ చౌటుప్పల్‌లో, RRR దగ్గరగా, సాగర్ హైవే, ఇబ్రహీంపట్నంలో HMDA ప్లాట్స్ & విల్లాస్ ✆ 94914 87423 [B-921]

■ హైద్రాబాద్‌లో ఫార్మసిటీకి దగ్గరలో యాచారం నందు విల్లా ప్లాట్స్ & ఓపెన్ ప్లాట్స్ కలవు. గజం 10999/- మాత్రమే. వివరాలకు వెంటనే సంప్ర॥ సెల్: 7989747927. [W-785570]

■ Mallapur Village Saroor Nagar (Mandal) Venkatapur Grampanchayat, Plot No-4, W/F, 33 Ft. Road, 286 Sq. yds RCI Road. Call : 6300138100. [H-797485]

■ Gajwel Municipal Plots for Sale on 70 Feet Road Commercial & Residential Available. Ph: 9985315528. [HA-6188]

■ No Agent Sales, Buy DTCP Plots @ 3300/- Near Aleru, Yadagirigutta, Kolanupaka, Invest on open Plots and be Safe & Secure. Ph : 8712379382, 8106826332. [HA-10791]

■ HMDA Approved Open Plots @ Kongarkalan & HMDA, DTCP Approved Open Plots at Pharmacity. Please Call: 9121797089. [HA-93378]

■ Jaisuryapatnam Nadergul Village, Plot No. 30A, 300Sq.yds., W/F, 50x54 Size Plot for Sale. Ph : 9849484588, 9246336721. [H-793696]

■ 700Sq.Yrds West Facing. Outrate Sale situated in Tirumala Housing Society Anmagal Hayathnagar. Please Contact: 9177741999 [H-793692]

■ East Facing Corner Plot (63 sq yards) for Residential / Commercial located at Vaninagar, Malkajgiri. East Face 30ft road, South Face 30ft road. 8374390599 [HA-1706]

■ Suchitra 'X' Roads, 445 Sqyd @ Ratna Enclave, Behind Metro & Ombooks, Plot No. 9, N/F, 40ft Road, LRS, Per Sqyd. 95000/-. 8500192457 [H-793684]

■ HMDA and RERA Approved Villa Plots with all Develoments, R1 Zone Bank Loans, near Adibatla and Shankarpally. Contact : 9652999829. [H-797586]

■ Jubilee Hills - East Facing, Commercial / Residential Society Plot, 390 Sq.yds. Near Apollo Hospital. Clear Title & Contact : 9703029212. [H-792875]

■ 250 Sq.Yds East 50Ft. Rd. South 30Ft. Rd. Corner P.No. 325, Cyber City Torrur Village, Turkayamjal, Hayathnagar Per Sq.yard. 30000/- Ph : 9885909961. [H-781364]

■ 1820 Sq.Yds 40Ft. Rd. Cyber City Torrur Village, Turkayamjal, Hayathnagar Suitable for Apartments and Gowdowns 25000 per Sq.yds. Ph : 9885909961. [H-781365]

■ HMDA DTCP PLOTS BANK LOANS @ Amazon Data Centre Near 200ft pharmacity Road 9391661049, 9491400123 [HA-93305]

PROPERTY FOR SALE

■ అన్ని వసతులతో, అందుబాటు ధరలో వ్యవసాయ భూమి 60ఎ॥ Red Soil- Clear Title పూర్తి నీటి వసతి Road Face అన్ని రకాల తోటలకు అనువైన భూమి. ఫోన్ : 9494563339. [HA-8547]

■ Commercial New G+4 Building for Sale at Kukatpally "Y" Junction 25,000 Sft. with MNC Tenent Contact: 7737729393. [H-797488]

■ We Want to Buy 5 Acers to 50 Acers Land in R.R District Limits for Purchase or Development. Clear Title or Dispute / Revenue Pending Contact: +91 7702243051 [HA-1753]

■ We Want To Sell To Builders 3,25,000 sft with permission 2 Cellars+G+9+2 Floors TDR At Sainikpuri,1350/- rs per sft Negotiable Contact: +91 7702243051 [HA-1752]



ASTROLOGY



■ గురు సమీర్జి వ్యాపార నష్టం, ఆర్థిక ఇబ్బందులు, సంతానం, విదేశీయానం, ప్రేమ వివాహం, విద్య, రాజకీయం, పెళ్ళి కాకపోవడం మొ॥ సమస్యలకై సంప్ర: 9849571233. [HA-2572]

BUSINESS SERVICE



■ "CIBIL తో సంబంధం లేకుండా హైదరాబాద్ GHMC" పరిధిలోని ఇండ్లు, అపార్ట్‌మెంట్‌లోని ఫ్లాట్ పై ఫైనాన్స్/బ్యాంక్ లోన్స్ ఇప్పించబడును. సంప్రదించు ఫోన్: 7075700632, 9490675359. [H-797664]

■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును Ph: 9100329739 [H-797533]

BUSINESS OFFER

■ 50వేల నుండి గరిష్ఠంగా 5 లక్షల పెట్టుబడితో షీరో కిడెస్ ప్రారంభించి 25వేల నుండి 1 లక్షకు పైబడి ఆదాయాన్ని ఆర్జించండి 23న ఉచిత సెమినార్ లో పాల్గొనేందుకై వాట్సాప్ 6309527444 [H-796784]

■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్ ప్లేట్స్ & LED మెషిన్స్ పై ప్రతినెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు 100% తిరిగి కొనుగోలు ఒప్పందం, ఫోన్: 9310515624, 8800496710 [DA-36266]

PERSONAL CARE



CHANGE OF NAME

■ I, Jyothsna Adusumilli, Jyothsna Rani Adusumilli (Old Name) R/o. H.No. 5-104/6, Radhenagar Colony, Golconda Post, Hyd-500008, I have Changed My name from Jyothsna Adusumilli / Jyothsna Rani Adusumilli to Jyothsna Rani Chekuru (New Name) for all Future Purposes. [H-793429]

■ I, P SAROJINI W/o. CHARLES KUMAR R/o.9-6, Podili, Prakasam - 523240 AP. My name was mentioned as P SAROJINI in Ex Serviceman Health Card, & that my name was mentioned as PULUKURI SAROJINI Aadhar card & Form-26 A.S. That the both names are belongs to one person. Affidavit No. U335354 Dt. 16-05-2023. [H-780851]

■ I, Charles Kumar S/o. Krupa Rao R/o. 9-6, Podili, Prakasam -523240 AP. My name was mentioned as CHARLES KUMAR in Ex Serviceman Health Card, & that my name was mentioned as PULUKURI CHARLI KUMAR in Aadhar card & Form-26 A.S. That the both names are belongs to one person. Affidavit No. U335353 Dt. 16-05-2023. [H-780852]

■ I, Bandari Sunitha W/o Bandari Sammaiah Address - H.No 4-81, Korapally, Jammikunta, Karim Nagar, Telangana 505129. Has changed my name to Bandari Sudharani for all future purposes. [UA-32057]

■ I, Amit Annasaheb Dombe, S/o Annasaheb Shivaling Dombe, R/o F302, VSR Classic, Aparna Hillpark RD, KSR Enclave, Chandanagar- Ranga Reddy 500050 Telangana. Declare that Amit Annaso Dombe and Amit Annasaheb Dombe is same in person and publishing this for name correction in passport . [UA-32059]

■ I, Surajana Naveen, S/o Sarjana Srinivas, C/o Sarjana Srinivas, R/o 4,50/3, Sri Balaji Colony, I Phase 1, Kismathpur, Kismathpur, K.V. Rangareddy, Telangana- 500030. Have changed my name to Sarjana Naveen for all future purposes. [UA-32094]

INTERIORS

■ Lavish Interiors - Since 2010. We Done Excellent Interiors Living, Dining, Bedroom Cupboards, Modular Kitchen Etc., with Experienced Workers Ph:8143959797. [H-797635]

OLD AGE HOME

■ మీన్స్ వృద్ధుల సేవా సంస్థ నందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులలో ఉన్నా వారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం॥ వైద్య, భోజనం, వసతి. ECIL, Hyd. సంప్ర: 9949520296/7981467086/6281127224. [H-781623]

TOURS & TRAVELS



■ మహదేవ టూర్స్ : అమర్‌నాథ్+నవదేవి యాత్ర 2 జూలై నుండి 14రోజులు. రైలు, ACబస్సు, భోజనవసతులతో రూ. 27,500(10కి 11ఉచిత) కాశీయాత్ర 30సెప్టెంబర్ 9 రాత్రులు, రైలు, భోజన వసతులతో రూ.14,000/-@ 9908844377 [HA-10783]



■ అన్నపూర్ణ హోమ్‌కేర్ పెద్దవారికి సేవ చేయుటకు, పేషెంట్ కేర్, కేర్ టేకర్స్, ఆయాలు, స్త్రీ/పురుషులు కావలెను. జీతం : 16000/- 30000/- రూమ్ + భోజన సౌకర్యం కలదు. ఫోన్ : 9390427694 [H-778994]

■ సెక్యూరిటీ గార్డ్స్ కూకట్‌పల్లి, ప్రగతినగర్, సికింద్రాబాద్, L.B.నగర్, తుక్కుగూడ, ఆదిబట్ల, చిట్యాల, మైసిగండిలలో పని చేయుటకు కావలెను. ఫోన్ : 9542513357. [H-797637]

■ టెలీకాలర్స్, రిసెప్షనిస్ట్, కం. ఆపరేటర్స్, వీడియో ఎడిటింగ్, కరెక్షన్ మార్కెటింగ్ స్టాఫ్, డ్రైవర్లు, హెల్పర్లు, సూ.వైజర్స్, ఆయాలు, వర్కర్లు హెల్పర్లు. జీతం: 10-20K ఫ్రీ హాస్టల్. ఫోన్ : 9505261777 [H-797636]

■ సికింద్రాబాద్ ఏరియాలో ప్రముఖ కార్పొరేట్ హాస్పిటల్లో పనిచేయుటకు ఆయాలు & వార్డ్ బాయ్స్ కావలెను, 8గం. 12500, 12గం. 18500, 26రో॥ డ్యూటీ, ESI+PF సౌకర్యం కలదు. ఫోన్: 9177954586, 9000239575 [H-781374]

■ CM హోమ్‌కేర్ సర్వీస్: బేబీకేర్, ఇంటి, వంట, పేషెంట్స్ చూసుకోవడానికి కేర్ టేకర్స్, ఇంటికి పంపబడును. 20-50y స్త్రీ/పు, 24/7 మా వద్దనే ఉండి లాంగ్ టైమ్ జైవర్ వర్కర్స్ కావలెను. జీ: 16-20K. 6309807798, 9121099519 [H-797533]

■ DTP Designers స్త్రీలు/పురుషులు కావలెను. తెలుగు, ఇంగ్లీష్ రావాలి శ్రీరామ ప్రింటర్స్ ఎల్లంబండ కూకట్‌పల్లి. Ph: 9908521739 [H-796786]

■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి+ భోజనం. జీ: 16K-18K, ఏజెంట్ కమిషన్ 6K. ఫోన్:9640258899, [H-793430]

■ ప్రముఖ కార్పొరేట్ కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు M/F పార్ట్/ఫుల్ టైమ్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. (నెలకు 50వేలు ఆపైన సంపాదించుకోవచ్చు) సంప్ర: 9866845031. [H-797686]

■ అర్జెంటుగా కిస్మత్‌పూర్ వేర్ హౌజ్‌లో ప్యాకింగ్ చేయుటకు లేడీస్ కావలెను 8గం॥ డ్యూటీ, (10 మంది కన్నా ఎక్కువ ఉంటే రవాణా సదుపాయం ఫ్రీ). సంప్ర: 7675830044, 9154382329. [H-797687]

■ ఆడ పనిమనిషి ఇంటిపని కొరకు, భోజనం +వసతి+10వేల జీతం & Office Assistants Girls 10th పాస్ అయిన వారు కావలెను. Dr. Srinivas ఫోన్: 9849596707. [HA-10792]

■ సాయిరామ్ మెస్ హైటెక్ సిటీలో పనిచేయుటకు ఒక అసిస్టెంట్ మాస్టర్, 2 హెల్పర్స్ కావలెను. ఉచిత వసతి+భోజనం సదుపాయం కలదు. సంప్ర:9959097999, 7702275062. [H-781599]

■ 5సం.ల అనుభవం (60సం. లోపు వయస్సు) హెవీ లైసెన్సు డ్రైవర్లు, మెకానిక్‌లు స్కూల్ బస్ నడపటానికి కావలెను. ఇండస్ యూనివర్సల్ స్కూల్, యాప్రాల్. ఫోన్ : 9000551051. [HA-93433]

■ ఆఫీస్ బాయ్, వాచ్‌మెన్ కావలెను. ఫ్యామిలీతో ఉండదానికి వసతి కలదు. బెస్ట్ ఐడియాస్ అడ్వర్టైజింగ్, అంబర్‌పేట్, Hyd. ఫోన్ : 9963999123, 040-29887188. [HA-93370]

■ బోయిన్‌పల్లిలో వంటపని, ఇంటిపని చేయుటకు 30 సం॥-50సం॥ లోపు స్త్రీ కావలెను. ఉచితవసతి + భోజనం. సంప్ర: 9346858307, 9347526299 [H-793431]

■ V.B.Johnson ఎలివేటర్స్ లిఫ్ట్ కం॥కి (తెలుగు, హిందీ, ఇంగ్లీష్ డిగ్రీ) లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. 2-3 Yrs. Exp. & కంప్యూటర్ నాలెడ్జ్. సంప్ర: 9154954305, 9177762495 [H-797487]

■ అమెరికా లో పనిచేయుటకు 30-40Y గల కార్పెంటర్ & వెల్డింగ్ పని వచ్చిన వాళ్ళకి మంచి అవకాశం, మంచి జీతం: అన్ని ప్రాసెస్ మేమే చూసుకుంటాం, పాస్ పోర్ట్ ఉంటే మంచిది. ఫోన్ : 9490856985. [H-797588]

■ హైదరాబాద్ లో ఇంటిపని, వంటపనికి & వృద్ధులను, పిల్లలను చూసుకొనుటకు 9am to 6pm & 24 గం॥ స్త్రీలు మాత్రమే అర్జెంటుగా కావలెను. జీతం: 15వేలు. సంప్ర: 9985159897 [H-796785]

■ కొత్తపేట్ ఇండియన్ వీవ్స్ టెక్స్‌టైల్ షోరూంలో పనిచేయుటకు సేల్స్‌గర్ల్స్ కావలెను. అనుభవం ఉన్నా/ లేకున్నా. జీతం: 8000-10,000/-+ సేల్స్ కమీషన్. ఈ ఏరియా వారికి ప్రాధాన్యత. ఫోన్ : 9440113497. [H-797470]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376. [H-797573]

■ విజయవాడలో A/c & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/c టెక్నీషియన్స్-3, దోస్త్ డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ: 18-25,000 ట్రైనింగ్/భోజనం/వసతి ఫ్రీ ✆ 90300 44646. [B-1165937]

■ అనుభవం గల ఫోటోషాప్ డిజైనర్ & ఫ్లెక్స్ ప్రింటింగ్ ఆపరేటర్ జీతం : 15K-25K చిన్న ఫ్లెక్స్ ప్రింటింగ్, అశోక్‌నగర్, Hyd. 9848234571 [HA-93088]

■ ఉప్పల్ పరిసరాల నుండి మా ఫార్మాకి అనుభవం గల క్లర్క్, విత్ కంప్యూటర్ ఆపరేటర్, అనుభవం ఉన్న టూర్ చేయగల సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, ప్యాకింగ్ గర్ల్స్, హెల్పర్ బాయ్స్ కావలెను. ఫోన్ : 7989823219. [H-781681]

■ హైదరాబాద్‌లో పెట్రోల్ బంకులో పనిచేయుటకు Exp/ సేల్స్ మ్యాన్, హెల్పర్ కావలెను. మంచి జీతం: R.P. రోడ్, Sec-bad & బోయిన్‌పల్లిలో కావలెను. ఫోన్ : 6301138273, 8008082516 [H-778993]

■ ది ఇన్‌స్టాలర్స్ కంపెనీ, హైదరాబాద్ లో పనిచేయుటకు కార్పెంటర్స్ & హెల్పర్స్ అర్జెంటుగా కావలెను. ఫోన్: 9912994629. [HA-29657]

■ సువర్ణావకాశం, ఉద్యోగులు, నిరుద్యోగులు, విద్యార్థులు, గృహిణులు, Rtd పర్సన్స్ నెలకు లక్ష రూ॥పైగా సంపాదించడం మీ కల ఐతే వాటిని నిజం చేసుకునే గొప్ప అవకాశం, సంప్ర: 9985469896. [H-797633]

■ వాచ్‌మెన్‌గా KPHB లో స్కూల్‌లో పనిచేయుటకు 40సం॥ లోపు భార్యా,భర్తలు కావలెను, జీతం: ఇద్దరికి 9000+9000/-, నివాస వసతి కలదు. పిల్లలకు వసతి లేదు. ఫోన్: 7794069823 [H-781207]

■ డ్రైవర్ & ఆయాగా KPHB లో స్కూల్‌లో పనిచేయుటకు బ్యాడ్జ్ నం॥గల 40సం॥ లోపు భార్యా,భర్తలు కావలెను, ఇద్దరికి జీతం: 17000+9000/-, నివాస వసతి కలదు. పిల్లలకు వసతి లేదు. ఫోన్: 7794069823 [HA-10903]

■ లాలాగూడ - సికింద్రాబాద్ ఇంట్లోనే ఉంటూ పనిచేయడానికి ఏబాదరబందీ లేని 25 నుండి 40 సం॥లోపు వయసు ఉన్న వారు ఇంటి పనికి ఒకరు మరియు వంట పనికి ఒకరు కావలెను. వసతి + భోజనం కలదు. (2) మరియు భార్యా భర్తలు కూడా కావలెను. జీతం+వసతి మాత్రమే కలదు. Ph: 9701946871. [HA-184]

■ ప్రముఖ కంపెనీ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్ టైమ్/ఫుల్‌టైమ్ పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలయును. జీతం॥ 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు. 8341371684 [G-786334]

■ ప్రముఖ న్యూస్ ఛానెల్‌లో పనిచేయుటకు యాంకర్స్, లేడీరిసెప్షనిస్ట్, లేడి ఆఫీస్ ఇంచార్జ్, లేడి యాంకర్స్,వీడియోఎడిటర్స్,కెమెరామెన్లు ,న్యూస్ రీడర్స్ కావలెను.ఫోన్ : 6300837389. [H-797630]

■ Female టెలికాలర్ కావలెను. అర్హత: 10th to డిగ్రీ. కన్సల్టెన్సీ కాదు. డైరెక్ట్ జాబ్, ఫిక్స్‌డ్ శాలరీ, అడ్రస్: అమీర్‌పేట్. Contact: 9494490126. [HA-10787]

NEST INFRA DEVELOPERS
నెస్ట్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ కంపెనీ నందు మార్కెటింగ్ చేయుటకు యంగ్ & డైనమిక్ మార్కెటింగ్ సిబ్బంది కావలెను.జీతం : 12K + Buspass+ Incentives ఇవ్వబడును.
కాల్:9618727173

■ ప్రముఖ సెక్యూరిటీ సంస్థ నందు బాలానగర్, గండిమైసమ్మ ఏరియాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు, హౌస్ కీపింగ్ సిబ్బంది కావలెను. 9866618811, 9866618877 [G-144]

■ నేత్ర హోమ్‌కేర్ సర్వీసెస్: Hydలో పెద్ద వారికి, వృద్ధులకు సేవ చేయుటకు బేబీకేర్, ఇంటి/వంటపనికి స్త్రీ/పు॥ కావలెను. జీతం: 15000 to 25000. రూం+ భోజనం ఫ్రీ ✆ 9676917002, 9908912806 [G-584]

■ HYD లోని ఇంటర్ నెట్ సంస్థలో Cable work చేయుటకు వర్కర్స్ కావలెను. జీ॥ 9000/-& ఫ్రీ భోజనం + ఉచిత వసతి సౌకర్యం. No Qualification సంప్ర॥ సెల్: 9030555366. [W-785568]

■ BT Supervisor Required for Road Works in Vikarabad Area, Experience in BT Bitumen Works. Ph: 9014308136, 9348048013. [H-781624]

■ Wanted Lady Computer Operator For Reputed Restaurant in Kukatpally, for maintain online orders (Takeaway) Good Package. Ph : 9959791216 [H-797634]

■ Wanted Supervisor To Work at Isnapur, Wanted Drivers For Buses & Cars, Wanted accountant Ph : 9394500079/ 9885302345 [H-797480]

■ Jobs: Reputed MNC Group Required Part/Full Time Employees, Age 35+ Only. M/F Specail Importance for Retd/ VRS Persons. Ph : 7013794440 [HA-93443]

■ Wanted Agents PRO for MBBS Abroad & Female Tele Callers at S.R. Nagar, Fixed Salary & Good Insentives. Ph : 9553800026, 9121599823. [H-797486]

■ Wanted Computer Operators Tally Intract or Any medical & Helpers in Medical C & F Autonagar, Hyderabad. Ph : 9246244041. [H-797483]

■ Ex-servicemen HR - Branch Manager Operations, E-Tendering & E-Procurement. Drivers, Office Boys (M/F) with Vehicle, Computer Operator, Speed-60, Field Supervisors, Secunderabad & Old Alwal Areas Email: mktg.sec2011@gmail.com Call: 9440050036, 7569783139, 040-40058907, 040-27813011. [H-797683]

■ Wanted 100 Numbers Tailors on Salary or Commission Basis or those who want to learn tailoring. Cont : 9866269536. [HA-1796]

■ Reputed Bank Hiring Retired & VRS (Bankers & Govt), Home Makers, Professionals (CA / Tax Cons / Adv. etc), Business Ppl. For fixed salary+inc. Ph: 9553302110 [HA-93381]

■ Need Young & Dynamic Hard Working Door to Door Marketing Executives, Salary: 12K - 60K, Qly: 10th to Degree, SVS u PVC Doors & Windows at Turkayamjal. Ph : 8555872234, 8886433309 [H-781487]

■ Urgently Required Tele Callers (Female) 5Nos & Office Eexecutive (Male) - 1Nos For insurence Firm Qual - Any Degree Location - A S Rao Nagar & Vanasthalipuram Mob: 9014678183 / 9398251723 [H-781428]

■ Security Guards & Supervisors Direct Company Appointment Good Salary, PF & ESI, Free Uniform Tellapur, RC Puram 9030406859 / 9686684006 [H-781317]

■ "Interior Planet : KPHB Needed Receptionist 12K Sal. Ph: 8886192484 [HA-1477]

■ Catta Associates Constructions Co. Requires Site Supervisor's Diploma Civil Engineers & BDO's, www.catta associates.com Call : 9966888830 [H-797678]

■ Computer Operator, Car Driver/ Diploma/ ITI Civil for Valuer's Off Dr. A S Rao Nagar, ECIL, Hyd. Ph:9849267445. tnsvaluer@gmail.com [H-781363]

■ Wanted Field Officer For Security Company. Two Wheeler Compulsory Salary Up to 20,000/- Contact : 9246183006 [HA-13767]

■ Wanted Marketing Incharges, Marketing Team Leaders, Class Incharges, Admissions Incharges, Female Hostel Incharges. Salary: 10000/- to 25000/-. Qualification Any Degree, Age: 25 to 45. Job Location: Dilsukhnagar, Hyd. Contact: 8978180857, 9100069079 [G-4265]

■ Required 5 Female Accountants & Data Entry Operators to work in CA Office. B.Com/ M.Com / MBA / MA (Exp 0-3Yrs) Freshers also can apply. 8639091514 [G-7052]

FACULTY TEACHERS

■ Wanted Teachers, Head Mistress & Teachers Well Qualified with Experience, LK-X All subjects, Qly: Degree, PG and B.Ed., Ph : 9700447569 [H-793688]

■ Req. Staff for Rep Inst in Hyd. Sr. Faculties for Maths, Physics, Chemistry, Botany, zoology, Economics, Commerce, Civics, Computers, Eng. Arabic & Sanskrit. Jr. Lecturers for all Subjects. Comp. Operator Cum Graphic Designer Specialized MS Office & Corel Draw / Adobe Photoshop Mandatory. Ph: 9052016313, 9666156313. [H-781625]

■ Req Exp Teachers, All Subjects. LKG to Xth class. Sri Saraswathi H School B.Hills Rd-10&11... Ph. 9133444774 / 9000998725 [H-781592]

■ Wanted Teachers For All Subjects For Primary & Higher Classes & Female Telecaller Kakatiya Techno School, Boduppal Ph : 9866286000,8978652999 [H-781314]

■ Wanted Trained Teachers For I to VII English, Social Science, PET, Dance, Computer& Clerk. Vasara Vidyalaya. West Sai Nagar, Allwyncolony, Kukatpally. Ph : 89776 03317 [H-781682]

■ Walk In Interview SL's for Botany, Zoology, Maths, Phy. JL's for Phys, Chem & Maths for Reputed Jr.College Nr. Tolichowki. Ph: 9989998198, 7989658655, Mail: edu.consultant2022@gmail.com [H-781683]

■ Wanted Female Teachers With Good Communication Skills For Nursery To 2nd Class At Bachpan Moosapet Call : 7989400638 [H-797481]

■ We are Looking for a Female Competent Candidate for a pre school Teacher & Daycare Teacher Located at Kokapet. Candidate should be trained Expressive, cool -tempered,friendly,and reliablewith strong subject knowledge, should have excellent communication skills, it would add if fluent with Hindi & Telugu.Contact: +91 85007 55550 / +91 85005 71234 Mail : info@kiddiedenplayschool.com [HA-5360]

■ Wanted Qualified English Speaking Math, Teacher, 15000 Per Month. A.Y. English Medium School, Kambotlapalem, W.G.dt. Andhra Pradesh. Ph.9347658390. send resume to: twm_1999@yahoo.com [P-861]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పెట్టుబడుల పేరిట మోసగించిన కేసులో ముగ్గురి అరెస్టు

సాక్షి, సిటీబ్యూరో: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన సుమారు 500 మంది సామాన్యుల నుంచి పెట్టుబడుల పేరిట రూ.10 కోట్ల మేర డిపాజిట్లు వసూలు చేసి చేతులెత్తేసిన ఎక్స్ ఐటీఓ కన్సల్టెన్సీ సర్వీసెస్ ప్రై.లి.(ఎక్స్ సీఎస్‌పీఎల్)కు చెందిన ముగ్గురు ఉద్యోగులను సైబరాబాద్ ఎకనామిక్ అఫెన్స్ వింగ్ పోలీసులు శనివారం అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..బెంగళూరులో 2015లో బీఎస్ సతీష్, అవలకొండప్ప వెంకటచలపతి కలిసి ఎక్స్‌ఐటీవో కన్సల్టెన్సీ సర్వీసెస్ కంపెనీని ఏర్పాటు చేశారు. కొంతకాలం తర్వాత నగరానికి చెందిన గురుప్రసాద్, జ్యోతి, గడిరాజు రాజేంద్రప్రసాద రాజు, పాశం వెంకట ప్రసాద్‌లతో కలిసి కేపీహెచ్‌బీలో బ్రాంచ్‌ను తెరిచారు. డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఎక్స్‌సీఎస్‌పీఎల్.కామ్ పేరుతో వెబ్‌సైట్‌ను సృష్టించి, తమ కంపెనీలో పెట్టుబడులు పెడితే భారీ స్థాయిలో లాభాలు వస్తాయని ప్రచారం చేశారు. నమ్మించి సుమారు రూ.10 కోట్ల మేర డిపాజిట్లు వసూలు చేశారు. లాకిన్ పీరియడ్ పూర్తయ్యాక లాభాలు సరికదా పెట్టిన పెట్టుబడులు తిరిగి ఇవ్వకపోవటంతో కస్టమర్లు లబోదిబోమన్నారు. ఈ క్రమంలో రూ.6.50 లక్షలు పెట్టుబడులు పెట్టిన బాధితుడు టి.రాజేంద్ర ప్రసాద్ కేపీహెచ్‌బీ ఠాణాలో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. ఎక్స్‌సీఎస్‌పీఎల్‌లో ఫైనాన్షియల్ అడ్వైజర్‌గా పనిచేస్తున్న కడపకు చెందిన గడిరాజు రాజేంద్రప్రసాద రాజు, టీం లీడర్ పాశం వెంకట ప్రసాద్, బెంగళూరుకు చెందిన అవలకొండప్ప వెంకట చలపతిలను అరెస్టు చేశారు. కీలక సూత్రధారులలైన కంపెనీ డైరెక్టర్ బీఎస్ సతీష్, గురు ప్రసాద్, జ్యోతిలు పరారీలో ఉన్నారు.

సీఎం క్యాంప్ ఆఫీస్ సమీపంలో ఇలాగా?

– ట్వీట్ చేసిన స్థానికులు



బంజారాహిల్స్: సీఎం క్యాంప్ ఆఫీస్ సమీపంలోని సోమాజిగూడ బీఎస్ మక్తాలో మురుగు పొంగిపొర్లుతున్నదని, నడవడమే కష్టతరంగా మారిందని, గత ఎనిమిది నెలలుగా ప్రత్యక్ష నరకాన్ని చవి చూస్తున్నామని స్థానికులు చేసిన ట్వీట్ వైరల్ అవుతున్నది. ఎండాకాలంలోనే పరిస్థితి ఇలా ఉంటే రాబోయే వానాకాలంలో ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చునని ఇందుకు సంబంధించిన చిత్రాలను సోషల్ మీడియాలో పోస్టు చేశాడో వ్యక్తి. అధ్వానంగా ఉన్న రోడ్డు దృశ్యాలు, మురుగు దృశ్యాలను వేణుగోపాల్ అనే స్థానికుడు ట్విట్టర్ వేదికగా పోస్ట్ చేశాడు. సీఎం క్యాంప్ ఆఫీస్ సమీపంలోనే ఇంత అధ్వాన పరిస్థితి నెలకొన్నా సోమాజిగూడ కార్పొరేటర్, సంబంధిత శాఖాధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ఇక్కడి దుర్గంధమయ పరిస్థితిని చూడలేకనే సోషల్ మీడియాలో పోస్ట్ చేయాల్సి వచ్చిందన్నారు సాధ్యమైనంత త్వరగా ఈ సమస్య పరిష్కారం కాకపోతే రానున్న వానాకాలంలో రోడ్లు మరింత దెబ్బతినే ప్రమాదం ఉందని ఆరోపించారు. ట్రాఫిక్ జామ్‌లు కూడా ఏర్పడుతున్నాయన్నారు. ట్వీట్‌కు స్పందించిన ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ సంబంధిత జలమండలి అధికారులతో సర్కిల్-17 ఈఈ జాయింట్ తనిఖీ చేసి సమస్య పరిష్కరిస్తామని వెల్లడించారు.

పేదల దవాఖానాపై చిన్నచూపు!

- శిథిలావస్థలో బీజేఆర్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రి
- ఏళ్ల తరబడి నిర్లక్ష్యం
- ఎన్నికలప్పుడే నేతలకు గుర్తుకొస్తున్న వైనం


ఫిలింనగర్‌లోని బీజేఆర్ నగర్ బస్తీలోని అర్బన్ హెల్త్ సెంటర్ వద్ద పరిస్థితి ఇలా...

బంజారాహిల్స్: ఖైరతాబాద్ నియోజకవర్గం జూబ్లీహిల్స్ డివిజన్ పరిధిలోని బీజేఆర్‌నగర్ బస్తీ కొత్త చెరువును ఆనుకొని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని దివంగత ఎమ్మెల్యే పి.జనార్ధన్‌రెడ్డి ఇక్కడి 18 బస్తీల ప్రజల కోసం విశాల హృదయంతో నిర్మించారు. ప్రారంభంలో ఈ ఆస్పత్రి స్థానికులకు ఓ వరంలా మారింది. పీజేఆర్ అనంతరం మంత్రిగా వచ్చిన కె.విజయరామారావు కూడా ఈ ఆస్పత్రిని మరింత అభివృద్ధి చేశారు. ఆయన అనంతరం ఆస్పత్రి ప్రాభవం మెల్లమెల్లగా కోల్పోతూ వచ్చింది. కొద్ది రోజుల్లోనే శిథిలావస్థకు చేరింది. ఏళ్లు గడిచేకొద్ది మురుగు నీటిలో కూరుకుపోయి ప్రస్తుతం భూమిలోకి కుంగిపోయింది. ప్రభుత్వ పనితీరుకు ఈ ఆస్పత్రి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తోంది. గత పదేళ్ల నుంచి ఈ ఆస్పత్రిని నిర్మిస్తామంటూ స్థానిక ఎమ్మెల్యే ఎన్నోసార్లు చెప్పుకొచ్చారు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వెళ్లినప్పుడు ఈ ఆస్పత్రి పెద్దాస్పత్రిగా, కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుతా అని కూడా హామీలు గుప్పించారు. తీరా చేతల్లో మాత్రం కనిపించడం లేదు. ఈ ఆస్పత్రి వద్దకు వెళ్లి చూస్తే పేదలంటే ప్రభుత్వానికి ఎంత చిన్నచూపో కళ్లకు కడుతుంది. కేవలం కోటి రూపాయల నిధులు ఖర్చు పెడితే ఇది కార్పొరేట్ ఆస్పత్రిగా తీర్చిదిద్దుకునేందుకు అవకాశం ఉంది. అయితే నేతలకే తీరిక చిక్కడం లేదు. ఇక ఈ ఆస్పత్రి ఉన్న ప్రాంతం తమ పరిధిలోది అంటే తమ పరిధిలోది అంటూ రెండు నియోజక వర్గాల నేతలు తరచూ స్టేట్‌మెంట్లు ఇస్తుంటారు. ఏ ఒక్కరికి చిత్తశుద్ధి ఉండటం లేదు.

> వేలాది మంది నిరుపేదలకు వైద్యాన్ని అందించాల్సిన సర్కారు దవాఖానా ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యానికి బలవుతోంది. ఎన్నికలు వచ్చినప్పుడే నేతలకు ఈ ఆస్పత్రులు గుర్తుకొస్తున్నాయి. సాధారణ రోజుల్లో జనం వెళ్లి బతిమిలాడుతున్నా ప్రజాప్రతినిధులకు పట్టడం లేదు.

అద్దె భవనంలో ఆస్పత్రి....

ఫిలింనగర్ బీజేఆర్ నగర్‌లో పీహెచ్‌సీ భవనం శిథిలావస్థకు చేరడంతో ఈ ఆస్పత్రిని ఫిలింనగర్‌కు సుదూర ప్రాంతంలో ఉన్న ఓ కాలనీలో అద్దె భవనంలో కొనసాగిస్తున్నారు. ఇంత దూరం వెళ్లలేక స్థానికులు ప్రైవేట్ ఆస్పత్రిని ఆశ్రయిస్తున్నారు. ఫిలింనగర్‌లో ఆర్‌ఎంపీ డాక్టర్లు గల్లీకొకరు తిష్టవేశారు. అద్దె భవనంలో కొనసాగుతున్న ఆస్పత్రికి వెళ్లాలంటే ఎలాంటి రవాణా సౌకర్యం లేదని అందుకే బస్తీలో ఉన్న ప్రైవేట్ వైద్యులను సంప్రదిస్తున్నామని సుశీల అనే మహిళ ఆరోపించింది. ఫిలింనగర్‌లో ప్రస్తుతం ఉన్న బీజేఆర్‌నగర్‌లో ఆస్పత్రి నిర్మించాలని బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని స్థానికులు ఎన్నిమార్లు విన్నవించుకున్నా ఎమ్మెల్యేకు పట్టడం లేదు. ఈ ఆస్పత్రిని నిర్మించడం ద్వారా ప్రభుత్వానికి మరింత మంచి పేరు రావడమే కాకుండా పేదలకు సర్కారు వైద్యులు మరింత అందుబాటులో ఉండేది. ఈ దిశలో ప్రజాప్రతినిధులు ఏ మాత్రం కృషి చేసిన పాపాన పోవడం లేదు. ఎన్నికల సమయంలో మాత్రం ఇంటింటికీ వెళ్లి ఓట్లు అడిగే సమయంలో ఈ ఆస్పత్రిని నిర్మిస్తామని హామీలు గుప్పిస్తున్నారు. బీజేఆర్‌నగర్, అంబేడ్కర్‌నగర్, మహాత్మాగాంధీనగర్, బసవతారకంనగర్, బాబునాయుడు నగర్, నవ నిర్మాణ్‌నగర్, తదితర బస్తీవాసులకు ఎంతగానో ఉపయోగపడాల్సిన ఈ ఆస్పత్రి కేవలం ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యంతోనే కుంటుపడినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఓట్ల కోసం వస్తే ముఖం మీదే కడిగేస్తాం...

వచ్చే ఎన్నికల్లో ఓట్లకోసం వచ్చే ప్రజాప్రతినిధులను గట్టిగానే నిలదీసేందుకు బస్తీవాసులు సిద్ధమవుతున్నారు. ఫిలింనగర్ 18 బస్తీలు అధికార పార్టీకి అండగా నిలబడుతుండగా పేరుకుపోయిన సమస్యలు ముందుకు సాగని అభివృద్ధితో ఈ సారి ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వచ్చే నేతలకు చుక్కలు చూపించాలని బస్తీవాసులు ముఖ్యంగా యువత తీర్మానించుకున్నారు. దీంతో ఎన్నికలకు వెళ్లేనేతలు భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసుకుంటే తప్పితే ఈసారి ఫిలింనగర్ 18 బస్తీల్లో స్థానికుల మనసులు గెలవడం కష్టమేనని తెలుస్తోంది.

క్లుప్తంగా...

బస్తీ దవాఖానాలను సద్వినియోగం చేసుకోవాలి


బస్తీ దవాఖానాను ప్రారంభిస్తున్న మంత్రి తలసాని, ఎమ్మెల్యే మాగంటి

శ్రీనగర్‌కాలనీ: ప్రజలందరూ బస్తీ దవాఖానాలను సద్వినియోగం చేసుకోవాలని, ఇక్కడ అన్నీ ఉచితమేనని మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. శనివారం ఎల్లారెడ్డిగూడ అంబేడ్కర్ నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానాను వారు ప్రారంభించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సంగీత వనం, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రేవతి, డాక్టర్ శ్రీజన్, అప్పుఖాన్, తప్పుఖాన్, మధు, చినబాబు, మారుతి తదితరులు పాల్గొన్నారు.

ఖైరతాబాద్ తహసీల్దార్‌గా నవీన్

బంజారాహిల్స్: ఖైరతాబాద్ మండల తహసీల్దార్‌గా ఎనుముల నవీన్ శనివారం ఖైరతాబాద్‌లోని మండల కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ పని చేసిన అన్వర్ హుస్సేన్ యూఎల్‌సీకి బదిలీ అయ్యారు. ఇప్పటి వరకు బండ్లగూడ తహసీల్దార్‌గా నవీన్ విధులు నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ స్థలాల సంరక్షణే లక్ష్యంగా పని చేస్తానని ఆయన తెలిపారు.

ఘనంగా రోహిణ్‌రెడ్డి జన్మదిన వేడుకలు


కేక్ కట్ చేస్తున్న రోహిణ్‌రెడ్డి

ఫిలింనగర్: ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ సి.రోహిణ్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఫిలింనగర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాటూరి రమేష్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రోహిణ్‌రెడ్డి పాల్గొని బర్త్‌డే కేక్ కట్ చేయడమే కాకుండా ఇక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఫిలింనగర్ బస్తీల నుంచి వందలాదిగా మహిళలు పాల్గొన్నారు. బంజారాహిల్స్ రోడ్ నెం. 12లోని ఎమ్మెల్యే కాలనీ నివాసంలో కాంగ్రెస్ నేతలు బబ్లూ, బైండ్ల శ్రీనివాస్, మచ్చల విష్ణు, ఉదయ్ తదితరులు రోహిణ్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శిగా నర్సింగరావు


నర్సింగరావుకు నియామకపు పత్రాన్నిస్తున్న ప్రకాష్ ముదిరాజ్

వెంగళరావునగర్: బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు ఎండ్ల నర్సింగరావు ముదిరాజ్ తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు నియామకపత్రాన్ని శనివారం రాష్ట్ర అధ్యక్షుడు బండా ప్రకాశ్ ముదిరాజ్ ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా నర్సింగరావు ముదిరాజ్ మాట్లాడుతూ... ముదిరాజ్ కులస్తుల అభ్యున్నతికి తనవంతు కృషి చేస్తానన్నారు.

స్పష్టమైన జనగణన లేనందునే బీసీల వెనుకబాటు


అభివాదం చేస్తున్న బీసీ సంఘాల నాయకులు

పంజగుట్ట: బీసీల స్పష్టమైన జనగణన లేనందునే బీసీలు అన్నిరంగాల్లో వెనుకబడి పోతున్నారని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఓబీసీ జన్ మోర్చా ఆధ్వర్యంలో మోర్చా అధ్యక్షుడు విజయ్ చందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వి.హనుమంతరావు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, టీఆర్ఎస్ నాయకులు తాడూరి శ్రీనివాస్, వైఎస్‌ఆర్ టీపీ నాయకులు గట్టు రామచంద్ర రావు, బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్, తెలంగాణ ఆత్మగౌరవ వేదిక అధ్యక్షురాలు ఇందిరా శోభన్ పాల్గొన్నారు. సమావేశంలో ఆల్ ఇండియా యాదవ మహాసభ ప్రధాన కార్యదర్శి ఎడ్ల హరిబాబు యాదవ్, బీఎస్‌పీ నాయకుడు రమేష్ పెద్ద సంఖ్యలో బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలకు చెక్



బంజారాహిల్స్: మితిమీరిన వేగంతో వాహనాలు నడపడం వల్ల తాము ప్రమాదాల బారిన పడటమే కాకుండా అవతలి వారి ప్రాణాలకు ముప్పు తెచ్చిన వారమవుతామని ర్యాష్ డ్రైవింగ్ సరి కాదని బేగంపేట ట్రాఫిక్ ట్రెనింగ్ ఇనిస్టిట్యూట్ ఎస్ఐ సి.హెచ్.జ్యోతి అన్నారు. ట్రాఫిక్, రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా శనివారం బంజారాహిల్స్ రోడ్ నెం. 2లోని ఆర్‌డీపీ వర్క్‌స్టేషన్ ప్రైవేట్ లిమిటెడ్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె స్టాప్‌లైన్, రాంగ్‌రూట్, ట్రిబుల్ రైడింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ వల్ల ఏర్పడే అనర్థాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా కళ్లకు కట్టారు. చాలా మంది అదుపు తప్పిన వేగంతో దూసుకెళ్తూ రెడ్‌సిగ్నల్ జంప్ చేస్తూ ప్రమాదాలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటిస్తే రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని జ్యోతి స్పష్టం చేశారు. జీబ్రా క్రాసింగ్ వద్దనే రోడ్డు దాటాలని సూచించారు. మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వొద్దని సూచించారు. బేగంపేట ట్రాఫిక్ టీటీఐ ఏసీపీ శంకర్‌రాజు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆమె తెలిపారు.

అభివృద్ధిని విస్మరిస్తున్న పాలకులు

మాజీ ఎమ్మెల్యే చింతల


ప్రతాప్‌నగర్‌వాసులతో మాట్లాడుతున్న చింతల

వెంకటేశ్వరకాలనీ: ఖైరతాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో పాలకులు విఫలం అయ్యారని బీజేపీ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఆరోపించారు. బూత్ దర్శన్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన వెంకటేశ్వర కాలనీ డివిజన్ పరిధిలోని పంజగుట్ట ప్రతాప్‌నగర్‌లో పాదయాత్ర నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి స్థానికులతో ముచ్చటించారు. ఎన్నో సమస్యలతో జనం ఇబ్బందులు పడుతుంటే అధికార పార్టీ నేతలకు ఏ మాత్రం పట్టడం లేదని ఆరోపించారు. రోజురోజుకూ నియోజకవర్గ ప్రజలు బీజేపీ పట్ల ఆకర్షితులవుతున్నారన్నారు. అనంతరం ఆయన బూత్ కమిటీ సభ్యులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పార్టీని బలోపేతం చేసే దిశలో వారితో చర్చించారు. కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు మన్నెం వీరాస్వామి, రజినీకాంత్, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన సేవలకు రెండో ఫిల్లింగ్ పాయింట్


వాటర్ ట్యాంకర్ ఫిల్లింగ్ కోసం వేస్తున్న పైప్‌లైన్

వెంకటేశ్వరకాలనీ: బంజారాహిల్స్ రోడ్ నెం .10లోని తట్టికాన సెక్షన్ కార్యాలయంలో వాటర్ ట్యాంకర్ ఫిల్లింగ్ కోసం పాత రిజర్వాయర్ నుంచి ఒక ఫిల్లింగ్ స్టేషన్ ఉన్నప్పటికీ, తాజాగా రెండో ఫిల్లింగ్ పాయింట్ కోసం మరో పైప్‌లైన్ వేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ పనులను శనివారం ప్రారంభించారు. రూ. 8.5 లక్షల వ్యయంతో ఈ పనులు చేస్తున్నట్లు జలమండలి అధికారులు తెలిపారు. అత్యవసర వేళల్లో ఒకేసారి ఎక్కువ ట్యాంకర్లు నింపేందుకు ఒకే ఫిల్లింగ్ పాయింట్ సరిపోకపోవడంతో మరో ఫిల్లింగ్ పాయింట్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఈ పాయింట్ వల్ల వినియోగదారులకు నాణ్యమైన, వేగవంతమైన సేవలు అందించేందుకు అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు.

కృష్ణకాంత్‌పార్కులో ఆర్‌ఆర్‌ఆర్ సెంటర్ ప్రారంభం



సెంటర్‌ను ప్రారంభిస్తున్న కార్పొరేటర్

వెంగళరావునగర్: మహానగరం మరింత పరిశుభ్రంగా ఉండటానికి ఆర్‌ఆర్‌ఆర్ సెంటర్లు ఎంతో ఉపయోగపడతాయని వెంగళరావునగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్య విజయ్ అన్నారు. కృష్ణకాంత్ పార్కు వద్ద జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన రెడ్యూజ్, రీయూజ్, రీసైకిల్ (ఆర్‌ఆర్‌ఆర్) సెంటర్‌ను శనివారం ఆమె ప్రారంభించారు. సర్కిల్–19 పరిధిలోని చెత్త, ఇతర వ్యర్థాలను ఈ సెంటర్ వల్ల ఉపయోగకరంగా మార్చుకోవడానికి వీలవుతుందని కార్పొరేటర్ పేర్కొన్నారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వేస్ట్, ఉపయోగించిన దుస్తులు, ఎలక్ట్రికల్ వైర్లు, పేపరు వేస్ట్ అన్నింటినీ ఇక్కడకు తరలించడం జరుగుతుందన్నారు. ఇక్కడ వాటిని వేరు చేసి తిరిగి వినియోగించుకునేందుకు ప్రత్యేక సెంటర్‌కు పంపించనున్నట్లు తెలిపారు. అనంతరం యూసుఫ్‌గూడ ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌లో డ్రైరీసైకిల్ (డీఆర్‌సీ) యూనిట్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ సర్కిల్–19 ఉప కమిషనర్ ఎ.రమేష్, ఓహెచ్ సత్య, హెచ్‌ఆర్ రామ్‌దుర్గ, జోన్ హెడ్ వేణు, శానిటరీ సూపర్‌వైజర్ విజయ్‌కుమార్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు విజయ్‌కుమార్, పవన్ ముదిరాజ్, సత్యనారాయణ, బాలు తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి సీఎం కప్ క్రీడా పోటీలు

రసూల్‌పురా: సికింద్రాబాద్ జింఖానా మైదానంలో రేపటి (మే 22) నుంచి 18 క్రీడాంశాల్లో సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా క్రీడాభివద్ధి అధికారి సుధాకర్ తెలిపారు. శనివారం జింఖానా మైదానంలో వివిధ క్రీడలకు సంబందించిన కోచ్‌లతో సమావేశమై కీలక అంశాలపై చర్చించారు. నగరంలోని పదహారు మండలాల పరిధిలోని వివిధ క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. మంత్రులు శ్రీనివాస్ గౌడ్, తలసాని శ్రీనివాస్ యాదవ్, శాట్స్ చైర్మన్ అంజనేయులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరవుతారన్నారు. జింఖానా మైదానంలో బాలుర, బాలికల అథ్లెటిక్స్ ఫుట్‌బాల్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బాస్కట్‌బాల్, హ్యాండ్‌బాల్, హాకీ, వెయిట్ లిఫ్టింగ్, ఎల్‌బీ స్టేడియంలో బాడ్మింటన్, బాక్సింగ్, స్విమ్మింగ్, జిమ్నాస్టిక్స్ లాన్ టెన్నీస్, టెబుల్ టెన్నీస్, కేవీబీఆర్ ఇండోర్ స్టేడియంలో రెజ్లింగ్, నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఆర్చరీ పోటీలు ఉంటాయన్నారు.

దుకాణాలకు వేలంపాట

ఖైరతాబాద్: ఖైరతాబాద్ డివిజన్‌లోని నూతనంగా నిర్మించిన డిగ్నిటీ హౌసింగ్ సముదాయంలో 12 షాపులకు శనివారం వేలం పాట నిర్వహించారు. అధికారుల కమిటీ హౌసింగ్ బోర్డు, జీహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్, డిప్యూటీ తహసీల్దార్ సమక్షంలో షాపుల వేలం పాట నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడుతూ... డబుల్ బెడ్ రూం ఇళ్ల అభివృద్ధికి షాపుల నుంచి వచ్చే మొత్తాన్ని ఉపయోగించాలని సూచించారు. ఈ వేలంలో 76 అప్లికేషన్లు సేల్ అయితే అందులో 37 మంది డీడీలు సమర్పించగా వీటిలో 12 షాపులకు విజయవంతంగా వేలంపాట పూర్తయి లీజుకు ఇచ్చారన్నారు. షాపులు దక్కించుకున్న వారు ఏడు రోజుల్లో వేలంలో పాడిన మొత్తం, ఆరు నెలల అడ్వాన్సు చెల్లించాలి, లేని పక్షంలో అత్యధికంగా పాడిన బిడ్‌లరుసుము రెండవ వ్యక్తికి అవకాశం ఇస్తారన్నారు.

సత్యనారాయణకు సినీ విరాట్ బిరుదు ప్రదానం


బిరుదును ప్రదానం చేస్తున్న సుమన్ తదితరులు

బంజారాహిల్స్: ప్రముఖ సినీ నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణకు వంశీ ఇంటర్నేషనల్ సంస్థ సినీ విరాట్ బిరుదు ప్రదానం చేసింది. శనివారం ఫిలింనగర్‌లో కనుల పండువగా జరిగిన కార్యక్రమంలో ప్రముఖ సినీ నటుడు సుమన్, విశ్రాంత సీబీఐ అధికారి లక్ష్మీనారాయణ, దర్శకుడు రేలంగి నర్సింహారావు, వంశీరామరాజు తదితరులు బిరుదును అందజేశారు. రామ సత్యనారాయణలాంటి నిర్మాతలు ఇప్పుడు సినిమా ఇండస్ట్రీకి అవసరమని హీరో సుమన్ అన్నారు. ఆయన 101 సినిమాలు నిర్మించి రికార్డు క్రియేట్ చేయడాన్ని పురస్కరించి ఈ బిరుదును ఇచ్చామని వంశీ రామరాజు అన్నారు. లెజెండ్రీ డైరెక్టర్ రాఘవేంద్రరావుతో త్వరలో ఓ చిత్రాన్ని ప్రారంభిస్తున్నామని తుమ్మలపల్లి అన్నారు.

నిమ్స్‌లో రోగులకు అన్నదానం


నిమ్స్‌లో అన్నదానం చేస్తున్న రోహిణ్‌రెడ్డి

పంజగుట్ట: పదిమందికి సేవ చేయడంలో ఉన్న ఆనందం మరెందులోనూ ఉండదని ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ రోహిణ్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన పుట్టిన రోజు సందర్భంగా ఎలాంటి ఆర్భాటాలకు వెళ్లకుండా నిమ్స్ ఆస్పత్రిలో రోగులు, వారి సహాయకులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమాజిగూడ కాంగ్రెస్ అధ్యక్షుడు నారికెళ్ల నరేష్, వెంకటేశ్వరా కాలనీ డివిజన్ అధ్యక్షుడు బి.శ్రీనివాస్ యాదవ్, నాయకులు దినేష్, సుభాష్, పరమేష్ పాల్గొన్నారు.

ఎర్రమంజిల్ లైబ్రరీ ఖాళీ!


మహిళా మండలి సామగ్రిని తొలగిస్తున్న దృశ్యం

పంజగుట్ట: నిమ్స్ ఆస్పత్రి విస్తరణలో భాగంగా ఎంతో చరిత్ర కలిగిన ఎర్రమంజిల్ లైబ్రరీ, మహిళా మండలి ఖాళీ చేయిస్తున్నారు. 1962 ఆగస్టు 5వ తేదీన అప్పటి బిల్డింగ్స్, కమ్యూనికేషన్స్ మంత్రి నవాబ్ మీర్ అహ్మద్ అలీ ఖాన్ ప్రారంభించిన ఈ లైబ్రరీ, మహిళా మండలి ఎంతో మందికి ఎన్నో విధాలా ఉపయోగపడింది. గతంలో మహిళా మండలిలో మహిళలకు కుట్టుమిషన్ శిక్షణ, సంగీత సాధన, మహిళలకు ఉపయోగపడే ఎన్నో కార్యక్రమాలు జరిగేవి. లైబ్రరీ కూడా స్థానికులకు ఎంతో ఉపయోగకరంగా ఉండేది. ఎర్రమంజిల్ అనగానే చుట్టూ చెట్లు, ఎంతో పచ్చదనంతో ఉండటంతో ఇక్కడకు వచ్చేందుకు ఎంతో మంది ఆసక్తి చూపేవారు. ఎంతో చరిత్ర కలిగిన వీటిని కూల్చేయనుండటంతో స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆఖరిసారి కొద్దిసేపు ఇక్కడ కూర్చుని వెళదామని కొంతమంది వచ్చివెలుతున్నారు. ఇప్పటికే ఎర్రమంజిల్ క్వార్టర్స్ పూర్తిగా కూల్చివేశారు.

పేదలకు అండగా ఉంటా...


బస్తీలో సమస్యలు తెలుసుకుంటున్న ఉపేందర్‌రెడ్డి

శ్రీనగర్‌కాలనీ: పేదలకు అండగా ఉంటూ వారికి ఉచిత విద్య, వైద్యం అందించడమే లక్ష్యమని టీ హోప్ సంస్థ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి అన్నారు. శనివారం ఎర్రగడ్డ డివిజన్‌లోని ప్రేమ్‌నగర్, ఛత్రపతి శివాజీనగర్‌లో పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఆయన స్థానికంగా నెలకొన్న సమస్యలను తెలుసుకున్నారు. టీహోప్ ద్వారా విద్యార్థులకు ఉచితంగా స్కాలర్‌షిప్స్‌తో పాటు వారి విద్యను అభ్యసించడానికి సహకరిస్తున్నామన్నారు. శివాజీనగర్‌లో చిన్న వయసులో చనిపోయిన సాగర్ అనే వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. నేతలు నాగయ్య, విరూపాక్ష, భాస్కర్‌రెడ్డి, రాజు, చంద్రమౌళి, యాదగిరి, మోహన్ పాల్గొన్నారు.

పీరియడ్స్‌పై మహిళల్లో అవగాహన పెరగాలి



బంజారాహిల్స్: మహిళలు పీరియడ్స్ గురించి బహిరంగంగా మాట్లాడుకోవాలని వక్తలు అభిప్రాయపడ్డారు. శనివారం మెన్స్ట్రువల్ హైజీన్ డే సందర్భంగా బంజారాహిల్స్‌లోని లామకాన్‌లో యంగిస్తాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చర్చాగోష్టిలో పలువురు పాల్గొని మాట్లాడారు. తమ అభిప్రాయాలను ధీమాగా వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా స్టోరీ టెల్లింగ్, పొయెట్రీ, కామెడీ లైవ్ మ్యూజిక్ థియేటర్ డ్రామా తదితర కార్యక్రమాలు నిర్వహించారు. పీరియడ్స్‌పై మహిళలో ఉన్న అపోహలను తొలగించేందుకు ప్రయత్నించారు. అలాగే పీరియడ్స్ సమయంలో తీసుకోవాల్సిన పరిశుభ్రత చర్యలు, మంచి ఆహార నియమాలు తదితరాలను వివరించారు. కార్యక్రమంలో యంగిస్తాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, డైరెక్టర్ అరుణ్ డేనియల్ తదితరులు మాట్లాడారు.

ఆకలి తీర్చడం అభినందనీయం

సనత్‌నగర్: బీకేగూడ పార్కు వద్ద శ్రీనివాస సమాజ సేవా సమితి ఆధ్వర్యంలో కొనసాగుతున్న మధ్యాహ్న మిత భోజనం శిబిరాన్ని ప్రముఖ డెంటల్ సర్జన్, డాక్టర్ ఓఎస్ రావు, చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ నాగేశ్వరరావు సందర్శించి అభినందించారు. ఎండలు సైతం లెక్కచేయకుండా వయోధికులు సేవలు అందిస్తూ ఎందరో అన్నార్తుల ఆకలి తీర్చడం స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. నాగేశ్వరరావు తన జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో భాగస్వామిగా నిలిచి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఆయనతో పాటు ఎస్.చంద్రశేఖర్‌రెడ్డి తన వివాహ మహోత్సవాన్ని పురస్కరించుకుని మిత భోజన కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. శ్రీనివాస సమాజ సేవా సమితి ట్రస్టీ పార్థసారధి మాట్లాడుతూ.. దంత వైద్య రంగంలో విశేష సేవలను అందించిన నాగేశ్వరరావు నేటి తరానికి ఆదర్శప్రాయుడన్నారు. శ్రీనాథరెడ్డి, కసుమ భోగరాజు, తాడి వినయ్‌కుమార్, రామమూర్తి, విఠల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, పండరయ్య, అరవింద్‌గౌడ్, రజనిరెడ్డి పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన నూతన కమిటీ సభ్యులు

సనత్‌నగర్: క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారంలో కాలనీ సంక్షేమ సంఘాలు కీలకంగా వ్యవహరించాలని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. సనత్‌నగర్ డివిజన్ పరిధిలోని సాయిబాబానగర్ నూతన కమిటీ సభ్యులు శనివారం కార్పొరేటర్ కొలను లక్ష్మీబాల్‌రెడ్డితో కలిసి మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కాలనీలు, బస్తీల వారీగా సమస్యలను తెలుసుకోవడంతో పాటు వాటి పరిష్కారానికి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. అసోసియేషన్ ప్రతినిధులు స్థానికంగా నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు. మంత్రిని కలిసిన వారిలో కొలను బాల్‌రెడ్డి, నరసయ్య, రాజారామ్, శ్రీనివాస్‌గౌడ్, సురేష్‌గౌడ్, దుర్గేష్ ఉన్నారు.

నిమ్స్ ఉద్యోగుల సమస్యలపై ప్రత్యేక దృష్టి

ఇంచార్జ్ డైరెక్టర్ డాక్టర్ నగరి బీరప్ప

లక్డీకాపూల్: నిమ్స్‌లో రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించే క్రమంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై కూడా ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించామని నిమ్స్ ఇంచార్జి డైరెక్టర్ డాక్టర్ నగరి బీరప్ప స్పష్టం చేశారు. శనివారం నిమ్స్‌లో పారా మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ 31వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా లెర్నింగ్ సెంటర్‌లో యూనియన్ అధ్యక్షురాలు జి.శాంతకుమారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డైరెక్టర్ బీరప్ప, మెడికల్ సూపరింటెండెంట్ ప్రొఫెసర్ నిమ్మ సత్యనారాయణ, ఎస్‌సీఏహెచ్‌సీపీ చైర్‌పర్సన్ డాక్టర్ విజయ కుమార్, నిమ్స్ ఎగ్జిక్యూటివ్ రిజిస్ట్రార్ డాక్టర్ శాంతవీర్ జి ఉప్పిన్, యూనియన్ ప్రధాన కార్యదర్శి శిరందాస్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. నిమ్స్ ఉద్యోగులతో పాటు కాంట్రాక్ట్, ఔట్‌సోర్స్ ఉద్యోగులు తమ తమ సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఇంచార్జి డైరెక్టర్ బీరప్ప సానుకూలంగా స్పందిస్తూ... ఉద్యోగులను సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు తన వంతు కృషిన చేస్తానని అందుకు ఉద్యోగులు సైతం చేయూతనందించాలని కోరారు. రోగులకు మెరుగైన వైద్య అందించే విషయంలో ఉద్యోగులు బాధ్యతాయుతమైన పాత్ర పోషించాలని కోరారు. అనంతరం నిమ్స్ ఉద్యోగులు ఉత్సాహంగా సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని అలరించారు.

26 నుంచి వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

కాచిగూడ: వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 26 నుంచి 31 వరకు వైభవంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు టీటీడీ లోకల్ అడ్వైజరీ కమిటీ అధ్యక్షుడు భాస్కర్‌రావు, టీటీడీ ఉప కార్యనిర్వహణ అధికారి ఎం.రమేష్‌బాబు అన్నారు. ఈ సందర్భంగా వాల్‌పోస్టర్‌ను శనివారం హిమాయత్‌నగర్‌లోని టీటీడీ బాలాజీమందిర్‌లో ఆవిష్కరించారు. 26న రాత్రి 7 గంటలకు అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. 27న ధ్వజారోహణం, శేష వాహనంపై పద్మావతీ గోదాదేవి సమేత శ్రీవారి ఊరేగింపు, హనుమంత వాహనం శ్రీవారి ఊరేగింపు జరుగుతుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. కమిటీ ప్రతినిధులు వెంకట్‌రెడ్డి, భోజిరెడ్డి, వెంకటరమణరెడ్డి, ఆర్.క్రిష్ణమోహన్, హరి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా...



వేమూరు నుంచి కొల్లూరు వరకు పాద యాత్ర చేస్తున్న మంత్రి మేరుగు నాగార్జున

చంద్రబాబు వ్యాఖ్యలపై నిరసనల వెల్లువ

కావలి/వేమూరు/ఏర్పేడు/చీపురుపల్లి: పేదలకు స్థలాలు, ఇళ్ల ఇస్తుంటే ఓర్వలేని చంద్రబాబు పేదల ద్రోహిగా మారి వారిపై అక్కసు వెళ్లగక్కుతున్నారంటూ వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు రాష్ట్రంలో పలుచోట్ల శనివారం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు సెంటు స్థలం ఇచ్చి, ఇళ్లు నిర్మించి ఇస్తుంటే చూసి ఓర్వలేని చంద్రబాబు సెంటు స్థలంలో సమాధులు కట్టుకోవాలా అంటూ అహంకారపూరితంగా మాట్లాడుతున్నాడని నాయకులు ఈ సందర్భంగా మండిపడ్డారు. బాపట్ల జిల్లా వేమూరులో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్ నుంచి కొల్లూరు అనంత భోగేశ్వరస్వామి ఆలయం వరకు పేదలు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు శనివారం పాదయాత్ర జరిపారు. పేదలకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల స్థలాలు, ఇళ్లపై అపహేళన చేస్తూ మాట్లాడిన చంద్రబాబుపై కేసు నమోదు చేసి తక్షణం అరెస్ట్ చేయాలని కోరుతూ విజయనగరం జిల్లా చీపురుపల్లి పోలీస్ స్టేషన్‌లో వైఎస్సార్‌సీపీ నాయకులు, ఇళ్ల లబ్ధిదారులు శనివారం ఫిర్యాదు చేశారు.

ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బ తీస్తున్న చంద్రబాబు

మంత్రి గుడివాడ అమర్‌నాథ్

దొండపర్తి (విశాఖ దక్షిణ): ఎన్నికల్లో ప్రజలు ఓడించారన్న అక్కసుతో చంద్రబాబునాయుడు రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బ తీస్తున్నారని ఏపీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఆరోపించారు. రాష్ట్రం అన్ని విధాలా బాగు పడుతుంటే చూడలేని చంద్రబాబు.. పిచ్చి ప్రేలాపనలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆయన విశాఖ ప్రభుత్వ అతిథి గృహంలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రం మీద, ఓడించిన ప్రజల మీద, ఉత్తరాంధ్రపై.. ముఖ్యంగా విశాఖపట్నంపై చంద్రబాబు ఎందుకంత పగబట్టారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

తండ్రి హంతకులకు అండదండలా?

వివాదాస్పదంగా మారిన సునీత వైఖరి

జైల్లో ఉన్న ప్రధాన నిందితుడు ఎర్ర గంగిరెడ్డిని కలిసేందుకు తాజాగా యత్నం

- వివేకా హంతకుడు దస్తగిరి బెయిల్ రద్దు పిటిషన్‌ను వ్యతిరేకించిన సునీత
- వాస్తవాలు వెల్లడించకుండా కట్టడి చేసేందుకే సునీత తాపత్రయం
- తన భర్త, బావ పాత్ర బయటపడకుండా ఉంచాలన్నదే లక్ష్యం

సాక్షి, అమరావతి: వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ఆయన కుమార్తె సునీత తీరు మరోసారి వివాదాస్పదమైంది. తండ్రిని హత్యచేసిన వారికి శిక్షలు పడేందుకు పోరాడుతున్నానని చెబుతున్న ఆమె వ్యవహారశైలి మాత్రం అందుకు పూర్తి భిన్నంగా ఉండటం అనేకానేక సందేహాలు లేవనెత్తుతోంది. వివేకాను హత్యచేశానని స్వయంగా ఒప్పుకున్న దస్తగిరికి ఆమె పూర్తి అండదండలు అందిస్తుండటం తెలిసిందే. మరోవైపు.. వివేకా హత్యకేసులో ప్రధాన నిందితుడు ఎర్ర గంగిరెడ్డిని హైదరాబాద్‌లోని చంచల్‌గూడ జైలులో కలిసేందుకు సునీత శుక్రవారం ప్రయత్నించడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దస్తగిరి బెయిల్ వ్యవహారంలో సునీత వ్యవహారశైలి.. అనంతరం ఎర్ర గంగిరెడ్డిని కలిసేందుకు ఆమె యత్నించడానికి సంబంధం ఉన్నట్లుగా స్పష్టమవుతోంది. తన తండ్రి హత్య కేసులో ప్రధాన నిందితులను ప్రభావితం చేయడం ద్వారా ఈ కేసు దర్యాప్తును పక్కదారి పట్టించేందుకు ఆమె యత్నిస్తున్నట్లుగా స్పష్టమవుతోంది. అసలు వివేకా రెండో వివాహంతో ఆ కుటుంబంలో తలెత్తిన విభేదాలు ఆయన హత్యకు దారితీసి ఉండొచ్చన్న బలమైన ఆరోపణలకు సునీత ప్రస్తుత వ్యవహారశైలి బలం చేకూరుస్తోంది.

హంతకుడు దస్తగిరికి సునీత అండదండలు..

సాధారణంగా తండ్రిని హత్యచేసిన వారిపై ఎవరికైనా ఆగ్రహం ఉంటుంది. కానీ, వైఎస్ వివేకానంద రెడ్డిని స్వయంగా హత్యచేశానని ఒప్పుకున్న దస్తగిరిపై ఆయన కుమార్తె సునీత అంతులేని సానుకూలత ప్రదర్శిస్తున్నారు. సీబీఐ దస్తగిరిని అప్రూవర్‌గా మార్చడాన్ని ఆమె ఏమాత్రం వ్యతిరేకించలేదు. అనంతరం.. బెయిల్ కోసం దస్తగిరి పిటిషన్ వేస్తే సీబీఐ అభ్యంతరం వ్యక్తంచేయలేదు. అంతేకాదు.. సునీత కూడా అతని బెయిల్ పిటిషన్‌ను వ్యతిరేకించలేదు. మరోవైపు.. అసలు హత్యచేసిన దస్తగిరిని అప్రూవర్‌గా మార్చడాన్ని వివేకా పీఏ కృష్ణారెడ్డి న్యాయస్థానంలో సవాల్ చేశారు. అతనికి ఇచ్చిన బెయిల్‌ను రద్దుచేయాలని కూడా కోర్టును కోరారు. కానీ, సునీత వెంటనే ఈ కేసులో ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేయడం విస్మయపరిచింది. అలాగే, దస్తగిరి బెయిల్‌ను రద్దుచేయాల్సిన అవసరంలేదని ఆమె న్యాయస్థానికి తెలపడం గమనార్హం. అంతేకాదు.. ఈ కేసుకు సంబంధించి కృష్ణారెడ్డికి ఎలాంటి అర్హతలేదని.. బాధితురాలిగా తనకే అది ఉందని ఆమె వాదించారు. దస్తగిరి బెయిల్‌పై బయట ఉండటంపట్ల తనకేమాత్రం అభ్యంతరంలేదని చెప్పుకొచ్చారు. అసలు తన తండ్రిని హత్యచేసిన వ్యక్తి జైలులో ఉండాలని కోరుకోవాల్సిన సునీత.. అతను బయట ఉండాలని ఆశిస్తుండటం వెనుక ఏదో మతలబు ఉందన్నది స్పష్టమవుతోంది.

దస్తగిరి వాంగ్మూలాన్ని బలపర్చాలనే..

నిజానికి.. దస్తగిరి అప్రూవర్‌గా ఇచ్చిన వాంగ్మూలంలో పేర్కొన్న అంశాలతో ఎర్ర గంగిరెడ్డి విభేదించారు. సీబీఐ నమోదు చేసిన దస్తగిరి అప్రూవర్ వాంగ్మూలంలో చెప్పినవన్నీ అవాస్తవాలని ఆయన చెప్పారు. దాంతో దస్తగిరి అప్రూవర్‌గా ఇచ్చిన వాంగ్మూలం అంతా కట్టుకథేనని తేలిపోయింది. ఈ నేపథ్యంలో.. ఎర్ర గంగిరెడ్డిని కలిసి దస్తగిరి అప్రూవర్‌గా ఇచ్చిన వాంగ్మూలంలోని అంశాలను బలపరచాలని ఒత్తిడి చేయడమే సునీత ఉద్దేశంగా తెలుస్తోంది. అందుకోసం ఎర్ర గంగిరెడ్డిని ప్రలోభాలకు గురిచేయడం.. ఆయన బెయిల్‌కు సీబీఐ సహకరించేట్లుగా చేస్తానని హామీ ఇవ్వడం ఆమె ప్రణాళికగా ఉంది. వివేకా హత్య అనంతరం అక్కడ ఆధారాలను ధ్వంసం చేయాలని ఎర్ర గంగిరెడ్డిని సునీత భర్త నర్రెడ్డి రాజశేఖరరెడ్డి, బావ శివప్రకాశ్‌రెడ్డి ఆదేశించారు. ఇదే అంశం సునీత, ఆమె భర్తకు ప్రతికూలంగా మారింది. ఈ విషయంలో మాట మార్చాలని.. ఆధారాల ధ్వంసంతో తన భర్తకు సంబంధంలేదని ఎర్ర గంగిరెడ్డితో చెప్పించాలన్నది సునీత ఉద్దేశం. తాను చెప్పినట్లు చేస్తే ఎర్ర గంగిరెడ్డికి బెయిల్ వచ్చేందుకు సహకరిస్తామని ఆమె హామీ ఇచ్చేందుకు యత్నించినట్లు తెలిసింది.

ఎర్ర గంగిరెడ్డిని కలిసే ప్రయత్నం ఎందుకో!?

ఇక వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ప్రధాన నిందితుడుగా ఉన్న ఎర్ర గంగిరెడ్డిని జైల్లో కలిసేందుకు సునీత ప్రయత్నించడం ఇప్పుడు విస్మయపరుస్తోంది. గంగిరెడ్డిని కలిసేందుకు ఆమె జైలు అధికారులను అనుమతి కోరగా వారు నిరాకరించారు. దాంతో ఆమె తన న్యాయవాది ద్వారా కొన్ని పత్రాలు ఆయన వద్దకు పంపి సంతకాలు తీసుకున్నట్లు సమాచారం. అసలు తన తండ్రి హత్య కేసులో ఏ–1గా ఉన్న గంగిరెడ్డిని సునీత కలిసేందుకు యత్నించడం సందేహాస్పదంగా మారింది. సుప్రీంకోర్టు బెయిల్ రద్దుచేయడంతో ఎర్ర గంగిరెడ్డి పోలీసుల ముందు లొంగిపోయి ప్రస్తుతం జైలులో ఉన్నారు. తాను చెప్పినట్లుగా చెబితే దస్తగిరికి సహకరించినట్లుగానే ఎర్ర గంగిరెడ్డికి సహకరిస్తామని ఆయనకు చెప్పేందుకే సునీత ప్రయత్నించినట్లు సమాచారం.

వేళ్లన్నీ సునీత, ఆమె భర్తవైపే..

ఈ మొత్తం పరిణామాలతో వివేకా హత్యకేసు దర్యాప్తును ప్రభావితం చేసేందుకు సునీత ప్రయత్నిస్తున్నారన్నది స్పష్టమైంది. ఆమె ఎందుకు హంతకులకు కొమ్ముకాస్తూ మరీ హత్య కేసు దర్యాప్తు దారి మళ్లించేందుకు యత్నిస్తున్నారన్నది కీలక ప్రశ్నగా మారింది. ఎందుకంటే.. వివేకా రెండో వివాహంతో ఆ కుటుంబంలో ఆస్తి, రాజకీయ వారసత్వ విభేదాలు తలెత్తాయన్నది బహిర్గతమైంది. ఈ నేపథ్యంలో.. వివేకా హత్యకు గురికావడంతో ఆయన సొంత కుటుంబ సభ్యులపై సందేహాలు వ్యక్తమయ్యాయి. వివేకా హత్య తరువాత ఆయన రాసిన లేఖ, సెల్‌ఫోన్లను పోలీసులకు వెంటనే ఇవ్వకుండా గోప్యంగా ఉంచమని పీఏ కృష్ణారెడ్డితో సునీత, ఆమె భర్త నర్రెడ్డి రాజశేఖరరెడ్డి చెప్పారు. ఇదే అంశంపై సీబీఐ ఇటీవల వారిని విచారించింది కూడా. నర్రెడ్డి శివప్రకాశ్‌రెడ్డి ఆదేశాలతోనే వివేకా హత్య స్థలంలో ఆధారాల ధ్వంసం చేశారన్నది వెల్లడైంది కూడా. వివేకా రాజకీయ ప్రత్యర్థులైన టీడీపీ నేత బీటెక్ రవి, అప్పటి టీడీపీ ప్రభుత్వంలో మంత్రి ఆదినారాయణరెడ్డితో సునీత భర్త నర్రెడ్డి రాజశేఖరరెడ్డి, బావగారు శివప్రకాశ్‌రెడ్డి అత్యంత సన్నిహితంగా ఉంటున్నారన్నది కూడా బహిరంగ రహస్యంగా మారింది.

వాస్తవాలు వెల్లడి కాకూడదనే..

ఈ నేపథ్యంలో.. వివేకా హత్య కేసులో సునీత భర్త నర్రెడ్డి రాజశేఖరరెడ్డి, బావ శివప్రకాశ్‌రెడ్డిల పాత్ర ఉందనే వాదన బలపడుతోంది. అంటే ఈ కేసులో వారిని నిందితులుగానే భావించాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాబట్టి తాము బాధితులమని.. తమకే అర్హత ఉందని చెప్పేందుకు వారు నైతిక హక్కు కోల్పోయారు. మరోవైపు.. ఎర్ర గంగిరెడ్డి సీబీఐ ముందు నిజాలు వెల్లడిస్తే తమ కుటుంబానికి ఇబ్బందిగా మారుతుందని సునీత ఆందోళన చెందుతున్నారు. అందుకే వాస్తవాలు వెల్లడించకుండా కట్టడి చేసేందుకే ఎర్ర గంగిరెడ్డిని కలిసేందుకు సునీత యత్నించినట్లు స్పష్టమవుతోంది.

శ్రీవారి ఆర్జిత సేవలు, వీఐపీ దర్శనాల్లో స్వల్ప మార్పులు

తిరుమల: వేసవి సెలవుల కారణంగా తిరుమలలో భక్తుల రద్దీ రోజురోజుకూ అనూహ్యంగా పెరుగుతోంది. సర్వదర్శనం భక్తులకు దాదాపు 30 నుంచి 40 గంటల సమయం పడుతోంది. శుక్ర, శని, ఆదివారాల్లో భక్తులు వేచి ఉండే సమయం ఇంకా ఎక్కువగా ఉంటోంది. ఈ నేపథ్యంలో సామాన్య భక్తుల సౌలభ్యం కోసం జూన్ 30వ తేదీ వరకు స్వామి వారి సేవలు, వీఐపీ దర్శనాల్లో స్వల్ప మార్పులు చేస్తున్నట్లు టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. శుక్ర, శని, ఆదివారాల్లో సుప్రభాత సేవకు విచక్షణ కోటాను రద్దు చేశారు. తద్వారా 20 నిమిషాల సమయం ఆదా అవుతుంది. గురువారం తిరుప్పావడ సేవ ఏకాంతంగా నిర్వహించనున్నారు. తద్వారా 30 నిమిషాల సమయం ఆదా అవుతుంది. శుక్ర, శని, ఆదివారాల్లో వీఐపీ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించరు. స్వయంగా వచ్చే వీఐపీలకు మాత్రమే బ్రేక్ దర్శనం కల్పించడం జరుగుతుంది. తద్వారా ప్రతిరోజు మూడు గంటల సమయం ఆదా అవుతుంది. క్యూలైన్లలో గంటల తరబడి కిలోమీటర్ల మేర వేచి ఉండే వేలాది మంది సామాన్య భక్తులకు ఈ నిర్ణయాల వల్ల త్వరితగతిన స్వామివారి దర్శనం లభిస్తుంది.

24న రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటా విడుదల

తిరుమలలో రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లకు సంబంధించిన జూలై, ఆగస్టు నెలల కోటాను ఈ నెల 24న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. భక్తులు ఈ విషయాన్ని గమనించి టీటీడీ వెబ్‌సైట్ https://tirupatibalaji.ap.gov.in లో దర్శన టికెట్లు బుక్ చేసుకోవాలని టీటీడీ కోరుతోంది.

శ్రీశైల మహాకుంభాభిషేకం వాయిదా

కార్తీకమాసంలో నిర్వహించాలని నిర్ణయం

సాక్షి, అమరావతి: శ్రీశైల మహాక్షేత్రంలో ఈ నెల 25 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించ తలపెట్టిన మహాకుంభాభిషేకం కార్యక్రమాన్ని వాయిదా వేసినట్లు దేవదాయ శాఖ కమిషనర్ శ్రీరాము సత్యనారాయణ తెలిపారు. వేసవి వడ గాలుల దృష్ట్యా శ్రీశైల మహాక్షేత్రంలో నిర్వహించవలసిన మహాకుంభాభిషేకం కార్యక్రమాన్ని పండితులతో సంప్రదించిన పిమ్మట, వారి సూచనల మేరకు పవిత్రమైన కార్తీకమాసంలో నిర్వహించాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు.

ఈ మార్పును భక్తులు గమనించాలని సూచించారు. ఈ విషయమై జ్యోతిష్య పండితుల ద్వారా ముహూర్తం నిర్ణయించి త్వరలో తేదీని ప్రకటిస్తామని దేవదాయ శాఖ కమిషనర్ వివరించారు.

ఆందోళనకరంగానే అవినాశ్‌రెడ్డి తల్లి ఆరోగ్యం

కర్నూలు (హాస్పిటల్): కడప ఎంపీ అవినాశ్‌రెడ్డి మాతృమూర్తి శ్రీలక్ష్మి ఆరోగ్యం ఇంకా విషమంగానే ఉన్నట్టు వైద్యులు తెలిపారు. శుక్రవారం ఉదయం పులివెందులలోని ఇంట్లో ఆమెకు గుండెనొప్పి రావడంతో కళ్లు తిరిగి కిందపడిపోయారు. వెంటనే స్థానిక ఆస్పత్రిలో ప్రాథమిక చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం కర్నూలు తరలించారు. స్థానిక విశ్వభారతి హాస్పిటల్‌లో ఈసీజీ, 2డీ ఎకో, అవసరమైన రక్త పరీక్షలు నిర్వహించారు. ఈసీజీలో మార్పులతో పాటు కార్డియాక్ ఎంజైమ్స్ పెరగడం, బీపీలో మార్పులు ఉండటంతో ఐసీయూలో ఉంచి చికిత్స అందిస్తున్నారు. శనివారం సైతం శ్రీలక్ష్మికి ఈసీజీ, 2డీ ఎకో నిర్వహించిన అనంతరం యాంజియోగ్రామ్ పరీక్షలు చేశారు. ఇందులో రెండు వాల్వ్‌లు బ్లాక్ అయినట్టు గుర్తించామని కార్డియాలజిస్ట్ డాక్టర్ హితేష్‌రెడ్డి తెలిపారు. ట్రోపోనిన్ పెరగడంతో గుండెపోటు వచ్చే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. అందువల్ల కొన్నిరోజుల పాటు ఐసీయూలోనే చికిత్స అందించాల్సి ఉన్నట్టు చెప్పారు. ఆమెకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రత్యేక వైద్యుల బృందం కృషి చేస్తోంది. కాగా, శ్రీలక్ష్మికి అందుతున్న వైద్యసేవలను ఎంపీ అవినాష్‌రెడ్డి దగ్గరుండి చూసుకుంటున్నారు.

ఈనెల 22న విచారణకు హాజరుకండి

ఎంపీ అవినాశ్‌రెడ్డికి సీబీఐ నోటీసులు!

సాక్షి, హైదరాబాద్: మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసు దర్యాప్తులో భాగంగా ఎంపీ అవినాశ్‌రెడ్డికి సీబీఐ అధికారులు మరోమారు నోటీసులు జారీ చేశారు. ఈనెల 22న కోఠిలోని సీబీఐ కార్యాలయంలో విచారణకు హాజరుకావాలని అవినాశ్‌రెడ్డికి నోటీసులు జారీ చేసినట్టు తెలిసింది. శుక్రవారం సీబీఐ విచారణకు హాజరుకావాలని గతంలో సీబీఐ అధికారులు నోటీసులు జారీ చేశారు. అయితే, తన తల్లి శ్రీలక్ష్మి అస్వస్థతకు గురవడంతో దర్యాప్తునకు హాజరుకాలేనని ఎంపీ అవినాశ్‌రెడ్డి తన న్యాయవాదుల ద్వారా సీబీఐ అధికారులకు లిఖిత పూర్వకంగా సమాచారం అందించారు. దీంతో మారోమారు విచారణకు హాజరు కావాలని ఆయనకు నోటీసులు జారీ చేశారు.

నగర వార్తలు

వందే భారత్ రైలులో నగరవాసికి గుండెపోటు

- మిర్యాలగూడలో అత్యవసరంగా ట్రైన్ నిలిపివేత
- ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి



ప్రభాకర్‌ను మిర్యాలగూడ రైల్వే స్టేషన్ నుంచి బయటకు తీసుకువస్తున్న దృశ్యం

మిర్యాలగూడ అర్బన్: మనవరాలి పుట్టువెంట్రుకలు తీయించేందుకు తిరుపతికి వెళుతున్న వృద్ధుడు మార్గమధ్యలో గుండెపోటుతో మృతి చెందాడు. హైదరాబాద్‌లోని మీర్‌పేటకు చెందిన ప్రభాకర్(72) కూతురు, అల్లుడితో కలిసి శనివారం ఉదయం వందేభారత్ ట్రైన్‌లో తిరుపతికి బయలుదేరారు. నల్లగొండ రైల్వే స్టేషన్ దాటిన తరువాత ఒక్కసారిగా ఛాతిలో నొప్పి వస్తుందని చెబుతూనే ప్రభాకర్ కుప్పకూలి పోయాడు. దీంతో తోటి ప్రయాణికులు అతడికి సీపీఆర్ చేశారు. అనంతరం రైల్వే అధికారులకు సమాచారం అందించగా స్పందించిన రైల్వే అధికారులు మిర్యాలగూడ రైల్వే స్టేషన్‌లో సిబ్బందిని అలర్ట్ చేసి అంబులెన్స్‌ను సిద్ధం చేశారు. మిర్యాలగూడలో వందే భారత్ ట్రైన్ స్టాప్ లేకున్నా అధికారుల నిర్ణయం మేరకు ట్రైన్‌ను నిలిపి వేశారు. ప్రభాకర్‌ను హుటాహుటిన అంబులెన్స్‌లో పట్టణంలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

హెచ్‌పీఎస్ అభివృద్ధికి సహకారం

మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

సనత్‌నగర్: బేగంపేటలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ (హెచ్‌పీఎస్) అభివృద్ధికి ప్రభుత్వపరంగా సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ స్పష్టం చేశారు. సచివాలయంలోని తన చాంబర్‌లో శనివారం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ స్పెషల్ సెక్రటరీ అర్వింద్‌కుమార్, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి వాకాటి కరుణ, ఉస్మానియా యూనివర్సిటీ వీసీ రవీందర్ యాదవ్, స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ దేవసేన, కలెక్టర్ అమయ్‌కుమార్, జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేష్‌కుమార్, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బోర్డు కమిటీ వైస్ చైర్మన్ రఘురాంరెడ్డి, సభ్యులు ఫయాజ్‌ఖాన్, వినోద్‌లతో ఆయన సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ అభివృద్ధికి సంబంధించి పలు అంశాలను మంత్రికి విన్నవించగా, అన్ని విధాలుగా సహకరిస్తామన్నారు. నగరంలోనే కాకుండా తెలుగు రాష్ట్రాల్లోనే ఈ స్కూల్‌కు ఎంతో గుర్తింపు ఉన్నదని, అలాంటి స్కూల్ మరింత అభివృద్ధి సాధించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ స్కూల్‌లో చదువుకున్న వారిలో అనేక మంది వివిధ ప్రభుత్వ శాఖల్లో ఐఏఎస్, ఐపీఎస్‌లుగా, రాజకీయ నాయకులుగా అనేక హోదాల్లో ఎంతో ఉన్నతమైన స్థానాల్లో ఉన్నారని వివరించారు. స్కూల్ అభివృద్ధికి ప్రభుత్వపరంగా అవసరమైన సహకారం కోసం ప్రతిపాదనలను అందజేయాలని మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో బేగంపేట కార్పొరేటర్ మహేశ్వరి శ్రీహరి, ఆర్డీఓ వసంత, ఇన్‌చార్జి జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఉన్నతాధికారుల సమావేశంలో పాల్గొన్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

అర్బన్ స్టడీస్ మూసివేతను అడ్డుకోండి

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ క్యాంపస్‌లో మూసివేత దశలో ఉన్న రీజినల్ సెంటర్ ఫర్ అర్బన్ అండ్ ఎన్విరాన్‌మెంటల్ స్టడీస్ (ఆర్‌సీయూఈఎస్)ను కాపాడాలని పలువురు విద్యార్థి సంఘాల నేతలు కోరుతున్నారు. ఈమేరకు వారు శనివారం ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ.లింబాద్రికి వినతిపత్రం సమర్పించారు. ఆర్‌సీయూఈఎస్‌కు డైరెక్టర్‌గా నియమితులైన ప్రొఫెసర్ కుమార్ తీరు కారణంగానే అర్బన్ స్టడీస్‌లో పనులు, శిక్షణ కార్యక్రమాలు నిలిచిపోయాయని ఆరోపించారు. కేంద్రం నుంచి మంజూరయ్యే గ్రాంట్స్, ప్రాజెక్టులు సైతం వెనక్కు వెళ్లాయని బీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వేల్పుల సంజయ్ ఆరోపించారు. కార్యక్రమంలో టీఎస్ జాక్ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి, బీఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిగంటి వేణుగోపాల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



లింబాద్రికి వినతి పత్రం సమర్పిస్తున్న ఓయూ విద్యార్థులు

అనాథ పిల్లల మధ్య మంచు మనోజ్ బర్త్‌డే వేడుకలు

సుభాష్‌నగర్: సినీ హీరో మంచు మనోజ్ శనివారం గాజులరామారం డివిజన్ మహాదేవపురంలోని కేర్ అండ్ లవ్ అనాథాశ్రమంలో తన బర్త్‌డే వేడుకల్ని జరుపుకొన్నారు. చిన్నారులతో కలిసి సందడి చేశారు. బృహస్పతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమకూర్చిన బుక్స్, బ్యాగులను విద్యార్థులకు అందచేశారు. ఈ సందర్భంగా మనోజ్ మాట్లాడుతూ అనాథ పిల్లల మధ్య బర్త్‌డే జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఇక్కడి పిల్లలకు తనవంతు సహాయం అందిస్తానన్నారు. ఇటీవల వరంగల్ జిల్లాలో కుక్కల దాడిలో ఓ బాలుడు చనిపోవడం కలచివేసిందన్నారు. ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రాజశేఖర్ రెడ్డి, ఆశ్రమ నిర్వాహకులు, మనోజ్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




మందుల ధరలు సామాన్యులకు అందుబాటులో ఉండాలి

మంత్రి శ్రీనివాస్ గౌడ్



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న మంత్రి

లక్డీకాపూల్: ఫార్మా, క్లినికల్ ట్రయల్స్ రంగాల్లో దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే హైదరాబాద్ ఒక ముఖ్యమైన కేంద్రంగా మారిందని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడా, పర్యాటక శాఖ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఫార్మా రంగంలో పరిశోధనల ద్వారా అన్ని రకాల మందులు సామాన్యులకు అందుబాటు ధరల్లో లభించేలా చూడాలని ఆయన ఆకాంక్షించారు. శనివారం ఇక్కడ అంతర్జాతీయ క్లినికల్ ట్రయల్స్ డే వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా నెక్లెస్ రోడ్‌లో సొసైటీ ఆఫ్ ఫార్మాస్యూటికల్ మెడిసిన్ అండ్ రీసెర్చ్, అడ్విటీ రీసెర్చ్ ప్రైవేట్ లిమిటెడ్, క్లినోసోల్ సంయుక్త ఆధ్వర్యంలో వాక్–ఎ–థాన్ జరిగింది. వైద్యులు, క్లినికల్ రీసెర్చ్ అసోసియేట్స్, ఫార్మసిస్టులు నిర్వహించిన ఈ రన్‌ను భారత ప్రభుత్వ సీడీఎస్సీవో డిప్యూటీ డ్రగ్ కంట్రోలర్ డాక్టర్ రాంకిషన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా హాజరైన మంత్రి మాట్లాడుతూ..పరిశోధనల్లో భాగంగా ప్రజలకు ఉపయుక్తమైన మందులు తక్కువ ధరలో లభించేలా చూడాలన్నారు. వివిధ వ్యాధులకు సరైన ఔషధాలను అభివృద్ధి చేయడంలో క్లినికల్ రీసెర్చ్, క్లినికల్ ట్రయల్స్ చాలా ముఖ్యమన్నారు. ఈ సందర్భంగా క్లినికల్ రీసెర్చ్ రంగంలో విశేష సేవలందించిన నిమ్స్, గాంధీ, ఉస్మానియా మెడికల్ కాలేజీ, భారత్ బయోటెక్‌కు చెందిన వైద్య నిపుణులు, పరిశోధకులను మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నిమ్స్ ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ ప్రొఫెసర్ సి.ప్రభాకరరెడ్డి, హైదరాబాద్ జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.



వైద్యనిపుణులను సత్కరిస్తున్న మంత్రి శ్రీనివాస్ గౌడ్


కొరియన్ చిత్రోత్సవం ప్రారంభం



సాక్షి, సిటీబ్యూరో: రిపబ్లిక్ ఆఫ్ కొరియా కాన్సులేట్ ఆధ్వర్యంలో తెలంగాణ పర్యటక శాఖ, కొరియన్ పర్యాటక శాఖల సమన్వయంతో నిర్వహిస్తున్న కొరియన్ చిత్రోత్సవం శనివారం ప్రారంభమైంది. బంజారా హిల్స్ ఎల్వీ ప్రసాద్ ఫిల్మ్ ల్యాబ్ లో దీనిని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖల ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆయా దేశాల సంస్కృతి సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు తెలుసుకోడానికి ఫిల్మ్ ఫెస్టివల్స్ దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారి దాసరి బాలయ్య, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ కాన్సుల్ జనరల్ ఆరిఫ్ అలీ, అల్తాబూర్ అల్నుయిమి, ప్రసాద్ గ్రూప్ అధినేత రమేష్ ప్రసాద్, కొరియన్ అసోసియేషన్ అధ్యక్షుడు కూ డోంగ్రీమ్ తదితరులు పాల్గొన్నారు. రెండు రోజుల పాటు కొనసాగే ఈ చిత్రంలో ప్రతీ ఒక్కరూ ఉచితంగా వీక్షించేందుకు పలు కొరియన్ చిత్రాలను ప్రదర్శిస్తున్నారు.

'బుల్‌డోజర్ సందర్భాలు' పుస్తకావిష్కరణ

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: సీనియర్ పాత్రికేయులు కె.శ్రీనివాస్ రచించిన 'బుల్‌డోజర్ సందర్భాలు' పుస్తకాన్ని మలుపు బుక్స్ హైదరాబాద్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రముఖ సినీ నటుడు ప్రకాష్ రాజ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుల్‌డోజర్‌కు హృదయం ఉండదు కానీ భయపెడుతుందన్నారు. ఎదుటివారి భయం మీద ఆధారపడి బుల్‌డోజర్ పనిచేస్తుందని చెప్పారు. సభకు అధ్యక్షత వహించిన సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ బుల్‌డోజర్ పుస్తకంలో ఎన్నో విషయాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త సజయ, సీనియర్ పాత్రికేయుడు జి.ఎస్.రాంమోహన్, 'మలుపు' బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



'బుల్‌డోజర్ సందర్భాలు' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సినీ నటుడు ప్రకాష్‌రాజ్ తదితరులు

14 ఏళ్లు.. 10 బైక్‌ల చోరీ

వాహనాల స్వాధీనం, జువైనల్ హోంకు తరలింపు

బహదూర్‌పురా: ద్విచక్ర వాహనాలను దొంగలిస్తున్న ఓ మైనర్ బాలుడిని పోలీసులు అదుపులోకి తీసుకొని జువైనల్ హోంకు తరలించారు. శనివారం స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బహదూర్‌పురా ఇన్‌స్పెక్టర్ సుధాకర్‌తో కలిసి ఫలక్‌నుమా ఏసీబీ షేక్ జాహంగిర్ వివరాలు వెల్లడించారు. డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ రాజు తన సిబ్బందితో కలిసి బహదూర్‌పురాలో వాహనాల తనిఖీ చేస్తుండగా అదే సమయంలో ఓ బాలుడు (14) ద్విచక్ర వాహనంపై వచ్చాడు. బాలుడిని ఆపి పత్రాలు చూపించమని అడగగా పొంతన లేని సమాధానాలు చెప్పడంతో అదుపులోకి తీసుకొని విచారించారు. ఫలక్‌నుమా, హుస్సేనిఆలం బహదూర్‌పురా పోలీస్ స్టేషన్‌లో పరిధిలో దొంగిలించిన 10 వాహనాలను స్వాధీనం చేసుకుని బాలుడిని జువైనల్ హోమ్‌కు తరలించారు.

కోటీశ్వరులను చేస్తామంటూ రూ. 22 లక్షలు స్వాహా

ఇద్దరు మహిళలను మోసగించిన సైబర్ కేటుగాళ్లు

హిమాయత్‌నగర్: ఇద్దరి మహిళల నుంచి సైబర్ నేరగాళ్లు భారీ ఎత్తున లూటీ చేశారు. ఇద్దరికీ వేర్వేరుగా మాయ మాటలు చెప్పి వారి కోటీశ్వరులను చేస్తామంటూ ఆశ చూపారు. తొలి రోజుల్లో లాభాలు ఇచ్చి నమ్మకాన్ని నిలబెట్టుకోవడంతో ఆ ఇద్దరు మహిళలు అందినకాడికి డబ్బు వెచ్చింది. పెట్టిన పెట్టుబడికి లాభాలు ఇవ్వమని కోరినా ఫలితం లేకపోగా టాస్కులు పేరిటి మరిన్ని లక్షలు కాజేశారు. తాము మోసపోయామని ఆలస్యంగా కళ్లు తెరిచిన ఆ ఇద్దరూ శనివారం సిటీ సైబర్‌క్రైం పోలీసుల్ని ఆశ్రయించడంతో వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇద్దరి మహిళల్లో ఒకరికి పార్ట్‌టైం జాబ్ పేరిట వల వేసి రూ. 12 లక్షలు వసూలు చేశారు. మరొకర్ని ట్రేడింగ్ పేరిట ఆశ చూపి రూ. 10 లక్షలు లూటీ చేశారు. ఇలా ఇద్దరి నుంచి రూ. 22 లక్షలు స్వాహా చేయడంతో వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏసీపీ కేవీఎం ప్రసాద్ తెలిపారు.

వివాదాస్పదంగా రేవుగట్టు నిర్మాణం

శంషాబాద్ రూరల్: మండలంలోని పాల్మాకులలో చేపట్టిన రేవుగట్టు నిర్మాణం వివాదాస్పదంగా మారుతోంది. దినకర్మ సమయంలో స్నానాలు చేయడానికి వీలుగా అంబేడ్కర్ కాలనీలో దాతల సహాయంతో నిర్మాణం చేపట్టారు. గ్రామంలోని ఇళ్ల మధ్యన ఈ నిర్మాణం చేపట్టవద్దని మాజీ సర్పంచు సురేష్ అధికారులకు ఫిర్యాదు చేశారు. జనావాసాల మధ్యలో చేపడుతున్న ఈ నిర్మాణంతో ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే ఈ స్థలాన్ని మాజీ సర్పంచు సురేష్ గతంలో అమ్మకోవడానికి యత్నించాడని తన స్వార్ధ ప్రయోజనాల కోసం నిర్మాణం పనులను అడ్డుకోవడానికి యత్నిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇక్కడ నిర్మాణాన్ని పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక వార్డు సభ్యులు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఇరు వర్గాల ఫిర్యాదుతో ఈ నిర్మాణం వివాదాస్పదంగా మారింది.

వైరల్

సూర్యుడికి పంచ్
వీళ్లకి పోలీసుల పంచ్





సూర్యుడు, జనం 'యూ హౌమచ్' అంటే యూ హౌమచ్' అనుకుంటున్నారు. 'అంతు చూస్తా' అని ఎండలాయన అంటుంటే 'మగ్గు తీస్తా' అని సామాన్యుడు కౌంటర్ వేస్తున్నాడు. ఈసారి ఎన్నడూ లేనంతగా వేడి ఉండటంతో జనం బయటకు బయలుదేరుతూ బకెట్ నీళ్లు, మగ్గు తీసుకెళుతున్నారు. మధ్య దారిలో మగ్గుడు నీళ్లు కుమ్మరించుకుని సూర్యుడికి పంచ్ ఇస్తున్నారు. అయితే ఇలా చేసే వారికి పోలీసులు వేసే పంచ్ వెరైటీగా ఉందనుకోండి. ఈ వైరల్ విశేషాలు...

మనకు ఎండలు, ఉష్ణం ఎక్కువ కనుకనే 'చల్లగా బతుకు' అనే ఆశీర్వాదం పుట్టింది. కాని వేసవిలో ఎంత కాకలు తీరిన వారైనా– ఏసిలు, కూలర్లు పెట్టుకున్నా– ఇష్షో బుష్షో అంటూ ఉబ్బరింతతో తబ్బిబ్బరింత అవడం సర్వసాధారణం అయింది. ఏ ఏడుకాయేడు ఎండలు పెరగడమే తప్ప కూల్ అయ్యే సూచనలు కనిపించడం లేదు. ఈ సంవత్సరమైతే ఉడుకు పీక్ మీద ఉంది. కాని బయటకు వెళ్లక తప్పదు. పనులు చేసుకోక తప్పదు. ఈ ఎండ దెబ్బకు కొందరైతే తిక్క వేషాలు కూడా వేస్తున్నారు. తమిళనాడులోని తంజావూరులో అరుణాచలం అనే కుర్రాడు స్కూటర్ ముందు నీళ్ల బకెట్ పెట్టుకొని ఒక చేత్తో నడుపుతూ మరో చేత్తో మగ్గుతో నీళ్లు కుమ్మరించుకుని వైరల్ అయ్యాడు. ఆరాటంలో నీళ్లు కుమ్మరించుకోవడం అతనికి సరదాగానే ఉన్నా పోలీసులు మాత్రం 'అలా చేయకూడదు నాన్నా' అని ముద్దు చేశారు. వారు ముద్దు చేస్తే ఎలా ఉంటుందో తెలుసుగా? 2000 ఫైన్ పడుద్ది. నీళ్లు కుమ్మరించుకున్నందుకు అరుణాచలం, ఆ వీడియో తీసినందుకు అతని స్నేహితుడు ప్రసన్న చెరో వెయ్యి వేసుకుని లాఠీ సెగ తగలకుండా బయటపడ్డారు.

థానేలో జంట... ఇటు అరుణాచలం ఫీట్ వార్తల్లో ఉండగానే అటు ముంబై సమీపంలోని థానేలో ఆదర్శ్ శుక్లా అనే యూ ట్యూబర్‌కు కూడా ఎండ వల్ల మైండ్ బెసికింది. ఒక నీళ్ల బకెట్టును, స్నేహితురాలిని స్కూటర్ మీద కూచోబెట్టుకుని చౌరాస్తాకు చేరుకుని ఆమె చేత మగ్గుల కొద్దీ నీళ్లు కమ్మరించుకున్నాడు. జనానికి కాలక్షేపం, తనకు నాలుగు సబ్‌స్క్రిప్షన్లు అనుకున్నాడేమో కాని పోలీసులు వెంటనే స్పందించి 'తగిన చర్య తీసుకొనబడును' అని సందేశం పంపారు. దాంతో బేర్‌మన్న యూ ట్యూబర్ 'సారీ... హెల్మెట్ లేకుండా ప్రయాణించడం తప్పే. ఫైన్ కడతా' అని వీడియో రిలీజ్ చేశాడు. కాని ట్రాఫిక్‌లో తనకు, ఎదుటివారికి ప్రాణాంతకం కాగల ఫీట్ చేసినందుకు కదా పోలీసులు ఫైన్ వేస్తారు. అది మర్చిపోయాడు.

ఎండలకు వీలైనంత చల్లగా ఉండండి. ఇలాంటి క్రేజీ ఐడియాల జోలికి పోకండి.

ఇట్లుంటరన్నమాట!



కత్రినా

దీపికా పదుకోన్



ఆలియా భట్



అనుష్కా శర్మ

మనం చిన్నప్పుడు ఎలా ఉన్నామో చూడడానికి ఫొటో ఆల్బమ్‌లు ఉన్నాయి. మరి వయసు పైబడిన తరువాత ఎలా ఉంటామో చూడడానికి ఏమీలేవు.

'ఎందుకు లేవు' అంటూ రంగంలోకి దిగాడు ఏఐ ఆర్టిస్ట్ షాహిద్. 'మిడ్‌జర్నీ' సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి బాలీవుడ్ అందాల కథానాయికలు దీపిక పదుకోణ్, కత్రినా కైఫ్, ఐశ్వర్య రాయ్, అనుష్క శర్మ.. .మొదలైన వారిని బామ్మలుగా మార్చేశాడు. 'వావ్ రే వావ్' అంటూ ఈ ఫొటోలు నెట్‌లో బాగా వైరల్ అయ్యాయి.

ఈ ఫోటోలను చూసి కొందరు తత్వంలోకి దిగి ఇలా అన్నారు...
'భౌతిక అందం అశాశ్వతం. అంతఃసౌందర్యమే శాశ్వతం'

మోగింది వీణ... నెటిజనుల గుండెలలోనా!



పాటలలో వీణ పాటల తీయదనం వేరయా! మన తెలుగులోనైతే 'లీలా కృష్ణా నీ లీలలు' 'ఈ వీణపైన పలికిన రాగం... నాలో విరిసిన అనురాగం' లాంటి ఎన్నో పాటలు గుర్తు వస్తాయి. హిందీలోనైతే 'మేరీ వీణ తుమ్ బిన్ రోయే' (దేఖ్ కబిర రోయా–1957)లాంటివి ఎన్నో గుర్తు వస్తాయి.

ఇక అసలు విషయానికి వస్తే... వరుణ్ ధావన్, కృతి సనన్ జంటగా నటించిన హిందీ సినిమా 'బేడియా' లోని 'అప్నా బనా లే పియా' సూపర్ డూపర్ హిట్ అయిన సంగతి తెలిసిందే. సచిన్–జిగర్ ద్వయం కంపోజ్ చేసిన ఈ పాటను కుశాల అనే మెడిసిన్ స్టూడెంట్ వీణపై అద్భుతంగా ప్లే చేసింది. ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఈ వీడియో వేలాది లైకులను సొంతం చేసుకుంది. ఈ వీడియో నేపథ్యంలో నెటిజనులు భారతీయ సినిమాలలోని ప్రసిద్ధ వీణ పాటలను గుర్తు తెచ్చుకున్నారు. రాగాల గురించి వివరంగా మాట్లాడుకున్నారు. కొందరు మాత్రం 'మన సినిమాలో వీణ పాటలు బొత్తిగా కరువయ్యాయి' అంటూ కడు విచారం వ్యక్తం చేశారు.

హే... డియో డియో డోలే... అమ్మాయబ్బాయే!

బాలా దర్శకత్వం వహించిన తమిళ సినిమా అవన్ ఇవన్(తెలుగులో వాడు వీడు)లో యువన్ శంకర్ రాజా స్వరపరిచిన ఆఫ్‌బీట్ సాంగ్ 'హే...డియో డియో డోలే' పాట వినిస్తే పాదాలు 'కమాన్ డ్యాన్స్' అంటాయి.

తిరుచిరాపల్లి(తమిళనాడు) కేంబ్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

ఈ కార్యక్రమాలలో కెల్లా హైలెట్‌గా నిలిచింది ముగ్గురు పిల్లల డ్యాన్స్. జడలో మల్లెలు తురుముకొని, సంప్రదాయ చీరెలు ధరించి 'హే...డియో డియో డోలే' పాటకు ముగ్గురు పిల్లలు చేసిన డ్యాన్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

'ఈ బాలికలు నృత్యం ఎంత చక్కగా చేశారో' అని ఆ వీడియోను చూసి ప్రశంసించిన వారు నాలుక కరుచు కోవడానికి అట్టే టైమ్ పట్టలేదు.

నిజానికి వారు బాలికలు కాదు బాలురు!



ఆమె ఊరి పేరు... ప్రపంచం

సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'లింక్డ్ ఇన్'లో క్రియేటర్‌గా పని చేసేది ఢిల్లీకి చెందిన ఆకాంక్ష మొంగా.

తన పాషన్, ప్రాణం ట్రావెలింగ్. అయితే ఉద్యోగ బాధ్యతల వల్ల 'ఇంటి నుంచి ఆఫీసుకు–ఆఫీసు నుంచి ఇంటికి' మాత్రమే జీవితం పరిమితమైపోయింది.

రొడ్డకొట్టుడు జీవనశైలితో విసిగిపోయిన ఆకాంక్ష తన పాషన్‌కు తిరిగి ప్రాణం పోసింది. ఉద్యోగానికి రాజీనామా చేసి బ్యాగు సర్దుకొని బయలుదేరింది. కంటెంట్ క్రియేటర్‌గా మారింది. సోషల్ మీడియాలో వందల మందితో తనదైన కమ్యూనిటీని సృష్టించుకుంది. పన్నెండు దేశాలు తిరిగిన ఆకాంక్ష ఆరుమంది సభ్యులతో 'ట్రావెల్ ఏ మోర్' పేరుతో ఒక గ్రూప్‌ను క్రియేట్ చేసింది.

తాజాగా... ట్విట్టర్‌లో ఆమె చేసిన పోస్ట్ వైరల్ అయింది. ఎంతోమందికి ఇన్‌స్పైరింగ్‌గా నిలిచింది.

'ఒక విషయంపై పాషన్ ఉండి కూడా దానికి దూరం అవుతూ, మనసులోనే కుమిలిపోయేవారు ఎందరో. అలాంటి వారికి ఆకాంక్ష కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది. కొత్త దారి చూపించింది'

'డెస్క్ టు డెస్టినేషన్స్'... ఇలాంటి కామెంట్స్ ఎన్నో నెటిజనుల నుంచి వచ్చాయి.



తార్‌మార్ తక్కెడ మార్



'రోడ్డుపై నడుస్తుంటే రోడ్డు పైనే–ఫుడ్డు తింటుంటే ఫుడ్డు పైనే దృష్టి పెట్టాలి' అని చెప్పడానికి ఏ తత్వవేత్త అక్కర్లేదు. అదొక సహజ విషయం. అయితే ఈ బిజీబిజీ గజిబిజీ లైఫ్‌లో అన్నీ తార్‌మార్ తక్కెడ మార్ అవుతున్నాయి. బెంగళూరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పని ఒత్తిడిపై ఎన్నో జోక్స్ ఉన్నాయి. వాటి సంగతి ఎలా ఉన్నా ఒక వ్యక్తి ట్విట్టర్‌లో పోస్ట్ చేసిన ఈ ఫొటో మాత్రం తెగ వైరల్ అయింది. 7.32 లక్షల వ్యూస్‌ను సొంతం చేసుకుంది.

దక్షిణ బెంగళూరులో టూ–వీలర్ ర్యాపిడో(బైక్ ట్యాక్సీ సర్వీస్)పై వెళుతున్న యువతి ఒకరు లాప్‌టాప్‌పై పనిచేస్తుంది. ఈ వైరల్ ఫొటో నేపథ్యంలో అంతర్జాల వాసులు పని ఒత్తిడి, సాధ్యం కాని డెడ్‌లైన్‌లు, హసిల్ కల్చర్ గురించి చర్చించారు. ఒక యూజర్ గత నెల వైరల్ అయిన వీడియో పోస్ట్ చేశాడు. సదరు ఈ వీడియోలో సినిమా హాల్లో యువ ఉద్యోగి ఒకరు ఒకవైపు సినిమా చూస్తూనే మధ్యమధ్యలో లాప్‌టాప్‌పై వర్క్ చేస్తూ కనిపిస్తాడు!!

వారేవా... వంటల రోబో!



వంట చేయడం కొందరికి ఎంతో హాయి. కొందరికి మాత్రం అయ్ బాబోయ్! ఇలాంటి వారి కోసం వచ్చిందే వంటలు వండే రోబో! నటి, బ్లాగర్ షెహనాజ్ ట్రెజర్ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఏఐ–పవర్డ్ నోష్ రోబోట్ వీడియో వైరల్ అయింది. రోబోట్‌కు షెహనాజ్ ఆర్డర్ ఇవ్వగానే చకచకమని పెస్టో పనీర్ చేసి పెట్టింది. ఈ రోబోట్‌లో ఇన్‌గ్రేడియెంట్స్ యాడ్ చేయడానికి స్లాట్స్ ఉంటాయి.

'ఏఐ రోబోట్స్ ఇప్పుడు ఇండియన్ కిచెన్‌లలోకి వచ్చేశాయి' అని ప్రకటించింది షెహనాజ్.

'ఈ రోబోట్ చేసే వంట అమ్మ చేసే వంట కంటే బాగుంటుంది' అనే మాటపై మాత్రం చాలామంది భగ్గుమన్నారు. 'అవసరమే ఆవిష్కరణకు తల్లిలాంటిది' అంటారు. ఒక యువకుడు తన ఊరికి దూరంగా వృత్తిరీత్యా బెంగళూరులో ఉన్నప్పుడు అమ్మ చేసే వంటకాలను బాగా మిస్ అయ్యాడు. ఆ లోటు నుంచే ఈ ఏఐ రోబోట్‌ను సృష్టించాడు!

హెల్త్

బినైన్ ఇంట్రాక్రేనియల్ హైపర్‌టెన్షన్ అంటే..?

మన దేహంలోని ద్రవాలకు కొంత ఒత్తిడి ఉంటుంది. ఉదాహరణకు రక్తం కొంత ఒత్తిడితో ప్రవహిస్తుంది. అదే బ్లడ్ ప్రెషర్. అలాగే కంటిలో ఉండే ద్రవం 'ఇంట్రా ఆక్యులార్ ప్రెషర్' కొంత ఒత్తిడిని కలిగిస్తూ అక్కడి లెన్స్ స్థిరంగా ఉండేందుకు తోడ్పడుతుంది.

ఉండాల్సిన ఒత్తిడికి మించితే రక్తం విషయంలో హైబీపీ, ఇంట్రా ఆక్యులార్ ప్రెషర్‌తో గ్లకోమా వస్తాయి. అలాగే మెదడును పుర్రెలో సురక్షితంగా ఉంచేందుకు అక్కడి 'సెరిబ్రోస్పినల్ ఫ్లుయిడ్' కూడా నిర్ణీతమైన ఒత్తిడిని కలిగి ఉంటుంది. ఆ ఒత్తిడి కూడా నిర్ణీతంగా ఉండాల్సిన దానికంటే ఎక్కువైతే కలిగే అనర్థమే 'బినైన్ ఇంట్రాక్రేనియల్ హైపర్‌టెన్షన్'. దాని గురించి అవగాహన కల్పించేదే ఈ కథనం.

ఈ సమస్యనే 'ఇడియోపథిక్ ఇంట్రాక్రేనియల్ హైపర్‌టెన్షన్' అని కూడా అంటారు. ఈ సమస్య ఏ కారణంగా వస్తుందో తెలియనందున ఇలా 'ఇడియోపథిక్'గా పేర్కొంటారు. మెదడులో ట్యూమర్‌లాంటివి ఏవీ లేకుండానే ట్యూమర్ ఉన్నప్పుడు కనిపించే లక్షణాలన్నీ ఉంటాయి కాబట్టి దీన్ని 'సూడో ట్యుమర్ సెరెబ్రై' అని కూడా అంటారు.



ఎలా వస్తుందంటే...?

మెదడు న్యూరాన్స్ నీరు చేరడం వల్ల ఉబ్బుతాయి. దాంతో మెదడు పరిమాణం పెరుగుతుంది. మెదడు మన పుర్రెలోని ఫిక్స్‌డ్ ప్రదేశంలో ఉంటుంది కాబట్టి... పరిమాణం పెరగగానే చుట్టూ ఉండే ద్రవం మీద ఒత్తిడి పెరుగుతుంది. ఆ ఒత్తిడి మళ్లీ తిరిగి మెదడు మీదే పడుతుంది. ఫలితంగా ఈ సమస్య వస్తుంది.

హానికరం కాదుగానీ...

'బినైన్ ఇంట్రాక్రేనియల్ హైపర్‌టెన్షన్'తో తక్షణం ప్రాణాపాయం ఉండదుగానీ తీవ్రమైన తలనొప్పిని, తాత్కాలిక దృష్టిలోపాన్ని తెచ్చిపెట్టే అవకాశం ఉంది.

లక్షణాలు : ● తీవ్రమైన తలనొప్పి ● చూపు క్రమంగా మసకబారడంతో పాటు... ● కొందరిలో వాంతులు ● స్థిమితంగా ఉండలేకపోవడం ● ఒకటే వస్తువు రెండుగా కనిపించడం ● తల తిరగడం, ● కళ్లు తిరగడం, ● టిన్నైటస్ కేసుల్లోలాగా చెవిలో హోరు వంటి లక్షణాలూ కనిపిస్తాయి. కొన్నిసార్లు ఫిట్స్ రావచ్చు. చాలా అరుదుగా కోమాలోకి వెళ్తే కొందరిలో దీంతో ప్రమాదమూ ఉండవచ్చు.


ఖచ్చితమైన నిర్ధారణ కోసం: తొలుత డాక్టర్లు ఎమ్మారై స్కాన్ చేసి చూసి, అందులో ఏ సమస్యా కనిపించనప్పుడు వెన్ను నుంచి నీరు తీసి పరీక్షకు పంపిస్తూ, దాని ఒత్తిడినీ కొలుస్తారు. ఆ ఒత్తిడిని సెరిబ్రోస్పినల్ ఫ్లుయిడ్ ప్రెషర్ అంటారు. అది పెరగడాన్ని గుర్తిస్తే... ఇది 'బినైన్ ఇంట్రాక్రేనియల్ హైపర్‌టెన్షన్' అని తెలుస్తుంది.

చికిత్స : తొలుత బీఐహెచ్‌కు కారణాన్ని తెలుసుకుని, దాన్నిబట్టి ఒత్తిడిని నార్మల్‌కు తీసుకురావాలి. ఉదాహరణకు థైరాయిడ్ సమస్య వల్ల ఇది వస్తే ఆ సమస్యను చక్కదిద్దాలి. స్టెరాయిడ్స్ మందుల వల్ల ఈ సమస్య వస్తే ఆ మందుల్ని, ఏ ప్రయోజనం కోసం వాడుతున్నారో తెలుసుకుని, వాటిని మార్చి అదే ప్రయోజనాన్నిచ్చే ఇతర మందులు వాడాల్సి ఉంటుంది.

సాధారణంగా మెదడులోని ద్రవం (సీఎస్ఎఫ్) ప్రెషర్‌ను తగ్గించేందుకు డయామాక్స్ అనే టాబ్లెట్‌ను ఇస్తారు. ఒత్తిడి తగ్గినా, మసకబారిన చూపు మాత్రం వెంటనే మెరుగుపడకపోవచ్చు. ఇందుకు కొంత సమయం పట్టవచ్చు. మూడు నెలలు చికిత్స తీసుకుంటే ఈ సమస్య దాదాపుగా తగ్గుతుంది.

చాలాకొద్దిమందిలో అంటే 10 శాతం మందిలో మూడు నెలల పాటు చికిత్స తీసుకున్నా చెప్పుకోదగ్గ మార్పు ఉండదు. ఇలాంటి వారికి వెన్నుపాము నుంచి పొట్టలోకి సెరిబ్రోస్పినల్ ఫ్లుయిడ్ దిశను ఓ ట్యూబు సహాయంతో మార్చేలా చేసి, తద్వారా మెదడుపై ఒత్తిడిని తగ్గించే 'లంబో పెరిటోనియల్ షంట్' అనే చికిత్స చేస్తారు.

నివారణ / శాశ్వత పరిష్కారం : మందులతో కలిగే ఉపశమనం కూడా ఒక్కోసారి తాత్కాలికం కావచ్చేమోగానీ... ఈ సమస్య కాస్త ఊబకాయం ఉన్నవారిలో కనిపిస్తుంటుంది. వారు తమ బరువులో పది శాతం తగ్గించుకుని, ఉండాల్సిన బరువును కలిగి ఉంటే అది సమస్య నివారణకే కాకుండా, శాశ్వత పరిష్కారంగా పనిచేస్తుంది. అలాగే మహిళలు ఈస్ట్రోజెన్ మాత్రలు వాడుతుంటే, వారు ఆ మాత్రలను ఆపేయాలి.



డా॥ బి. చంద్రశేఖర్‌రెడ్డి
సీనియర్ న్యూరోఫిజీషియన్



ఊపిరితిత్తులు సాగే గుణం కోల్పోతే..?

పీల్చేటప్పుడు గాలి ఊపిరితిత్తుల్లోకి వెళ్తుంది. వెళ్లాక ఊపిరితిత్తులు సాగుతాయి. ఊపిరితిత్తులకు ఇలా సాగే గుణం ఉంటుంది. అంతే కాదు... ఈ గుణంతో పాటు అనేకానేక గాలి గదులు ఉండటం వల్ల దేహంలోని అన్ని అవయవాల్లోకెల్లా నీళ్లలో తేలేవి ఊపిరితిత్తులే. కానీ ఒకవేళ ఊపిరితిత్తులు తమకున్న ఈ సాగే గుణాన్ని కోల్పోతే? గాలి లోపలికి ప్రవేశించలేదు. దాంతో మెదడులాంటి కీలక అవయవాలకు ఆక్సిజన్ అందదు. ఊపిరితిత్తులు తమకు ఉన్న సాగే గుణాన్ని (ఎలాస్టిసిటీని) కోల్పోయేలా చేసే జబ్బే 'ఇంటస్టిషియల్ లంగ్ డిసీజ్' (ఐఎల్‌డీ). దీన్నే ఊపిరితిత్తుల ఫైబ్రోసిస్ అని కూడా అంటారు. ఏ వయసు వారిలోనైనా ఇది రావచ్చు. అయితే మధ్య వయస్కులు, వృద్ధుల్లో ఎక్కువ. ఈ ఐఎల్‌డీ లేదా లంగ్ ఫైబ్రోసిస్‌పై అవగాహన అవగాహన కల్పించే కథనమిది.

● ఇంటస్టిషియల్ లంగ్ డిసీజ్ (ఐఎల్‌డీ)

ఊపిరితిత్తులు సాగే గుణం కోల్పోతే..?

ఐఎల్‌డీ / లంగ్ ఫైబ్రోసిస్‌లో సాధారణంగా రెండు రకాలు ఉంటాయి. అవి...

1. పుట్టుకతోనే ఐఎల్‌డి ఉండటం: దీన్ని ఇడియోపథిక్ ఫైబ్రోసిస్ అంటారు. దీనికి నిర్దిష్టమైన కారణం ఉండదు. వంశపారంపర్యంగా వస్తుంది. తీవ్రమైన ఆయాసం, దగ్గుతో ఇది బయటపడుతుంది. మంచి వయసులో ఉన్నప్పుడూ ఆయాసం వస్తుంటుంది. ప్రతి ఒక్కరిలోనూ జీవితంలోని ఏదో ఓ దశలో దగ్గు, ఆయాసం రావడం సహజమే కావడంతో చాలామంది దీన్ని నిర్లక్ష్యం చేస్తుంటారు. ఫలితంగా జబ్బు ముదిరి గుండె మీద దుష్ప్రభావాలు కలిగాక... బయటపడుతుంది.

2. సెకండరీ ఐఎల్‌డీ : ఇదో ఆటో ఇమ్యూన్ డిసీజెస్ అంటే... సొంత రోగనిరోధక శక్తి తమపైనే దుష్ప్రభావాలు చూపడం వల్ల వచ్చే రుమటాయిడ్ ఆర్థరైటిస్, స్క్లీరోడెర్మా, లూపస్, సోరియాసిస్ వంటి చర్మ, కీళ్ల సంబంధమైన జబ్బులు ఉన్నవారిలో చివరిదశలో... లంగ్స్‌కు ఉండే సహజమైన సాగే గుణం తగ్గడం వల్ల ఈ సమస్య వస్తుంది. అందుకే ఆటో ఇమ్యూన్ డిసీజెస్ ఉన్నప్పుడు సెకండరీ ఐఎల్‌డీ అభివృద్ధి చెందిందా అని పరీక్షించుకోవడం అవసరం.

ఇడియోపథిక్ ఐఎల్‌డీని నివారించడం సాధ్యం కాదు. కానీ... సరైన సమయంలో వ్యాధి నిర్ధారణ జరిగి, తగిన చికిత్స తీసుకుంటే వ్యాధిని పూర్తిగా నియంత్రణలో ఉంచవచ్చు. ఇక సెకండరీ ఐఎల్‌డీ విషయానికి వస్తే... సమస్యకు కారణాన్ని గుర్తించడం, లంగ్స్‌కు సంబంధించిన వైద్య పరీక్షలు చేయించడం, త్వరితంగా వ్యాధి నిర్ధారణతో మంచి ఫలితాలు పొందవచ్చు.



డాక్టర్
రమణ ప్రసాద్
సీనియర్ పల్మనాలజిస్ట్

లక్షణాలు : ● మొదట దగ్గు అందునా ప్రధానంగా పొడి దగ్గు వస్తుంటుంది. శరీరం ఏమాత్రం కష్టపడ్డా దగ్గు, ఆయాసం రావడం, అవి తీవ్రం కావడం జరుగుతుంది. ఆయాసం రాత్రి వేళల్లో కంటే పగలే ఎక్కువ. మామూలుగా అలర్జీ లేదా ఆస్తమా వంటి కేసుల్లో ఆయాసం రావడం పగటి కంటే రాత్రుళ్లు ఎక్కువ. కానీ ఇలా రివర్స్‌లో ఉండటమే ఐఎల్‌డీ కేసుల్లో ప్రత్యేకత. ● కాళ్లలో వాపు, నిద్రలేమి, నీరసం, కడుపులో నొప్పి వస్తాయి. అప్పటికీ నిర్లక్ష్యం చేస్తే రక్తంలో ఆక్సిజన్ తగ్గిపోవడంతో పాటు కార్బన్‌డైయాక్సైడ్ మోతాదులు ప్రమాదకరమైన స్థాయికి పెరుగుతాయి. దాంతో మెదడుపై దుష్ప్రభావాలు పడి, సంబంధిత లక్షణాలు వ్యక్తమవుతాయి. అంటే... బాగా మత్తుగా అనిపించడం, గురక రావడం, బీపీలో హెచ్చుతగ్గులు వంటి లక్షణాలు కనిపిస్తాయి. ● కొన్నిసార్లు ఫిట్స్ రావడమూ జరగవచ్చు. పై లక్షణాలు కనిపించిన తర్వాత కూడా చికిత్స తీసుకోకపోతే నాలుగైదేళ్లలో ఊపిరితిత్తుల ఫెయిల్యూర్‌తో రోగి చాలా ప్రమాదకరమైన పరిస్థితికి వెళ్తాడు.

నిర్ధారణ పరీక్షలు : ● ఎక్స్–రే పరీక్షతో ఐఎల్‌డీని గుర్తించవచ్చు. ఇందులో రెటిక్యులార్ నాడ్యుల్స్ అంటే... చిన్న చిన్న కణుతులు కనిపించినప్పుడు హై రెజల్యూషన్ సీటీ – చెస్ట్' పరీక్ష ద్వారా జబ్బును నిర్ధారణ చేస్తారు. ● రుమటాయిడ్ ఆర్థరైటిస్, స్క్లీరోడెర్మా, లూపస్ డిసీజ్, సొరియాసిస్ లాంటి చర్మం, కీళ్ల సంబంధమైన జబ్బులు ఉన్నవారికి ప్రతి ఆర్నెల్లకోసారి ఎక్స్–రే పరీక్ష నిర్వహించి, అనుమానం ఉన్నప్పుడు హై–రెజల్యూషన్ సీటీతో ఈ జబ్బును కనుగొంటారు. ● నిర్ధారణ తర్వాత జబ్బు తీవ్రత, దాని దుష్పరిణామాలను తెలుసుకోవడం కోసం టూ–డీ ఎకో, ఆర్టీరియల్ బ్లడ్ గ్యాస్ (ఏబీజీ) వంటి పరీక్షలు చేస్తారు. ఏబీజీ పరీక్షతో ధమనుల్లో మంచి రక్తంలో ఆక్సిజన్, కార్బన్‌డైయాక్సైడ్ మోతాదులు ఎలా ఉన్నాయో డాక్టర్లు తెలుసుకుంటారు ● పై పరీక్షలతో పాటు ఆటో ఇమ్యూన్ జబ్బులు తెలుసుకోడానికి చేయించాల్సిన పరీక్షలు అంటే... ఆర్ఏ ఫ్యాక్టర్, ఏఎన్ఏ, ఎల్ఈ సెల్స్, యాంటీ డీఎస్ డీఎన్ఏ, సీఆర్‌పీ వంటి పరీక్షలు తప్పనిసరి. ప్రైమరీ ఐఎల్‌డీ ఉన్నవారి కంటే... ఆటో ఇమ్యూన్ జబ్బుల వల్ల ఐఎల్‌డీ వచ్చిన వారిలో చికిత్స వల్ల మంచి ఫలితాలు ఉంటాయి.

చికిత్స : ఐఎల్‌డీని పూర్తిగా నయం చేయడం సాధ్యం కాదు. అయితే మంచి చికిత్సతో జీవితకాలాన్ని పొడిగించడంతో పాటు, దీని వల్ల కలిగే సమస్యల్ని చాలావరకు తగ్గించవచ్చు. చికిత్సలో ప్రధానంగా స్టెరాయిడ్స్ వాడాల్సి ఉంటుంది. స్టెరాయిడ్స్ అనగానే అనేక అపోహలతో బాధితుల్లో చాలామంది చికిత్సను నిరాకరిస్తుంటారు. ఫలితంగా జబ్బు ఇంకా పెరిగే అవకాశం ఉంటుంది. స్టెరాయిడ్స్ వల్ల కలిగే దుష్ప్రభావాలను నివారించేందుకు క్యాల్షియమ్ ట్యాబ్లెట్స్, యాంటాసిడ్స్ కూడా ఇస్తారు. అన్ని రకాల పోషకాలు ఉండే సమతులాహారాన్ని సూచిస్తారు.

ఆక్సిజన్ థెరపీ : ఐఎల్‌డీ చికిత్సలో ఆక్సిజన్ థెరపీనీ ఉపయోగిస్తారు. రక్తంలో ఆక్సిజన్ పాళ్లు పెంచడం ఈ థెరపీ ప్రధాన ఉద్దేశం. ఆక్సిజన్ ఇవ్వడం వల్ల లంగ్స్ మీద శ్రమ తగ్గుతుంది. ఊపిరితిత్తులు మందులకు సక్రమంగా రెస్పాండ్ అవుతాయి. దీనితో మంచి ఫలితాలూ వస్తాయి.

ఆక్సిజెన్ థెరపీని రెండు రకాలుగా ఇవ్వవచ్చు.

1. సిలెండర్స్ ద్వారా : సంప్రదాయ ఆక్సిజన్ సిలెండర్స్‌తో ఇవ్వడం ఒక ప్రక్రియ. ఇందులో ఒకసారి ఆక్సిజన్ ఇవ్వడం మొదలయ్యాక తిరిగి నింపడానికి వ్యవధి అవసరం. దాంతో ప్రస్తుతం దీనికి అంత ఆదరణ లేదు.

2. కాన్సన్‌ట్రేషన్ మెషిన్ ద్వారా : మన వాతావరణంలోని ఆక్సిజన్‌నే అందిస్తూ, అవసరమైతే పెంచుకుంటూ, వీలైతే తగ్గించుకుంటూ... ఇలా అవసరమైన మోతాదును ఇవి సరఫరా చేస్తాయి. వీటిని ఎక్కడికైనా తీసుకెళ్లవచ్చు. కరోనా / కోవిడ్ తర్వాత ఆక్సిజన్ కాన్సన్‌ట్రేషన్ మెషిన్లపై అవగాహన పెరిగిన విషయం తెలిసిందే.

ఈ థెరపీని ఆస్తమా రోగుల్లో, సిగరెట్ తాగడం వల్ల వచ్చే సీఓపీడీ రోగుల్లో చాలా జాగ్రత్తగా ఇవ్వాల్సి ఉంటుంది. ఆస్తమా/స్మోకింగ్ అలవాటు ఉండి, ఆక్సిజన్ థెరపీ తీసుకునే బాధితులు డాక్టర్ల పర్యవేక్షణలోనే ఆక్సిజన్ థెరపీని తీసుకోవాలి.



మెడి టిప్

పండ్లా, పండ్ల రసాలా? దంతాల ఆరోగ్యం బాగుండాలంటే...

పండ్లరసాలు బాగా నీరసంగా ఉన్న వారు మాత్రమే తీసుకోవాలి. కానీ ఆరోగ్యవంతులు పండ్ల రసాలు తాగడం కంటే తాజా పండ్లు తినడమే మంచిది. నిజానికి పండ్లరసాలు తాగడం వల్ల దంతాలకు హాని జరిగే అవకాశం ఉంది. పండ్లరసాల్లోని చక్కెర పళ్లను దెబ్బతీసే అవకాశాలు ఎక్కువ. అలాగే పుల్లటి పండ్లలోని సిట్రిక్ యాసిడ్ వంటి వాటితోనూ దంతాలు దెబ్బతినవచ్చు. అందువల్ల పండ్ల నుంచి అందే పోషకాలు, విటమిన్లు కావాల్సినవారు వాటిని జ్యూస్‌లా తాగడం కంటే కోసుకు తినడం మంచిది. ఇక ఆరోగ్యం అంతగా బాగాలేని వారు, దంతాలతో నమలలేని వారు మాత్రమే పండ్లరసాలు తీసుకోవాలి. అయితే వీరంతా ఒక విషయం గుర్తుపెట్టుకోవాలి. జ్యూస్‌లో ఎట్టిపరిస్థితుల్లోనూ చక్కెర కలుపుకోవద్దు. అలాగే జ్యూస్ తాగిన వెంటనే తగినన్ని నీళ్లతో పుక్కిలిస్తూ, నోరు బాగా శుభ్రంగా కడుక్కోవాలి. అప్పుడే దంతాల ఆరోగ్యం పదిలంగా ఉంటుంది.





ప్రపంచ టీటీలో శ్రీజ ముందంజ

దక్షిణాఫ్రికాలోని డర్బన్‌లో ప్రారంభమైన ప్రపంచ టేబుల్ టెన్నిస్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ క్రీడాకారిణి ఆకుల శ్రీజ శుభారంభం చేసింది. శనివారం జరిగిన తొలి రౌండ్‌లో శ్రీజ 4-1 (11-6, 11-9, 9-11, 11-4, 11-5) స్కోరుతో నికోల్ అర్లియా (ఇటలీ)ని ఓడించింది. మహిళల డబుల్స్‌లో భారత్‌కు చెందిన మనికా బాత్రా - అర్చనా కామత్ జోడి రెండో రౌండ్‌లోకి ప్రవేశించింది. తొలి పోరులో మనిక - అర్చన ద్వయం 3-1 (10-12, 11-2, 11-9, 11-5) స్కోరుతో లిన్ యుఫాన్ - క్వాన్ ఎమిలీ (అమెరికా)ను చిత్తు చేసింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో కూడా మనికా బాత్రా - సత్యన్ జ్ఞానశేఖరన్ జంట విజయాన్ని అందుకుంది. మొదటి రౌండ్‌లో మనిక - సత్యన్ 3-2 (9-11, 11-8, 14-16, 11-7, 11-6)తో గ్రీయా లిన్ - ల్యూకా మ్లాడనోవిచ్ (లక్సెంబర్గ్)పై గెలుపొందింది.

సురేఖ జోడీకి స్వర్ణం



- పసిడి నెగ్గిన ప్రథమేశ్
- వరల్డ్ కప్ ఆర్చరీ స్టేజ్-2

షాంఘై: వరల్డ్ కప్ ఆర్చరీ స్టేజ్-2 (కాంపౌండ్ విభాగం)లో ఆంధ్రప్రదేశ్ అమ్మాయి వెన్నం జ్యోతి సురేఖ సత్తా చాటింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో ఆమె స్వర్ణపతకాన్ని సొంతం చేసుకుంది. సురేఖ- ఓజస్ ప్రవీణ్ దేవ్‌తలే జోడి ఫైనల్లో 156-155 స్కోరు తేడాతో కొరియా జంట కిమ్ జోంగో-ఓహ్‌యూ హ్యాన్‌ను ఓడించింది. తొలి మూడు ఎండ్‌లలో ఇరు జట్లు సమంగా పోటీ పడుతూ వరుసగా 39, 39, 39 చొప్పున పాయింట్లు సాధించడంతో స్కోరు 117-117తో సమంగా నిలిచింది. చివరి ఎండ్‌లో భారత ద్వయం 39 పాయింట్లు నమోదు చేయగా...కొరియా 38కే పరిమితమైంది. దాంతో సురేఖ-ఓజస్‌లకు పసిడి దక్కింది. పురుషుల వ్యక్తిగత కాంపౌండ్ విభాగంలో భారత ఆర్చర్ ప్రథమేశ్ జౌకర్ సంచలనం సృష్టించాడు. ఫైనల్లో ప్రథమేశ్ 149-148తో నెదర్లాండ్స్‌కు చెందిన వరల్డ్ నంబర్ వన్ మైక్ స్కోసర్‌పై విజయం సాధించాడు. 19 ఏళ్ల ప్రథమేశ్ కెరీర్‌లో ఇది రెండో అంతర్జాతీయ టోర్నీ మాత్రమే. మహిళల కాంపౌండ్ వ్యక్తిగత విభాగంలో భారత్‌కు చెందిన అవనీత్ కౌర్ కాంస్యం గెలుచుకుంది. మూడో స్థానం కోసం జరిగిన పోరులో అవనీత్ 147-144తో ఐపెక్ తోమ్రుక్ (తుర్కియే)ను ఓడించింది.


ప్రథమేశ్

సిరీస్ కోల్పోయిన భారత మహిళలు

అడిలైడ్: ఆస్ట్రేలియాతో జరిగిన మూడు టెస్టుల హాకీ సిరీస్‌ను భారత మహిళల జట్టు 0-2తో చేజార్చుకుంది. శనివారం జరిగిన రెండో మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 3-2 గోల్స్ తేడాతో భారత్‌ను ఓడించింది. ఆసీస్ తరఫున టాటమ్ స్టివార్ట్ (12వ, 45వ నిమిషాల్లో) రెండు గోల్స్ చేయగా, పిపా మోర్గాన్ (38వ ని.) మరో గోల్ నమోదు చేసింది. భారత మహిళల్లో సంగీత కుమారి (13వ ని.), గుర్జీత్ కౌర్ (17వ ని.) గోల్స్ సాధించారు. ఒక దశలో 2-1తో ముందంజలో ఉన్నా...ఆ తర్వాత మన జట్టు వెనుకబడింది. తాజా ఫలితంతో ఆసీస్ 2-0తో సిరీస్ గెల్చుకోగా, చివరి మ్యాచ్ నేడు జరుగుతుంది.

‘ప్లే ఆఫ్స్’కు సూపర్ కింగ్స్... జెయింట్స్

ఐపీఎల్-2023లో మరో రెండు ‘ప్లే ఆఫ్స్’ స్థానాలు ఖరారయ్యాయి... గత సీజన్‌లో తొమ్మిదో స్థానంతో ముగించిన నాలుగు సార్లు చాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ ఈ సారి మళ్లీ పైకెగసింది... చివరి లీగ్‌లో ఢిల్లీని చిత్తు చేసి రెండో స్థానంతో క్వాలిఫయర్-1కు అర్హత సాధించింది... సొంత గడ్డపై మ్యాచ్ ఆడే అవకాశం దక్కించుకుంది. మరో వైపు గత ఏడాదిలాగే ఈ సారి కూడా లక్నో సూపర్ జెయింట్స్ ప్లే ఆఫ్స్‌కు చేరింది... ఉత్కంఠభరితంగా సాగిన చివరి పోరులో పరుగు తేడాతో కోల్‌కతాను ఓడించి ఊపిరి పీల్చుకుంది... నాలుగో స్థానం ఎవరిదనేది నేడు జరిగే చివరి రెండు లీగ్ మ్యాచ్‌లతో తేలుతుంది. ఈ స్థానం కోసం ప్రధానంగా ముంబై, బెంగళూరు పోటీ పడుతుండగా... ఈ రెండూ ఓడితే రాజస్తాన్‌కు అవకాశం ఉంటుంది.

- క్వాలిఫయర్-1కు చెన్నై
- 77 పరుగులతో ఢిల్లీపై ఘన విజయం

న్యూఢిల్లీ: నాలుగుసార్లు ఐపీఎల్ చాంపియన్ చెన్నై సూపర్‌కింగ్స్ ప్లేఆఫ్స్‌కు చేరింది. ఇప్పటికే రేసుకు దూరమైన ఢిల్లీని సులువుగా చిత్తుచేసింది. సొంతగడ్డపై గెలుపుతో ముగిద్దామనుకున్న వార్నర్ సేన ఆశలపై నీళ్లుచల్లింది. ధోని సేన 77 పరుగుల తేడాతో విజయం సాధించింది. మొదట సూపర్‌కింగ్స్ 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 223 పరుగుల భారీ స్కోరు చేసింది. డెవాన్ కాన్వే (52 బంతుల్లో 87; 11 ఫోర్లు, 3 సిక్స్‌లు), ‘ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్’ రుతురాజ్ గైక్వాడ్ (50 బంతుల్లో 79; 3 ఫోర్లు, 7 సిక్సర్లు) శివమెత్తారు. అనంతరం భారీ లక్ష్యాన్ని ఛేదించలేక ఢిల్లీ క్యాపిటల్స్ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 146 పరుగులకే పరిమితమైంది. కెప్టెన్ వార్నర్ (58 బంతుల్లో 86; 7 ఫోర్లు, 5 సిక్స్‌లు) పోరాడాడు.

ఓపెనర్ల వీరవిహారం

ఆట మొదలవగానే చెన్నై ఓపెనర్లు పరుగుల బాట పట్టారు. ప్రత్యర్థి జట్టు పేస్, స్పిన్ మార్చిమార్చి ప్రయోగించినా రుతురాజ్, కాన్వే జోరును అడ్డుకోలేకపోయారు. పవర్‌ప్లేలో 52/0 స్కోరు చేసిన చెన్నై ఆ తర్వాత ఇంకాస్త వేగంగా ఆడారు. అక్షర్ పదో ఓవర్లో రెండు వరుస సిక్సర్లు బాదిన రుతురాజ్ 37 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తిచేసుకున్నాడు. కాసేపటికే కుల్దీప్ 12వ ఓవర్లో ‘హ్యాట్రిక్’ సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. జట్టు స్కోరు వంద దాటాక కాన్వే ఫిఫ్టీ 33 బంతుల్లో పూర్తయ్యింది. 14 ఓవర్ల పాటు దుర్భేద్యంగా సాగిన 141 పరుగుల ఓపెనింగ్ జోడీకి 15వ ఓవర్లో సకారియా ముగింపు పలికాడు. రుతురాజ్ నిష్క్రమించగా, శివమ్ దూబే (9 బంతుల్లో 22; 3 సిక్సర్లు), కాన్వే ధాటిగా ఆడారు. ఆఖర్లో జడేజా (7 బంతుల్లో 20 నాటౌట్; 3 ఫోర్లు, 1 సిక్స్) మెరిపించాడు.

వార్నర్ ఒంటరిగా...

ఢిల్లీ ముందున్న లక్ష్యం అతి కష్టమైంది. టాపార్డర్ దంచేస్తే తప్ప ఛేదన సాధ్యం కానేకాదు. కానీ టాపార్డరే కాదు... మిడిల్, లోయర్ ఆర్డర్, టెయిలెండర్లు అంతా చేతులెత్తేయడంతో చెన్నై గెలుపు సులువైంది. పృథ్వీ షా (5), సాల్ట్ (3), రోసో (0) ఇలా ధాటిగా ఆడే సత్తా వున్న బ్యాటర్లు పవర్‌ప్లే వరకైనా ఆడలేకపోయారు. 26 పరుగులకే 3 వికెట్లు కోల్పోయిన క్యాపిటల్స్‌ను కెప్టెన్ వార్నర్ ఒంటరిగా నడిపించాడు. సహచరులు ధుల్ (13), అక్షర్ (15), అమన్ (7), లలిత్ యాదవ్ (6) చెన్నై బౌలర్ల ఉచ్చులో పడటంతో వార్నర్ ఎంత పోరాడినా జట్టు స్కోరు 150 పరుగులు దాటలేదు.



స్కోరు వివరాలు

చెన్నై సూపర్‌కింగ్స్ ఇన్నింగ్స్: రుతురాజ్ (సి) రోసో (బి) సకారియా 79; కాన్వే (సి) అమన్ (బి) నోర్జే 87; దూబే (సి) లలిత్ (బి) ఖలీల్ 22; ధోని (నాటౌట్) 5; జడేజా (నాటౌట్) 20; ఎక్స్‌ట్రాలు 10; **మొత్తం (20 ఓవర్లలో 3 వికెట్లకు) 223. వికెట్ల పతనం:** 1-141, 2-195, 3-195. **బౌలింగ్:** ఖలీల్ 4-0-45-1, లలిత్ 2-0-32-0, అక్షర్ 3-0-32-0, నోర్జే 4-0-43-1, సకారియా 4-0-36-1, కుల్దీప్ 3-0-34-0.

ఢిల్లీ క్యాపిటల్స్ ఇన్నింగ్స్: పృథ్వీషా (సి) రాయుడు (బి) తుషార్ 5; వార్నర్ (సి) రుతురాజ్ (బి) పతిరణ 86; సాల్ట్ (సి) రహానె (బి) చహర్ 3; రోసో (బి) చహర్ 0; ధుల్ (సి) తుషార్ (బి) జడేజా 13; అక్షర్ (సి) రుతురాజ్ (బి) చహర్ 15; అమన్ (సి) అలీ (బి) పతిరణ 7; లలిత్ (సి) అలీ (బి) తీక్షణ 6; నోర్జే నాటౌట్ 0; కుల్దీప్ (ఎల్బీ) (బి) తీక్షణ 0; సకారియా నాటౌట్ 0; ఎక్స్‌ట్రాలు 11; **మొత్తం (20 ఓవర్లలో 9 వికెట్లకు) 146. వికెట్ల పతనం:** 1-5, 2-26, 3-26, 4-75, 5-109, 6-131, 7-144, 8-146, 9-146. **బౌలింగ్:** దీపక్ చహర్ 4-0-22-3, తుషార్ 4-0-26-1, తీక్షణ 4-1-23-2, జడేజా 4-0-50-1, పతిరణ 4-0-22-2.

- ఎలిమినేటర్‌కు లక్నో
- పరుగు తేడాతో కోల్‌కతాపై విజయం


లక్నో గెలుపు సంబరం

కోల్‌కతా: విజయలక్ష్యం 177 పరుగులు...కీలక బ్యాటర్లంతా వెనుదిరగ్గా, కోల్‌కతా విజయానికి చివరి 12 బంతుల్లో 41 పరుగులు కావాలి...క్రీజ్‌లో రింకూ సింగ్ ఉండటంతో కొంత ఆశ...దానిని వమ్ము చేయకుండా ఈ సీజన్‌లో పలు మార్లు ఆడినట్లుగా రింకూ మళ్లీ తన జోరు మొదలు పెట్టాడు. నవీనుల్ వేసిన 19వ ఓవర్లో 4, 4, 4, 2, 6, 0లతో 20 పరుగులు రాబట్టాడు. అంతే ఒక్కసారిగా ఉత్కంఠ పెరిగింది. 6 బంతులకు 21 పరుగులు కావాల్సి ఉండగా భారీ షాట్లమీదే దృష్టిపెట్టిన రింకూ సింగిల్స్ తీయలేదు. తీవ్ర ఒత్తిడిలో యశ్ ఠాకూర్ 2 వైడ్లు వేశాడు. ఆఖరి మూడు బంతుల్లో 18 పరుగులు అవసరం కాగా, రింకూ వరుసగా 6, 4, 6 కొట్టినా ఈ సారి గెలిపించలేకపోయాడు. చివరకు పరుగు తేడాతో లక్నో గట్టెక్కింది. మొదట లక్నో సూపర్ జెయింట్స్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 176 పరుగులు చేసింది. నికోలస్ పూరన్ (30 బంతుల్లో 58; 4 ఫోర్లు, 5 సిక్స్‌లు) దంచేశాడు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన కోల్‌కతా 20 ఓవర్లలో 7 వికెట్లకు 175 పరుగులు చేసింది. రింకూ సింగ్ (33 బంతుల్లో 67 నాటౌట్; 6 ఫోర్లు, 4 సిక్సర్లు) అలుపెరగని పోరాటం చేశాడు. జేసన్ రాయ్ (28 బంతుల్లో 45; 7 ఫోర్లు, 1 సిక్స్) రాణించాడు.

ఆదుకున్న పూరన్

డికాక్‌తో కరణ్ శర్మ (3) ఓపెనింగ్ కుదరలేదు. ఆ తర్వాత వచ్చిన వారితో లక్నో ఆట కూడా తీసికట్టుగానే ఉంది. ప్రేరక్ మన్కడ్ (20 బంతుల్లో 26; 5 ఫోర్లు)ను, స్టొయినిస్ (0)ను వైభవ్ అరోరా ఒకే ఓవర్లో పెవిలియన్ చేర్చాడు. కెప్టెన్ కృనాల్ పాండ్యా (9) నరైన్ ఉచ్చులో పడగా... డికాక్ (27 బంతుల్లో 28; 2 సిక్స్‌లు) భారీ షాట్‌కు యత్నించి నిష్క్రమించాడు. 73 పరుగులకే 5 కీలక వికెట్లను కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో ఆయుశ్ బదోని (21 బంతుల్లో 25; 2 ఫోర్లు, 1 సిక్స్)కు జతయిన పూరన్ జట్టు బాధ్యత మోశాడు. క్రీజులోకి వచ్చినప్పటినుంచే సిక్సర్లు, ఫోర్లతో ఇన్నింగ్స్‌కు ఊపిరిపోశాడు.

శుభారంభం దక్కినా...

కోల్‌కతా ఓపెనర్లు వెంకటేశ్ అయ్యర్, జేసన్ రాయ్ లక్ష్యానికి దీటైన పునాది వేశారు. 4.2 ఓవర్లలోనే జట్టు స్కోరు 50 దాటింది. అయితే వెంకటేశ్ అయ్యర్ (15 బంతుల్లో 24; 3 ఫోర్లు, 1 సిక్స్)ను గౌతమ్ అవుట్ చేయడంతోనే ఆట మలుపు తిరిగింది. నితీశ్ రాణా (8), రాయ్, గుర్బాజ్ (10) పెవిలియన్‌కు వరుస కట్టారు. 27 బంతుల్లో 57 పరుగులు చేయాల్సిన దశలో రసెల్ అవుట్ కావడంతో కోల్‌కతా ఛేదన కష్టంగా మారిపోయింది.

స్కోరు వివరాలు

లక్నో సూపర్‌జెయింట్స్ ఇన్నింగ్స్: కరణ్ శర్మ (సి) శార్దుల్ (బి) హర్షిత్ 3; డికాక్ (సి) రసెల్ (బి) వరుణ్ 28; ప్రేరక్ (సి) హర్షిత్ (బి) వైభవ్ 26; స్టొయినిస్ (సి) వెంకటేశ్ (బి) వైభవ్ 0; కృనాల్ (సి) రింకూ (బి) నరైన్ 9; బదోని (సి) శార్దుల్ (బి) నరైన్ 25; పూరన్ (సి) వెంకటేశ్ (బి) శార్దుల్ 58; గౌతమ్ నాటౌట్ 11; బిష్ణోయ్ (బి) శార్దుల్ 2; నవీనుల్ నాటౌట్ 2; ఎక్స్‌ట్రాలు 12; **మొత్తం (20 ఓవర్లలో 8 వికెట్లకు) 176. వికెట్ల పతనం:** 1-14, 2-55, 3-55, 4-71, 5-73, 6-147, 7-159, 8-162. **బౌలింగ్:** హర్షిత్ 3-0-21-1, వైభవ్ 4-0-30-2, వరుణ్ 4-0-38-1, నితీశ్ రాణా 1-0-3-0, శార్దుల్ 2-0-27-2, నరైన్ 4-0-28-2, సుయశ్ 1-0-12-0, రసెల్ 1-0-12-0.

కోల్‌కతా నైట్‌రైడర్స్ ఇన్నింగ్స్: రాయ్ (బి) కృనాల్ 45; వెంకటేశ్ (సి) బిష్ణోయ్ (బి) గౌతమ్ 24; నితీశ్ రాణా (సి) కృనాల్ (బి) బిష్ణోయ్ 8; గుర్బాజ్ (సి) బిష్ణోయ్ (బి) యశ్ 10; రింకూసింగ్ (నాటౌట్) 67; రసెల్ (బి) బిష్ణోయ్ 7; శార్దుల్ (సి) ప్రేరక్ (బి) యశ్ 3; నరైన్ రనౌట్ 1; వైభవ్ (నాటౌట్) 1; ఎక్స్‌ట్రాలు 9; **మొత్తం (20 ఓవర్లలో 7 వికెట్లకు) 175. వికెట్ల పతనం:** 1-61, 2-78, 3-82, 4-108, 5-120, 6-134, 7-136. **బౌలింగ్:** మొహసిన్ 1-0-15-0, నవీనుల్ 4-0-46-0, కృనాల్ 4-0-30-1, గౌతమ్ 4-0-26-1, రవి బిష్ణోయ్ 4-0-23-2, యశ్ ఠాకూర్ 3-0-31-2.

ఐపీఎల్‌లో నేడు కీలక మ్యాచ్‌లు

ముంబై x హైదరాబాద్ (మధ్యాహ్నం గం. 3:30 నుంచి)
బెంగళూరు x గుజరాత్ (రాత్రి గం. 7:30 నుంచి)
స్టార్ స్పోర్ట్స్, జియో సినిమాలో ప్రత్యక్ష ప్రసారం

ఐపీఎల్ పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	ర	పా	నె.ర.
గుజరాత్	13	9	4	0	18	0.835
చెన్నై	14	8	5	1	17	0.652
లక్నో	14	8	5	1	17	0.284
బెంగళూరు	13	7	6	0	14	0.180
రాజస్తాన్	14	7	7	0	14	0.148
ముంబై	13	7	6	0	14	-0.128
కోల్‌కతా	14	6	8	0	12	-0.239
పంజాబ్	14	6	8	0	12	-0.304
ఢిల్లీ	14	5	9	0	10	-0.808
హైదరాబాద్	13	4	9	0	8	-0.558

నోట్: ఆ-ఆడినవి, గె-గెలిచినవి, ఓ-ఓడినవి, ర-రద్దు పా-పాయింట్లు, నె.ర.-నెట్ రన్‌రేట్

సినిమా

కొన్ని సినిమాలు లేట్‌గా వచ్చినా లేటెస్ట్‌గా వస్తుంటాయి. రిలీజ్‌లు కాస్త ఆలస్యమైనా ఫర్వాలేదు కానీ క్వాలిటీ విషయంలో ఏ మాత్రం రాజీ పడకపోవడమే ఈ వాయిదాలకు ఓ కారణం. మరో కారణం ఒకేసారి ఎక్కువ చిత్రాలు విడుదలైతే, థియేటర్లు దొరకని పరిస్థితి ఏర్పడటం. కారణాలేమైనా అనుకున్న తేదీ ఒకటి.. అయినది వేరొకటి అన్నట్లుగా ఇటీవల పలు చిత్రాల విడుదల వాయిదా పడింది. ఒకటికి మించి ఎక్కువసార్లు వాయిదా పడిన సినిమాలు ఉన్నాయి. ఆ చిత్రాలు, వాటి కొత్త విడుదల తేదీల గురించి తెలుసుకుందాం.


చిరంజీవి


ప్రభాస్


మహేశ్‌బాబు


నిఖిల్


విజయ్ దేవరకొండ, సమంత


గణేశ్

అనుకున్న తేదీ ఒకటి.. అయినది వేరొకటి

- వేసవికి రావాల్సిన ‘భోళా శంకర్’ ఆగస్టుకు షిఫ్ట్ అయ్యాడు. చిరంజీవి టైటిల్ రోల్ చేస్తున్న తాజా చిత్రం ‘భోళా శంకర్’. ఈ సినిమాను ముందు ఏప్రిల్ 14న విడుదల చేస్తున్నట్లుగా ప్రకటించారు. అయితే ఆగస్టు 11కు రిలీజ్‌ను వాయిదా వేశారు. మెహర్ రమేష్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో చిరంజీవి సరసన తమన్నా నటిస్తున్నారు. అనిల్ సుంకర ఏకే ఎంటర్‌టైన్మెంట్స్‌పై రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్న ఈ చిత్రం కోల్‌కతా బ్యాక్‌డ్రాప్‌లో ఉంటుంది.
- ఈ ఏడాది సంక్రాంతికి ‘ఆదిపురుష్’ చిత్రం సిల్వర్ స్క్రీన్‌పైకి రావాల్సింది. కానీ మెరుగైన వీఎఫ్ఎక్స్ కోసం జూన్ 16కు వాయిదా వేశారు. ఈ మైథలాజికల్ ఫిల్మ్‌లో రాముడిగా ప్రభాస్, సీతగా కృతీసనన్, లక్ష్మణుడిగా సన్నీ సింగ్, హనుమంతుడిగా దేవ దత్తా, రావణుడిగా సైఫ్ అలీఖాన్ నటించారు. టి. సిరీస్ భూషణ్ కుమార్, క్రిష్ణకుమార్, ఓమ్ రౌత్, ప్రసాద్ సుతారియా, రెట్రోఫిల్స్ రాజేష్ నాయర్, యూవీ క్రియేషన్స్ వంశీ, ప్రమోద్ నిర్మించిన ఈ చిత్రం నుంచి ‘జై శ్రీరామ్..’ అనే తొలి పాటను విడుదల చేశారు. అజయ్-అతుల్ సంగీతం అందించిన ఈ పాటకి రామజోగయ్య శాస్త్రి సాహిత్యం అందించారు.
- మహేశ్‌బాబు హీరోగా త్రివిక్రమ్ దర్శకత్వంలో ఓ సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే. ఎస్. రాధాకృష్ణ నిర్మిస్తున్న ఈ చిత్రంలో పూజా హెగ్డే, శ్రీలీల హీరోయిన్లుగా నటిస్తున్నారు. కాగా ఈ సినిమాను ఆగస్టులో రిలీజ్ చేసే ఆలోచనలో ఉన్నట్లు నిర్మాత నాగవంశీ ఓ ఇంటర్వ్యూ సందర్భంగా పేర్కొన్నారు. ఫైనల్‌గా జనవరి 13న విడుదల చేయనున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది.
- విజయ్ దేవరకొండ, సమంత జంటగా నటిస్తున్న చిత్రం ‘ఖుషి’. శివ నిర్వాణ దర్శకత్వంలో నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని 2022 క్రిస్మస్ సందర్భంగా విడుదల చేయాలనుకున్నారు. కానీ కుదర్లేదు. ఆ తర్వాత ఫిబ్రవరిలో రిలీజ్ చేస్తారనే టాక్ తెరపైకి వచ్చింది. కానీ ‘ఖుషి’ సినిమాను సెప్టెంబరు1న విడుదల చేయనున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది.
- నిఖిల్ హీరోగా నటించిన తాజా చిత్రం ‘స్పై’. ఎడిటర్ గ్యారీ బీహెచ్ దర్శకత్వంలో రాజశేఖర్ రెడ్డి, చరణ్ రాజ్ నిర్మించారు. ఈ చిత్రాన్ని 2022 దసరాకు విడుదల చేస్తున్నట్లు గతంలో ప్రకటించారు మేకర్స్. కానీ రిలీజ్ 2023 సమ్మర్‌కు వాయిదా పడింది. అయితే ఈ వేసవికి ‘స్పై’ రాలేదు. ఫైనల్‌గా జూన్ 29న విడుదల కానుంది.
- బెల్లంకొండ గణేశ్ హీరోగా నటించిన ‘నేను స్టూడెంట్ సర్’ 2022 డిసెంబరులో రిలీజ్ కావాలి. కానీ రాలేదు. ఆ తర్వాత ఫిబ్రవరి, మార్చిలో రిలీజ్ చేయాలనుకున్నారు మేకర్స్. కానీ వీలుపడలేదు. తాజాగా జూన్ 2న విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. రాఖీ ఉప్పలపాటి దర్శకత్వంలో ‘నాంది’ సతీష్ వర్మ నిర్మించిన చిత్రం ఇది.
- దగ్గుబాటి అభిరామ్ హీరోగా పరిచయం అవుతున్న చిత్రం ‘అహింస’. తేజ దర్శకత్వంలో పి. కిరణ్ నిర్మిస్తున్నారు. గతంలో రెండుమూడు సార్లు ఈ సినిమా రిలీజ్ వాయిదా పడింది. రీసెంట్‌గా ఈ సినిమాను ఏప్రిల్ 7న విడుదల చేయాలని చిత్ర యూనిట్ ప్రయత్నాలు చేసినప్పటికీ మరోమారు వాయిదా పడి, జూన్ 2న రిలీజ్‌కు రెడీ అవుతోంది.

డేట్ ఫిక్స్ కాని చిత్రాలు

- వైష్ణవ్ తేజ్, శ్రీలీల జంటగా ఎన్. శ్రీకాంత్ రెడ్డి దర్శకత్వంలో రూపొందుతున్న సినిమా ‘ఆదికేశవ’. ఈ సినిమాను ఏప్రిల్ 29న రిలీజ్ చేస్తున్నట్లుగా చిత్ర యూనిట్ ఓ సందర్భంలో వెల్లడించింది. అయితే జూలైలో విడుదల చేస్తున్నట్లు ఇటీవల ప్రకటించింది.

అనుష్కా శెట్టి, నవీన్ పొలిశెట్టి లీడ్ రోల్స్‌లో నటించిన చిత్రం ‘మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి’. పి. మహేశ్ బాబు దర్శకత్వంలో వంశీ, ప్రమోద్ నిర్మించారు. ఈ చిత్రాన్ని ఈ సమ్మర్‌లో రిలీజ్ చేస్తున్నట్లు యూనిట్ ప్రకటించింది. కానీ రిలీజ్ కాలేదు.


అభిరామ్

- ‘డీజే టిల్లు’కి సీక్వెల్‌గా సిద్ధు జొన్నలగడ్డ హీరోగా ‘డీజే టిల్లు స్క్వేర్’ సెట్స్‌పై ఉంది. ఈ సినిమాను ఈ ఏడాది మార్చిలో రిలీజ్ చేస్తున్నట్లుగా యూనిట్ ప్రకటించింది. అయితే ఆగస్టు లేదా సెప్టెంబరులో రిలీజ్ అయ్యేందుకు రెడీ కానున్నట్లు టాక్. మల్లిక్‌రామ్ దర్శకత్వంలో సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్న ఈ సినిమాలో అనుపమా పరమేశ్వరన్ హీరోయిన్.
- శ్రీవిష్ణు హీరోగా నటించిన ‘సామజవరగమన’ ఈ నెల 18న రిలీజ్ కావాల్సింది. కానీ వాయిదా పడింది. రామ్ అబ్బరాజు దర్శకత్వం వహించారు. రెబా మౌనిక హీరోయిన్‌గా ఈ సినిమాను అనిల్ సుంకర సమర్పణలో రాజేష్ దండా నిర్మించారు.
- తేజా సజ్జా, అమృతా అయ్యర్ జంటగా ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో రూపొందిన చిత్రం ‘హను-మాన్’. ఈ సినిమాను మే 12న రిలీజ్ చేయాలనుకున్నారు. కానీ వాయిదా పడింది. చైతన్య సమర్పణలో కె. నిరంజన్‌రెడ్డి నిర్మించిన చిత్రం ఇది.

డబుల్ ధమాకా

మంచు మనోజ్ తన పుట్టిన రోజుని (మే 20) పురస్కరించుకుని రెండు సినిమాల అప్‌డేట్‌తో డబుల్ ధమాకా ఇచ్చారు. వరుణ్ కోరుకొండ దర్శకత్వంలో మనోజ్ హీరోగా నటిస్తున్న చిత్రం ‘వాట్ ది ఫిష్’. మనం మనం బరంపురం అనేది ట్యాగ్ లైన్. 6ఐఎక్స్ సినిమాస్‌పై విశాల్ బెజవాడ, సూర్య బెజవాడ నిర్మిస్తున్నారు. మనోజ్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ, ఫస్ట్ లుక్ గ్లింప్స్‌ని విడుదల చేసింది చిత్రయూనిట్. ఇందులో మనోజ్ విభిన్నమైన గెటప్‌లలో కనిపిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం: శక్తికాంత్ కార్తీక్, సహనిర్మాత: వరుణ్ కోరుకొండ.


మంచు మనోజ్

ఎల్ఎస్ ప్రొడక్షన్స్‌లో...

మనోజ్ హీరోగా మరో కొత్త మూవీ ప్రకటన శనివారం వచ్చింది. భాస్కర్ బంటుపల్లి డైరెక్షన్‌లో మమత సమర్పణలో ఎల్ఎస్ ప్రొడక్షన్స్‌పై ఎం. శ్రీనివాసులు, డి. వేణుగోపాల్, ఎం. మమత, ముల్లపూడి రాజేశ్వరి ఈ సినిమాను నిర్మించనున్నారు.


మనోజ్, భాస్కర్ బంటుపల్లి

మళ్లీ పెళ్లి ఎవరి కథో సినిమా చూసి తెలుసుకోవాలి

- ఎంఎస్ రాజు



‘‘‘మళ్ళీ పెళ్లి’లో లవ్, డ్రామాతోపాటు సెన్సేషనల్ అంశాలు ఉన్నాయి. నా కెరీర్‌లో ఈ మూవీకి బెస్ట్ స్క్రీన్‌ప్లే ఇచ్చాను’’ అని డైరెక్టర్ ఎంఎస్ రాజు అన్నారు. వీకే నరేశ్, పవిత్రా లోకేశ్ జంటగా నటించిన చిత్రం ‘మళ్ళీ పెళ్లి’. విజయకృష్ణ మూవీస్ బ్యానర్‌పై వీకే నరేశ్ నిర్మించిన ఈ సినిమా ఈ నెల 26న విడుదలవుతోంది. ఈ సందర్భంగా చిత్రదర్శకుడు ఎంఎస్ రాజు మాట్లాడుతూ – ‘‘విజయ నిర్మల, కృష్ణగారు నెలకొల్పిన బేనర్ విజయ కృష్ణ మూవీస్. నరేశ్‌గారి 50 ఏళ్ల కెరీర్‌ను బేస్ చేసుకుని మంచి సినిమా చేయాలని ‘మళ్ళీ పెళ్లి’ కథని నరేశ్, పవిత్రలకు చెప్పాను. వారికి బాగా నచ్చింది. ఈ స్టోరీని నేను రాశాను కాబట్టి ఇది నా కథా? లేక నరేశ్ కథా? అనేది సినిమా చూసి తెలుసుకోవాలి. ‘మళ్ళీ పెళ్లి’ కథ మొత్తం కల్పితం అని చెప్పలేను. నరేశ్, పవిత్ర గొప్ప నటులు. వారి నుంచి 50 శాతం పైగా నటన రాబట్టాను. వారి జీవితంలో జరిగిన కథే ఈ మూవీ అనుకోవచ్చు. కాలాన్ని బట్టి పరిస్థితులు, ఆలోచనలు మారుతుంటాయి. ఒంటరితనం అనేది ఎలా ఉంటుంది? వంటి అంశాలను ‘మళ్ళీ పెళ్లి’లో చూపించాం. ‘ఒక్కడు, నువ్వొస్తానంటే నేనొద్దంటానా, డర్టీ హరి’ వంటి సినిమాలు ట్రెండీగా తీసినవే. ‘డర్టీ హరి’ చేయమని ఓ యువ డైరెక్టర్‌ని అడిగితే.. ‘బోల్డ్ కంటెంట్.. చేయను’ అనడంతో నేనే దర్శకత్వం వహించాను. కొత్తదనంతో సినిమా తీయాలనే తపనతో నేను దర్శకునిగా మారాను.. లేదంటే ఇంట్లో కూర్చునేవాణ్ణి’’ అన్నారు.

కథ చెప్పే విధానం ముఖ్యం

- నిర్మాతలు అనురాగ్ రెడ్డి, శరత్, చంద్రు మనోహరన్

‘‘ఏ సినిమాకైనా కథ కంటే ఆ కథని ప్రేక్షకులకు నచ్చేలా చెప్పే విధానం చాలా ముఖ్యం. ఈ విషయంలో రాజమౌళిగారు బెస్ట్. మా ‘మేమ్ ఫేమస్’ కథని సుమంత్ ప్రభాస్ చక్కగా చెప్పారు. యూత్‌తో పాటు తల్లితండ్రులు చూడాల్సిన సినిమా ఇది’’ అని నిర్మాతలు అనురాగ్ రెడ్డి, శరత్, చంద్రు మనోహరన్ అన్నారు. సుమంత్ ప్రభాస్ హీరోగా నటించి, దర్శకత్వం వహించిన చిత్రం ‘మేమ్ ఫేమస్’. మణి ఏగుర్ల, మౌర్య చౌదరి, సార్య, సిరి రాసి కీలక పాత్రలు పోషించిన ఈ మూవీ ఈ నెల 26న విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్రనిర్మాతలు అనురాగ్ రెడ్డి, శరత్, చంద్రు మనోహరన్ విలేకరులతో మాట్లాడుతూ– ‘‘మేమ్ ఫేమస్’లో లీడ్ రోల్ కోసం ఆడిషన్స్ చేశాం. అయితే ఆ పాత్రకి ఎవరూ సరిపోకపోవడంతో చివరికి సుమంత్ ప్రభాసే నటించాడు. తన ప్రతిభ, ఎనర్జీ చూస్తే భవిష్యత్‌లో తప్పకుండా పెద్ద స్టార్ అవుతాడనిపిస్తోంది. ‘పెళ్ళి చూపులు’ సినిమాలోని సెన్సిబిలిటీస్, ‘జాతిరత్నాలు’ మూవీలోని వినోదం కలిస్తే మా ‘మేమ్ ఫేమస్’. ప్రస్తుతం వేణు తొట్టెంపూడి ప్రధాన పాత్రలో ఓ సినిమా నిర్మిస్తున్నాం. అలాగే ఓ యంగ్ స్టార్ హీరోతో ఓ సినిమాకి చర్చలు జరుగుతున్నాయి’’ అన్నారు.


శరత్, చంద్రు మనోహరన్, అనురాగ్

మంచి సినిమా తీశాం

- ప్రియాంకా దత్


స్వప్నా దత్, నందినీ, ప్రియాంకా దత్, మాళవిక, సంతోష్

‘‘‘అన్నీ మంచి శకునములే’ కుటుంబమంతా కూర్చొని చూసే సినిమా. ఇంకా చూడని వారు థియేటర్స్‌కి వెళ్లి చూడండి. మా బ్యానర్‌లో ఇంతకుముందు వచ్చిన చిత్రాల్లానే ‘అన్నీ మంచి శకునములే’ వంటి ఓ మంచి సినిమా తీశామనే సంతృప్తి ఉంది’’ అని నిర్మాత ప్రియాంకా దత్ అన్నారు. సంతోష్ శోభన్, మాళవికా నాయర్ జంటగా నందినీ రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం ‘అన్నీ మంచి శకునములే’. ప్రియాంకా దత్ నిర్మించిన ఈ సినిమా ఈ నెల 18న విడుదలైంది. ఈ సందర్భంగా నిర్వహించిన సక్సెస్ మీట్‌లో నిర్మాత స్వప్నా దత్ మాట్లాడుతూ–‘‘ప్రస్తుత ట్రెండ్‌లోనూ ఇలాంటి సినిమా తీసినందుకు గర్వంగా ఉంది. మా బ్యానర్‌లో నటించిన ఎన్టీఆర్, నాని, విజయ్ దేవరకొండ మంచి స్టార్స్ అయ్యారు.. అలాగే సంతోష్‌కి కూడా ఆ రేంజ్ వస్తుందని ఆశిస్తున్నాం’’ అన్నారు. ‘‘సినిమా అంటే కేవలం మాస్ కాదు.. ఫ్యామిలీ అంతా చూడగలిగే సినిమా ఇది’’ అన్నారు నందినీ రెడ్డి. ‘‘20 ఏళ్ల క్రితం నాన్నగారు (డైరెక్టర్ సంతోష్) తీసిన ‘వర్షం’ సినిమా చూశాక మా అమ్మలో సంతోషం చూశాను. ఇప్పుడు ‘అన్నీ మంచి శకునములే’ మా అమ్మలో అదే ఆనందం తీసుకువచ్చింది’’ అన్నారు సంతోష్ శోభన్.

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను

కాపు/41/5'11"(Un Married Govt. ఆఫీసర్, 75000/- pm దృష్టి లోపం) గల వరునికి కేవలం వివాహం అవసరమైన 30yrs పై బడిన Un Married హిందూ వధువు కావలెను. Ph: 9177904999 (No Brokers). [H-781686]

ముదిరాజ్/కట్నం ప్రసక్తిలేదు/B.Tech, IIT/C. Govt. ఆఫీసర్/FCI/ 50,000/- pm/ 5'10" ఎత్తు/ 28 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 9908222406 [HA-14622]

SC హిందు మాల/కట్నం ప్రసక్తిలేదు/ M.Tech/C. Govt. లోకో పైలట్/రైల్వేస్/ 70,000/-pm/ 6' ఎత్తు/ 29 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 8297439565 [HA-14622]

ద్రావిడ బ్రాహ్మణ/వాధుల గోత్రం/ 28/5'8"/ డిగ్రీ/మూగ/ EFX OPR/ Handsome చదువుకున్న/ జాబ్ చేసి/ లేని వాళ్లయినను వధువు కావలెను. Ph: 7815854071 [HA-14622]

క్రిస్టియన్ మాల/M.Tech/C. Govt. J.E/ రైల్వే/70,000/-pm/ 5'9" ఎత్తు/ 28 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 6309258463 [HA-14622]

2వ పెళ్లి/B.Tech/ Govt. ఇంజినీర్/ ట్రాన్స్‌కో/1,50,000/- pm/ 5'9" ఎత్తు/ 30 సం॥ల వరుడికి వధువు కావలెను. Ph: 9963757612 [HA-14628]

SC మాల/ఏకైక కుమారుడు/ B.Tech/ (మెకానికల్)/C.Govt. Sr. ఇంజినీర్/ BEL/ 1 Lakh pm/ 6' ఎత్తు/ 28 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 8897389698 [HA-14628]

SC మాదిగ/ఏకైక కుమారుడు/ B.Tech/ Govt. సబ్ ఇంజినీర్/ TSNPCDCL/ 1 లక్ష pm/ 5'8" ఎత్తు/ 31 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 7032058965 [HA-14628]

యాదవ/B.Tech (సివిల్)/ C. Govt. డిప్యూటీ మేనేజర్/SBI/ 65,000/-pm/ 5'8" ఎత్తు/ 28 సం॥ల వరుడికి వధువు కావలెను. కట్నం ప్రసక్తిలేదు. Ph: 9515755529 [HA-14628]

SC మాల & క్రిస్టియన్/M.Tech (మెకానికల్)/ C. Govt. డిప్యూటీ మేనేజర్/SBI/ 12 Lakhs PA / 5'9" ఎత్తు/ 28 సం॥ల వరుడికి వధువు కావలెను. Ph: 9676995093 [HA-14628]

SC మాదిగ & క్రిస్టియన్/B.Tech (మెకానికల్)/ M.Tech, NIT/ Govt. A.E.E/ ONGC/ 14 Lakhs P.A / 5'9" ఎత్తు/ 28 సం॥ల వరుడికి వధువు కావలెను. Ph: 9515755529 [HA-14628]

నాయిబ్రాహ్మణ/B.Tech/ C. Govt. Asst. మేనేజర్/ ఇండియన్ బ్యాంక్/78,000/-pm/ 5'10" ఎత్తు/ 28 సం॥ల వరుడికి వధువు కావలెను. Ph: 9515942275 [HA-14628]

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Cont: K.C. Reddy, Address: 106, A K Enclave, Phase II, 8-2-350, Road No. 3, Banjara Hills (Near Furniture Mall), Hyderabad. Ph: 9849321309 / 9347807015. PLEASE CHECK MY WHATSAPP STATUS. Email: kcreddy43@gmail.com, Facebook.com/kcreddymarriagebureau

వధువు కావలెను

Reddy/USA Doctor/Very Hand Some Boy/MBBS/ MD (Cardiology) 1995/5'8"/10Cr. *Cont: K.C. Reddy. Ph: 9849321309/9347807015

Reddy/Divorcee / MBBS /MD /(Gen-Med)1994/5'9"/Very Handsome Boy/ 50Cr * Cont:K.C.Reddy-Mar-Bur-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/MS/H1/USA/Handsome Boy/1994/5'11"/150K/ 150Cr/ *1991/ 5'11"/140K/200Cr * Cont : K.C.Reddy-Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/AUS PR/B.Tech/MS/1992/6'/ 300K/ 20Cr * UK/Work Visa/BE/BITS/ 1994/ 5'11"/ 1.5Cr/yr/10Cr. * Cont : K.C. Reddy -Hyd. Ph:9849321309/ 9347807015

Reddy/(Divorcee)/USA Green Card/ B.Tech/MS/100K/1990/5'11". *1990/ 5'7" /130K. * Cont:K.C.Reddy-Mar-Bureau-Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/B.Tech/MS/H1/USA/1994/5'11" / Fair/135K/15Cr/Needs India or USA alliances/ * Cont : K.C. Reddy-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/(Divorcee) B.Tech / MBA / 1994/ 5'10"/Job/300Cr.*Business/Hyd/1981/5'8/ 250 Cr. * 1979/5'9"/300Cr. * Cont : K.C. Reddy-Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/MBBS /PG / DM.*1994/5'10"/ 75Cr. *1993/5'10"/50Cr. *1989/5'9"/30 Cr. * 1995/5'10"/400Cr. *Cont: K.C. Reddy-Hyd Ph: 9849321309/ 9347807015

Reddy/IIT /BITS / 1994/5'10"/35L/yr. *1992/5'9"/25L/yr. *32L/yr/1992/5'7"/USA-1992/400K. *1995/300K/5'7" *1994/5'7"/ 230K. * Cont: K.C.Reddy-Ph: 9849321309

Reddy/(Divorcee USA) B.Tech/MS/USA/ 1986/ 5'11"/350K/40Cr. *1986/6'/220K/15Cr. 1974/5'11"/50Cr. *1988/5'11"/200K/100Cr. *Cont: K.C. Reddy-Hyd- Ph: 9849321309

వరుడు కావలెను

Reddy/BBA/MBA/Most Beautiful/ 1995/5'5"/70Cr/Needs IIT/BITS/ NIT/Merit Boys. *Cont: K.C. Reddy-Hyd-Ph:9849321309/ 9347807015

Reddy/B.Tech/MBA/Most Beautiful/ *1994/5'6"/100Cr/RR People/ *Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd- Ph: 9849321309/9347807015

Reddy/(Divorcee)/B.Tech/MS/India /Business/Most Beautiful/1985/ 5'5"/ 400Cr *Cont:K.C.Reddy-Hyd- Ph: 9849321309/9347807015

Reddy/B.Arc/MS/India/Most Beautiful/1996/5'6" / 40Cr RR dt People/ *Cont: K.C. Reddy-Mar-Bur-Hyd- Ph: 9849321309/9347807015

Reddy/MBBS/MD/Most Beautiful/ 1996/5'6"/60Cr/Needs/Any Well Settled *Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/Divorcee / B.Tech/Interior Designer/Most Beautiful/ 1988/ 5'6"/50Cr. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/MS/H1/USA/Royal Family/1990/5'8"/160K/30Cr & Needs India or USA well settled. * Cont: K.C. Reddy-Hyd-Ph: 9347807015

Reddy/Most Beautiful(Divorcee) B.Tech(CBIT) 1991/5'4"/ SWE/Hyd/ 10Cr. *Needs India or Abroad. *Cont: K.C. Reddy -Hyd Ph: 9347807015

Reddy/Most Beautiful/Rich/Family. *B.Tech /1993/5'3"/1000Cr. *1997/5'4"/ 100Cr. *1994/5'6"/100Cr. * Cont: K.C. Reddy- Hyd- Ph: 9849321309

Reddy/Most Beautiful/ V.Young/ 2001/ 5'3"/20Cr. *1998/5'4"/25Cr. *2002/ 5'7"/ 20Cr. *1998/5'7"/50Cr. *Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309/9347807015 [D-514]

డైరెక్ట్ CNB మాల క్రిస్టియన్సు M.Tech 39 సం॥లు, Govt Job, 12 లక్షలు PA, 10 కోట్లు ఆస్తి గల వరుడుకు వధువు కావలెను. Whatsapp : 93810 93808, కుల ప్రసక్తి లేదు. [V-776772]

కుల ప్రసక్తి లేని 36 సం॥ బిజినెస్ వరునికి, రెండవ/విడో, పిల్లలు ఉన్నవారు అయినా సం॥ది. దౌరీ ప్రసక్తి లేదు. Ph: 7396730091 [HA-29700]

డైరెక్ట్/36 / 5.6 / సొంత వ్యాపారం గల వరుడికి కుల, మత, వయసు ప్రసక్తిలేని వధువు కావలెను. డైరెక్ట్‌గా సంప్రదించండి. సెల్ – 94938 51051 [L-799008]

రెడ్డి /40/5'10"/MBA/రెండవ పెళ్లి/ Pvt జాబ్/ 60K/Own House/2 కోట్ల ప్రాపర్టీ ఉన్న వరునికి OC 1 or 2 మ్యారేజ్ పిల్లలు లేని వధువు కావలెను (డైరెక్ట్), 9133857101. [T-1148502]

Looking for a Brahmin Bride between the ages of 34-37 years, first marriage only, education any graduation or equivalent, job not necessary. I am 5'11", 47, Divorced with issues, well settled, good job, B.E, MBA(USA), and my kids are with the mother. Should you have a strong inclination for values and morals and respect elders and family values, contact: 9515349877, cvseetha65@gmail.com [HA-01762]

★

No Caste Bar, Age: 33 M.D.S. any PG Doctors, అందమైన వధువుకు వరుడు Age: 37 కావలెను. సంప్ర: 8341619019. [Z-0992732]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి BE, MS, 28, 5' 11", Sr. Analyst, 115 K, 50 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి UK, BE (BITS), 28, 5' 10, SWE, 150 K Pounds, Rich. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 5' 10", SWE, 140 K, 35 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 26, 5' 9", Engineer, 110 K, 40 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



రెడ్డి BE, MS, 28, 6'2", Engineer, 150 K, 15 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Bengaluru BE (BITS), 28, 5' 5", 30 L P/A, 20 Crores, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి CA, 26, 5' 10", 1 L P/M, 7 Crores, Hyderabad, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce Business, MBBS, MS, 36, 6' 0", 100 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి BE, MBA, 26, 5' 3", Analyst, 12 L P/A, 20 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 27, 5' 2", Sr. Consultant, 90, 000 P/M, 7 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BS, 23, 5' 5", Analyst, 85 K, 25 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 24, 5' 4", Developer, 22 L P/A, 10 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 26, 5' 8", SWE, 120 K, 7 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 25, 5' 6", 64 L P/A, 10 Crores, Hyd, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MBA, 26, 5' 4", SWE, 70, 000 P/M, 50 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce MS, 31, 5' 7", SWE, 200 K, H1, USA, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818. [LETTER]

★★

రాజులు, కుల ప్రసక్తిలేదు, సెంట్రల్ గవర్నమెంటు ఉద్యోగం, సొంత ఇల్లు, 48 సం॥లు 2వ పెళ్లి వరుడికి సాంప్రదాయమైన వధువు కావలెను. డైరెక్ట్. నో బ్రోకర్స్. 95734 28169 [B-786323]

డైరెక్ట్: మంచి వ్యక్తికి ఆస్తి ఉన్న వధువు కావాలి. వయస్సు, కుల, మత పట్టింపులు లేవు. Ph: 9113679022 [WB-4408]

అగ్నికుల క్షత్రియ, 29 సం॥ H-5'5" డిగ్రీ చదివిన Govt. Employee అయిన వరుడునకు కనీసం 10th చదివిన కులమత ప్రసక్తి లేని వధువు కావలెను. ✆ 99858 82851 [R-1154848]

రాజులు 36/5'8", డిగ్రీ 1.5 L. P.M, బిజినెస్ చేయు వరుడికి కుల ప్రసక్తి లేని తగిన 2nd, విడో, డైవర్స్ వధువు కావలెను. పిల్లలు ఉన్న OK. ఫోన్: 93470 43490 [V-778135]

దూదేకుల (దెవి పోగు) B.Tech ఎత్తు 5'9" వైట్, సౌదీ అరేబియా (రియాద్) సామ్‌సంగ్ కంపెనీలో ప్లానింగ్ మేనేజర్‌కు వధువు (B.Tech, డిగ్రీ) కావలెను. 9959215917 [HA-202]

డైరెక్ట్/48 / 5.6 / ప్రభుత్వ ఉద్యోగము చేయుచున్న వరుడికి కుల, మత, వయసు, ఆస్తి ప్రసక్తి లేని వధువు పెళ్లి, లేదా తోడు కొరకు కావలెను. డైరెక్ట్ – 83417 12438 [L-799005]

వరుడు కావలెను

No Caste bar, 1,2 వ 1కోటి నుండి 100 కోట్ల ప్రాపర్టీ గల వధువులు కలరు, వారికి తగిన వరులు కావలెను. ఇల్లరికం OK త్వరగా చూసుకునే వారికోసం మాత్రమే Ph: W: 7794960803 [H-781322]

బ్రాహ్మణ/28Yrs/5'4"/ సావనస గోత్రం/ B.Sc., B.Ed/ Pvt. టీచర్/రిక్రూట్‌మెంట్/ఎవి వెల్‌సెటిల్డ్ ఫ్యామిలీ/Pvt., Govt. జాబ్ & పురోహితం అయినా Ok. Ph: 9959725419 మ్యారేజ్ బ్యూరో. [H-781686]

కాపు/35 Yr/ కుల పట్టింపులేదు/Govt. ఎంప్లాయ్, 90K (pm), వెల్‌సెటిల్డ్ ఫ్యామిలీ & బిజినెస్, 3 సొంత ఇల్లులు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం 1st & 2nd మ్యారేజ్ Ok). సంప్ర: 9492081545 [H-797685]

కుల పట్టింపులేదు/2వ పెళ్ళి/37 Yrs/ MCA చదివిన/కోట్ల ప్రాపర్టీ కలిగిన మంచి ఉద్యోగం బాగా స్థిరపడిన అందమైన వధువుకి వరుడు కావలెను. (పిల్లలు ఉన్నా & ఇల్లరికం Ok). సంప్రదించండి: 9959815362 [H-797685]

2వ పెళ్ళి/Govt. ఎంప్లాయ్/38 yrs/ 3 Lakhs (pm), కోట్ల ఆస్తి గల, బాగా స్థిరపడిన అందమైన వధువుకి వరుడు కావలెను. (కుల పట్టింపులేదు). సంప్రదించండి: 9502046384 [H-797685]

క్రిస్టియన్ మాల/80 లక్షల ఆస్తి/M.Tech/ Govt. ట్యాక్స్ ఆఫీసర్/ఇన్‌కమ్‌ట్యాక్స్ Dept./ 60,000/-pm/ 5'5" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8297439565 [HA-14622]

క్రిస్టియన్ మాదిగ/ఏకైక కుమార్తె/B.Tech/ C.Govt. బ్యాంక్ P.O/ SBI/ 48,000/-pm/ 5'5" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9963410191 [HA-14622]

గౌడ/B.Tech / C. Govt. Sr. టెక్నీషియన్/DRDO/45,000/-pm/ 5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9908222406 [HA-14622]

క్రిస్టియన్ మాల/M.Sc/ Govt. A.E.O/ అగ్రికల్చర్ Dept./ 60,000/-pm/ 5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 6309258463 [HA-14622]

2వ పెళ్లి/31y/ Govt. బ్యాంక్ ఎంప్లాయి/ 70,000/-pm/- పిల్లలులేని వధువుకి తగిన వరుడు కావలెను. (Any FC/BC only). Ph: 9848023736 [HA-14622]

కాపు/2వ పెళ్లి/55yrs/ 45,000/-pm/ Own House & వ్యవసాయ భూమి గల వధువుకు కుల, ఆస్తి, ప్రసక్తిలేని వరుడు కావలెను. Ph: 9121868945 [HA-14622]

రెడ్డి విడో/60y/ 5'5"/V.Fair/Govt (H.M) రిటైర్డ్/ సొంత ఇల్లు/ బిజినెస్/ 20 ఎకరాల మాగాణి గల సాంప్రదాయకమైన వెల్‌సెటిల్డ్ వధువుకు వరుడు కావలెను. 9492718486 [H-781488]

కమ్మ /48y/విడో/ Postal Job/ Finance Business/ 16 Acres Land/ 14Lakh Income/ కోట్ల ప్రాపర్టీ గల వధువుకి FC/BC వరుడు కావలెను. 9989394054 [H-781488]

CBN/BC/ డైవర్సీ/ 31/ B.Tech/ బ్యాంక్ ఎంప్లాయ్/ 90,000/ pm వధువునకు వరుడు కావలెను సంప్ర: 8555980066 [H-781488]

తెలగ కాపు/విడో/58y/ తెల్లనిచాయ/ సొంతవ్యాపారం /రెంట్స్/ పిల్లలు లేని వెల్ సెటిల్డ్ ఒంటరి వధువుకు కులప్రసక్తిలేని వరుడు కావలెను సంప్ర: 8125891659 [H-781488]

SC, మాల హిందు/డైవర్సీ, 37 సం॥లు, C. Govt. టీచర్ వధువుకు Any Govt. ఎంప్లాయ్/బిజినెస్ సెటిల్ అయిన 42 సం॥ల లోపు వరుడు కావలెను. డైరెక్ట్ కాల్. Ph: 7013362957 [HA-13772]

బ్రాహ్మణ/25/ 5'3"/ఇంటర్ *28/5'2"B.Sc *30/5'3"/ఇంటర్ *27/5'3"MBA వధువులకు వరులు కావలెను. జాబ్/బిజినెస్ Ok. పురోహితులకు సంబంధాలు కలవు. Ph: 7815999246 [HA-13735]

రెడ్డి: విడో 40 సం॥ డిగ్రీ సొంత ఇల్లు 30 ఎకరాల పొలం పెద్ద స్థిరాస్తి కలిగి పిల్లలులేని ఒంటరి వధువుకు అర్జెంట్‌గా వరుడు కావలెను. (ఆస్తి కుల పట్టింపు లేదు) Send photos Only Whatsapp 7207516654 [H-778991]

కుల ప్రసక్తిలేదు/B.Tech/ C.Govt. Asst./ పోస్టల్ Dept./ 40,000/-pm/ 5'4" ఎత్తు/ 26 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618579861 [HA-14628]

రజక/B.Tech/ Govt. Asst. ఇంజినీర్/ పంచాయతీరాజ్ Dept./ 50,000/-pm/ 5'3" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8897389698 [HA-14628]

క్రిస్టియన్/2వ పెళ్లి/ కుల ప్రసక్తిలేదు/ B.Tech/ SWE/ 40,000/-pm/ 5'4" ఎత్తు/ 28 సం॥ల పిల్లలులేని అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9550650024 [HA-14628]

SC మాల హిందూ/B.Tech/ 25y/5'4"/ సాఫ్ట్‌వేర్ ఇన్ఫోసిస్, (Hyd), 60K per month/ చాలా అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 9705960270 [H-781686]

2వ పెళ్లి/కుల ప్రసక్తిలేదు/35yrs/MA English, PhD/ Govt. లెక్చరర్/2 లక్షలు (pm), పిల్లలులేని తెల్లని అందమైన 30 కోట్ల ఆస్తి గల వెల్‌సెటిల్డ్ వధువుకి వరుడు కావలెను. (పిల్లలు ఉన్నా & ఇల్లరికం Ok). సంప్ర: 7396213324 [H-781686]

రెడ్డి /విడో/కుల, మత, ఆస్తి ప్రసక్తి లేదు/A: 30, Qly: డిగ్రీ/బిజినెస్‌లు కలిగిన అందమైన వధువుకి 1st or 2nd మ్యారేజ్ వరుడు కావలెను (ఇల్లరికం OK) Ph: 9515673252 [HA-14627]

SC CHRISTIAN/ఆస్తి ప్రసక్తి లేదు/ వయస్సు: 28, చదువు: BA. B.Ed/ జాబ్ చేస్తున్న అందమైన వధువుకి మంచి వరుడు కావలెను. 1st (or) 2nd అయినా OK. Ph: 9121300377 [HA-14627]

మాల క్రిస్టియన్ /2nd మ్యారేజ్, 33yrs, Govt. & కాపు 2nd మ్యారేజ్ 58yrs వెల్ సెటిల్ వధువులకు వరులు కావలెను. కుల ప్రసక్తి లేదు. సంప్ర: 9985737295 [HA-14627]

మాల/27/5'3"/B.Tech Civil Govt. A.E in Water Works 70K P/M వధువుకి తగిన వరుడు కావలెను. No Brokers. 9493285326 [HA-14627]

రెండవ సంబంధం: కుల పట్టింపు లేదు/35/5'4"/ MBA HR/Morgan Stanley *38/5'3"/B.Tech/MS/Bank of America/USA *45/5'4"/M.Sc/SWE/USA అమ్మాయిలకు తగిన OC/BC అబ్బాయిలు కావలెను. సం॥ "శుభమస్తు" DSNR, Hyd. S.నాములు గౌడ్ 8790690309 [H-781489]

CNB కాపు/29/5'5"/B. టెక్/80K. *రెడ్డి/ 27/5'7"/B.ఫార్మసీ/60K *కమ్మ/26/5'4"/MBA/50K అందం & కోట్ల ఆస్తి గల వధువులకు వెల్ సెటిల్డ్ వరులు కావలెను. Ph: 9247217621 [HA-14627]

★★

రెడ్డి, MBBS., M.D., జనరల్ మెడిసిన్ చేసిన డాక్టర్ యువతికి 32 సం.ల M.D. డాక్టర్ రెడ్డి అబ్బాయి కావలెను. సెల్: 98481 67477. [T-1027]

SC మాల క్రిస్టియన్, వయస్సు 36 సం॥ H.5'5" M.Tech సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ నెలకు 2 లక్షలు జీతం, వధువుకి వరుడు సాఫ్ట్‌వేర్ ఎంప్లాయ్ కావలెను. నో బ్రోకర్స్. డైరెక్ట్ : 77949 11019 [R-1154789]

వేదికలు

కుల పట్టింపులేదు, వ:39yr, బ్యాంక్ మేనేజర్, విడో, 2 పిల్లలు *& వ:30yr to 65yr, వరకు సంబంధాలు చూడబడును. Govt. ఎంప్లాయ్, పెన్షన్ వాళ్లకు 1st, 2nd మ్యారేజ్ చూడబడును. (ఫీజు 1000/- Only). సంప్ర: 7286031653 [H-797685]

కుల పట్టింపు లేని అన్ని కులాల వారికి 1వ/2వ/లేట్/విడో/విడోయర్/ఒంటరి/పెన్షనర్స్ (స్త్రీలకు & పురుషులకు) వ:21-80 సం॥ పెళ్లి సంబంధాలు త్వరగా కుదుర్చబడును. సంప్ర: 8374802603 [H-797685]

రజక వివాహ వేదిక (1994)/ డాక్టర్స్/ ఇంజినీర్స్/ Abroad/ USA/ UK/ B.Ed/ Govt Job సంబంధాలకై సంప్రదించండి ఫోన్: 8106303155/ 9391265304. [H-781488]

Brahmin, Arya Vysya పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profiles. * Srinivas. Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14626]

Kamma, Kapu, Reddy పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profiles. * Srinivas. Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14626]

Padmashali, Viswabrahmin, Yadava పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profiles. * Srinivas. Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14626]

Madiga - Mala పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. * Shyam, Ph: 8522047149/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14626]

Christian పెళ్ళి సంబంధాలకైసంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. * Shyam, Ph: 8522047149/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14626]

శెట్టిస్(కోమట్లు)/ 33yrs/5'4"/Govt.జాబ్ వరునికి వధువు (CNB) కావలెను. * క్రిస్టియన్/54yrs/Govt.జాబ్ వధువుకు క్రిస్టియన్ వరుడు కావలెను. అన్ని కులాలకు సంబంధాలు చూడబడును. ఫ్రీ రిజి. Ph: 72072 11109 [HA-063]

వడ్డెర వధువు వివాహ సంబంధాలు కుదుర్చబడును. దేశ, విదేశ తక్షణ సంబంధాల కొరకు సంప్రదించండి : 9381553423 [HA-13737]

40 సం॥ వేలాది సంబంధాలు కుదిర్చిన సంస్థ కాకతీయ మ్యారేజెస్. అన్ని కులాల/కులాంతర సంబంధాలకై kaakateeya.com. Ph: 9121393060 [HA-10745]

శుభమస్తు మ్యారేజ్ బ్యూరో TM/Est: 1995, గౌడ, ఈడిగ, శెట్టి బలిజ, 1st 2nd దేశ/విదేశ సంబంధాలకై సం॥ S.నాములు గౌడ్, లింగాల కాంప్లెక్స్, DSNR, Hyd. వ్యవస్థాపకులు: స్వర్గీయ S.శారదా గౌడ్, Ph: 8790690309 [H-781479]

మాల, మాదిగ స్పెషల్ : IAS, IPS, IFS, IRS, గ్రూప్-I, II, PG, డాక్టర్స్, బ్యాంక్ PO, Govt. ఆఫీసర్స్, USA, UK, Ph : 73969 15712 (A). [M-7892]

ధృవ మ్యారేజెస్. అన్ని కులాల వారికి 1/2/విడో/డైవర్స్ తగిన సంబంధాలు చూడబడును. 22 నుండి 60 సం॥ వారికి. 9949395407 [H-793686]

రెడ్డి, బ్రాహ్మణ, వైశ్య, కాపు, డాక్టర్స్, ఇంజినీర్స్, Govt., NRI, సాఫ్ట్‌వేర్, బిజినెస్ మరియు మీరు కోరిన సంబంధాలు చూపబడును. Ph: 8096912642 [H-781686]

పెళ్లి ప్రయత్నాలు చేసి విసిగిపోయారా? మేమున్నాము!! Only సాఫ్ట్‌వేర్, డాక్టర్స్, NRI, Govt. 20years గా Fast Settlement, పూర్ణ మాట్రిమోని, తిరుపతి, 7093722724. [T-1349]

15 రో॥ అన్ని కులముల వారి తగిన సంబంధములు చూపించగల అతి పెద్ద సంస్థ రోహిణి. www.rohinimarriages.com ✆ 94418 29644, 98490 58673, 94920 33897, 94407 85988 W [B-605]

Registration Free. మీకు తగిన సంబంధాలు ఉంటేనే Subscription తీసుకోండి. 25 సంబంధాలు కేవలం రూ. 500/- మాత్రమే. www.jeelakarrabellam.com, 98497 44707 [G-100]

ఫ్రీ రిజిస్ట్రేషన్ అన్ని కులములవారికి Govt/సాఫ్ట్‌వేర్/గెజిటెడ్/MBBS/PG/NRI /PVT/ బిజినెస్/1వ/2వ/లేట్ AP/TS 15సం॥ Exp. Ph: 8712384555 [HA-29502]

★

Free Registration బ్రాహ్మణ మరియు అన్నికులాల SWE Govt, Doctors, MNC Matches, Late & 2nd Matches కై సంప్రదించండి: 9704656103, 9533608887 (Whatsapp) [HA-147]



పౌరసరఫరాల కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేస్తున్న కిసాన్ కాంగ్రెస్ నాయకులు

రైతు సమస్యలపై పోరాటాలు

- టీపీసీసీ కిసాన్‌సెల్ సమావేశంలో నిర్ణయం

సాక్షి, హైదరాబాద్/పంజగుట్ట: రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై క్రియాశీల పోరాటాలు నిర్వహించాలని, ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యానికి నిరసనగా రైతుల పక్షాన ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ నిలదీయాలని టీపీసీసీ కిసాన్ సెల్ నిర్ణయించింది. శనివారం గాంధీభవన్‌లో కిసాన్‌సెల్ రాష్ట్ర అధ్యక్షుడు సుంకేట అన్వేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఏఐసీసీ కిసాన్‌సెల్ వైస్‌చైర్మన్ ఎం.కోదండరెడ్డి, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఆదిరెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరిలతో పాటు కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. రైతాంగం సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని నిర్ణయించారు. కాగా, ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఎర్రమంజిల్‌లోని సివిల్ సప్లైస్ కార్పొరేషన్ కార్యాలయం ముట్టడికి టీపీసీసీ నేతలు యత్నించారు. రాష్ట్ర కార్యవర్గ సమావేశం అనంతరం కోదండరెడ్డి, అన్వేశ్‌రెడ్డి, ఆదిరెడ్డి రైతుల పక్షాన వినతిపత్రం సమర్పించేందుకు గాను సివిల్ సప్లైస్ కమిషనర్‌ను కలిసేందుకు వెళ్లారు. కాంగ్రెస్ నేతలు కమిషనర్ కార్యాలయం ముట్టడికి యత్నిస్తున్నారన్న సమాచారంతో పోలీసులు వారిని బొల్లారం పీఎస్‌కు తరలించారు.

పేట్ బషీరాబాద్ స్థలం ఇచ్చేలా ఆదేశించండి

- సీఎం కేసీఆర్‌కు జేఎన్‌జేహెచ్‌ఎస్ లేఖ

సాక్షి, హైదరాబాద్: సమాజాభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తున్న జర్నలిస్టుల సొంతింటి కల నెరవేర్చాలని, పేట్ బషీరాబాద్‌లోని 38 ఎకరాలను తమ సొసైటీకి స్వాధీనం చేసేలా రెవెన్యూ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ (జేఎన్‌జేహెచ్‌ఎస్) ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావును కోరింది. ఈ మేరకు ముఖ్యమంత్రికి జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ శనివారం ఓ లేఖ రాసింది. ప్రభుత్వం 2008లో జేఎన్‌జేహెచ్‌ఎస్‌కు 70 ఎకరాలను మార్కెట్ ధరకు కేటాయించినా.. కోర్టు కేసులతో జాప్యం జరిగిందని ఆవేదన వ్యక్తం చేసింది. 2011లోనే ప్రభుత్వానికి రూ.12 కోట్లకు పైగా చెల్లించామని, దీనికోసం జర్నలిస్టులు అప్పులు చేసి మరీ ప్రభుత్వానికి ఈ డబ్బులు కట్టారని సొసైటీ తెలిపింది. ప్రస్తుతం పేట్ బషీరాబాద్‌లోని 38 ఎకరాలు ప్రభుత్వ అధీనంలో ఉందని, ఆ స్థలాన్ని జర్నలిస్టుల సొసైటీకి అప్పగించేందుకు ఆదేశించాలని సీఎంను కోరింది. జర్నలిస్టు హౌసింగ్ సొసైటీలోని సభ్యులు, ఆయా సొసైటీలకు చెందిన సభ్యుల విషయంలో తగిన సూచనలను చేయాలని ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణను మంత్రి కేటీఆర్ ఆదేశించారని వివరించింది. అనేక జిల్లా కేంద్రాల్లో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తున్నారని, హైదరాబాద్‌లో కూడా ఇచ్చేలా చూడాలని జేఎన్‌జేహెచ్‌ఎస్ లేఖలో విజ్ఞప్తి చేసింది.

లక్షన్నర నుంచి రూ.5 లక్షలు..

- 23 నెలల ఎరియర్స్ అందుకోనున్న బొగ్గుగని కార్మికులు
- అలవెన్స్‌లపై 25% పెరుగుదల.. జూన్ నుంచి అమల్లోకి..

గోదావరి ఖని: దేశవ్యాప్త బొగ్గు గని కార్మికుల 11వ వేతన ఒప్పందం ఎట్టకేలకు శనివారం ఖరారైంది. 23నెలల ఆలస్యంగా జరిగిన లిఖితపూర్వక వేతన ఒప్పందంపై కోలిండియా యాజమాన్యం, జాతీయ కార్మిక సంఘాల నాయకులు సంతకాలు చేశారు. కోల్‌కత్తాలో రెండు రోజుల పాటు జరిగిన 11వ వేజ్‌బోర్డు 10వ సమావేశంలో కనీస వేతనాలపై 19శాతం పెరుగుదల, అలవెన్స్‌లపై 25శాతం పెరుగుదలతో ఒప్పందం పూర్తయ్యింది. పెరిగిన వేతనాలు జూన్ నుంచి అమల్లోకి రానుండగా, జూలై నుంచి కార్మికులు అందుకోనున్నారు. పెరిగిన 19శాతం కనీస వేతనం బకాయిల మేరకు ఒక్కో కార్మికునికి రూ.1.50లక్షల నుంచి రూ.5లక్షల వరకు ఎరియర్స్ రూపంలో 23నెలల బకాయిలు అందనున్నాయి. ద్విచక్రవాహనాలకు పెట్రోల్ అలవెన్స్ చెల్లిస్తున్నట్టుగానే, ఈసారి కార్లకు కూడా చెల్లించేందుకు అంగీకరించింది. ట్రాన్స్‌పోర్టు, అడిషనల్ ట్రాన్స్‌పోర్టు, వాషింగ్ అలవెన్స్‌తో పాటు పలు అలవెన్స్‌లపై 25శాతం పెరిగింది. ఈ ఒప్పందంతో దేశవ్యాప్తంగా 4లక్షల మందికి ప్రయోజనం చేకూరనుండగా, వీరిలో సింగరేణి కార్మికులు 39వేల మంది ఉన్నారు. సమావేశంలో కోలిండియా చైర్మన్ ప్రమోద్ అగర్వాల్‌తో పాటు సింగరేణి డైరెక్టర్(పా) బలరాం, పర్సనల్ జీఎం కుమార్‌రెడ్డి, జేబీసీసీఐ వేజ్‌బోర్డు సభ్యులు వాసిరెడ్డి సీతారామయ్య (ఏఐటీయూసీ), జనక్‌ప్రసాద్(ఐఎన్‌టీయూసీ), రియాజ్ అహ్మద్(హెచ్‌ఎంఎస్), మంద నర్సింహారావు(సీఐటీయూ), మాధవనాయక్(బీఎంఎస్) పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న జాతీయ సంఘాల నాయకులు

‘బీసీ కులాలన్నింటికీ రుణాలివ్వాలి’

ముషీరాబాద్: సీఎం కేసీఆర్ ప్రకటించిన లక్ష రూపాయల రుణం 4 కులాలకే కాకుండా బీసీ జాబితాలో ఉన్న 129 కులాలకు మంజూరు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని బీసీ భవన్‌లో శనివారం జరిగిన 16 బీసీ సంఘాల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ.. 2017లో ఎన్నికల ముందు రుణాలు ఇస్తామని 6 లక్షల మంది వద్ద దరఖాస్తులు తీసుకొని, వారికి రుణాలు ఇవ్వలేదని తెలిపారు. వారికి వెంటనే లక్షరూపాయలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా బీసీ కార్పొరేషన్ ఈడీ పోస్టులు ఎందుకు రద్దు చేశారని ప్రశ్నించారు. వెంటనే ఈడీ పోస్టులను, బీసీ కార్పొరేషన్ల ఎండీ పోస్టులనూ భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. బీసీ కమిషనర్, ఎంబీసీ కార్పొరేషన్ ఎండీ, బీసీ, ఎంబీసీ కార్పొరేషన్లకు చైర్మన్లను ఎందుకు నియమించడంలేదని ప్రశ్నించారు. ఇన్నేళ్లు బీసీలను నిర్లక్ష్యం చేసి, ఎన్నికల ముందు రుణాలు అంటూ ప్రకటించడాన్ని బీసీలు గమనించాలని కోరారు. బీసీ బంధు పథకం ప్రవేశపెట్టి ప్రతి కుటుంబానికి 10లక్షల రూపాయలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ, నాయకులు జి.అనంతయ్య, మధుసూదన్, జిల్లపల్లి అంజి, వేముల రామకృష్ణ, పగడాల సుధాకర్, గౌరిగ మల్లేష్ యాదవ్, సి.రాజేందర్, డీఆర్ చందర్, నీలం వెంకటేష్, జి.కృష్ణయాదవ్, రామాంజనేయులు, నర్సింహగౌడ్, బర్క కృష్ణ, ముత్యం వెంకన్నగౌడ్ పాల్గొన్నారు.



బీసీ సంఘాల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య



అగ్నిప్రమాదంలో కాలిబూడిదైన సామగ్రి

హైటెక్ సిటీలో అగ్ని ప్రమాదం

ఏసీలో షార్ట్ సర్క్యూట్ కావడంతో చెలరేగిన మంటలు
- ఆ సమయంలో ఉద్యోగులెవరూ లేకపోవడంతో తప్పిన ప్రాణనష్టం
- సైబర్ టవర్స్ ఎదురుగా ఉన్న భవనంలో ఘటన

మాదాపూర్ (హైదరాబాద్): హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ కంపెనీలకు నిలయమైన హైటెక్ సిటీ సైబర్ టవర్స్‌కు కూతవేటు దూరంలోని ఓ మార్కెటింగ్ కంపెనీలో శనివారం రాత్రి అగ్ని ప్రమాదం సంభవించింది. ఏసీలో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు రావడంతో కలకలం రేగింది. అయితే ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. పోలీసులు, ఫైర్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. సైబర్ టవర్స్ ఎదురుగా ఉన్న రోహిణి లేఅవుట్‌లోని ఓ భవనం మూడో అంతస్తులో మూవింగ్ నీడిల్ అనే మార్కెటింగ్ కంపెనీ ఉంది. ఆపైఅంతస్తులో ఇదే కంపెనీకి చెందిన క్యాంటీన్, కెఫెటేరియాను నిర్వహిస్తున్నారు. అయితే శనివారం రాత్రి 8.30 గంటలకు క్యాంటీన్‌లో మంటలు చెలరేగాయి. అదిచూసిన స్థానికులు వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది.. గంటసేపు శ్రమించి మంటలను అదుపుచేశారు. క్యాంటీన్‌లోని ఏసీలో షార్ట్ సర్క్యూట్ వలన అగ్ని ప్రమాదం సంభవించిందని, ఫర్నీచర్ పూర్తిగా కాలిపోయిందని అధికారులు తెలిపారు. శనివారం కావడంతో ఉద్యోగులెవరూ లేరని, ప్రాణనష్టం తప్పిందని వెల్లడించారు. ఈ ఘటనపై మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నోట్ల ఉపసంహరణ అనాలోచిత చర్య

సాక్షి, హైదరాబాద్: దేశంలో రూ.2 వేల నోట్లను ఉపసంహరించడం కేంద్ర ప్రభుత్వ అనాలోచిత నిర్ణయమని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ విమర్శించారు. దూరదృష్టి లేని నిర్ణయాలతో సామాన్య ప్రజలతో కేంద్రం ఆటలాడుతోందని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రూ.2 వేల నోట్లను ప్రవేశపెట్టడం ద్వారా కేంద్రం ఏం సాధించిందని ప్రశ్నించారు. ఇప్పుడు ఉపసంహరించడంతో ఏం సాధించబోతున్నారో ఢిల్లీ పెద్దలు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

పండు కోసం క్లిక్ చేస్తే..

పైసలు పోతాయ్!

ఆన్‌లైన్‌లో మ్యాంగో అమ్మకాల పేరిట మోసాలు



ఫేక్ వెబ్‌సైట్లతో డబ్బులు దండుకుంటున్న సైబర్ నేరగాళ్లు

నకిలీ వెబ్‌సైట్లపట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ పోలీసుల హెచ్చరిక

సాక్షి, హైదరాబాద్: మార్కెట్‌లో ఏ సీజన్ నడిచినా దానిని మోసాలకు వేదికగా మార్చుకుంటున్నారు సైబర్ కేటుగాళ్లు. చివరకు మామిడి పళ్లను సైతం వదలడం లేదు. వేసవి అంటే మామిడి పళ్ల ప్రియులకు పండగే. తాజా తాజా వెరైటీలు రుచిచూడాలని తహతహలాడేవారు బోలెడుమంది. సరిగ్గా ఇదే బలహీనతను తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు సైబర్ నేరగాళ్లు. ఆన్‌లైన్లో ఆర్డర్ ఇస్తే చాలు..మీ ఇంటికే తాజా మామిడి పళ్లు పంపుతామంటూ ఆన్‌లైన్‌లో ఆకర్షణీయమైన ప్రకటనలు ఇస్తున్నారు. అందులో నకిలీ వెబ్‌సైట్ లింకులు పెడుతున్నారు. అవి నమ్మి ఆన్‌లైన్‌లో పళ్లు ఆర్డర్ ఇచ్చేందుకు ప్రయత్నిస్తే అప్పుడు మోసానికి తెర తీస్తున్నారు. మొదట సగం డబ్బులు పేమెంట్ చేస్తేనే ఆర్డర్ పంపుతామని, మొత్తం డబ్బులు ముందే తమ ఖాతాకు పంపితే డిస్కౌంట్ ఆఫర్లు ఉంటాయని ఊరిస్తున్నారు. ఇది నమ్మి డబ్బులు పంపిన తర్వాత ఎదురు చూపులే తప్ప..పళ్లు రావడంలేదు. చివరికి తాము మోసపోయామన్న తత్వం బోధపడుతోంది మామిడి ప్రియులకు. ఆన్‌లైన్ మామిడిపళ్ల పేరుతో దేశవ్యాప్తంగా ఎన్నో నకిలీ వెబ్‌సైట్‌లు ఉన్నట్టు వెలుగులోకి వస్తున్నదని కేంద్ర హోం శాఖ పరిధిలో సైబర్ నేరాలపై అప్రమత్తంచేసే పోర్టల్ 'సైబర్ దోస్త్'వెల్లడించింది. ఈ తరహాలో దేశవ్యాప్తంగా ఎక్కువ కేసులు నమోదవుతున్నందున ఆన్‌లైన్‌లో పళ్ల కొనుగోలులో జాగ్రత్త పడాలని అధికారులు సూచిస్తున్నారు. ఆర్డర్ చేసేముందే అది నిజమైన వెబ్‌సైటా లేక నకిలీదా అన్నది నిర్ధారించుకోవాలని చెబుతున్నారు. వీలైనంత వరకు ముందుగా డబ్బులు పంపకపోవడమే ఉత్తమమని వారు సూచిస్తున్నారు. ఒకవేళ మోసపోయినట్టు గుర్తిస్తే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌లో ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు.

ప్రపంచ వేదికపై | తెలుగు విద్యార్థుల ప్రతిభ

సాక్షి, హైదరాబాద్: అమెరికాలో జరిగిన 'ఇంటర్నేషనల్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ఫెయిర్'లో తెలుగు విద్యార్థులు విజేతలుగా నిలిచారు. కృష్ణాజిల్లా పెడనలోని బీజేకే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు వినయ్‌కుమార్, మణికంఠ రూపొందించిన 'స్మార్ట్ సొల్యూషన్ ఫర్ ఎకో పొల్యూషన్'ప్రాజెక్టు నాలుగోస్థానంలో నిలిచింది. యూఎస్‌లోని డల్లాస్‌లో ఈ నెల 13 నుంచి 19 వరకు ఐఎస్ఈఎఫ్ ప్రదర్శన జరిగింది. ఇందులో 80 దేశాల నుంచి రెండు వేల ప్రాజెక్టులు ప్రదర్శనకు ఉంచారు. మన దేశం నుంచి 23 ప్రాజెక్టులు ఉన్నాయి. కాగా వేరుశనగ పొట్టు, వేపాకు, కొబ్బరి పీచు, మెంతుల మిశ్రమంతో తెలుగు విద్యార్థులు రూపొందించిన 'ఎకో ఫ్రెండ్లీ పూల కుండీ'ఎనర్జీ సస్టెయినబుల్ డిజైన్ విభాగంలో నాలుగో స్థానంలో నిలిచింది. ఈ ప్రాజెక్టుకు నగదు బహుమతి లభించడంతోపాటు 64వ లండన్ ఇంటర్నేషనల్ యూత్ సైన్స్ ఫోరమ్ స్కాలర్‌షిప్‌కు అప్లై చేసుకోవడానికి అవకాశం వచ్చింది. అలాగే మిస్సోరి యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, వాషింగ్టన్ డీసీ స్కాలర్‌షిప్‌కి అప్లై చేయడానికి కూడా అవకాశం కలిగింది. విద్యార్థులకు పర్యవేక్షకురాలిగా వ్యవహరించిన సైన్స్ టీచర్ కొల్లాటి లక్ష్మీదేవిని పలువురు ప్రశంసించారు.



ఎకో ఫ్రెండ్లీ పూల కుండీ గురించి విద్యార్థులకు వివరిస్తున్న టీచర్ లక్ష్మీదేవి

కళ్లలోంచి వస్తోందా.. పెట్టుకుందా?

- బియ్యం గింజలు, గోర్లు వస్తున్నాయని తల్లిదండ్రుల ఆందోళన
- పాప పెట్టుకోవడంతో వస్తున్నాయని తేల్చిన వైద్యులు

ఖమ్మంఅర్బన్/గార్ల: సహ జంగా ఎవరి కంటి నుంచైనా నీరు కారడం, పూసులు రావడం సహజమే. కానీ ఓ చిన్నారి కంటి నుంచి బియ్యం గింజలు, ప్లాస్టిక్ ముక్కలు, గోర్లు ఇలాంటివి వస్తున్నా యి. దీంతో ఆందోళనకు గురైన తల్లిదండ్రులు వైద్యులను సంప్రదించగా.. పాప కంట్లో వ్యర్థాలను పెట్టుకోవడంతో అవి కాసేపటికి బయటకు వస్తున్నాయని తేల్చారు. మహబూబాబాద్ జిల్లా కురవి మండలం రాజోలుకు చెందిన భూక్యా దస్రూ, దివ్య దంపతుల కుమార్తె ఆరేళ్ల సౌజన్యకు మూడు నెలల క్రితం కంట్లో నుంచి పత్తి గింజ పడగా.. తల్లిదండ్రులు ఖమ్మంలోని ఓ ఆస్పత్రికి తీసుకెళ్లి వైద్యం చేయించారు. అయినా మళ్లీ కంట్లో నుంచి పేపర్, ప్లాస్టిక్ ముక్కలు, బియ్యం గింజలు పడడంతో ఆందోళనకు గురైన వారు శనివారం ఖమ్మంలోని మమత ఆస్పత్రికి తీసుకొచ్చారు. దీంతో వైద్యులు పరీక్షించి పాప గోళ్ల కొరికి ఆ ముక్కలను కంట్లో పెట్టుకుంటుండడంతో పాటు ఇతర వ్యర్థాలను కంట్లో పెట్టుకోగా, ఆతర్వాత బయటకు వస్తున్నాయని తెలిపారు. పాపను రెండు గంటల గాటు పరిశీలనలో ఉంచగా, ఆమె గోర్లు కొరికి కంట్లో పెట్టుకున్నట్లు సీసీ కెమెరా ఫుటేజీ ద్వారా తేల్చారు. కౌన్సెలింగ్ ద్వారా ఈ అలవాటును మాన్పించవచ్చని వైద్యులు చెప్పినా.. తల్లిదండ్రులు మాత్రం వాటంతటవే కంట్లోంచి వస్తున్నాయంటూ వాపోయారు. దీంతో రెండు రోజులు సౌజన్యను ఆస్పత్రిలోనే పరిశీలనకు ఉంచి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చాక డిశ్చార్జ్ చేస్తామని ఆస్పత్రి ఆర్ఎంఓ సంతోష్ రెడ్డి, సూపరింటెండెంట్ రామస్వామి తెలిపారు.



జూబ్లీహిల్స్‌లో ఆరువేల ఏళ్లనాటి రాతి గొడ్డళ్లు

సాక్షి, హైదరాబాద్: ఇవి ఆరువేల ఏళ్ల క్రితం ఆదిమానవులు వినియోగించిన రాతి గొడ్డళ్లు. ఈ కొత్త రాతియుగం నాటి గొడ్డళ్లు తాజాగా నగరంలోని జూబ్లీహిల్స్‌లో వెలుగుచూశాయి. జూబ్లీహిల్స్ బీఎస్ఆర్ హిల్స్‌లోని తాబేలు ఆకృతి బండరాళ్ల సమూహం వద్ద ఆదిమానవుల జాడలు గుర్తించేందుకు ప్లీచ్ ఇండియా ఫౌండేషన్ సీఈఓ డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి, కొత్త తెలంగాణ చరిత్ర బృందం కన్వీనర్ శ్రీరామోజు హరగోపాల్ శనివారం వెళ్లారు. అక్కడి పడగరాయి దిగువ బండ రాళ్ల మధ్య ఈ రెండు గొడ్డళ్లను గుర్తించారు. ఈ ప్రాంతంలో గతంలో విస్తారంగా నీటి వనరులుండటం , పడగరాళ్లు నివాసానికి అనుకూలంగా ఉండటంతో ఆవాసాన్ని ఏర్పాటు చేసుకుని చుట్టూ వ్యవసాయం, పశుపాలన చేసుకుని ఉంటారని వారు అభిప్రాయపడ్డారు. నల్ల శానపు రాతిని మరో రాతితో కొట్టి పెచ్చులుపెచ్చులుగా కట్ చేస్తూ త్రిభుజాకారంలోకి మార్చి, పైభాగాన్ని పట్టుకునేలా, లేదా కొయ్యకు బిగించేలా, దిగువ భాగాన్ని మొనదేలేలా చేసినట్టు వారు చెప్పారు. పాత రాతియుగం నాటి రాతి గొడ్డళ్లతో పోలిస్తే ఇవి ఎక్కువ మొనదేలి ఉన్నాయన్నారు. ఓ గొడ్డలి 12 సెం.మీ. పొడవుంటే, మరోటి 9.2 సెం.మీ పొడవున్నట్టు పేర్కొన్నారు. ఆదిమానవుల జాడలతో కూడిన ఈ తాబేలు ఆకృతి బండరాతి ప్రాంతాన్ని పరిరక్షించాలని వారు కోరారు.



రాతి గొడ్డళ్లు

మార్కులు తగ్గడంతో కిడ్నాప్ డ్రామా

కోల్‌కతా: పరీక్షల్లో మార్కులు తగ్గినందుకు తల్లిదండ్రులు ఎక్కడ తిడతారోనన్న భయంతో 16 ఏళ్ల బాలిక కిడ్నాప్ నాటకానికి తెర తీసింది. కిడ్నాప్ డ్రామాతో తన తండ్రి నుంచి కోటి రూపాయలు వసూలు చేసేందుకు యత్నించింది. పశ్చిమ బెంగాల్‌లో పదో తరగతి ఫలితాలు గత శుక్రవారం వచ్చాయి. కోల్‌కతాలోని బన్స్‌ద్రోణి ప్రాంతానికి చెందిన పదహారేళ్ల విద్యార్థిని మార్కులు షీట్ తెచ్చుకుంటానని చెల్లెల్ని తీసుకొని ఇంటర్నెట్ సెంటర్‌కు వెళ్లింది. పిల్లలిద్దరూ తిరిగి రాకపోవడంతో తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే తండ్రి ఫోన్ నెంబర్‌కి పిల్లల్ని కిడ్నాప్ చేశామని రూ. కోటి ఇస్తే పిల్లల్ని పంపిస్తామని మెసేజ్ వచ్చింది. విచారణలో ఆ బాలికే కిడ్నాప్ డ్రామా ఆడి తండ్రికి మెసేజ్ పెట్టినట్టు తేలడంతో అందరూ అవాక్కయ్యారు.

సైడ్ హసల్.. వేణ్నీళ్లకు చన్నీళ్లు..



జనరేషన్ జెడ్‌లో పెరిగిపోతున్న సైడ్ హసల్ ట్రెండ్

ఏకకాలంలో రెండు లేదా అంతకంటే ఎక్కువ ఉద్యోగాలు చేస్తున్న యువత

భారత్‌లో ఏకంగా 51 శాతం మంది సైడ్ హసల్ చేస్తున్న వైనం

సొంత ఖర్చుల కోసం కొందరు.. హాబీలను నెరవేర్చుకునేందుకు మరికొందరు..

కంచర్ల యాదగిరిరెడ్డి

- సుస్మిత వయసు ఇరవై. డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతోంది. అయితే ఆమె దృష్టి మొత్తం చదువుపైనే లేదు. బెంగళూరులోని ఓ స్టార్టప్ కంపెనీలో పార్ట్‌టైమ్ ఉద్యోగమూ చేస్తోంది. నెలకు రూ.27 వేల సంపాదనతో కుటుంబానికి ఆర్థికంగా చేదోడు వాదోడుగా ఉంటోంది.
- కుమార్ చదివేది ఇంటర్మీడియట్. పగలంతా కాలేజీ...సాయంత్రం కాగానే ఫుడ్ డెలివరీ బాయ్! కాలేజీ ఖర్చులతోపాటు తన సొంత ఖర్చులకు కావాల్సినంత సంపాదన ఉంది ఈ పార్ట్‌టైమ్ జాబ్‌లో!
- శ్రీధర్ ప్రముఖ ఐటీ కంపెనీ ఉద్యోగి. కోవిడ్ తరువాత ఇంటి నుంచే పని చేస్తున్నాడు. కానీ అతడికి వంటంటే ఇష్టం. ఈ హాబీతో డబ్బులు సంపాదించేస్తున్నాడు శ్రీధర్. వాట్సాప్ ద్వారా ఆర్డర్లు తీసుకుంటూ డెలివరీ చేస్తున్నాడు.

గత కొన్నేళ్లుగా పెరిగిపోతున్న ఈ ట్రెండ్‌ని సైడ్ హసల్ అని అంటున్నారు. ఒకవైపు సాధారణ ఉద్యోగాలు చేసుకుంటూనే ఇంకోవైపు పెయింటింగ్, టీచింగ్, సోషల్ మీడియా, హాబీల సాయంతో డబ్బులు సంపాదించుకోవడం అన్నమాట. మరీ ముఖ్యంగా ఈ తరం అని చెప్పుకునే జెన్–జీలో ఈ ధోరణి ఎక్కువైందని అంతర్జాతీయ అధ్యయనాలు చెబుతున్నాయి. డ్రాప్ షిప్పింగ్, అమెజాన్ రీసెల్లింగ్, క్రిప్టో కరెన్సీలో పెట్టుబడులు, కంటెంట్ క్రియేషన్.. ఇలా సైడ్ హసల్‌కు బోలెడన్ని అవకాశాలు ఉంటున్నాయి. అమెరికాకు చెందిన బ్యూరో ఆఫ్ లేబర్ స్టాటిస్టిక్స్ అంచనాల ప్రకారం గత ఏడాది ఆగస్టు నాటికి ఈ సైడ్ హసల్ అనేది పతాక స్థాయికి చేరింది. ఇతర వయసులవారూ ఈ పని చేస్తున్నా అత్యధికులు మాత్రం జెన్–జీ వారేనని ఈ సంస్థ స్పష్టం చేసింది. ఐటీ దిగ్గజం మైక్రోసాఫ్ట్ గత ఏడాది ఆగస్టులో నిర్వహించిన మరో అధ్యయనం కూడా జెన్–జీ యువతలో కనీసం 48 శాతం మంది ఏకకాలంలో రెండు లేదా అంతకంటే ఎక్కువ ఉద్యోగాలు చేస్తున్నట్లు పేర్కొంది. పేచెక్స్ సంస్థ లెక్కల ప్రకారం మిలినియల్స్, బేబీ బూమర్లతో పోలిస్తే సైడ్ హసల్ చేస్తున్న జెన్–జీ యువత చాలా ఎక్కువ. భారత్ విషయానికి వస్తే గత ఏడాది డెలాయిట్ జెన్–జీ, మిలినియల్స్‌పై ఒక సర్వే నిర్వహించింది. దానిలోనూ సైడ్ హసల్ గురించి జెన్–జీని ప్రశ్నించారు. తేలిందేమిటంటే భారత్‌లో సుమారు 51 శాతం మంది సైడ్ హసల్ చేస్తున్నారు. అంతర్జాతీయ స్థాయి సగటు కేవలం 32 శాతం మాత్రమే కావడం గమనార్హం.



అదనపు సంపాదనే లక్ష్యం..

కోవిడ్ ప్రపంచాన్ని చాలా రకాలుగా మార్చేసింది. సైడ్ హసల్ పెరిగిపోవడం వీటిల్లో ఒకటి. కష్టపడి చదువుకుని ఉద్యోగం సంపాదిస్తే జీవితంలో స్థిరపడిపోయినట్లే అని ఒకప్పుడు అనుకునే వారు. కానీ...ఈ తరం ఈ పాత పద్ధతితో అస్సలు ప్రయోజనం లేదని నిర్ధారించుకుంది. మామూలుగా ఉద్యోగాలు చేసే వారిలో సగం మంది రిటైర్మెంట్ తరువాత కనీసం సొంతిల్లు కూడా లేని పరిస్థితిలో ఉన్నారన్న అంచనాలు వీరి ఆలోచనలను ప్రభావితం చేశాయి. అందుకే వీలైనంత వేగంగా అవసరమైనంత డబ్బు సంపాదించాలని వీరు ఒకటికి మించిన ఉద్యోగాలు చేస్తున్నారు. డెలాయిట్ సర్వేలోనూ ఈ విషయం స్పష్టమైంది. జీవన వ్యయం (కాస్ట్ ఆఫ్ లివింగ్) పెరిగిపోతుండటం తమ సైడ్ హసల్‌కు ఒక కారణమని సర్వేలో పాల్గొన్న వారిలో 33% మంది అభిప్రాయపడ్డారు. కేవలం తమ ఖర్చుల కోసమే దాదాపు 40% జెన్–జీ యువత కనీసం రెండు ఉద్యోగాలు చేస్తోందని కంతార్ అనే డేటా అనలిటిక్స్ సంస్థ సర్వే తెలిపింది.

ఇష్టమైన హాబీల కోసం..

తమ హాబీలను కొనసాగించాలనే ఆకాంక్ష జెన్–జీలో సైడ్ హసల్ పెరిగిపోయేందుకు ఇంకో కారణంగా కన్పిస్తోంది. వర్క్ ఫ్రం హోం, రిమోట్ వర్కింగ్, స్టెకేషన్ వంటి వాటివల్ల ఈ తరానికి ఈ తరహా వెసులుబాటు లభిస్తోంది. దీంతో జెన్–జీ తరానికి చెందిన కొంతమంది తమ సొంత ఆలోచనలతో వ్యాపారాలు, స్టార్టప్‌లు మొదలుపెట్టి రాణిస్తున్నారు.

యజమానులుగా ఉండాలనే కోరికతో..

జెన్–జీ యువత సైడ్ హసల్ మొదలుపెట్టేందుకు ఇంకో కారణం తమకు తాము యజమానులుగా ఉండాలన్న కోరిక. కంపెనీల్లో సాధారణ ఉద్యోగాలు చేస్తూంటే నిర్దిష్ట సమయాల్లో పనిచేయాల్సి ఉంటుందని దీనివల్ల తమ ఆకాంక్షలు నెరవేరడం లేదని యువత భావిస్తోంది. ఇలా కాకుండా తమకు నచ్చినట్లు ఉంటూనే అవసరమైనప్పుడు లేదా తీరిక సమయాల్లో మాత్రమే ఫ్రీలాన్సింగ్ తరహాలో పనిచేసేందుకు యువత ఇష్టపడుతోంది. ఒకానొక అంతర్జాతీయ సర్వే ప్రకారం జెన్–జీ యువతలో 67 శాతం మంది ఫ్రీలాన్సింగ్ చేస్తున్నారు లేదా చేయాలని అనుకుంటున్నారు. సాధారణ ఉద్యోగాలపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్న యువతరం 20 శాతం వరకు ఉన్నారు. సుమారు 62 శాతం యువత సొంతంగా వ్యాపారాలు కలిగి ఉన్నారు.

జెన్–జీ అంటే ఎవరు?

1996 నుంచి 2010 మధ్యకాలంలో పుట్టిన వారిని జెనరేషన్–జెడ్ (జెన్–జీ) అని పిలుస్తారు. 1980– 1995 మధ్య పుట్టిన వారికి జెన్–వై లేదా మిలినియల్స్ లేదా జెన్–నెక్స్ట్ అని పేరు. 1883 నుంచి 1900 మధ్య పుట్టిన వారిని లాస్ట్ జనరేషన్ అని, 1901 – 1925 మధ్యపుట్టిన వారిని ద గ్రేట్ జనరేషన్ అని పిలుస్తారు. తర్వాతి కాలం అంటే 1928– 1945 తరం పేరు సైలెంట్ జనరేషన్. 1946– 1964 మధ్య పుట్టిన వారిని బేబీ బూమర్స్ అని, 1965– 1980 మధ్య కాలంలో పుట్టిన వారిని జనరేషన్–ఎక్స్ అని పిలుస్తారు. ఇక జెన్–జీ తర్వాతి కాలంలో అంటే 2011– 2025 మధ్య పుట్టిన వారు జెన్–ఆల్ఫా కిందకి వస్తారు.

- జెన్–జీ యువత కేవలం తమ సంపాదన, బాగోగులపై మాత్రమే దృష్టి పెట్టకుండా ఆ క్రమంలో సమాజానికి ఉపయోగపడే పనులూ చేయాలని అనుకుంటోందని ఈ రంగంలో

సామాజిక బాధ్యతపైనా దృష్టి

పనిచేస్తున్న నిపుణులు చెపుతున్నారు. కూడు, గుడ్డ, నీడ వంటి ప్రాథమిక అవసరాలను తీర్చుకున్న తరువాత యువత సమాజంపై తమ ప్రభావాన్ని చూపేలా వినూత్నమైన పనులు చేపడుతున్నారని వీరంటున్నారు.

సోషల్ మీడియా ఊతం..

- యువత సైడ్ హసల్‌కు సామాజిక మాధ్యమాలు బాగా ఉపయోగపడుతున్నాయి టిక్‌టాక్, ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ ద్వారా లక్షలకు లక్షలు గడిస్తున్న వారి గురించి మనం తరచూ వింటూనే ఉన్నాము. సైడ్ హసల్ చేస్తున్న యువతలో 72 శాతం మంది నెలకు సుమారు రూ.40 వేల నుంచి రూ.80 వేల వరకూ సంపాదిస్తున్నట్లు బ్యాంక్ ఆఫ్ అమెరికా సర్వే తెలిపింది. కొత్త కొత్త నైపుణ్యాలను అలవర్చుకునేందుకు ఉడెమి, కోర్సెరా వంటి ఆన్‌లైన్ సంస్థలు అవకాశం కల్పిస్తుండటంతో యువత వాటిని వేగంగా అందిపుచ్చుకుంటోంది.

స్వాగతిస్తున్న కంపెనీలు

- చాలా కంపెనీలు ఉద్యోగుల్లో ఈ కొత్త ధోరణికి అలవాటు పడుతున్నాయి. ఆహ్వానిస్తున్నాయి కూడా. యువత ఎక్కువ సంఖ్యలో సైడ్ హసల్ చేస్తున్న నేపథ్యంలో కొన్ని కంపెనీలు వారి ఇష్టాఇష్టాలకు తగ్గట్టుగా తమని తాము మార్చుకుంటున్నాయి. సైడ్ హసల్ ద్వారా ఉద్యోగులు నేర్చుకుంటున్న కొత్త కొత్త నైపుణ్యాలు తమకు ఉపయోగపడవచ్చునని కంపెనీలు భావిస్తున్నాయి.

భారత్‌లో పాపులర్ సైడ్ హసల్స్...

- కంటెంట్ రైటింగ్
- ఆయా రంగాలకు సంబంధించి ఫ్రీలాన్సింగ్
- వర్చువల్ అసిస్టెంట్
- ఆన్‌లైన్ ట్యూటరింగ్
- ఇన్‌ఫ్లుయెన్సర్
- సోషల్ మీడియా మార్కెటింగ్
- ఫొటోగ్రఫీ.. వ్లాగింగ్
- అఫిలియేట్ మార్కెటింగ్
- గ్రాఫిక్ డిజైనింగ్.. ఫుడ్ డెలివరీ
- గ్రాసరీస్ డెలివరీ
- కొరియర్ బాయ్స్

'దోస్త్' జోక్యం అనవసరం

ఉన్నత విద్యా మండలికి హైకోర్టు ఆదేశం ● డిగ్రీ విద్యార్థుల ప్రవేశాల్లో పలు కాలేజీలకు వెసులుబాటు

సాక్షి, హైదరాబాద్: భారతీయ విద్యా భవన్ సహా పిటిషన్ దాఖలు చేసిన కాలేజీల్లో డిగ్రీ ప్రవేశాలకు దోస్త్(డిగ్రీ ఆన్ లైన్ సర్వీసెస్ తెలంగాణ) జోక్యం అనవసరం అని హైకోర్టు స్పష్టం చేసింది. ఆ కాలేజీల ప్రవేశాల్లో ఈ విధానం అవసరం లేదని ఉన్నత విద్యా మండలిని ఆదేశించింది. ఈ మేరకు దాఖలైన పిటిషన్లకు సంబంధించి పూర్తి వివరాలతో కౌంటర్లు వేయాలని ప్రభుత్వానికి, ఉన్నత విద్యా మండలికి, యూనివర్సిటీలకు స్పష్టం చేసింది. తదుపరి విచారణను జూన్ 15కు వాయిదా వేసింది.

గత వారం విడుదలైన దోస్త్ నోటిఫికేషన్..

తెలంగాణలో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాల కోసం ఉన్నత విద్యామండలి గత వారం దోస్త్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఇందులో భాగంగా మే 16 నుంచి డిగ్రీ కాలేజీల్లో సీట్ల భర్తీకి రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైంది. 2023–24 విద్యా సంవత్సరానికి రాష్ట్రంలోని ఉస్మానియా, తెలంగాణ, కాకతీయ, మహాత్మా గాంధీ, శాతవాహన, పాలమూరు యూనివర్సిటీల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కళాశాలల్లో చేరేందుకు అవకాశం కల్పించారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 1,142 కళాశాలలు ఉండగా 132 ప్రభుత్వ, 1,010 ప్రైవేట్ కళాశాలలు ఉన్నాయి. దోస్త్ ప్రవేశాలు పూర్తయితే జూలై 17వ తేదీ నుంచి డిగ్రీ మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభం కానున్నాయి. అయితే ఈ దోస్త్ ప్రవేశాలను సవాల్ చేస్తూ భారతీయ విద్యా భవన్, భవన్స్ న్యూ సైన్స్ కాలేజీ సహా 40కి పైగా ప్రైవేట్ డిగ్రీ కాలేజీలు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాయి. 2016–17 నుంచి ఉన్నత విద్యా మండలి ఒకే విధంగా నియామకం కోసం దోస్త్ నోటిఫికేషన్లు ఇస్తోందని యాజమాన్యాలు పేర్కొన్నాయి. అందులో లోటుపాట్లు ఉన్నాయని తాము ప్రతీసారి అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామని తెలిపాయి.



'దోస్త్'తో ప్రవేశాలు సుప్రీం కోర్టు ఉత్తర్వులకు విరుద్ధమంటూ..

ఐదేళ్లుగా దోస్త్ ద్వారా ప్రవేశాలు కల్పించలేమని ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తున్నట్లు ఆయా కళాశాలలు చెప్పాయి. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులతో ప్రవేశాలు చేపడుతున్నట్లు తెలిపాయి. తాజాగా 2023–24లోనూ దోస్త్ ద్వారా నియామకాలకు ఉన్నత విద్యా శాఖ మే 11న నోటిఫికేషన్ ఇచ్చిందని చెప్పాయి. దోస్త్ ద్వారా ప్రవేశాలు సుప్రీంకోర్టు ఉత్తర్వులకు విరుద్ధమని పేర్కొన్నాయి. దానితో సంబంధం లేకుండా ప్రవేశాలను అనుమతించాలని యాజమాన్యాలు ఉన్నత న్యాయస్థానాన్ని కోరాయి. ఈ పిటిషన్లపై జస్టిస్ ఎన్వీ శ్రవణ్‌కుమార్ ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫున న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. ఆరేళ్లుగా మధ్యంతర ఉత్తర్వులతోనే ప్రవేశాలు జరుగుతున్నాయని, కాలేజీల అభ్యంతరాలపై ప్రభుత్వం నుంచి కదలిక లేదని తెలిపారు. వాదనలు విన్న ధర్మాసనం.. ఈ విద్యా సంవత్సరం కూడా ఆ కాలేజీల ప్రవేశాల్లో జోక్యం చేసుకోవద్దని ప్రభుత్వాన్ని ఆదేశించింది. పెండింగ్‌లో ఉన్న పిటిషన్ల వివరాలన్నీ తమ ముందు ఉంచాలని ఉన్నత విద్యా మండలికి తెలిపింది.

గురుకులాల లొకేషన్ మారొద్దు!

- సంక్షేమ గురుకులాల నిర్వహణపై ప్రభుత్వం స్పష్టత
- మంజూరు చేసిన చోటే నిర్వహించాలని ఆదేశం
- రాష్ట్రంలో వేరువేరు చోట కొనసాగుతున్న 375 గురుకులాలు
- ప్రభుత్వ ఆదేశంతో వాటి మార్పుపై సొసైటీల తర్జనభర్జన



సాక్షి, హైదరాబాద్: గురుకుల విద్యా సంస్థల నిర్వహణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కఠిన నిబంధన తీసుకొచ్చింది. విద్యాసంస్థల మంజూరు సమయంలో నిర్దేశించిన లొకేషన్‌లోనే పాఠశాలను కొనసాగించాలని, శాశ్వత భవనం మంజూరు చేసేవరకు లొకేషన్ మార్పు చేయొద్దని స్పష్టం చేసింది. ఈ అంశంలో ఇదివరకు మౌఖికంగా ఆదేశించినప్పటికీ ప్రతి విద్యా సంవత్సరం ప్రారంభంలో పలు పాఠశాలల మార్పు సొసైటీలకు పరిపాటిగా మారింది. అద్దె విషయంలో యజమానితో విభేదాలు, వసతుల సమస్యను సాకుగా చూపుతున్న సొసైటీలు పాఠశాల లొకేషన్‌ను మారుస్తున్నాయి. ఈ తంతు వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. తల్లిదండ్రుల నుంచి వస్తున్న ఫిర్యాదులు, అటు పాఠశాల సిబ్బంది వినతులను పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం లొకేషన్ మార్పుపై కఠిన నిబంధన తీసుకొచ్చింది. గురుకుల విద్యా సంస్థలన్నింటినీ నిర్దేశించిన లొకేషన్‌లోనే కొనసాగించాలని స్పష్టం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురుకుల సొసైటీలకు లిఖితపూర్వక ఆదేశాలు జారీ చేసింది.

రాష్ట్రం వచ్చిన తర్వాత 170 నుంచి 900కి

తెలంగాణకు ముందు కేవలం 170 గురుకుల పాఠశాలలు మాత్రమే ఉండగా... ప్రస్తుతం వీటి సంఖ్య 900 దాటింది. కేజీ టు పీజీ మిషన్లో భాగంగా వీటిని ఇబ్బడిముబ్బడిగా ఏర్పాటు చేసిన ప్రభుత్వం...శాశ్వత ప్రాతిపదిక సౌకర్యంపైన దృష్టి పెట్టలేదు. ఈ క్రమంలో 90% గురుకులాలన్నీ అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా వీటిని అద్దెకు తీసుకున్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో డిమాండ్‌కు తగినట్లుగా భవనాలు లభించలేదు. దీంతో భవనాలను అద్దెకు తీసుకుంటూ నెట్టుకొచ్చారు.

మూడోవంతు పాఠశాలలు ఎక్కడెక్కడో...

ఏటా విద్యార్థుల సంఖ్య పెరుగుతుండడం... అందుకు తగిన భవనాల అన్వేషణ చేపడుతూ పాఠశాలల లొకేషన్లను మార్చుతూ వచ్చారు. ఈ క్రమంలో ప్రభుత్వం నిర్దేశించిన చోటు కాకుండా ఇతర ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేశారు. ఇలా దాదాపు మూడోవంతు పాఠశాలలు నిర్దేశించిన చోటు కాకుండా 10 కిలోమీటర్ల నుంచి 30 కిలోమీటర్ల దూరంలో నిర్వహిస్తున్నారు. ఇందులో అత్యధికంగా మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యా సంస్థల సొసైటీ (ఎంజేపీటీబీసీడబ్ల్యూఆర్ఈఐఎస్), తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థల సొసైటీ(టీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్), తెలంగాణ మైనార్టీ గురుకుల విద్యా సంస్థల సొసైటీ(టీఎంఆర్ఈఐఎస్)ల పరిధిలోనే వేరు వేరు లొకేషన్లలో పాఠశాలలు కొనసాగుతున్నాయి. తాజా నిబంధనతో ఇప్పుడు సొసైటీల్లో తీవ్ర గందరగోళం మొదలైంది. ప్రభుత్వం నిర్దేశించిన చోట అనువైన భవనాల కోసం అన్వేషణ మొదలుపెట్టినట్లు సమాచారం.

మద్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలి

డీజీపీ అంజనీకుమార్



సాక్షి, హైదరాబాద్: సరిహద్దు, ఉత్తరాది రాష్ట్రాల నుంచి తెలంగాణలోకి అక్రమంగా రవాణా అవుతున్న మద్యాన్ని అరికట్టేందుకు పోలీసు, ఎక్సైజ్, రైల్వే, రవాణా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని డీజీపీ అంజనీకుమార్ సూచించారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే మద్యం అక్రమ రవాణా నిరోధించడానికి తీసుకోవాల్సిన చర్యలపై శనివారం ఆయన సమీక్ష నిర్వహించారు. డీజీపీ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో రైల్వేస్ అడిషనల్ డీజీ శివధర్, సీఐడీ విభాగం అడిషనల్ డీజీ మహేష్ భగవత్, ఎక్సైజ్‌శాఖ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, ఇంటెలిజెన్స్ డీజీ కార్తికేయ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ, కొందరు ఇచ్చే సమాచారం ప్రాతిపదికపై మద్యం అక్రమ రవాణాపై చర్యలు తీసుకుంటున్నామని, ఇకపై వివిధ శాఖల మధ్య సమన్వయంతో అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని ఆదేశించారు. మద్యం అక్రమరవాణా రాష్ట్ర ఆదాయంపై గణనీయమైన ప్రభావం చూపుతోందన్నారు. పర్యాటకులు అక్రమంగా మద్యాన్ని తెస్తున్నారని, అంతర్రాష్ట్ర బస్సులు, టూరిస్ట్ వాహనాల ద్వారా, రైల్వే మార్గాల్లోనూ మద్యం రవాణా జరుగుతోందని వివరించారు. సమావేశంలో ఎక్సైజ్ శాఖ జాయింట్ కమిషనర్ సయ్యద్ ఖురేషి, ఆర్పీఎఫ్ కమాండెంట్ దెబోస్మితా బెనర్జీ, రైల్వేస్ ఎస్.పి షేక్ సలీమా, ఎస్పీలు విజయ్ కుమార్, వెంకటేశ్వర్లు, స్నిగ్ధారెడ్డి పాల్గొన్నారు.

డా.ప్రీతి చెల్లెలు పూజకు హెచ్‌ఎండీఏలో ఉద్యోగం

సాక్షి, హైదరాబాద్: దివంగత పీజీ మెడికో డాక్టర్ ప్రీతి చెల్లెలు పూజకు ప్రభుత్వం ఉద్యోగం ఇచ్చింది. హెచ్ఎండీఏ ఐటీ సెల్‌లో తాత్కాలిక ప్రాతిపదికన సపోర్ట్ అసోసియేట్‌గా ఉద్యోగం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాలలో పీజీ చదువుతున్న ప్రీతి.. వేధింపుల కారణంగా బలవన్మరణానికి పాల్పడిన సంగతి తెలిసిందే. ప్రభుత్వం మొదట ఆమె కుటుంబానికి ప్రభుత్వం రూ.10 లక్షలు ప్రకటించింది. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ తన నియోజకవర్గ పార్టీ తరపున విరాళాలను సేకరించి రూ.20 లక్షలు కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ప్రీతి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ దృష్టికి ఎర్రబెల్లి తీసుకెళ్లారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి కేటీఆర్ తన శాఖ పరిధిలోకి వచ్చే హెచ్ఎండీఏలో పూజకు ఉద్యోగం ఇప్పించారు.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Printed at Jagati Publications Limited, Sakshi Press, Plot no. D-75 & E-52, Industrial Estate (APIE), Balanagar, Medchal Dist. and Published at 6-3-249/1, Sakshi Towers, Road No. 1, Banjara Hills, Hyderabad - 500 034, Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. +91-40-23256000 (30). RNI Reg No. TELTEL/2008/23482.